

గోతెలుగు.కామ్
చక్కటి కుటుంబ వార పత్రిక
డెత్ మిస్టరీ
పి.వి.డి.ఎస్.ప్రకాష్



" సాఫ్ట్ వేర్ ఉద్యోగిని అపర్ణ అదృశ్యమైన ఆ రోజు రాత్రి అసలేం జరిగింది?

సైబర్సిటీ :

ఐటీ పార్క్ :

ఎం ఎన్ సీ కంపెనీ ఎయిత్ ఫ్లోర్ :

రాత్రి 8 గంటల వేళ ....."

కీబోర్డ్ పై అతి సున్నితంగా కంపోజ్ చేస్తున్న చిరుసవ్వడి నేపథ్యంగా చానెల్ సిక్స్ టీన్ తెరపై ఒక్కో అక్షరం ప్రత్యక్షమవుతుంటే .... వెనుక నుంచి ఫిమేల్ వాయిస్ కథనాన్ని రక్తికట్టిస్తోంది . ప్రతి రాత్రి ఆ చానెల్ లో క్రయిం బులెటెన్ టెలికాస్టవుతుంది . రియల్ క్రైం స్టోరీల్ని బేస్ చేసుకుని ... ఉత్కంఠ గొలిపేలా ప్రజెంట్ చేయడమే ఆ బులెటెన్ ప్రత్యేకత . సెన్సేషన్ క్రియేట్ చేసిన ఆ క్రైం అచ్చం ఇలాగే జరిగి ఉంటుందనిపించేలా టెలికాస్ట్ చేయడమే ఆ బులెటెన్ సక్సెస్ .

ఇంట్రెస్టింగ్ ఇంట్రో..

మెస్మరైజ్ చేసే స్క్రిప్ట్...

ఒళ్ళు జలదరించే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్... ఆ ప్రోగ్రాంకి ఎస్సెట్స్...

అంతేకాదు, యాంకర్ వరలక్ష్మి కూడా ప్రోగ్రాం ప్రెజెంట్ చేయడంలో స్పెషలిస్ట్. చూడచక్కని రూపంతో పాటు ఏ అక్షరాన్ని ఎక్కడ ఒత్తిపలకాలో, ఏ సందర్భంలో, ఏ పదాన్ని ఎంతలా విరవాలో తెలిసిన జాణ... దాంతో ఆ టైంలో మిగతా ఛానెల్స్ అందుకోలేనంత టి.ఆర్.పి.తో ఈ ప్రోగ్రాం దూసుకుపోతోంది. లవ్, సెక్స్, కోపం, క్రౌర్యం, శౌర్యంలాంటి భావావేశాలన్నింటినీ ఒడిసిపట్టి దట్టిస్తారేమో...డైలీ సీరియల్స్ ధాటిని తట్టుకుని నిలబడుతోంది న్యూస్ ఛానెల్ లోని ఈ బులెటిన్.

ఈ ప్రోగ్రాంని చూసి కనీసం చిన్న క్రైంనైనా చేయకపోతే ఏదో థ్రిల్ మిస్ అయిపోతామేమోననే భయంకరమైన భ్రమని వీక్షకులను కల్పిస్తోందని గిట్టనివారు ప్రచారం చేస్తూంటే... ప్రోగ్రాంలో ఇంట్రెస్ట్ వుండబట్టే వ్యూయర్స్ అంతగా ఏడిక్ట్ అయ్యారంటూ ఆ బులెటిన్ పై సాగుతున్న ప్రచారాన్ని ఛానెల్ 16 తిప్పికొడుతూంటుంది.

లేటెస్ట్ ఎపిసోడ్ లో సైబర్ సిటీ నుండి అంతర్ధానమైన ఎం.ఎన్.సి. ఎంప్లాయీ అపర్ణ ఇన్సిడెంట్ ని బేస్ చేసుకున్నారు.

అపర్ణ హౌస్ నుంచి సేకరించిన పర్సనల్ ఆల్బం లోని అందమైన ఫోటోలతో పాటు నైట్ లైట్లో షూట్ చేసిన సైబర్ సిటీ, ఐ.టి. పార్క్ స్పాట్ విజువల్స్ నేపథ్యంగా ప్లే చేస్తున్నారు.

'ఎనిమిదిగంటల మూడు నిమిషాలు... సిస్టం లాగౌట్ చేసి సీట్లోంచి అపర్ణ లేచింది. నెమ్మదిగా ఒక్కో అడుగూ వేస్తూ లిఫ్ట్ దగ్గరకొచ్చి నిల్చుంది. అలసట తీర్చుకోవడానికన్నట్టు ఒక్కక్షణం ఆగిన తరువాత లిఫ్ట్ బటన్ నొక్కింది. ఎక్కడో సెల్లార్లో సెటిలైన లిఫ్ట్ నెమ్మదిగా కదిలిన సవ్వడి. ఒక్కో ఫ్లోర్ దగ్గర ఆగుతూ... మళ్లీ కదులుతూ వస్తున్న లిఫ్ట్ ఎనిమిది గంటల నాలుగు నిమిషాలకు ఎయిత్ ఫ్లోర్ దగ్గర ఆగింది. డోర్ తెరచుకుని లోనికి వెళ్లిన అపర్ణ గ్రౌండ్ ఫ్లోర్ బటన్ నొక్కుతుండగా... 'ఎక్స్ క్యూజ్ మీ...' అన్న పిలుపు వినిపించింది. ఆ తరువాత... పరుగు పరుగున వచ్చిన ఓ ఆగంతకుడు హడావుడిగా లిఫ్ట్ డోర్ తెరచి లోనికి ప్రవేశించాడు.

అంతలోనే... హడలెత్తించే మ్యూజిక్ తో 'అ... ప్పు... డేం... జ... రి... గిం... ది?' అంటూ స్క్రీన్ పై గ్రాఫిక్స్ ప్లేట్స్ పడ్డాయి.

ఆ తరువాత స్క్రీన్ పై ప్రత్యక్షమైన యాంకర్ ఆసక్తి కలిగిస్తూ చెప్తోంది. 'ఇప్పుడు ఆ లిఫ్టులో ఇద్దరే ఇద్దరు. ఒకరు అపర్ణ... మరొకరు ఆగంతకుడు. ఆ రాత్రి అపర్ణ కంపెనీ క్యాబ్ ఉపయోగించలేదు. ఆ తరువాత ఆమె కనిపించనూ లేదు. ఏం జరిగి వుంటుంది? ఎవరైనా ఆమెను కిడ్నాప్ చేశారా? అపర్ణ అపహరణలో ఆగంతకుడి పాత్ర ఏమైనా వుందా? గ్రౌండ్ ఫ్లోర్ కి వచ్చిన తరువాత కూడా ఆ ఆగంతకుడు అనుసరించాడా? అతడితో అపర్ణకు అంతకు ముందే పరిచయం వుందా? అది కేవలం పరిచయమేనా... లేక అంతకు మించిన స్నేహం... మనసిచ్చి పుచ్చుకోవడంలాంటి దగ్గరతనం కూడా వుందా? ఆ రాత్రి వాళ్లిద్దరూ కలిసే వెళ్లారా? వెళితే...ఎక్కడికి వెళ్లారు? ఇలా ఈ కేసులో ఎన్నో ప్రశ్నలు... మరెన్నో చిక్కుముడులు... వాటన్నింటికీ సమాధానం వెదికే ప్రయత్నం చేద్దాం! ఒక చిన్న బ్రేక్ తరువాత...'

ఆ వెంటనే టీవీ స్క్రీన్ ని వరుస యాడ్స్ ముంచెత్తాయి.

క్యాబిన్ లో కూర్చుని ఆ ప్రోగ్రాం చూస్తున్న ఇన్ పుట్ ఎడిటర్ సుధామ తన ఎదురుగా వున్న క్రైం రిపోర్టర్ తేజతో అన్నాడిలా... 'ఈ క్రైం బులెటిన్ కి వరలక్ష్మి యాంకరింగ్ సూపర్బ్...'

'కరెక్ట్ చెప్పారు. అందుకే మన క్రైం బులెటిన్ కి ఎంతో క్రేజ్' అన్నాడు తేజ.

'అవును... ఆ బులెటిన్ కి గ్లామరూ, గ్రామరూ వరలక్షమే! కేవలం వరలక్ష్మిని ఫాలో అవ్వడం కోసమే నెత్తుర్రోడే క్రైం బులెటిన్ ని ఇంట్రెస్ట్ గా చూస్తున్నారు.' సుధామ చెప్తూంటే 'వెల్ కం బ్యాక్' అంటూ స్క్రీన్ పై మళ్లీ యాంకర్ ప్రత్యక్షమై 'క్రైం కహానీ' షురూ చేసింది.

సరిగ్గా అదే సమయంలో క్యాబిన్ లో ఫోన్ రింగైంది.

'ఎక్కడున్నారు?' బాస్ నరసింహం గొంతు అది.

'క్యాబిన్ లోనే ఉన్నా సర్... అర్జెంటా?'

"ఓసారి నా దగ్గరకు రండి! అన్నట్టు... క్రైం రిపోర్టర్ తేజని తీసుకుని రండి!" అవతలివైపునుండి హుకుం జారీ అయింది."అపర్ణ అపహరణకు గురై ఆరు రోజులైనా ఆచూకీ తెలలేదు. సైబర్ సిటీ పరిసరాల్లోని సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా పోలీసులు సాక్ష్యాల్ని సేకరించే పనిలోపడ్డారు. ఇంతకీ అపర్ణని కిడ్నాప్ ఎవరు చేశారు?" వరుస ప్రశ్నల్ని వరలక్ష్మి సంధిస్తూండగా సుధామ, తేజ క్యాబిన్ లోంచి బయటకొచ్చారు.

"బాస్ ఎందుకు పిలిచినట్టు?"

"కలవబోతూ కారణం, తినబోతూ రుచి అడగడం కరెక్ట్ కాదనుకుంటా!" అన్నాడు సుధామ.

"నన్నూ తీసుకురమ్మన్నారంటే..." తేజ కళ్లల్లో చిన్నపాటి బెదురు.

కారణం...కోట్లుపెట్టుబడి పెట్టిన ఛానెల్ ఓనర్ నరసింహం. ఒకే దేహంలో నరుడినీ, సింహాన్నీ పకడ్బందీగా ఇమిడ్చిన వ్యక్తి. అనీ అనుకూలిస్తేనరుడు... తేడా వస్తే జూలు విదిల్చి పంజా విసిరే సింహమే అవుతాడు.

భయంభయంగానే సింహం బోనులోకి అడుగుపెట్టారిద్దరూ! నరసిమ్హానికి నలభై ఏళ్లుంటాయి. రియల్ ఎటేట్ రంగలో సంపాదించిన సొమ్ముల్ని తీసుకొచ్చి సొంతంగా ఛానెల్ సిక్స్ టీన్ న్యూస్ ఛానెల్ ప్రారంభించాడు. పోటీ ఛానెల్స్ కన్నా స్క్రీన్ క్వాలిటీలో, కంటెంట్లో తన ఛానెల్ భిన్నంగా ఉండాలనే తాపత్రయం అతడిలో అనుక్షణం కనిపిస్తూంటుంది.

ఛానెల్ కి సీఈఓ అంటూ బాధ్యతాయుతమైన ఓ వ్యక్తిఉన్నా ప్రతి ఎంప్లాయీతో ఇంటరాక్ట్ అయి విషయాలను సేకరించడం నరసింహంలో ప్రత్యేకత. మరీ, ప్రత్యేకించి ప్రోగ్రామింగ్ డిజైనింగ్ లో తన ఆలోచనల్ని ఇన్ పుట్, ఔట్ పుట్ ఎడిటర్లతో ఎప్పటికప్పుడు పంచుకుంటూంటాడు. "అపర్ణ మిస్టరీ ఇంకా వీడలేదా?" ప్రశ్న సంధించాడు నరసింహం క్యాబిన్ లోకి వచ్చిన సుధామ, తేజని చూస్తూ

"ఊహూ!" తల అడ్డంగా ఊపారిద్దరూ!

"తెలికుండానే హోఫెనవర్ బులెటిన్ రన్ చేసున్నారా?" గయ్యిమన్నాడు.

"స్టేట్ లో హాట్ టాపిక్ కదా... రేటింగ్ ఉంటుందని..." నసిగాడు సుధామ.

"ఇంతకీ ఆ అమ్మాయి ఏమై వుంటుంది?"

"బహుశా..." అన్నాడు తేజ. "ఊ ... బహుశా!" చెప్పమన్నట్లు చూసాడు నరసిం హం .

"అందమైన ఆడపిల్ల.ఎం ఎన్ సీ లో జాబ్ చేస్తోంది . ఇంటినుంచి బయటకొస్తేమధ్యలో ఎంతోమంది పోకిరీలు. అంటే ... ఎప్పుడైనా ఎవరికైనా ఒంటరిగా చిక్కే అవకాశాలూ ఎక్కువే. టైం చూసి ఎవరో కిడ్నాప్ చేసుంటారు " మనసులో ఉన్న మాట కక్కేసాడు తేజ ."చేసి..."కొత్తస్క్రీన్ ప్లేరైటర్ని పాత ప్రొడ్యూసర్ చూసినట్లు ఓ లుక్కేసాడు నరసిం హం తేజావైపు .... ఇంకా చెప్పమన్నట్లు. "ఏముంది ...ఏ తుప్పల్లోకో తీసుకెళ్లి ఆ కాస్తా అయిందనిపిస్తారు " అనేసాడు తేజ నోరు జారి .

"అంటే..." అర్థం కానట్టు మళ్లీ ఓ చూపు.

"అదే సార్ .. వయసులో ఉన్న ఒంటరి ఆడపిల్లచిక్కితే ఆకతాయిలేం చేస్తారో ...అదే చేస్తారు . అంటే... అత్యాచారం . అపర్ణ కిడ్నప్ జరిగి అప్పుడే ఆరురోజులైంది ఇప్పటికి ఏ ఇంఫర్మేషన్ లేదంటే అంతా అయిపోయిదని అర్థం చేసుకోవాల్సిందే. అత్యాచారంతోపాటు ఆధారాలు లేకుండా చేసేందుకు హత్య కూడా చేసుండొచ్చు. పోలీసులూ ఇదేఅనుమానిస్తున్నారు"

"అపర్ణ పేరెంట్స్ ఏమంటున్నారు?"ఏమంటారు? కంటికీ మంటికీ ఏకధారగా ఏదుస్తున్నారు. మా అమ్మాయి బంగారం. ఎవరిజోలికి పోదు. ఏపాపిష్టివాడి కన్ను పడిందో .. ఆమె బతుకు బుగ్గయిందని లబోదిబోమంటున్నారు. ఈ దేశం లోని ఆడపిల్లల తల్లితండ్రులు అంతకన్నా ఏం చేయగలరు?" చెప్తున్నాడు తేజ.

ఇంతలో ...డోర్ తెరుచుకుని క్యాబిన్ లోకి వచ్చిన ఆఫీస్ బాయ్ కప్పుల్లో కాఫీ ఆ ముగ్గురికీ అందించాడు.

తీసుకోమ్మన్నట్లు సైగ చేసి తనో కప్పు అందుకున్నాడు నరసిమ్హం.

"ఓ కేసు ఎన్నాళ్ళకి తేలుతుంది? కొద్ది నిముషాల విరామం తరువాత నరసిమ్హం అడిగాడు మళ్ళీ, ఎన్నాళ్ళయినా పట్టొచ్చు... పోలీస్ కేస్ కదా" చెప్పాడు సుధామ.కొన్నాళ్ళ తరువాత క్లోజ్ కూడా చేయొచ్చు".. ఎన్నడూ లేనిదీ.. ప్రత్యేకించి అపర్ణ కేసుపై బాస్ ఎందుకంత ఇంట్రెస్ట్ చూపిస్తున్నాడో ఆ ఇద్దరికీ అర్ధం కావడంలేదు.


"ఎప్పటికీ తేలకపోవచ్చు అన్నమాటే కదా! మళ్ళీ నరసిమ్హం అన్నాడు.అమ్మాయి కిడ్నాపర్లు దొరక్క ఎంతకాలం కేసుని లైవ్ లో వుంచుతారు. అందుకే ఓ ముహూర్తం లో ఫైల్ ని అటకెక్కించేస్తారు. ఇలా పోలీస్ స్టేషన్ లలో మగ్గుతున్న కేసులెన్నో ? చెప్పాడు తేజ.అలాంటి కేసులెన్ని వుంటాయి?

చాలా.. ఏడో అంతస్తు టెర్రస్ పై నుంచి పడిపోయి మృతి చెందిన వాగ్దేవి ప్రొడక్షన్ క్రియేటివ్ హెడ్ ప్రతిమ కేసు సంచలనం సృష్టించింది. ఆమెది హత్యో, ఆత్మ హత్యో ఆరు నెలలైనా ఇప్పటికీ తేలలేదు..." చెప్తుంటే తేజ కళ్ళల్లోప్రతిమ బొమ్మ కదిలింది.

"హాయ్..అంటూ ఆమె మళ్ళీ ఇప్పుడు కొత్తగా తనను పలకరించినంత హాయి.

ఊ... తర్వాత" బాస్ మాటలతో మళ్ళీ ఈ లోకం లోకి వచ్చాడు తేజ.

ఓ సీరియల్ షూటింగుకి విశాఖ వెళ్ళి అక్కడే హోటల్ రూము లో మర్డరైన టీవీ ఆర్టిస్టు సుజి కేసు కూడా మిస్టరీగానే వుంది. నాగార్జునసాగర్ విహారయాత్రకెళ్ళిన ఇంజనీరింగ్ స్టూడెంట్  అరుణ మృతి సెన్సేషనే ఇలా తనకు గుర్తున్న కేసులన్నింటినీ గడ గడా అప్పజెప్పేస్తున్నాడు తేజ.



ఇంతలో... చాంబర్‌లో మ్యూట్‌లో ఉన్న టీవీ స్క్రీన్‌పై బ్రేకింగ్ పడిరది. తెలుసుకుందామనే కుతూహలంతో రిమోట్ తీసుకుని వాల్యూమ్ పెంచాడు నరసింహం.

చెవులు దద్దరిల్లే మ్యూజిక్ నేపథ్యంలో యాంకర్ చెప్తోంది....“ఇప్పుడే మనకో బ్రేకింగ్ న్యూస్ అందుతోంది. సీఎం కుటుంబ సభ్యులు తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఇవాళ తెల్లవారుజామునే తిరుమల చేరుకున్న సీఎం దంపతులు కొడుకు, కూతురితో సహా శ్రీవారిని దర్శించుకున్నారన్న బ్రేకింగ్ న్యూస్ మనకందుతోంది....”యాంకర్ చెప్తుండగా స్క్రీన్‌పై ‘తిరుమలలో సీఎం...శ్రీవారిని దర్శించుకున్న సీఎం దంపతులు...పూర్ణకుంభంతో సీఎంకు స్వాగతం...సీఎం ప్రత్యేక దర్శనం సందర్భంగా తిరుమలలో భక్తుల ఇక్కట్లు..”ఇలా వరుసగా అక్షరాలు ప్రత్యక్షమవుతున్నాయి.

ఆ వెంటనే...స్పాట్ విజువల్స్. శ్రీవారి ఆలయంలో సహా...సీఎంకు పూర్ణకుంభంతో స్వాగతం చెప్పిన అధికారులు, పూజారుల్ని విజువల్స్‌లో చూపిస్తుండగా..యాంకర్ చదివిందే మళ్లీమళ్లీ చదువుతోంది.

“అద్సరే...తిరుమలలో సీఎం బ్రేకింగేంటయ్యా? ఏడుకొండలవాడికే ఇంత ఇంపార్టెన్స్ ఇవ్వడం లేదు?” చిరాకు పడుతూ చానెల్ మార్చాడు నరసింహం.

ఆ చానెల్‌లోనూ అదే బ్రేకింగ్ న్యూస్.

“తిరుమలలో సీఎం...శ్రీవారిని దర్శించుకున్న సీఎం దంపతులు...పూర్ణకుంభంతో సీఎంకు స్వాగతం” అక్షరం పొల్లు పోకుండా అదే ఇన్‌ఫర్మేషన్.

“ఇదంతా కామనే సార్...ప్రతీ చానెల్ మరో చానెల్‌ని కాపీ కొడుతూనే ఉంటుంది...స్క్రోలింగ్‌లన్నీ అన్ని చానెల్స్‌లోనూ ఇంచుమించు ఒకేలా ఉంటాయి...” సుధామ అంటుంటే ‘చాలన్న’ట్లు చూసాడు నరసింహం.

ఆ తర్వాత`“అపర్ణ ఇన్సిడెంట్ తెలిసిన తర్వాత ఏం చేసాం?”అడిగాడు.

“ముందు బ్రేకింగ్‌న్యూసిచ్చాం. తర్వాత ప్యాకేజీ చేసాం. అంటే...ఇన్సిడెంట్ వివరాల్ని అందిస్తూ యాంకర్, వాయిస్‌ఓవర్, విజువల్స్‌తో కూడిన స్టోరీ అన్నమాట. ఆ తర్వాత...ఈమధ్య జరిగిన ఇలాంటి ఇన్సిడెంట్స్‌ని మరోసారి గుర్తుచేస్తూ ఫోకస్ పేరుతో హాఫెనవర్ స్పెషల్ స్టోరీ ప్రైమ్‌టైమ్‌లో టెలికాస్ట్ చేసాం. మళ్లీ ఇందాక క్రయిం బులెటెన్‌లో అపర్ణ కేసు పూర్వపరాల్ని వివరిస్తూ ప్రజెంట్ చేసాం...” చెప్పాడు సుధామ.“ఇదే కేసు మరో ఆర్నెల్లకీ ఇలాగే ఉంటే...అప్పుడేం చేస్తారు?”

‘‘పోలీసులే కేసు మూసేస్తారు. మనకీ ఇన్సిడెంట్‌తో పనేం ఉంటుంది? మళ్లీ ఇలాంటిదేదో జరిగినప్పుడు ఖాకీల్ని ఎండగడుతూ స్టోరీ చేయడానికి అపర్ణ ఇన్సిడెంట్ కూడా పనికొస్తుంది. అందుకే, విజువల్స్‌తో సహా లైబ్రరీలో భద్రపరుస్తాం’’

‘‘అది చాలదు…’’అంటూ తేజవైపు చూసాడు నరసింహం.

‘‘క్రయిం రిపోర్టర్ అంటే ఒంటిమీద ఖాకీడ్రస్ లేని పోలీస్ ఆఫీసర్. ఆ డెడికేషన్‌తోనే వర్క్ చేయాలి. అర్ధాంతరంగా పోలీసులు వదిలేసిన సెన్సేషనల్ కేసులన్నీ క్రయిం రిపోర్టర్లే దుమ్ము దులపాలి. విపరీతమైన ఒత్తిడిలో ఉన్న పోలీసులిచ్చిన అరకొర సమాచారంతో న్యూసిస్తే సరిపోదు. పాతకేసులన్నీ తిరగదోడాలి…’’ అన్నాడు నరసింహం.

అర్ధం కానట్టు అతడివైపు ఇద్దరూ చూసారు.

‘‘ఎప్పుడో ఓ క్రయిం జరిగుంటుంది. అగ్నికి ఆజ్యం పోసినట్టు మన మీడియా ఓ రెండ్రోజులు విపరీతమైన కవరేజ్ ఇస్తుంది. ఆ తర్వాత అంతకుమించిన ఇన్సిడెంట్ రావడంతో అక్కడితో దాన్ని ఆపేస్తుంది. అయితే, మనమిచ్చిన కవరేజ్‌ని జనం మరిచిపోరు. ఓ డెయిలీ సీరియల్ అర్ధాంతరంగా ఆగిపోయినట్టు ఫీలవుతారు. ఫలానా క్రయిం ఇన్సిడెంట్‌లో ఇన్‌వాల్వ్ అయిన వ్యక్తులేమయ్యారు…ఇప్పుడెక్కడున్నారు? అసలు దోషులు పట్టుపడ్డారా?శిక్ష పడిరదా? ఆ శిక్ష ఎన్నాళ్లు? ఏ జైళ్లో ఇప్పుడున్నారు?

ఇలాంటి సందేహాలెన్నో వ్యూయర్స్‌కి కలుగుతుంటాయి. మనం కవర్ చేసిన క్రయిం ఇన్సిడెంట్స్‌కి సంబంధించిన క్లయిమాక్స్ చెప్పాల్సిన బాధ్యత మనదే కదా! అందుకే…పాత క్రయింల కోసం కొత్త ప్రోగ్రాం మొదలెట్టాలి’’ చెప్తున్నాడు నరసింహం. శ్రద్ధగా వింటున్నారు సుధామ, తేజ.

‘‘అసలు ఆ క్రయిం సవివరంగా తెలియజేస్తూ పోలీస్ ఠాణాలో ప్రజెంట్ స్టేటస్‌ను వివరించాలి. సంఘటనకు సంబంధించిన విజువల్స్…కేసు డీల్ చేస్తున్న పోలీస్ అఫిషియల్స్ ఇంటర్వ్యూలు, ఫామిలీ మెంబర్ల రియాక్షన్లతో స్పెషల్ క్రయిం బులెటెన్ ప్లాన్ చేయండి. ప్రతి సన్డే ప్రయిం టైమ్‌లో టెలికాస్టయ్యేలా చూడండి. తేజా… అక్షరాల్లో అగ్ని పుట్టించు. మాటల్లో మందుపాతర్లు దట్టించు. మన చుట్టూ ఇన్ని క్రయింలు జరుగుతున్నా పరిష్కరించడంలో చేవచచ్చిన ఖాకీలకు

మన ప్రోగ్రామ్ సవాల్ కావాలి. ఈ బులెటెన్ ఖాకీల్ని ఉరుకులు పరుగులు పెట్టించాలి. మనం డీల్ చేసే ప్రతి కేసు పరిష్కరించేదాకా పోలీసులకు నిద్రకరువవ్వాలి. ఈ ప్రోగ్రామ్‌కి మంచి పేరు పెట్టండి. ప్రోమోస్ రెడీ చేయండి. అన్నట్లు..ఫస్ట్ బులెటెన్‌కి ఏ ఇన్సిడెంట్ తీసుకుందాం'' అడిగాడు నరసింహం.

''విశాఖలో మర్డరైన టీవీ ఆర్టిస్ట్ సుజ కేసు...'' సూచించాడు తేజ. అతడికెన్నాళ్లగానో విశాఖ సముద్రాన్ని చూడాలని ఉంది. స్వామికార్యం..స్వకార్యంలా వెళ్లిరావచ్చనుకున్నాడు. అందుకే, ఆ ఇన్సిడెంట్ బాస్ దృష్టికి తెచ్చాడు.

''అదీ చేద్దాం. అంతకన్నా ముందుగా...'' అంటూ టేబుల్‌పై ఉన్న కవర్లోంచి ఓ ఫోటోని బయటకి తీసాడు నరసింహం.''ఈ అమ్మాయి మీకు తెలుసు కదా?'' అడిగాడు ఫోటో చూపిస్తూ.

నింగి నుంచి నేలకు దిగొచ్చిన ఓ తారక ముచ్చటపడి కెమెరాకు ఫోజిచ్చినట్లుందా ఫోటో. అందమైన షిఫాన్ చీరలో ఒద్దికగా ఇమిడిపోయిన పాతికేళ్లప్రాయం. కనురెప్ప వాలనీయకుండా కనికట్టు చేసే ఆకర్షణ ఆమె సొంతం. గుండెల్ని సూటిగా తాకి...ఊపిరాడకుండా ఉక్కిరిబిక్కిరి చేసే తుఫాన్ సోయగం. అల్లనల్లన కదిలే ముంగురులు...నుదుటిపై దీపంలా వెలుగుతున్న చిన్ని బొట్టు. ఎర్రెర్రని పెదాలకొమ్మలపై విరబూస్తున్న తెల్లని చిర్నవ్వుల మల్లెలు...విశాల నేత్రాలకు హద్దులు గీస్తున్న కాటుక రేఖలు...ఒక్కమాటలో చెప్పాలంటే...ఆమె ఓ సమ్మోహనాస్త్రం.''ఇంతకీ ఈమె ఎవరో గుర్తుపట్టారా?'' అడిగాడు నరసింహం.

''మరిచిపోయేంత అందమా ఆమెది. ఆమె ప్రతిమ'' అన్నాడు తేజ.

''ఔను... ప్రతిమే. వాగ్దేవి ప్రొడక్షన్స్ క్రియేటివ్ హెడ్. ట్వంటీఫైవ్ ఇయర్స్. ఫిల్మ్ ఇండస్ట్రీలో చేరి సెలబ్రెటీ ఐడెంటిటీని తెచ్చుకుంది. అందమైన అమ్మాయిలు హీరోయిన్లే అవుతారు. కెమెరా వుమెన్‌గా, క్రియేటివ్ జీనియస్‌గా రాణించడం అరుదు. ప్రతిమ అలా కాదు. ముట్టుకుంటే మాసిపోయేంత అందం ఉన్నా...బ్రెయిన్‌నే నమ్ముకుంది. రీళ్లను చుట్టేసే ఫార్ములా సిన్మాలకు భిన్నంగా ఫీల్‌గుడ్ మూవీస్‌ని ప్లాన్ చేసింది. లెస్ ఇన్వెస్ట్‌మెంట్...మోర్ ఇన్‌కం ఫార్ములాతో న్యూ వేవ్ క్రియేట్ చేసింది. తన ప్రాజెక్ట్‌లతో ఇండస్ట్రీనే హడలెత్తించింది. అంత క్రియేటివిటీని చూసి ఆ క్రియేటరే ముచ్చటపడ్డాడేమో? అర్ధాంతరంగా తనువు చాలించింది. ఆమె డెత్ సీక్రెట్ ఇప్పటికీ మిస్టరీగానే ఉంది. ఆ మిస్టరీని మన చానెల్ ఛేదించాలి. చనిపోవడానికి కొద్ది రోజుల ముందు మీడియాకిచ్చిన ఇంటర్వ్యూలో బయటకి కనిపించని శత్రువులు తనకూ ఉన్నారని చెప్పుకొచ్చింది. ఆ శత్రువులెవరో కనిపెట్టాలి'' అన్నాడు నరసింహం ఆవేశంగా.

‘‘తప్పకుండా సార్...అన్నట్టు తను మన చానెల్‌కి ఇంటర్వ్యూ ఇచ్చింది. ‘బ్యూటీ విత్ బ్రైన్’ పేరుతో ఆ ఇంటర్వ్యూ చేసింది నేనే. కానీ, దురదృష్టం. ఆ ఇంటర్వ్యూ చూసుకోకుండానే ఆమె చనిపోయింది’’ తేజ మాటల్లో ఆమె పట్ల ఆరాధన వ్యక్తమైంది.

‘‘మనం చేసే ఫస్ట్ క్రయిం స్పెషల్ బులెటెన్ ఈ అమ్మాయి కేసునే ఇన్విస్టిగేట్ చేయాలి. ఆ అమ్మాయి ఎందుకు మరణించింది. ఆమె చావుకి ముహూర్తం పెట్టిందెవరు? హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందా? లేక, నిజంగానే ఆమె ఆత్మహత్య చేసుకుందా? ఆమె చనిపోవడం వెనుక ఉన్న క్రిమినల్స్ ఎవరు? ఈ నిజాలు నిగ్గు తేల్చాలి. అమ్మాయిల మరణాలు ఖాకీఠాణాల్లో మిస్టరీలుగా మారకూడదు....తేజా! ప్రతిమ మరణం వెనుక మిస్టరీ ఛేదించు’ ఉత్సాహపరిచాడు నరసింహం మీటింగ్ ముగిసిందన్న సంకేతంలా కుర్చీలోంచి లేస్తూ.

‘‘ప్రతిమ కేసుపట్ల బాస్‌కెందుకంత ఇంట్రస్ట్? ప్యాకేజ్ ఎండ్‌వాయిస్‌లో వాయిస్‌ఓవర్ ఆర్టిస్ట్ ఆనవాయితీగా వ్యూయర్స్‌కి చెప్తున్నట్టు...ఈ డౌట్ తీరాలంటే మరికొంత కాలం ఆగాల్సిందేనా?’’ లోలోన నవ్వుకున్నాడు సుధామ.

ఓ ఆగంతకుడెవరో సెక్యూరిటీ దగ్గర హల్చల్ చేస్తున్నాడు. దురుసుగా ప్రవర్తిస్తూ ఆఫీసులోనికి చొరబడేందుకు ప్రయత్నిస్తున్నాడు. తేజ తన క్యాబిన్‌లో కూచుని వర్క్ చేస్తూ యధాలాపంగా అద్దాల కిటికీలోంచి కిందికి చూపు సారిస్తే కనిపించిన దృశ్యమది. వెంటనే ఫోనందుకుని సెక్యూరిటీకి కాల్ చేసాడు తేజ.

‘‘సర్...’’ అన్నాడు సెక్యూరిటీ నుంచి ఓ వ్యక్తి.

‘‘ఎవరది...ఏంటా గొడవ?’’ అడిగాడు తేజ.

‘‘ఎవరో నాగరాజుగారట. యాంకర్ వరలక్ష్మిని ఇప్పటికిప్పుడే కలుసుకోవాలనుకుంటున్నాడు’’ చెప్పాడతడు.

‘‘ఎందుకు?’’

‘‘ఏమో? అర్జంట్‌గా మాట్లాడాలంటున్నాడు. వరలక్ష్మి ఆఫీసులో లేదంటే కసురుకుంటున్నాడు. బలవంతంగా లోనికి

వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. అడ్డుకోబోతే బండబూతులు తిడుతున్నాడు” సెక్యూరిటీ అతను చెప్తుంటే ఆ ఆగంతకుడు అతడి చేతిలోంచి రిసీవర్ లాక్కోవడం కనిపించింది తేజాకి.

“మీకెవరు కావాలి?” అడిగాడు తేజ.

“యాంకర్ వరలక్ష్మి..”

“ఆవిడ మీ రిలెటివా, ఫ్రెండా, క్లాస్‌మేటా?”

“తను నాకేం కాదు”

“మరి, ఎందుకు కలుసుకోవాలనుకుంటున్నారు?”



“తెలిసీ తెలీకుండా చానెల్‌లో నా గురించి అవాకులు, చవాకులు పేలుతుంటే విషయం కనుక్కుందామని వచ్చానిక్కడికి” కోపంతో ముక్కు పుటాలెగరేస్తూ అరిచి మరీ చెప్తున్నాడతడు.

“నెమ్మదిగా ఫోన్‌లో మాట్లాడండి. అంతలా అరిచి మీరు శ్రమ పడక్కర్లేదు. ఇంతకీ మీరేమంటారు? యాంకర్ వరలక్ష్మిని కలవాలంటారు అంతేనా?”

“అవును...”

“మీకో సంగతి తెలీదు. ఆవిడ ఈ చానెల్‌లో ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివే యాంకర్ మాత్రమే. ఆవిడ్ని కలుసుకుంటే

మీ సందేహాలు తీరవు. అసలు మీ సమస్యేంటో చెప్తేపరిష్కారం దొరుకుతుంది. ఇంతకీ, వరలక్ష్మి మీగురించి మీరనుకున్న అవాకులు, చవాకులు ఏ ప్రోగ్రామ్‌లో పేలింది…'' అడిగాడు తేజ.

''అదేదో క్రయిం బులెటెన్. ఎవరో ఎక్కడో అదృశ్యమైతే ఆ నేరాలు, ఘోరాలు నా కంటగడతారేంటి?'' మళ్లీ అరిచాడతడు. క్రయిం బులెటెన్ అనేసరికి తనకు సంబంధించి వ్యవహారమేనని తేజాకి అర్థమైంది.

''సెక్యూరిటీకి ఫోన్ ఓసారివ్వండి'' అని అతడితో చెప్పి ఫోన్ సెక్యూరిటీ అందుకోగానే…''అతడ్ని నా క్యాబిన్‌లోకి పంపించు'' అంటూ ఆదేశించాడు తేజ. మరో అయిదు నిముషాల్లో అతడు తేజా క్యాబిన్‌లో ఉన్నాడు. వయసు పాతికేళ్లలోపుంటాయి. టక్ చేసున్నాడు. కోపం మనిషిని స్థిరంగా నిలవనీయదన్న విషయాన్ని అతడి ప్రస్తుత పరిస్థితి చూస్తే ఇట్టే అర్థమవుతుంది.

''రండి…కూచోండి'' ఆహ్వానించి తనెదురుగా ఉన్న కుర్చీని చూపించాడు తేజ.

''నేను కూచోడానికి రాలేదు. విషయం తేల్చుకోవడానికి వచ్చాను''

''అదే తేల్చుకుందురుగాని. ఆ తేల్చుకోవడానికైనా కాస్త మాట్లాడుకోవాలి కదా! అందుకే, కూల్‌గా కాసేపు కూచుంటే అన్ని విషయాలు తేలతాయి'' అంటూ కాలింగ్ బెల్ నొక్కగానే వచ్చిన ఆఫీస్ బాయ్‌కి చాయ్ ఆర్డరిచ్చాడు తేజ. ఎదురుగా ఉన్న కుర్చీలో అతడు కూచుంటూనే `''నాకు మీ మర్యాదలేం అక్కర్లేదు'' అన్నాడు కటువుగా.

''మీరు చాయ్ తాగకండి. మీపేరు చెప్పుకుని మరో కప్పు నే తాగుతాను'' అన్నాడు తేజ నవ్వేసి. తర్వాత `''ఇప్పుడు చెప్పండి మీ సమస్యేంటో?'' అడిగాడు.

''సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అపర్ణ స్టోరీ మీరు ప్లే చేసారు కదా! ఇక, అప్పట్నుంచి నాకు ప్రాబ్లెమ్ స్టార్టయింది. ఓపక్క పోలీసులు, మరో పక్క ఇరుగుపొరుగువాళ్లంతా నన్ను దోషిని చూసినట్లు చూస్తున్నారు. ఇక, ఖాకీలైతే ఇన్విస్టిగేషన్, ఇంటారేగాషన్‌పేరుతో నిత్యం వేధిస్తున్నారు. ఇంతకీ నేను చేసిన నేరమేంటి? ఆరోజు ఎయిత్ ఫ్లోర్‌లో ఆమెతో లిఫ్ట్ షేర్ చేసుకోవడమే పాపమై నన్ను వెంటాడుతోంది'' కన్నీరొక్కటే తక్కువన్నట్లులబోదిబోమంటున్నాడు. మీడియా దృష్టిలో పడాలని చాలామంది కోరుకుంటుంటారు. తద్వారా సమాజంలో పేరుప్రతిష్టల్ని సముపార్జించాలని చూస్తుంటారు.

అయితే, తమగురించి ప్రచారమంతా పాజిటివ్‌గానే సాగాలని ఆశిస్తారు. అభిలషిస్తారు. నెగిటివ్ అంశాలతో తమ పేరు ముడిపడి మీడియాలో ప్రసారమైతే, అందులోనూ అప్పటివరకూ మీడియాకెక్కని ఓ సామాన్యుడికే ఈ అనుభవం ఎదురుపడితే ఎలా ఉంటుందో ఇతడిని చూస్తే ఇట్టే అర్థమవుతుంది. ఔను...'నలుగురితో నారాయణ, గుంపులో గోవిందా' అనుకుంటూ తనపని తాను చేసుకునే మధ్యతరగతి మనిషి. హైటెక్‌సిటీలోని ఎంఎన్‌సీ ఉద్యోగి. ఓ ఫ్రెండ్‌ని కలిసేందుకు వచ్చి ఇలా పీకల్లోతు చిక్కుల్లో కూరుకుపోయాడు. ఆ ఇన్సిడెంట్ జరిగిన దగ్గర్నుంచి అపర్ణతోపాటు లిఫ్ట్‌లో ఉన్న ఇతడి గురించి మీడియా ప్రముఖంగా ప్రస్తావించింది. అపర్ణ లిఫ్ట్‌లో కనిపించడమే చివరిసారి కావడం, ఆ తర్వాత అదృశ్యమవడంతో సంఘటనకు ప్రాముఖ్యత పెరిగింది. ఆమెతో చివరిసారి లిఫ్ట్‌లో కనిపించిన ఈ వ్యక్తి ఎవరా? అన్నది తీవ్ర ఉత్కంఠగా మారింది. దాంతో, ఇటు మీడియాతోపాటు అటు పోలీసులు కూడా ఇతడి గురించి ఆరాలు తీయడం మొదలెట్టారు. చివరాఖరికి పోలీస్‌స్టేషన్ గడపెక్కాల్సి వచ్చింది.

"చేయని నేరానికి నేనెందుకు శిక్ష అనుభవించాలి? ఆ అపర్ణ ఎవరో నాకు తెలీదు. ఆమె అదృశ్యమవడానికి కారణాలేంటో అస్సలు తెలీదు. అలాంటి నన్ను అపర్ణ అదృశ్యంతో ముడిపెడుతూ వార్తాకథనాలల్లడం, పోలీసులు కూడా అపర్ణ ఏమైంది? ఎక్కడుందంటూ వరుస ప్రశ్నలతో కుళ్లబొడవడం...చాలు. ఈ స్టోరీకి ఇక్కడే ఫుల్‌స్టాప్ పెట్టండి. అపర్ణకీ నాకు ఎటువంటి సంబంధం లేదు. ఆవిడెవరో నాకు తెలీదు. ఈ విషయం మీ మీడియా ద్వారానే ప్రజలకు మళ్లీ చెప్పండి. మీరు సృష్టించిన రభస కారణంగా మానసిక శాంతి కోల్పోయాను. చక్కగా ఉద్యోగం చేసుకునే వాడిని...లీవ్‌లు పెట్టి అజ్ఞాతంలో కూరుకుపోయాను. మా ఇంటి తలుపెవరు తట్టినా హడలి చస్తున్నాను. టీవీస్క్రీన్‌పై కనిపిస్తూ...అపర్ణ అపహరణ లో ఆగంతకుడి పాత్రేమైనా ఉందా? గ్రౌండ్ ఫ్లోర్‌లోకొచ్చిన తర్వాత కూడా అపర్ణని ఆ ఆగంతకుడు అనుసరించాడా? అతడితో అపర్ణకు అంతకుముందే పరిచయముందా? అది కేవలం పరిచయమేనా...లేక, అంతకుమించిన స్నేహం...మనసిచ్చి పుచ్చుకోవడంలాంటి దగ్గరితనం కూడా ఉందా? ఆ రాత్రి వాళ్లిద్దరూ కలిసే వెళ్లారా? వెళ్తే...ఎక్కడికి వెళ్లారు? అంటూ లక్ష యక్ష ప్రశ్నలేసే యాంకర్ వరలక్ష్మిని కలిసి ఇలా నన్నెందుకు వేధిస్తున్నావని అడగాలనే ఇక్కడికి వచ్చాను. ప్లీజ్! నాకూ కనిపించకుండా పోయిన ఆ అపర్ణకు ఏ సంబంధం లేదు..." అంటూ తేజా రెండు చేతులు పట్టుకుని దీనంగా అర్థిస్తున్నాడతడు.

"ఓకే...ఓకే! మీ బాధను అర్థం చేసుకున్నాను. ఎవరో తెలిసి మీపై కక్షగట్టి ప్రిపేర్ చేసిన స్టోరీ కాదది. ఆరోజు లిఫ్ట్‌లో ఆ అమ్మాయితో మీరుండడం కాకతాళీయమే కావచ్చు. కాని, క్రయిం ఇన్వెస్టిగేషన్ అన్ని కోణాల నుంచి సాగుతుంది కదా! అసలు విషయం తేలేవరకూ ఆ ఇన్సిడెంట్‌లో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో భాగస్వాములైన ప్రతిఒక్కరూ అనుమానితులే. మీడియాలో మీ ప్రస్తావన రావడం బట్టే కదా...ఆమెతో సంబంధం లేదనే వివరణ ఇచ్చుకునేందుకు మీకు వీలు చిక్కింది. ఎదురైన ప్రతి సమస్యలోనూ పరిష్కారం వెదకాలి కాని, ప్రతిదాన్నీ సమస్యగా చేసుకోకూడదు" అన్నాడు తేజ ఓదార్పుగా.

“ఒడ్డున ఉన్నవాళ్లు ఎన్నయినా చెప్తారు. ఈతరానివాడిని. నీళ్లలో మునిగి ఊపిరాడక కొట్టుమిట్టాడుతున్నాను. ప్లీజ్, సేవ్‌మీ!” అన్నాడతడు.

“ఒక్కసారి వెనక్కి తిరిగి టీవీ స్క్రీన్‌పై మా చానెల్ చూడండి. స్క్రోలింగ్‌లోని అక్షరాలు చదవండి” అన్నాడు తేజ.

“సంచలనం సృష్టించిన అపర్ణ కేసులో మరో ట్విస్ట్. అపర్ణ అదృశ్యమైన ఆరాత్రి లిఫ్ట్‌లో చివరిసారి ఆమెతో గడిపిన అజ్ఞాతవ్యక్తి మన స్టూడియోలోనే ఉన్నారు. అపర్ణ అదృశ్యంతో తనకేమీ సంబంధం లేదంటున్న ఆ వ్యక్తి చెప్పే సంచలన విశేషాలు మరికాసేపట్లో...” స్క్రోలింగ్‌లో అక్షరాలు వేగంగా కదులుతున్నాయి.

“ఇప్పుడే మీతో మాట్లాడుతున్నా కదా...అప్పుడే ఆ అక్షరాలు”

“మీతో మాట్లాడుతూనే స్క్రోలింగ్ డిపార్ట్‌మెంట్‌కి మెసేజ్ పెట్టా. వెంటనే స్క్రీన్‌పై డిస్‌ప్లే అయింది”చెప్పాడు తేజ.

“మళ్లీ అదేం ట్విస్ట్. ఆ అమ్మాయితో నాకే సంబంధం లేదని ఓపక్క నేచెప్తుంటే...ఆ రాత్రి లిఫ్ట్‌లోల చివరిసారి ఆమెతో గడిపిన అజ్ఞాత వ్యక్తి..అంటూ మళ్లీ నన్ను ఇరికిస్తున్నారు. ఆమె గురించి అస్సలు నాకేం తెలిని నేను సంచలన విశేషాలు ఏం చెప్తాను?” అడిగాడతడు.

“మీరు ఏం చెప్తే అదే సంచలనం. ఎందుకంటారా? ఆరోజు అపర్ణని చివరిసారి చూసింది మీరు. ఆ తర్వాతే ఆమె కనిపించకుండా  పోయింది. ఆమె కనిపించకుండాపోవడానికి మీరు కారణం కాకపోవచ్చు. కానీ, ఆమె కనిపించిన చివరిసారి ఆమెతో మీరుండడమే మీ ప్రత్యేకత. ఆరోజు ఆమె లిఫ్ట్‌లో ఎలా ఉంది? ఏ డ్రస్ వేసుకుంది. చీర కట్టుకుందా? లేక, పంజాబీ డ్రెస్ వేసుకుందా? ఆరాత్రి డ్యూటీనుంచి లాగౌట్ అయిన ఆ క్షణాల్లో ఆమె మూడ్ ఎలా ఉంది? ఆమె ముఖంలో ఉల్లాసం కనిపించిందా? లేక, ఏదైన బాధతో విలవిల్లాడుతున్నట్లు ఆందోళనగా ఉందా? ఇలాంటి చిన్నిచిన్ని ప్రశ్నలకు ఆన్సరిస్తే సరిపోతుంది...” చెప్తున్నాడు తేజ.

“అంటే...మీ దగ్గర న్యాయం జరుగుతుందని, నేనెదుర్కొంటున్న ఓ సమస్యకి పరిష్కారం లభిస్తుందని ఆశించి మీ దగ్గరికి వస్తే...మళ్లీ నన్ను ఊబిలోకి తోస్తున్నారు. ఈ తరహా ప్రశ్నలే పోలీసులూ అడిగారు. వాటికి సమాధానం ఇవ్వలేకనే మిమ్మల్ని ఆశ్రయించాను. ఇక్కడ మీరు కూడా అవే ప్రశ్నల్తో కుళ్లబొడుస్తున్నారు. పైగా, చానెల్‌లో ఇంటర్వ్యూ అంటూ

కెమెరా ముందుకు లాక్కెళ్తున్నారు. ఖాకీల్ని, జర్నలిస్ట్‌ల్ని నమ్మకూడదని రుజువు చేస్తున్నారు...'' ఆవ్యక్తి లబోదిబోమంటున్నాడు.

''అలా బాధపడకండి. ఆ ఇన్సిడెంట్ తర్వాత మీ గురించి నానారకాలుగా అనుకుంటున్న వాళ్లనోళ్లు మూయాలంటే...ఇప్పుడు మీరు కెమెరాని ఫేస్ చేయాల్సిందే. ఇంటర్వ్యూ పేరుతో మా చానెల్ ఇంటరాగేషన్‌ని ఎదుర్కోవాల్సిందే. మేమడిగే క్వశ్చన్లకి ఆన్సరివ్వాల్సిందే. అప్పుడే మీకూ అదృశ్యమైన అపర్ణకి ఏ సంబంధం లేదని కుండబద్దలు కొట్టినట్లు ఈ యావత్ సమాజానికి అర్థమయ్యేట్లు మేం టెలికాస్ట్ చేస్తాం. మీకు తెలిసిన ప్రతి ఒక్కర్నీ ముఖాముఖి కలిసి వివరాలు, వివరణ ఇచ్చే బదులు ఒకే ఒక్కసారి మా స్టూడియోలో మాట్లాడండి. మీపై ఉన్న సర్వ సందేహాలకూ సమాధానం దొరుకుతుంది...''అని నచ్చచెప్పి అతడ్ని స్టూడియోవైపుకి నడిపించాడు తేజ. మరికొద్ది నిముషాల్లోనే ఇంటర్వ్యూ స్టార్టయింది. మీడియా ప్రపంచంలో వార్తా సంచలనాలు సృష్టించడంలో తనదైన ముద్ర వేసుకున్న చానెల్ సిక్స్‌టీన్ అపర్ణ గురించి అస్సలు తెలిని ఓ వ్యక్తిని ఇంటర్వ్యూ చేసి మరీ బుల్లితెర సెలబ్రిటీగా మార్చేసింది. గంటకు పైగా ఆ కార్యక్రమం ప్రసారమైనా... అపర్ణ అపహరణకి సంబంధించి ఒక్క క్లూ అయినా లభించలేదు సరికదా...ఈ ఇన్సిడెంట్‌పై వ్యూయర్స్‌ క్యూరియాసిటీని లైవ్‌లో ఉంచడంలో మాత్రం సెంట్‌పర్సంట్ సక్సెస్ సాధించింది. అపర్ణను లిఫ్ట్‌లో అనుసరించిన వ్యక్తే ఆమె అదృశ్యానికి కారణం కాదంటే... ఈ కథ వెనుక అసలు సూత్రధారి ఎవరు? అన్నదే పోలీసులు ఛేదించాల్సిన ప్రశ్న అనే ముక్తాయింపుతో ఆ ముఖాముఖి ముగిసింది. అన్నట్లు..ఆ వ్యక్తిని ఇంటర్వ్యూ చేసింది ఎవరో కాదు...యాంకర్ వరలక్ష్మి.

''కొత్త కాన్సెప్ట్...కొత్త ప్రోగ్రాం... పాత స్టోరీ'' చిన్న మెదడు చితికిపోయేలా బుర్ర బద్దలు కొట్టుకుంటున్నాడు తేజ.  బాస్ చెప్పిన కాన్సెప్ట్  కాబట్టి...నెర్వస్‌గా ఫీలవుతున్నాడు. ప్రోగ్రామ్‌ని స్పెషల్‌గా తీర్చిదిద్దాలన్న తపనతో తల్లడిల్లిపోతున్నాడు. కానీ..ఎక్కడ, ఎలా మొదలెట్టాలా అనే విషయంలోనే అతడికి క్లారిటీ మిస్సవుతోంది.

ఎవరికీ తెలిని విషయం అందరికీ చెప్పడం తేలికే. అందరికీ తెలిసిన విషయం ఒక్కరినైనా ఒప్పించేలా చెప్పడానికి కావల్సినంత క్రియేటివిటీ కావాలి. పాతస్టోరీ రీప్లే చేస్తున్నట్లు తెలిస్తే రిమోట్‌కి పనిచెప్పేస్తారు. ఆడియన్స్‌  చానెల్ స్క్రీన్‌కే అతుక్కుపోవాలంటే...కచ్చితంగా కంటెంట్ కావాలి.

ఫస్ట్ బులెటెన్ కంటెంట్ ఖరారైపోయింది...ఆ ఆలోచన రాగానే  అతడి కళ్లముందు ప్రతిమే కదలాడుతోంది. ప్రతిమ కేసులో సర్వ సమాచారం తనకే కాదు, వ్యూయర్స్‌కి తెలుసు.



అర్ధాంతరంగా ఆమె చనిపోయింది. ఆమెది హత్యో...ఆత్మహత్యో తెలిని అనుమానాస్పద మృతి. ఆ ఒక్క అంశమే ఈ కేసులో మిస్టరీ. బాస్ దాన్నే ఛేదించమంటున్నాడు.

ఎక్కడ్నుంచి ఈ కేసును నరుక్కు రావడం...అదే అంతు పట్టడం లేదతడికి. చానెల్ లైబ్రరీలో ప్రతిమతో తను చేసిన ఇంటర్వ్యూలో పాటు... చనిపోయిన తర్వాత కవర్ చేసిన ప్రోగ్రామ్స్ అన్నీ ఉన్నాయి. కొత్తప్రోగ్రామ్‌కి అవన్నీ బేస్‌గానే పనికొస్తాయి. అయితే, ఫ్రెష్ ఇన్‌ఫర్మేషన్ కావాలంటే..ఆ మిస్టరీ వీడాల్సిందే. ఆమె చనిపోవడానికి అసలు కారణం తెలియాల్సిందే. హత్యే అయితే..నిందితుల్ని నిర్ధారించాలి.ఆత్మహత్యే అయితే...కారణాలు అతికినట్లుసరిపోవాలి. అవన్నీ తేలాలంటే... ఇన్వెస్టిగేషన్ తాజాగా జరగాలి.

ఆ ఇన్వెస్టిగేషన్ స్వయంగా చేయాలంటే తనకున్న ఏకైక బలం చానెల్. క్రయిం రిపోర్టరనే హోదా. ఆ హోదాలోనే ప్రతిమ గురించి మరింత సమాచారం తెలుసుకోవాలి. అంతకు ముందుగా ఇండస్ట్రీలో ఆమె మిత్రులు, శత్రువుల గురించి ఆరా తియాలి.

సరిగ్గా...ఆ క్షణంలోనే ఆఫ్ ది రికార్డ్ గా తనతో కూడా ప్రతిమ చెప్పిన మాటలు గుర్తొచ్చాయి తేజాకి.

"ఈ కార్పొరేట్ పోటీ ప్రపంచంలో ప్రతి క్షణం కనిపించని యుద్ధం జరుగుతుంటుంది. అది మేధో యుద్ధం. పైకి ఆయుధాలు కనిపించవు. మనచుట్టూ ఉన్న గుంపులో శత్రువులెవరో...మిత్రులెవరో గుర్తించడం కష్టమే. అందుకే, ఈ యుద్ధాలు కురుక్షేత్ర సంగ్రామం కన్నా భీకరమైనవి...భయానకమైనవి. అనుక్షణం అప్రమత్తంగా లేకుంటే ఈ యుద్ధంలో నెగ్గుకు రావడం కష్టం. విజేతలుగా నిలవడం కష్టం" అంది ప్రతిమ...ఓ ఇంటర్వ్యూ పూర్తయిన తర్వాత.

ఆ మాటల్ని బట్టే...కార్పొరేట్ కల్చర్‌ని అలవర్చుకుంటున్న కలర్‌ఫుల్ ఇండస్ట్రీతో ఆమె పెద్ద యుద్ధమే చేసుండాలి.

ఆ యుద్ధం గురించి తెలిస్తేనే...ఆమె శత్రువుల గురించి తెలుస్తుంది. శత్రువులెవరో తేలిపోతే..మిస్టరీ వీడిపోతుంది. ఆ శత్రువులు ఆమె పనిచేసే సంస్థలోనే ఉన్నారో..లేక, ఇతర ప్రొడక్షన్ హౌస్‌ల్లో ఉన్నారో తేల్చుకోవాలి. అంతేకాదు...ప్రతిమ పర్సనల్ లైఫ్ గురించి మరింత కూలంకషంగా పరిశోధన జరపాలి. ఆమెకో లవర్ ఉన్నట్లు తెలుసు. అయితే, ఆఫీసు ప్రిమిసెస్‌లో ఆమె మరణించింది కాబట్టి...అతగాడిపై ఈ ఘటన నీలి నీడలు అంతగా పరుచుకోలేదు. పోలీసులు అతడ్ని ఒకట్రెండు సార్లు ఇంటరాగేట్ చేసి వదిలేసారు.

ఆపై మళ్లీ ఇంకోసారి ప్రతిమ పేరెంట్స్‌ని కలిస్తే ఉపయోగం ఉంటుందేమో?

ఇలా ఆలోచిస్తుంటే...అతడికి సడన్‌గా సిద్దార్థ గుర్తొచ్చాడు. సిద్దార్థ తేజాకి మంచి ఫ్రెండే కాదు...ట్విన్ సిటీలో పేరు మోసిన డిటెక్టివ్. వ్యూహ ప్రతి వ్యూహాలు, గూఢచర్య ప్రతి గూఢచర్యలు, ఎత్తులు, పై ఎత్తుల్లో ఆరితేరినవాడు. ప్రత్యేకించి...ప్రతిమను బాగా ఎరిగినవాడు. పర్టిక్యులర్‌గా ప్రతిమ కేసులో సిద్దార్థ హెల్ప్ తీసుకోవడం సముచితమనిపించింది తేజాకి.

అంతే!

ఆఫీసు పనైపోయిన ఆ సాయంత్రం వేళ...సిద్దార్థకు కాల్ చేసాడు తేజ.

“హలో...తేజా! చాన్నాళ్లకి” ఆప్యాయంగా పలకరించాడు సిద్దార్థ.

“ఔను..చాల్రోజులకి. ఎలా ఉన్నావ్?” అడిగాడు తేజ.

“ఫైన్..నువ్వెలా ఉన్నావ్?” అడిగాడతడు.

“ఓకే. ఇవాళ్టిని ప్రోగ్రామ్ ఏంటి?”

“క్లయింట్లు కేసులు..ఇన్విస్టిగేషన్. రోజూ ఉండే బిజియే”

“నీకేం...” నవ్వాడు తేజ.

ఆ తర్వాత`“ఓ హాఫెనవర్లోని ఆఫీసుకే వస్తున్నాను” చెప్పాడు.

“ఊరక రారు క్రయిం రిపోర్టర్లు. విశేషమా?”

“సశేషమే...అక్కడకొచ్చాక మాట్లాడుకుందాం” అన్నాడు తేజ.

ఆ వెంటనే ఆఫీస్ ప్రిమిసెస్‌లో ఆపి ఉంచిన బైక్ పైకి ఓ దూకు దూకాడు. రయ్‌మంటూ లక్‌డికాపూల్ వైపు బాణంలా దూసుకెళ్లాడు.“చూసిన మొదటి క్షణంలోనే తననెంతగానో ఆకట్టుకున్న అపురూప అందానికి మనస్ఫూర్తిగా సమర్పించే

నివాళిగా ఆ ప్రోగ్రామ్‌ను మలచాలి...'' అనుకుంటున్నాడే తప్ప...సిద్దార్ధ ఆఫీసులో తనకో ఝలక్ ఎదురవబోతోందని అస్సలు ఊహించలేదతడు.

ట్రాఫిక్ పంజరాన్ని ఛేదించుకుంటూ...మహానగరాన్ని సముద్రంలా ఈదుకుంటూ మరో అరగంటలో సిద్దార్ధ ముందున్నాడు తేజ. ఆరు దాటిందేమో...ఆఫీసులో ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయతడికి. సిబ్బంది వెళ్లిపోయినట్లున్నారు...ఒంటరిగా క్యాబిన్‌లో కూచుని ఏదో కేసు స్టడీ చేస్తున్నాడు సిద్దార్ధ. వెళ్లగానే చిర్నవ్వుల చిలకరింపు, 'హలో...' అనే పలకరింపు, ఓ ఆత్మీయ కరచాలనం, ఓ చిన్ని హగ్...ఆ తర్వాత కూల్ డ్రింక్ ఆఫర్ చేసాడు సిద్దార్ధ.

తర్వాత`''విశేషమేంటీ?'' అడిగాడు ఆసక్తిగా.

''సశేషమే. మళ్లీ ప్రతిమ కేసు...'' నవ్వుతూ అన్నాడు తేజ.

''అయితే, ఇంకా నువ్వు ప్రతిమను మరిచి పోలేదన్న మాట''

''ప్రతిమ నా కళ్లకు కలై, కాళ్లకు సంకెలై మళ్లీమళ్లీ చుట్టుకుంటోంది...''అన్నాడు నవ్వుతూ.

''ఆ కలా..ఆ సంకెల హాయిగానే ఉన్నట్లుంది'' అన్నాడు సిద్దార్ధ కాస్త వ్యంగ్యంగా.

''ఆమె జ్ఞాపకం అందమైన ఓ వ్యాపకం. తలచుకున్నప్పుడల్లా గుండె ఎదవాకిట్లో పరిమళాల తుఫాన్. మళ్లీ అంత అందాన్ని చూడగలమా? నాకైతే డౌటే...''

''ప్రతిమ నీజీవితాన్ని బాగా ప్రభావితం చేసింది. అందుకే, పెళ్లి మాటెత్తడం లేదు. కనీసం...ఇంట్లోవాళ్లయినా పెళ్లిసంబంధాల మాటెత్తుతున్నారా? లేదా?'' అడిగాడు సందేహం వచ్చి.

“ఎందుకెత్తరూ. ఇంటికెళ్లగానే ప్రతిరోజూ అమ్మ దగ్గర్నుంచి ఎదురయ్యే ప్రశ్నే ఇది. నాన్నేలాగో ఉద్యోగం పేరుతో ఊరేగుతుంటారు కాబట్టి..కనిపించిన కాసేపూ లోకాభిరామాయణంతోనే సరి పెడ్తారు. ఇక, నా సిస్టర్ అర్చన ఉంది చూసావూ...నే వదిలేసిన అమ్మపాలు తాగి పెరిగానన్న కృతజ్ఞత కూడా లేకుండా అస్తమానం సతాయిస్తూనే ఉంటుంది. అందమైన ఏ ఫొటో చూసినా ‘అన్నయ్యా! నా వదిన ఇదిగో!’ అంటూ ఆట పట్టిస్తుంది. ఒకటే అల్లరి చేస్తుంటుంది. ఒక్కోసారి ఆ అల్లరి శృతి మించినట్లనిపించినా...అర్చన మౌనంగా ఉంటే నే భరించలేను. ఇల్లు ఓ నరకంలా అనిపిస్తుంది..”తన్మయంగా చెప్పాడు తేజ.

“కరెక్టే...లోకంలో ఎన్ని బంధాలున్నా చెల్లిబంధం అపురూపమైంది. తల్లిరక్తం పంచుతుంది. భార్య పక్క పంచుకుంటుంది. అక్కయినా, చెల్లెలైనా ఏ స్వార్థం లేకుండా తోడబుట్టినవాడి క్షేమం కోరుకుంటుంది. నీకో ముద్దుల చెల్లెలు అర్చన ఉంది. కానీ, నేనో...నా ఇంట్లో ఒంటరినే” నిట్టూర్చాడు సిద్దార్థ.

ఆ తర్వాత సీన్ మరీ బరువెక్కుతుందనుకున్నాడేమో మరి...వాతవరణాన్ని తేలిక చేస్తూ “అన్నట్టు..ఈ అన్నయ్య పెళ్లయితేకానీ అర్చన పెళ్లికాదుకదా! అందుకే, ప్రతి ఫొటోలోనూ వదినని వెతుక్కుంటోంది కాబోలు..”

“డిగ్రీ సెకండియర్ చదువుతోంది. అప్పుడే దానికి పెళ్లేంటీ? ఏదో...నన్ను ఉడికించాలని ట్రై చేస్తుంటుందంతే” అన్నాడు తేజ.

“అర్చనకు ప్రతిమ ఫొటో చూపించాల్సింది. వదిన తనే అంటూ ఫిక్సయిపోయేది...” నవ్వాడు సిద్దార్థ.

“ఆమె బతికుండగా చూపించాలనే అనుకున్నాను. అప్పట్లోఅది కుదరలేదు. ఇప్పుడు ప్రత్యేకించి చూపించాల్సిన అవసరమే లేదు...అయినా, మనమధ్య ఎప్పుడూ ఉండే డిస్కషనే ఇది. నేనేం చేసినా ప్రతిమ కోసమేనన్నట్లు అపార్థం చేసుకుంటావ్. కానీ, ఈసారి ఈ విషయంలో నా తప్పేం లేదు...”అంటూ బాస్ కొత్తకాన్సెప్ట్ గురించి వివరించాడు తేజ.

“ఇప్పుడు చేయబోతున్న ప్రోగ్రాం కంప్లీట్ కొత్తగా ఉంటుంది. ఓ క్రయింలో ఇన్ని కోణాలా? ఇంత ఇన్వెస్టిగేషనా? ఏ రైటరూ ఊహించలేని ఇన్ని మలుపులా? అని నిబోటి డిటెక్టివ్ కూడా ఆశ్చర్యపోయేలా సూపర్బ్‌గా ఉంటుంది” అన్నాడు తేజ.

“ప్రోగ్రాం ప్రమోషన్ బాగానే చేస్తున్నావ్. పాత కంటెంట్ మార్చలేవు కదా? ప్రతిమ పేరు ప్రతిమగానే చెప్పాలి. ఆమె

ప్రొఫెషన్ వాగ్దేవి ప్రొడక్షన్స్‌లో క్రియేటివ్ హెడ్‌గానే చెప్పాలి. ఆమె పుట్టుకను మార్చలేవు. ఏరోజైతే చనిపోయిందో...ఆ తేదీని మార్చలేవు. అవే వివరాలతో కొత్తగా నువ్వు చెప్పేదేముంటుంది? ఒక్కమాటలో చెప్పాలంటే ఓల్డ్ వైన్ ఇన్ న్యూ బాటిల్..." అన్నాడు సిద్దార్థ.

"కానీ, ఈ కేసులో నువ్వొకటి మరిచిపోతున్నావు. ఆమె చనిపోవడం కరెక్టే. కానీ...ఆ చనిపోవడంపైనే అనుమానాలున్నాయి. ఆత్మహత్యా, హత్యా మా ప్రోగ్రాం నిర్ధారిస్తుంది. అసలు ప్రతిమ జీవితంలో లోకానికి తెలిని ఎన్నో నిజాల్ని వెలికి తీస్తాం. ఆమె విషాదాంతానికి కారణాల్ని సహేతుకంగా చెప్తూ కాంక్రీట్ కంక్లూజనిస్తాం. ఇక, వ్యూయర్సా? ఇంట్రస్టింగ్ గా తీస్తే ఎన్నిసార్లయినా చూస్తారు? పకడ్బందీ స్క్రిప్ట్...హడలెత్తించే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్...ఇన్సిడెంట్ జరిగిన యాక్చువల్ లొకేషన్లలోనే షూటింగ్ చేస్తే...సింగిల్ ఎపిసోడ్ అయినా సూపర్బ్‌గా వస్తుంది. ఈ కథలో క్లయిమాక్స్ సస్పెన్స్. అదే...మిస్టరీ" చెప్తున్నాడు తేజ.

"అయినా, ఇన్వెస్టిగేషన్ చేయడానికి నువ్వెవరు?"

"ఖాకీ డ్రస్ వేయని పోలీస్‌ని. కలం పట్టుకున్న జర్నలిస్ట్‌ని" ఆ క్షణంలో బాస్ నరసింహం తేజాని ఆవహించినట్లున్నాడు. పూనకం వచ్చినవాడిలా ఒకటే ఊదరగొట్టేస్తున్నాడు.



"సరే బాబా! మీడియాకున్న ప్రైవసీతో నిజాలు నిగ్గు తేలుస్తావ్? అందువల్ల ఏం సాధిస్తావ్?"

"ఇలాంటివి పునరావృత్తం కాకుండా హెచ్చరికలా ఈ ప్రోగ్రాం తీర్చిదిద్దుతాం..." అని అంటుండగానే ఇన్వెస్టిగేషన్ చేయబోయే ప్రతిమ కేసులో ఎవరికీ తెలిని కోణంలా...సిద్ధార్థ క్యాబిన్ బయట ఓ వ్యక్తి నిల్చున్నాడు. తెల్ల బట్టలు ధరించిన ఆ వ్యక్తి హుందాగా కనిపిస్తున్నాడు. అటో అడుగు, ఇటో అడుగు వేస్తూ...మధ్య మధ్యలో సిద్ధార్థ క్యాబిన్ లోకి తొంగి చూస్తూ హడావుడి పడుతున్నాడతడు.

అతడి చేతిలో ఓ ఫొటో ఉంది.

ఆ ఫొటోనే అతడు మాటి మాటికీ చూస్తున్నాడు. వీలైనంత తొందరగా సిద్దార్థను కలవాలనే తాపత్రయం అతడి కదలికల్లో కనిపిస్తోంది.''క్లయింట్ వచ్చినట్లున్నాడు..'' అన్నాడు తేజ, సిద్దార్థ చూపుల్ని పసికట్టి.

''ఔను...''అంటూ బెల్ నొక్కాడు సిద్దార్థ. ఆఫీస్ బాయ్ లోనికి వచ్చి...బయటకి వెళ్లి ఆ తర్వాత అతడ్ని లోనికి పంపించాడు.

''ఏం పని మీద వచ్చారు?'' అన్నాడు సిద్దార్థ కుర్చీ లోంచి కాస్త ముందుకు వంగి. అయినా, అతడిలో ఏ మాత్రం కదలిక లేదు. లోనికి వచ్చిన అతడు సిద్దార్థకు నమస్కరించి తేజా పక్కనున్న కుర్చీలో మొహమాటంగా కూచున్నాడు. గోడకు వేలాడుతున్న కేలండర్లలో బొమ్మల్ని, వాల్ క్లాక్ లోని సెకన్ ముల్లు కదలికల్ని, టేబుల్ పై ఉన్న పుస్తకాల్ని, పేపర్ వెయిట్, కాగితాల్ని...చూపుల్తో చుట్టేస్తూ కాలక్షేపం చేస్తున్నాడే తప్ప పెదవి విప్పి మాట్లాడేందుకు ప్రయత్నించడం లేదు.

ఆ చిన్ని గదిలో మరో మనిషి ఉన్నాడనే అతడు పెదవి విప్పడం లేదని సిద్దార్థకే కాదు, తేజాకి కూడా అర్థమైంది.

''మీరు మాట్లాడండి. నేను బయట వెయిట్ చేస్తా'' అంటూ లేచాడు తేజ.

''ఫర్వాలేదు...'' పైకి ఆ వ్యక్తి అన్నా...లేచి వెళ్తున్నందుకు అతడి కళ్లల్లో మెరుపు తేజా చూపుల్ని దాటిపోలేదు.

వరండాలోకి వస్తూ తేజా అతడి గురించే ఆలోచిస్తున్నాడు. 'ఇతడినెక్కడో చూసినట్టుంది. ఉరుకుల పరుగుల జీవన యానంలో ఓ క్షణం సేపు ఎదురు పడిన గుంపులో ఒకడిగా కాకుండా...అతడిని చాలా, చాలా దగ్గరగా చూసిన గుర్తు. ఆ గొంతు కూడా విన్నట్టే ఉంది. అంటే... అతడితో మాట్లాడే ఉంటాడు.

అయితే...ఎప్పుడు, ఎక్కడ కలిసిందీ తేజాకి గుర్తు రావడం లేదు.

డిటెక్టివ్ దగ్గరికి వచ్చాడంటే...చేతిలో ఎవరిదో ఫొటో కూడా ఉందంటే...కచ్చితంగా రహస్య పరిశోధనే.

ఏమై ఉంటుంది?

ఓ పక్క ఆసక్తి...మరో పక్క అవసరం లేని విషయాన్ని అంతగా తలకెక్కించుకోవడమెందుకనే భావన...క్షణకాలం సతమతమయ్యాడు తేజ.ఖాకీ ఠాణాల చుట్టూ కాకుండా...సిద్దార్థ ఆఫీసు చుట్టూ తిరిగితే హ్యూమన్ ఇంట్రెస్టింగ్ స్టోరీలెన్నో చానెల్ తెరకెక్కించొచ్చు. నేరం..పరిశోధన నాణేనికి బొమ్మ బొరుసులాంటివే. జరిగిన ప్రతి నేరాన్నీ పరిశోధన అనుసరిస్తూనే ఉంటుంది. కొన్ని పరిశోధనలు వెంటనే ఫలితాలిస్తే...మరికొన్ని పరిశోధనలు మందకొడిగా సాగుతూనే ఉంటాయి. ఇంకొన్ని...మధ్యలోనే ఆగి కళ్లముందు శేష ప్రశ్నలెన్నింటినో మిగులుస్తాయి.

ఆ చివర్నుంచి ఈ చివరివరకూ కారిడార్లో తిరుగుతూ తేజా ఆలోచిస్తుంటే`

అక్కడ...గదిలో ఆ ఇద్దరూ మాటల అడవిలో చిక్కుకుపోయారు.

ఆ వ్యక్తి చెప్తున్న దానికి రియాక్షన్ అన్నట్లు..ఒక్కసారి ఉలిక్కి పడిన సిద్దార్థ కుర్చీలోంచి లేచాడు.

"ఏంటీ...ఈ అమ్మాయిని వెతికి పెట్టాలా?" ఆశ్చర్యంగా అడుగుతున్నాడు సిద్దార్థ.

"ఔన'న్నట్లు తలూపాడతడు, ఆనందరావు.

ఇండస్ట్రీలో సౌండ్ ఇంజనీర్ గా వృత్తిని ప్రారంభించి ఇప్పుడో ప్రొడక్షన్ హౌస్ చైర్మన్ కి వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేస్తున్నాడు.

ఆయన చూపులు, మాట తీరు చూస్తే మతి స్థిమితం లేనివాడని ఎవరూ అనుకోరు. కానీ...వ్యవహారమే అనుమానం కలిగిస్తోంది.

అందుకే, ‘ఎక్కడ్నుంచి వచ్చారు?’’ నెమ్మదిగా అడిగాడు సిద్దార్థ...డైరక్ట్ గా ‘ఎర్రగడ్డ ఆస్పత్రినుంచి వచ్చారా?’ అని అడగలేక.

‘‘ఈ సిటీలోనే ...వనస్థలిపురంలోని ఇంటినుంచే... ఏం అలా అడుగుతున్నారు?’’ నవ్వుతూ అడిగాడతడు.

‘‘మీ వివరాలు కూడా తెలియాలి కదా!’’ అన్నాడు సిద్దార్థ.

‘‘మీరు తెలుసుకోవాల్సినవి నా వివరాలు కావు...ఈ అమ్మాయి వివరాలు’’

‘‘ఔనా, భలే చెప్పారు! ఇంతకీ  ఈ అమ్మాయి కనిపించడం లేదంటారు. ఎక్కడుందో తెలీదంటారు. వెతికి పట్టుకోమంటారు’’ అడిగాడు సిద్దార్థ.

‘‘అదేగా చెప్తోంది. ఈ ఫొటోలో ఉన్న అమ్మాయి పేరు ప్రతిమ. చాలా కాలం నుంచి కనిపించడం లేదు. ఈ సిటీలోనే ఉందని తెలిసింది. మీరు  వెతికిపెట్టాలి’’ వివరంగా చెప్పాడతడు.

‘‘ఇంతకీ ఈ అమ్మాయి మీకేమవుతుంది?’’

‘‘నాకు కూతురు లాంటిది...’’

‘‘లాంటిదే కానీ...మీ కూతురు కాదు కదా!’’

‘‘మా బాస్ కూతురు...నాకూ కూతురు లాంటిదే’’

“ఈ అమ్మాయి చనిపోయింది. ఆ సంగతి మీకు తెలీదా?” సిద్దార్థ ప్రశ్నతో ఒక్కసారిగా ఉలిక్కి పడ్డాడతడు. ఆ తర్వాత నెమ్మదిగా కోలుకుని అన్నాడిలా `“ఆ సంగతి మీకెలా తెలుసు?”

“మీరు వెతకమని చెప్తున్న ప్రతిమ నాకూ బాగానే తెలుసు. ఆమె ఓ కేసు అప్పగిస్తే డిటెక్టివ్ గా పని చేసిపెట్టా. ఆ తర్వాత కొద్ది రోజులకే అనూహ్యంగా ఆమె చనిపోయింది. అది హత్యో, ఆత్మహత్యో..మొత్తానికి అనుమానాస్పద మృతి”

“అవన్నీ నాకూ తెలుసు...ఆమె అంత్యక్రియలకు నేనూ హాజరయ్యాను” చెప్పాడతడు.

“మీ బాస్ కి మరో కూతురు కూడా ఉందా?” మరో ప్రశ్న సంధించాడు సిద్దార్థ.

“లేదు, ఒక్కర్తే కూతురు”

“ఒక్కర్తే కూతురు. ఆ అమ్మాయి కూడా  చనిపోయింది. ఆ సంగతి ఆమె అంత్యక్రియల్ని చేసిన మీకూ, మీ బాస్ కీ తెలుసు. అన్నీ  తెలిసీ అమ్మాయిని వెతికి పెట్టమంటూ నా దగ్గరికి వచ్చారు” నవ్వాడు సిద్దార్థ.

“నిజానికి మాకూ అంతు పట్టని మిస్టరీ ఇది. నేనూ మా బాస్ ఈ అమ్మాయి ప్రతిమని కళ్లారా చూసాం”

“చనిపోయిన తర్వాతే?”

“ఔను. ఆమె చనిపోయి ఇంచుమించు ఆరు నెలలవుతోంది. కానీ, ఈ అమ్మాయిని  రెండు వారాల క్రితం చూసాం”

“ఓ మనిషిని పోలిన మనుషులు లోకంలో ఏడుగురుంటారంటారు. బహుశా, ప్రతిమ పోలికలున్న మరో అమ్మాయిని మీరు చూసి ఉంటారేమో? పరాగ్గా చూసి ప్రతిమే అనుకుని ఉంటారేమో?”

‘‘నోనో…ఆమె కచ్చితంగా ప్రతిమే. అచ్చం తనలాగే ఉంది’’

‘‘మీ కళ్లముందే చనిపోయి బూడిదైపోయిన అమ్మాయి మళ్లీ మీకెలా ఎదురు పడుతుంది?’’

‘‘అదే మా డౌటు. ప్రతిమ చనిపోయింది. కాదు కాదు, బతికే ఉంది. ఇదే సిటీలో ఇండికా కార్లో తిరుగుతూ అప్పుడప్పుడూ కనిపిస్తూ…అంతలోనే మాయమవుతూ దోబూచులాడుతోంది. దాగుడు మూతలాడుతూ మా బాస్ కి నిద్ర కరువు చేస్తోంది. నిజంగా మాకు కనిపిస్తున్న ఆ యువతి ప్రతిమేనా?’’ తనలో తాను ప్రశ్నించుకుంటున్నట్లు సిద్దార్థను అడిగాడు ఆనందరావు.

‘‘ఏమో…ఆ అమ్మాయిని చూసిన మీకే తెలియాలి’’ అంటూనే మరో ప్రశ్న సంధించాడు సిద్దార్ధ ‘‘ఆ అమ్మాయిని ఎక్కడ చూసారు. ఐ మీన్…సిటీలో ఏ ప్రాంతంలో ఆమె మీకు కనిపించింది’’

‘‘ఓసారి పంజాగుట్ట నాగార్జున సర్కిల్ దగ్గర ఇండికా కార్లో వెళ్తూ కనిపించింది. రెండ్రోజుల కిందట కోటీ హరిద్వార్ దగ్గర అదే కార్ లో మళ్లీ ఆమెని చూసాం. మొదటిసారి చూసినప్పుడు మా కళ్లని మేమే నమ్మలేకపోయాం.. నిజమో, కలో తెలీని భ్రాంతి కలిగింది. రెండోసారి చూసినప్పుడు చూసింది నిజమనే నిర్ధారణకు వచ్చాం. ఔను…మా బాస్ కూతురు బతికే ఉంది’’

‘‘మరి, చనిపోయినదెవరు?’’

‘‘ఆ సంగతి తేల్చాల్సింది మీరే’’ అన్నాడు ఆనందరావు.

ఆ సమాధానానికి నవ్వొచ్చింది సిద్దార్థకి.

చిత్రంగా ఉంది కేసు. ఇలాంటి కేసు ఒక్కటొస్తే చాలు…పరిశోధనా వృత్తి వీడి పరుగు లంకించుకోవడానికి.

‘‘అంటే…’’అర్థం కానట్టు చూసాడు సిద్దార్థ అతనివైపు.

ఆకాశం మేఘావృత్తమై సన్నగా వర్షిస్తున్న ఆ వేళలో అతడొచ్చి మెదడుకు పదును పెడుతున్నాడు.

‘‘ఆ అమ్మాయిని చూసినప్పుడే పట్టుకోవాల్సింది. ఈ ఫోటో పట్టుకుని ఇక్కడిదాకా వచ్చే శ్రమ మీకు తప్పేది’’



“మొదటిసారి చూసినప్పుడు మాకా థాట్ రాలేదు. రెండోసారి  కారు దిగి ఆమె దగ్గరికి వెళ్లేలోపలే కార్లో తుర్రుమంది” నిట్టూర్చాడు ఆనందరావు.

“కనీసం కారు నంబరైనా..”

“ఆ అమ్మాయిని చూసామనే తొందరలో మాకా సంగతే స్ఫురించలేదు”

“ఇంతకీ…ఈ ఫొటో ఇండికా కారమ్మాయిదేనా?”

‘‘కాదు...మా బాస్ కూతురు ప్రతిమది’’

‘‘మీ అమ్మాయి ఫొటో తెచ్చి ఇండికా కారమ్మాయిని వెతకమంటారేంటి?’’

‘‘ఇండికా అమ్మాయిని మీరు గుర్తుపట్టేందుకు వీలుగా...’’ ఎదుటివాళ్లకోర్టులో కన్వీనియంట్‌గా బాల్ విసిరేసి నిశ్చింతగా ఉన్నాడతడు.‘‘ఇంతకీ మీ బాస్ రాలేదేం?’’

‘‘అవసరమొచ్చినప్పుడు మిమ్మల్ని కలుస్తారు. ముందు...ఈ ఫొటో ఇచ్చి అమ్మాయిని వెతికిపెట్టమన్నారు. అడ్వాన్స్‌గా ఈ బ్లాంక్ చెక్ ఇచ్చిరమ్మన్నారు’’ అంటూ చెక్ అందించాడతడు.

సిద్దార్థకి మాత్రం నిప్పుల్లోకూచున్నట్లేఉంది. ఆ సెగ తేజాకి కూడా కాస్త పంచాలనుకున్నాడు కాబోలు...క్యాబిన్ బయట తచ్చాడుతున్న అతడిని లోనికి పిలిచాడు సిద్దార్థ.

‘‘‘తప్పుగా అనుకోకండి. ఈయన మా కోలేజ్ ఫ్రెండ్ తేజ. చానెల్ సిక్స్‌టీన్‌లో క్రైం రిపోర్టర్‌గా వర్క్ చేస్తున్నాడు. అన్నట్టు..తేజా! ఈయనెవరో గుర్తుపట్టగలవా?’’

‘‘ఎక్కడో చూసినట్లనిపిస్తోంది. కానీ, ఎక్కడో తెలిడం లేదు’’ తల అడ్డంగా ఆడిరచాడు తేజ.

‘‘పోనీ..ఈ ఫొటోలోని అమ్మాయిని ప్రత్యేకించి గుర్తుపట్టక్కర్లేదు. కారణం....నీకు తెలిసిన అమ్మాయే?’’ అంటూ తన చేతిలోని ఫొటోని తేజాకి అందించాడు సిద్దార్థ.

‘‘ప్రతిమ’’ అన్నాడు తేజ ఆ ఫొటోని చూస్తూనే.

"ఆ ప్రతిమ బతికే ఉందట. వెతికిపట్టుకోమంటూ మనదగ్గరికొచ్చారు" చెప్పాడు సిద్దార్థ.

తేజా తేరుకోవడానికి ఓ క్షణం పట్టింది. ఆ తర్వాత అన్నాడు"బతికి ఉంటే కదా...వెతికిపెట్టేది"

"అదే విషయం నేనూ చెప్పాను. ఆయన నమ్మట్లేదు. ప్రతిమ తమ బాస్ కూతురని ఇదే సిటీలో తిరుగుతోందని భ్రమ పడుతున్నారు" వివరిస్తున్నాడు.

"అద్సరే. ఆయన ఆనందరావుగారని..." సిద్దార్థ ఇంట్రడ్యూస్ చేస్తుండగా అతడినెక్కడ కలిసాడో తేజాకి గుర్తొచ్చింది. ఆరునెలల క్రితం ప్రతిమ చనిపోయినప్పుడు ఎరేంజ్ చేసిన మాక్‌లైవ్‌లో ఇతడి రియాక్షన్ బైట్ ఒకటి తేజా తీసుకున్నాడు. ప్రతిమ చనిపోయినందుకు కన్నీళ్లపెడుతూ బొంగురుపోయిన గొంతుతో గుండెల్లోబాధనంతా వ్యక్తం చేసాడు. చిన్నతనంలోనే సృజనశీలిగా ఎంతో పేరు తెచ్చుకున్న ప్రతిమ ఇలా అర్ధాంతరంగా చనిపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నట్లుచెప్పాడతడు. వార్తాసేకరణలో భాగంగా రోజూ ఎంతోమందిని కలుస్తుండడంతో అతడిని వెంటనే తేజా గుర్తుపట్టలేకపోయాడు.

"అద్సరే...లోకంలో తప్పిపోయినవాళ్లనైతే ఎక్కడున్నారో ఆరా తీయగలం. చనిపోయినవాళ్లనెలా తీసుకురాగలం...చెప్పండి? " ప్రశ్నించాడు తేజ.

ఆ మాటలంటున్నప్పుడు కళ్లముందు ప్రతిమ ఒక్కసారి తళుక్కుమంది. ఇప్పుడు చేతిలో ఉన్న ఫొటోలో...తను చేసిన ఇంటర్వ్యూలో ప్రాణచైతన్యంతో కళకళలాడుతూ కనిపించిన ప్రతిమ చనిపోయిందంటే నమ్మడం అసాధ్యమే? అయినా...నమ్మాల్సిన నిజం.ఆమె మరణవార్త స్వయంగా ఈ చేతుల్తో తనే కంపోజ్ చేసాడు.

లోకానికంతటికీ తెలిసేలా లైవ్ టెలికాస్ట్ చేసాడు.

ఇన్సిడెంట్ ఇన్ఫర్మేషన్ అందిన వెంటనే మరే చానెల్ అందుకోలేనంత వేగంతో ఆ ప్రొడక్షన్ హౌస్ ప్రాంగణంలో వాలిపోయాడు.ఏకాయెకి అక్కడ్నుంచే 'మాక్‌లైవ్' అరేంజ్ చేసాడు. టెర్రస్ పైనుంచి పడ్డప్పుడు ఫెటిల్మని విరిగిపోయిన పక్కటెముకల శబ్దాన్ని కూడా విడిచిపెట్టకుండా రికార్డ్ చేసే ప్రయత్నం చేసాడు. ప్రొడక్షన్ హౌస్‌లో ప్రతిఒక్కర్ని కలిసి సంఘటన వివరాలు సేకరించాడు.ప్రతిమ కోలీగ్స్ అభిప్రాయాలు, పేరెంట్స్ వెర్షన్ తీసుకున్నాడు. బాడీని ఉస్మానియా

ఆస్పత్రికి తరలించడం దగ్గర్నుంచి పోస్ట్‌మార్టం రిపోర్ట్ వచ్చేవరకూ న్యూస్ కవర్ చేసాడు. అంతేనా!

టెర్రస్ పైనుంచి పడడం వల్లే ఆమె మరణించిందని పోస్ట్‌మార్టం నివేదిక వెల్లడిరచిందంటే వైద్యాధికారులు అధికారికంగా ఆమె మరణాన్ని ధృవీకరించినట్లే.

చనిపోయేంతవరకూ గుంపులో ఒకరిగా బతికేసి...మరణించడమే పెద్ద గుర్తింపుగా యావత్ ప్రపంచానికి తెలిసేలా వార్తలకెక్కిన ఈ లేత మెరుపుతీగెల్ని తలచుకున్న కొద్దీ అతడి మనసంతా విషాదమవుతుంది. ప్రతిమలాంటి అందాల భరిణెలు ఉన్నారన్న సంగతి ప్రపంచానికి తెలికపోయినా ఫర్వాలేదు...వాళ్లు బతికుంటే చాలు..అనుకునేవాడు తేజ...అతివల అర్ధాంతర చావు కథనాలు క్రయిం స్టోరీలుగా మలుస్తున్న ఎన్నో సందర్భాల్లో

“అతి తక్కువ పరిచయం ఉన్న తానే ప్రతిమ చనిపోయిందంటే నమ్మలేకపోతుంటే...ఎంతో ఆత్మీయంగా పెంచుకున్న తల్లితండ్రులు ఎంతలా తల్లడిల్లుతారో ఇటే అర్ధం చేసుకోవచు.ిచ బహశా, కన్నకూతుర్ని మరిచిపోలేని ప్రేమ ఆ బాస్ చేత కన్న కూతుర్నిలా వెతికిస్తోందేమో?” అనుకున్నాడు తేజ మనసులో.

“పోలిస్ కంప్లయింట్ ఇవ్వాల్సింది...?” అన్నాడు తేజ ఏం మాట్లాడాలో తెలిక.

“పోలిసుల దగ్గరకే వెళ్దామనుకున్నాం. కాని..డిటెక్టివ్ సాయం తీసుకోవాల్సిందిగా మా బాస్ ఆర్డర్”

“సరే... మీ ఫోన్ నంబర్, అడ్రస్ ఇచ్చి వెళ్లండి. వెతికిపట్టుకోగానే మీకు సమాచారం అందిస్తాం” చెప్పాడు సిద్దార్ధ.

“ఎంత డబ్బు ఖర్చయినా ఫర్వాలేదు. మా అమ్మాయి ఆచూకీ మాకు తెలియాలి” అంటూ తన డిటైల్స్ కాగితంపై రాసాడతడు.ఆనందరావు వెళ్లిపోయిన తర్వాత తేజతో అన్నాడు సిద్దార్ధ`“ప్రతిమ స్టోరీలో లేటెస్ట్‌గా ఇదో మలుపు. కూతురు బతికేఉందంటూ ఆమె తండ్రే వెతకడం ఆశ్చర్యం. తేజా...! డబుల్ ధమాకా. ఎలాగో ప్రతిమ స్టోరీని ఇన్విస్టిగేట్ చేయాలనుకుంటున్నావు. పనిలో పని... ఇండికా కారమ్మాయి గురించి కూడా ఇన్విస్టిగేట్ చెయ్యి. నీ ఎపిసోడ్‌కి పెప్పర్ యాడ్ అవుతుంది” అన్నాడు సిద్దార్ధ నవ్వుతూ.

ఆ మాటలకి చురుగ్గా స్పందించలేదు తేజ. కారణం` అతడి ఆలోచనలన్నీ ఆనందరావు, అతడి బాస్ చుట్టూ తిరుగుతుండడమే.ఆరోజ మళ్లీ మీడియాకి పుష్కలంగా ఫుడ్ దొరికింది. అపర్ణ అపహరణ కేసులో పోలీసులు పురోగతి సాధించారు. మీడియాలో వస్తున్న వరుస కథనాలతో ఒత్తిడి పెరిగిన పోలీసుశాఖ అపర్ణ ఆచూకీ తెలుసుకునేందుకు పెద్ద కసరత్తే చేసింది. ఆమె సెల్ ఫోన్ కాన్వర్జేషన్‌లపై నిఘాపెట్టిన పోలీసు అధికారులు రెండు తెలుగు రాష్ట్రాల్నీ జల్లెడ పట్టారు. టెలి టవర్ల ఆధారంగా ఆమె కదలికల్ని పసిగట్టారు. విజయవాడలో ఆమె ఉందన్న సమాచారమిచ్చిన కొద్దిగంటల్లోనే ఆమె విశాఖలో తేలిందని మరో ఇన్‌ఫర్మేషన్‌ని మీడియాకి అందించారు. దాంతో, ఉదయం నుంచి మీడియా మళ్లీ అపర్ణ వార్తాకథనాలు, స్క్రోలింగ్‌లతో బిజి అయిపోయింది. డ్యూటీ ముగించుకుని ఇంటికి వెళ్లాల్సిన అపర్ణ ఎక్కడికి వెళ్లిందనే మిస్టరీయే న్యూస్‌చానెల్స్‌లో ఉత్కంఠపెంచే డెయిలీ సీరియల్‌గా మారిపోయింది.

ఎంటర్టయిన్‌మెంట్ చానెల్స్‌లో రోజుకు హాఫెనవర్ చొప్పున రేపేం జరుగుతుందో తెలీని సస్పెన్స్‌తో ముందుగా సిద్ధం చేసుకున్న సీరియల్ రంజుగా సాగితే...న్యూస్‌చానెల్స్‌లో అపర్ణ ఎపిసోడ్ గంటగంటకీ రూపు మార్చుకుంటూ ఊపిరాడనీయకుండా చేస్తోంది. గంట ముందు విజయవాడలో కనిపించిన అపర్ణ గంట తర్వాత విశాఖలో ఉందంటూ పోలీసులు చెప్తుంటే ఆమె గురించి తెలుసుకోవాలనే ఆసక్తి వ్యూయర్స్‌లో పెరుగుతోంది. 'పాపం అపర్ణ! ఆమెకేం కాకూడదు' అని టీవీ చూస్తూ నిట్టూరుస్తున్న వాళ్లెంతమందో? సాక్షాత్తూ దేశరాజధాని ఢిల్లీలోనే గ్యాంగ్‌రేప్‌కు గురైన పారామెడికల్ స్టూడెంట్ నిర్భయ గురించి, హైదరాబాద్ లోని మృగాళ్ల అకృత్యానికి బలికాబోయిన అభయ గురించి తెలిసిన జనాలంతా అపర్ణకి ఏ కీడు జరక్కుండా క్షేమంగా బయటపడాలని కోరుకుంటున్నారు.

కొంతమందైతే గుళ్లచుట్టూ ప్రదక్షిణాలు చేసి మొక్కులు మొక్కుతున్నారు. అంతలా అపర్ణ ప్రాచుర్యంలోకి వచ్చింది. అపర్ణ సెల్ ఫోన్ కదలికల్ని బట్టి అపర్ణ ఏ ప్రాంతంలో ఉందో అంచనా వేస్తున్నామంటూ పోలీసులు చెప్తుంటే...ఆమె సెల్ ఆమె దగ్గరే ఉందా? అనే అనుమానాలు మరోపక్క మీడియా లేవనెత్తుతోంది. ఒకవేళ అపర్ణ కిడ్నాప్‌కే గురై ఉంటే...ఆమె సెల్ ఆమె దగ్గర కాకుండా కిడ్నాపర్ల దగ్గర ఉండే అవకాశాన్ని ఎంతమాత్రమూ కొట్టిపారేయలేమనే వాదనా వినిపిస్తోంది. అపర్ణ సెల్‌ఫోన్ ఆధారంగా ఆమె ఉనికి తెలుసుకోవడం ఈ ఇన్సిడెంట్‌లో ప్రధానమే అయినా...అదొక్కటే పరిశోధనామార్గం కాదంటున్నారు మేధావులు. కారణం...ఆమె లేకుండా ఆమె సెల్‌ఫోన్‌ని మరొకరెవరో తీసుకుని ఎక్కడెక్కడో తిరుగుతూ పోలీసుల్ని తప్పుదోవ పట్టిస్తున్నారేమోననే భావన వెల్లువెత్తుతోంది. ఈ సందేహాలన్నింటినీ హాఫెనవర్ ప్రోగ్రామ్‌గా మలచి వరలక్ష్మి వాఖ్యాత్రిగా, తేజ స్క్రిప్ట్‌తో చానెల్ సిక్స్‌టీన్ మళ్లీ ప్రసారం చేసింది. దానికి వ్యూయర్స్ నుంచి వచ్చిన రెస్పాన్స్ అంతా ఇంతా కాదు. చానెల్ కార్యాలయానికే ఫోన్‌లు చేసి మరీ అపర్ణ గురించి ఆరా తీస్తున్న ఆరాధకుల సంఖ్య బాగా పెరిగింది. హడావుడిగా తేజ బయటకి వెళ్తుండగా రిసెప్షనిస్ట్ ఆపి మరీ `"సర్..చిన్న డౌట్" అంది.

"అడుగు..." అన్నాడు తేజ.

“అపర్ణ ఆచూకీ తెలిసిందా? ఎక్కడుంది. సేఫ్‌గా ఉన్నట్లు ఆమె గురించి ఇన్‌ఫర్మేషన్ ఏమైనా అందిందా?” అడిగింది ఎర్రెర్రని పెదాల్ని ముద్దుముద్దుగా సవరించుకుంటూ.

“ఆమె ఆచూకీ కోసం పోలీసులు శ్రమిస్తున్నారు. ఈరోజో రేపో ఆమె గురించి తెలిసిపోతుంది” అన్నాడు తేజ. ఆ తర్వాత అరగంటకే అపర్ణ గురించి బ్రేకింగ్ న్యూస్ పడిరది. గ్రాఫిక్ ప్లేట్స్‌తో ప్రతి చానెల్ హడావుడి చేసింది.



అపర్ణ క్షేమం. పోలీసులకి చిక్కిన అపర్ణ. అరకులోయలోని గెస్ట్‌హౌస్‌లో అపర్ణ పట్టుబడిన వైనం...” అంటూ హడలెత్తించే మ్యూజిక్ బ్యాక్‌గ్రౌండ్‌తో అపర్ణ గురించిన లేటెస్ట్ ఇన్‌ఫర్మేషన్‌ని చానెల్స్ అందించాయి. అయినా, వ్యూయర్స్‌లో అంతులేని ఉత్కంఠ.

అపర్ణ దొరికింది సరే...ఎందుకు అదృశ్యమైంది? కిడ్నాప్ చేసారా? లవర్‌తో లేచిపోయిందా? ఇలా అనేక సందేహాలు.

ఆ మర్నాడు`

పోలీసులు అపర్ణను క్షేమంగా హైదరాబాద్‌కి తీసుకొచ్చారు. అపర్ణను మీడియా ముందు ప్రవేశపెట్టమని మీడియా ప్రతినిధులు ఎంత అరిచి గీపెట్టినా పోలీసులు పట్టించుకోలేదు. ''ఆమెనెవరూ కిడ్నాప్ చేయలేదు. మానసిక ప్రశాంతత కోసం ఆమె తనంతట తానే వెళ్లిపోయింది. ఇంట్లోవాళ్లు కంగారుపడి ఫిర్యాదు చేయడంతో అపర్ణపై మీడియా దృష్టిపడిరది. వీధిలోకొచ్చిన ఆడపిల్లలకు భద్రత లేని పరిస్థితుల నేపథ్యంలో అపర్ణ అదృశ్యం ప్రాధాన్యత సంతరించుకుంది. మీడియా పుణ్యమాని ఈ ఇన్సిడెంట్ ఇంటింటికీ పాకింది'' పోలీస్ అధికారి ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో చెప్పినమాటలవి.

''ఇంతకీ అపర్ణ ఎక్కడ దొరికింది?'' మీడియా ప్రతినిధి ప్రశ్న అది.

''అరకు లోయలోని ఓ గెస్ట్ హౌస్‌లో...''

''ఆమె ఒక్కరే దొరికారా? లేక, ఆమెతోపాటు మరెవరైనా దొరికారా?''

''అపర్ణే మా టార్గెట్. ఆమెని పట్టుకున్నాం''

''అపర్ణకి పెళ్లికాలేదని తెలిసింది. ఆమె అదృశ్యానికి ప్రేమ వ్యవహారమే కారణమా?''

''సారీ...మీ ప్రశ్నలన్నింటికీ ఆన్సరివ్వలేను. ఇన్నాళ్లూ మీడియాలో సెన్సేషనల్ న్యూస్‌గా నలుగుతున్న అపర్ణ స్టోరీ ఆమె దొరకడంతో క్లోజయినట్టే. ఆమె అభ్యర్థన మేరకు వ్యక్తిగత వివరాలు ఇవ్వలేం'' ప్రెస్‌కాన్ఫరెన్స్ ముగిసిందన్నట్లుగా ఆ అధికారి లేచారు.

"సార్..సార్! ఒక్క చిన్న ప్రశ్న. పబ్లిక్‌లోకి రానంతవరకూ పర్సనలే. అదృశ్యంతో ఆమె స్టోరీ పబ్లికైంది. ఆమె క్షేమంగా బయటపడాలని తెలుగువాళ్లంతా ఎంతగానో కోరుకున్నారు. ఆమె కనిపించనప్పుడు ఏం జరక్కూడదని కనిపించని దేవుళ్లనీ ప్రార్థించారు. తీరా, ఆమె కనిపించాక...ఏం జరిగిందో చెప్పకపోవడం అన్యాయం" అన్నాడో మీడియా ప్రతినిధి.

"సారీ...సారీ! అపర్ణ విషయంలో నేనేం చెప్పలేను" అంటూ అతడు మీడియా మైకు గొట్టాలకు దూరంగా జరిగిపోయాడు. ఆ తర్వాత అయిదునిముషాలకే ముఖానికి స్కార్ఫ్ వేసుకున్న ఓ యువతి పోలీస్ ఠాణాలోంచి బయటకి వస్తుంటే మీడియా జనాలు ఆమెని చుట్టుముట్టారు.

ఆమె పరుగు లంకించుకోబోగా అడ్డుకున్నారు. దాంతో, ఆమె ఓ క్షణం ఆగింది. అలా ఆమె ఆగిన ఆ క్షణంలోనే మీడియా గొట్టాలు ఆమెను చుట్టుముట్టాయి.

"మేడమ్...మీ అదృశ్యం వెనుక కారణమేంటి?"

"ఎవరైనా కిడ్నాప్ చేసారా?"

"లవ్ ఎఫైర్ ఏదైనా ఉందా?"

"ఇన్నిరోజులూ ఎక్కడికి వెళ్లారు? కనీసం మీ పేరెంట్స్‌కి కూడా ఏ ఇన్‌ఫర్మేషన్ చెప్పకుండా ఎలా ఉన్నారు?" వరుస ప్రశ్నలు సంధిస్తున్నారు మీడియా ప్రతినిధులు. ఆమె ఏ ఒక్క ప్రశ్నకీ సమాధానం ఇవ్వకుండా `"ప్లీజ్! ఇది నా వ్యక్తిగత విషయం. పబ్లిక్ చేయదలచుకోలేదు. మానసిక శాంతి కోసం నేను అలా బయటకి వెళ్లాల్సి వచ్చింది" అంటూ సెలవుపుచ్చేసుకుంది. ఎప్పుడూ జనాలతో మీడియా ఆటాడుకుంటుంటే అపర్ణ మాత్రం అటు మీడియాను, ఇటు పోలీసుల్ని ఏకకాలంలోనే 'జుగల్బందీ' ఆడుకుంది. తను కనిపించకుండాపోవడం సెన్సేషన్ సృష్టించినా వివరాలు చెప్పడానికి ఏమాత్రం ముందుకు రాకుండా వ్యక్తిగతకారణాలంటూ సింపుల్‌గా తప్పించుకుంది. దాంతో ఒళ్లుమండిన మీడియా అపర్ణ క్షేమం విషయం ప్రపంచానికి తెలియబరుస్తూనే...'అపర్ణ అదృశ్యం వెనుక మిస్టరీ' అంటూ స్పెషల్ ప్రోగ్రాంలు టెలికాస్ట్ చేసింది. ఇదే విషయమై చానెల్ సిక్స్‌టీన్ బాస్ నర్సింహం క్రయిం రిపోర్టర్ తేజాతో మాట్లాడుతూ `"అపర్ణ అదృశ్యం మిస్టరీ కూడా త్వరలోనే ఛేదించాలి. కొత్తకాన్సెప్ట్‌తో డిజైన్ చేస్తున్న కొత్తప్రోగ్రామ్స్

లిస్ట్‌లో దీన్ని కూడా చేర్చండి'' అంటూనే`''అన్నట్లు ప్రతిమ స్టోరీ ఎంతవరకూ వచ్చిందంటూ ప్రశ్నించాడు.

''అదే పనిలో ఉన్నాం. త్వరలోనే కొత్త కాన్సెప్ట్ ఎయిర్‌లోకి వెళ్తుంది'' మాట ఇచ్చాడు తేజ.

బంజారాహిల్స్ రోడ్ నంబర్ సెవన్‌లో ప్రత్యేకంగా కనిపించే భవంతి అది. చుట్టూ ఎత్తయిన ప్రహరీ, మధ్యలో ఎప్పుడూ మూసి ఉండే ఇనుపగేటు. లోనికి వెలుపలికి రాకపోకలు సాగించేందుకు వీలుగా ఆ గేటు మధ్యలో చిన్న తలుపు. వాహనాలేవైనా వచ్చినప్పుడు మాత్రమే ఇనుప గేటు రెండుగా చీలి...ఆ వెన్వెంటనే మూసుకుంటుంది. ఆ పక్కనే అనుక్షణం పహారా కాసే సెక్యూరిటీ గార్డు. ఆ గేటు దాటి లోనికి వెళ్తే...విశాలమైన ఆవరణ. అటూ ఇటూ పూలమొక్కలు అందంగా తలలూపుతూ వచ్చే అతిథులకు స్వాగతం చెప్తుంటాయి. ఆ పక్కనే వాహనాల్ని పార్క్ చేసి కాలినడకన ఓ ఫర్లాంగు దూరం నడిస్తేనేకానీ...ఆకాశాన్నంటే ఆ భవంతి పాదపీఠిక దగ్గరికి చేరుకోలేరెవరూ. ముందున్న హాల్లో సోఫాలున్నాయి. అక్కడే రిసెప్షనిస్ట్ కూడా ఉంటుంది. డిటెయిల్స్ తెలుసుకుని ఇంటర్‌కంలో సమాచారం అందిస్తుంది. వచ్చినవారి వివరాల్ని బట్టీ వేగంగానో, ఆలస్యంగానో ఆహ్వానాలు అందుతాయి. అది ఫణిభూషణరావుగారిల్లు. ఇండియాలోనే పేరుమోసిన ఇండస్ట్రియలిస్ట్.

ఆరోజు`

ఆ ఇంటి గేటు ముందు ప్రత్యేకమైన దృశ్యం ఆవిష్కృతమైంది. గుంపుగుంపులుగా జనం జాతర చేస్తున్నారక్కడ. అమ్మాయిగారి పుట్టినరోజు. ఆరోజున బీదలకు చీరలు, ధోవతులు పంచడం ఆనవాయితీగా వస్తోంది. ఆ సంగతి ప్రముఖంగా ప్రకటించనక్కర్లేదు. ప్రతి ఏడాదీ జరిగే తంతే. అందుకే, ఏడాది పొడవునా ఎక్కడెక్కడున్నా...ఆరోజు మాత్రం అక్కడికి చేరుకుంటారంతా. అమ్మాయిగారు కనిపించి దుస్తులు పంపిణీ చేసినా...కనిపించకుండా ఏ పనివారితో వితరణ చేయించినా నిండు నూరేళ్లూ ఆమె క్షేమంగా ఉండాలని ఆత్మీయంగా దీవిస్తారు. ఆరోజు అలాగే...ఎంతోమంది ఆ ఇంటిముందుకు చేరుకున్నారు.

ఆ ఇనుప గేటు ఎప్పుడెప్పుడు తెరుచుకుంటుందా? ఎప్పుడెప్పుడు లోనికి వెళ్లి దుస్తుల్ని అందుకుందామా? అని ఆశగా ఎదురుచూస్తున్నారు. సెక్యూరిటీ గార్డు కదలికల్ని శ్రద్ధగా గమనిస్తున్నారు.

ఉదయం గడిచింది.

మధ్యాహ్నమైంది. అయినా, ఆ గేట్లు అలాగే మూసి ఉన్నాయి.

‘‘అమ్మాయిగారు అక్కడెక్కడో అమెరికాలో ఉన్నా పుట్టినరోజు ఆనవాయితీని ఎప్పుడూ తప్పలేదు. ఇవాళేమైంది?’’ గుమికూడిన జనం గుండెల్ని గుచ్చేస్తూ కొడవలిలాంటి ప్రశ్న. ఆ ప్రశ్నకు సమాధానమెవరిస్తారు? జనంలో ఒకడు సెక్యూరిటీ గార్డు వైపు చూసాడు. ఆ గార్డు కూడా భావరహితంగానే జనంవైపు చూస్తున్నాడు.

భవంతి లోపల`

ఒక్క వెలుగు కిరణం కూడా సోకని చిక్కటి చీకటి గదిలో ఏకాంతంలో కూరుకుపోయారు ఫణిభూషణరావు. గుండె పట్టనంత వేదనాతరంగాలు ఎగిసిపడుతుంటే...ఎవర్నీ కలవకుండా ఒంటరిద్వీపంలా కొన్ని గంటలు, రోజులు, వారాలు కూడా ఉండిపోవడం ఆయన నైజం. ఆ సమయంలో ఆయనకూ ప్రపంచానికీ మధ్య బంధాలు తెగిపోతాయంటే అతిశయోక్తి కాదు. అనుమతి లేనిదే ఆ గదిలోకి అడుగుపెట్టడానికి పనివారు సైతం జంకుతారు. కొన్నేళ్ళక్రితం భార్యపోయినప్పుడూ ఆయనలాగే ఆ చీకటిగదిలో ఉండిపోయారు. చావు కూడా తమని వేరు చేయలేదనే ధీమాతో జంటగా బతికేస్తుంటే కన్నుకుట్టిన విధి కాలనాగై కాటేసింది. అంతే! ఓ రాత్రి నిద్రపోయిన ఆయన సగభాగం మళ్లీ కళ్లు తెరిచి ఈ లోకాన్ని చూడలేదు. నిద్రలోనే శాశ్వత నిద్రలోకి జారిపోయిన ఆమెని ‘అదృష్టవంతురాలు’ అంటూ అంతా వేనోళ్ల కీర్తించారు.

‘‘నిజమే! ఆమె అదృష్టవంతురాలే! అందుకే, నన్ను ఒంటరిని చేసి కనిపించని దూరతీరాలకు తరలిపోయింది. మరితనో? ఆమె లేని దురదృష్టవంతుడు’’ ఆ బాధే ఫణిభూషణరావుని నలుగురిలోకి రానివ్వలేదు. కొన్ని రోజులపాటు అలాగే ఉండిపోయారు. తనని ప్రేమించి...అంచెలంచెలుగా అభివృద్ధి చెందేలా చూసి, ఇన్ని వేల కోట్లకు అధిపతిని చేసింది తనే అని అతడి విశ్వాసం. ఆ దంపతుల గారాలపట్టి పుట్టినరోజు ఇవాళే. అయినా, అతడు ఆ గదినుంచి బయటకు రావడం లేదు.

ఎవరు పిలిస్తే వస్తారు?

సిబ్బంది అంతా ఆనందరావువైపే చూస్తున్నారు. ఆనందరావు వ్యక్తిగత కార్యదర్శే కాదు...ఆయనకు అత్యంత ఆత్మీయుడు కూడా. ఇలా ఏకాంతంలోకి వెళ్లిపోయినప్పుడు వెన్వెంటనే స్పందించడు. కార్యాలయ కార్యకలాపాలకు

ఏమాత్రం అవాంతరం రానీయకుండా ఓ కాపు కాస్తూనే...ఫణిభూషణరావు కదలికలపై ఓ కన్ను వేస్తాడు. అదును చూసి చొరవగా లోనికి వెళ్తాడు. ఆ లోపల ఏం జరుగుతుందో ఎవరికీ తెలీదు. ఒక్కోసారి అతడిని తోడుపెట్టుకుని బయటకివస్తాడు. ఒక్కోసారి వెళ్లిన కార్యం సఫలం కాలేదన్న పుట్టెడు నైరాశ్యంతో ఒక్కడే వస్తాడు. అలాగని...ఆయన్ని ఒంటరిగా వదిలేయడు. వదిలేసినట్టు మాత్రమే కనిపిస్తాడు. రోజుకోసారైనా లోనికి వెళ్లి...ఆయన్ని పలకరిస్తాడు. పరామర్శిస్తాడు. బతిమిలాడుతాడు. బామాలుతాడు. ఏదో ఒకటి చేసి చివరాఖరికి విజయం సాధిస్తాడు.

ఇవాళ కూడా అంతే.


ఉదయం నుంచి ఆ గదిలోంచి బయటకి రాని ఫణిభూషణరావుని బయటకు తీసుకొచ్చేందుకు ఇప్పుడు కంకణం కట్టుకున్నాడు ఆనందరావు. లోనికి వెళ్లేందుకు నెమ్మదిగా తలుపు తెరిచాడు. అలా తలుపు తెరవడంతో ఎక్కడ్నుంచి దూసుకొచ్చిందో ఒకే ఒక్క వెలుగు కిరణం..తిన్నగా వెళ్లి ఫణిభూషణరావు కనురెప్పల్ని సూదిలా గుచ్చింది. చురుక్కుమనడంతో ఆయన కళ్లు తెరిచారు. వెంటనే, పక్కనే గోడకున్న స్విచ్ ఆన్ చేసాడు ఆనందరావు.

ఒక్కసారిగా వెలుతురంతా గదిలో పరుచుకుంది. పళ్లు పటపటలాడిస్తూ, కళ్లు టపటపలాడిస్తూ ఫణిభూషణరావు కోపంగా చూసాడు ఆనందరావు వంక. ఆ తర్వాత దిక్కులు పిక్కటిల్లేలా గట్టిగా అరిచారు ``ఎందుకొచ్చావిక్కడికి?''

ఒక్క క్షణం ఆనందరావు మాట్లాడలేదు.

``ఏం..'' మళ్లీ గాండ్రించారాయన.

``ఇవాళ...అమ్మాయిగారి పుట్టినరోజు'' అన్నాడతడు.



“హూ!” నిట్టూర్చారాయన.

“బయట జనం చాలామంది ఎదురుచూస్తున్నారు”

“ఎందుకు?”

“ఎందుకో మీకు తెలీదా? అమ్మగారు పోయిన తర్వాత ఈ ఇంట్లో అమ్మాయిగారి పుట్టినరోజే పెద్ద వేడుక. దసరా, దీపావళి, రంజాన్, క్రిస్మస్...అన్ని పండగలూ మూకుమ్మడిగా మనింటికి వచ్చే రోజిది. ఈ విషయాలన్నీ మీకు

ప్రత్యేకించి చెప్పే అర్హత నాకు లేదు''

మాట్లాడలేదు ఫణిభూషణరావు.

''అమ్మాయిగారు ఇండియాలో ఉన్నా...ఎబ్రాడ్‌లో ఉన్నా ఇక్కడి ఈ ఆనవాయితీని మీరెప్పుడూ మరిచిపోలేదు. ఇవాళ కూడా మరిచిపోరని తలుస్తున్నాను''

''ఈ లోకంలోనే లేని అమ్మాయి లేదు. ఇంకా...తనకెందుకు పుట్టినరోజులు''

''అమ్మాయిగారు నిజంగా చనిపోయారా?'' ఆనందరావు ప్రశ్నతో ఫణిభూషణరావులో ఒక్కసారిగా ఉలికిపాటు. కూతురు గుర్తొచ్చి సన్నగా గుండెల్లోనొప్పి.

''ఆమె చనిపోయిందని అనుకుంటున్నా...బతికే ఉంది. ఔను నిజం. ఆమె మీ జ్ఞాపకాల్లో బతికే ఉంది'' ఆనందరావు అంటున్నాడు. అతడలా అంటుంటే...ఫణిభూషణరావు కళ్లవాకిళ్లలో పంజాగుట్ట నాగార్జున సర్కిల్, కోటీ హరిద్వార్, ఇండికా కారులో తను. ఇంతకీ తనెవరు?

తన కూతురు చనిపోవడం నిరaంగా నిజం. మరి, బతికున్న తనెవరు? ఆమె కనిపించడంతో కొత్తగా పుట్టుకొచ్చిన ఈ ప్రశ్న ఓపక్క మెదడుని తొలిచేస్తుంటే, మరోపక్క కూతురి అర్థాంతరపు చావు గుండెల్ని తొలిచేస్తోంది. ఈ నేపధ్యంలో విచ్చేసిన కూతురు పుట్టినరోజు కూడా కూతురు లేదన్న సంగతిని గుర్తుచేస్తోంది.

''రండి..మీ చేతుల మీదుగా పేదలకు దుస్తులు పంపిణీ చేద్దురుగానీ'' ఓ పదినిముషాలు బతిమిలాడుతూనే ఉన్నాడు ఆనందరావు. ''ప్లీజ్! ఆ తంతు ఏదో మీ చేతులలోనే కానివ్వండి. నన్ను విసిగించకండి'' హుకుం జారీ చేసాడు ఫణిభూషణరావు.

ఇక, చేసేది లేక ఆనందరావు బయటకి వెళ్తుంటే...ఆ గదిలో ప్రతిచోటే కూతురు ప్రతిబింబమే కనిపిస్తోంది.

అయిదునిముషాల తర్వాత`

ఒక్కసారి లేచి కిటికీ కర్టెన్ తొలగించి బయటకు తొంగి చూసారాయన.

దుస్తుల పంపిణీ మొదలైంది కాబోలు..వాకిలంతా సందడి  సందడిగా ఉంది. వస్త్రాలు అందుకుంటూ ప్రతిఒక్కరూ నిండునూరేళ్ళూ చల్లగా ఉండమంటూ తన కూతుర్ని మనస్ఫూర్తిగా దీవిస్తున్నారు. ఏ లోకంలో ఉన్నా దీవెనలు ఆమెకు చేరాలి...కన్నీటి తెర చూపుల్ని కప్పేస్తుంటే కర్చీఫ్‌తో తుడుచుకుంటూ లోనికొచ్చాడు ఫణిభూషణరావు.

మళ్లీలోనికొచ్చి...కుర్చీలో వాలిపోతుండగా టేబుల్‌పై ఉన్న కొన్ని పేపర్లు గాలికి రెపరెపలాడుతూ పలకరించాయి. ఆ పేపర్లు..అందులోని ముద్రితమై ఉన్న ఆంగ్లాక్షరాలు చూస్తుంటే మనసులో మళ్ళీ అగ్గి రగిలింది.

''ఐయామ్ ది హార్ట్...యూ ఆర్ హార్ట్ బీట్

ఐయామ్ ది బ్రీత్...యూఆర్ ది ఆక్సిజన్

ఐయామ్ ది బాడీ...యూఆర్ ది సోల్

వియ్ ఆర్ టూ బాడీస్...వన్ సోల్''

ప్రతిమ సెల్ నుంచి పుంఖానుపుంఖాలుగా వెళ్లిన ఎస్ఎంఎస్‌ల్లో అదొకటి. పిడికెడు గుండెను కవిత్వంలో ముంచి మరీ ఆవిష్కరిస్తున్న అక్షరాలవి.

''ఆమె హృదయమైతే...అతడు ఆమె హృదయస్పందన

ఆమె ఊపిరైతే...ఆ ఊపిరిలోని ప్రాణవాయువే అతడు

ఆమె శరీరం...అందులో కొలువైన ఆత్మ అతడు

ఆ ఇద్దరివీ రెండు శరీరాలు...ఒకే ఒక్క ఆత్మ"

ఆ ఊహే భరించలేకపోతున్నాడు ఫణిభూషణరావు. చిన్నతనంలో తన ఒళ్లోకూర్చుని అక్షరాభ్యాసం చేసిన కూతురు...తన చిటికెనవేలు పట్టుకుని ఈ విశాల ప్రపంచాన్ని పరిచయం చేస్తే...అతడినే తన ప్రపంచం చేసుకుంది. తల్లిలేని తనకు తల్లీతండ్రీ అన్నీ తానే అయి ముద్దుమురిపాలతో పెంచితే...తన సర్వస్వంగా అతడినే ఎంచుకుంది. రెండక్షరాల ప్రేమ ఎంతపనిచేసింది?

ఆలోచిస్తుంటే కళ్లల్లో అశ్రుధారలు. గుండెల్లో అగ్నిజ్వాలలు.

తట్టుకోలేకపోతున్నాడు ఫణిభూషణరావు. తన కూతురు ప్రతిమను ఈ లోకంలో ఏ తండ్రీప్రేమించనంతగా ప్రేమించాడు. ఆమె ఐస్ క్రీం కావాలంటే ఐస్ క్రీం పార్లర్ కొనిపెట్టాడు. సైకిల్ కావాలంటే స్కూటీ కొనిచ్చాడు. అడక్కుండానే సొంతకారు అమర్చాడు. అంతేనా! అమెరికా చదువులు చెప్పించాడు. అయితే...తనేం చేసింది? మళ్లీటేబుల్‌పై ఎగురుతున్న కాయితాలపై దృష్టిసారించాడతడు.

"ఎల్` లిజన్ మీ

ఓ` అబ్జర్వ్ మీ

వి`వెరిఫై మీ

ఇ`ఎక్స్‌పీరియన్స్‌ మి'' అంటూ 'ఎల్‌వోవిఈ...'లో పడిపోయింది.

ఔను...తను పీకల్లోతు ప్రేమలో కూరుకుపోయింది. ఎంతగా అంటే...ఈ తండ్రిని మరిచిపోయేంతగా. ఒక్కరోజు తనకైనా కాల్‌ చేయడం మరిచిపోయేదేమో కానీ...అతడికి...'88690 88690' నంబర్‌కి కాల్స్‌ చేసేది. అలాగే, ఆ నంబర్‌ నుంచి ప్రతి పదినిముషాలకొచ్చే ప్రతి కాల్‌నీ, ప్రతి మెసేజ్‌ని చేతుల్లో హృదయం ఉంచి మరీ అందుకుంది. అదే తనకు నచ్చలేదు. ఒక్క తనకే కాదు...ఈ లోకంలోని ఏ తండ్రికీ అది నచ్చదేమో? మనసు కుతకుత ఉడికిపోతుంటే...దగ్గర్లోనే టీపాయ్‌ మీదున్న సెల్‌ అందుకున్నాడు.

8...8...6...9...0...

కసిగా ఒక్కో నంబర్‌ నొక్కుతున్నాడు.

రింగవుతోంది.

రింగవుతునే ఉంది.

అట్నుంచి ఎవ్వరూ లిఫ్ట్‌ చేయడం లేదు.

''గుండెల్లో పెట్టుకుని అపురూపంగా పెంచి పెద్ద చేసిన నీ కూతురే ఇప్పుడు లేదు...ఆ అభాగ్యుడిపై ఇంకా నీకెందుకంత కక్ష?'' ఫణిభూషణరావులోని మరో ఫణిభూషణరావు ప్రశ్నిస్తుంటే...వాడి పీకనొక్కేందుకు ప్రయత్నిస్తూనే...మళ్లీమళ్లీ అదే నంబర్‌కి కాల్‌ చేస్తున్నాడు ఫణిభూషణరావు.

నో రెస్పాన్స్‌.

రింగవుతోంది.

రింగవుతునే ఉంది.

భయం భయంగా చూస్తున్నాడు అభిరామ్. ఒకప్పుడు ఫోన్ రింగవుతుంటే సుశ్రావ్యంగా సంగీతం వినిపిస్తున్నట్లనిపించేది. ఇప్పుడు సెల్ ధ్వని వినిపిస్తుంటే యముని మహిషపు లోహపు గంటల సవ్వడి వినిపిస్తున్నట్లు ఉలిక్కిపడుతుంటాడు. స్క్రీన్‌పై ఏ నంబర్ కనిపించినా... ఆందోళనే. అవతలివాళ్లెవరో...ఎంత అత్యవసరంతో కాల్ చేస్తున్నారో కూడా తెలుసుకోవాలనిపించదు. కారణం...ఓసారి ఇలాగే కాల్ రిసీవ్ చేసుకుని ఇబ్బందులపాలయ్యాడు.

"హలో..."

"నేను అభీ! కృష్ణని" అది కృష్ణగొంతే. కాలేజ్ దోస్త్. ఇప్పుడు ఎంఎన్‌సీలో జాబ్ చేస్తున్నాడు. అప్పుడప్పుడూ వీకెండ్స్‌లో కలుస్తుంటారు. కబుర్లు చెప్పుకుంటారు.

"ఏంటీ విశేషం?" అడిగాడు అభిరామ్.

"అర్జంట్‌గా నిన్ను కలవాలి. నీతో డిస్కస్ చేయాల్సిన ఇంపార్టెంట్ ఇష్యూ ఒకటుంది"

"ఇప్పుడా? ఇంత రాత్రివేళ...?" అప్పుడు రాత్రి పదకొండుగంటల సమయం.

"ప్లీజ్...! అర్జంట్‌గా నువ్వు రాలేదనుకో. ఇక, జన్మలో నన్ను చూడలేవు. సూసైడ్ చేసుకుంటాను"

"ఏయ్..ఏంటామాటలు?" ఫోన్‌లోనే కసురుకున్నాడు అభిరామ్.

"ఇప్పుడు నేనున్న పరిస్థితి నీకు తెలీదు. పీకల్లోతు క్రైసిస్‌లో కూరుకుపోయాను. చావు తప్ప మరో దారి

కనిపించనిస్థితిలో పడిపోయాను. చివరిసారిగా నీతో కొన్ని విషయాలు పంచుకుందామని...హాఫెనవర్లో టాంక్‌బండ్‌కి రా! సరిగ్గా, థర్టీ మినిట్స్ టైమిస్తున్నాను. నేనిచ్చిన ఈ ముప్పయ్ నిముషాల గడువులోగా నువ్వు రాలేదంటే నువ్వూనేనూ ఇక ఎప్పటికీ కలుసుకోలేం'' ఎమోషనల్‌గా బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడతడు. ఆలోచించి, అర్థం చేసుకుంటే ప్రతి సమస్యకూ పరిష్కారం ఏదో ఒకటి ఉంటూనే ఉంటుంది. ఆ పరిష్కారాన్ని వెతికే సహనం లేక చావే పరిష్కారమనుకుంటే ఎలా? కృష్ణ ప్రవర్తన చికాకు కలిగిస్తున్నా...మృత్యుముఖంలో ఉన్నానంటూ బెదిరిస్తుండడంతో మిత్రుడ్ని కలవడానికే నిర్ణయించుకున్నాడు అభిరామ్.

''సరే...హాఫెనవర్లో నేనక్కడ ఉంటాను. కానీ, ముందు నువ్వు నాకో మాట ఇవ్వాలి''

''ఏంటీ...?''

''తొందరపడి ఏ అఘాయిత్యం చేసుకోనని మాటివ్వు''

''అలాగే...ఇదే సమయంలో నువ్వు కూడా ఓమాటివ్వాలి'' అన్నాడు కృష్ణ.



"చెప్పు..."

"మనిద్దరి మధ్య జరిగిన కాన్వర్సేషన్ ని పోలీసుల దృష్టికి తీసుకు రానని. అంతేకాదు, ఏ ఖాకీ ని వెంట బెట్టుకుని రానని మాటివ్వాలి"

"అలాగే..." అన్నాడు అభిరామ్.

"చావు తప్ప మరో దారి కనిపించని స్థితిలో పడి పోయాను..." కృష్ణ మాటలు చెవుల్లోగింగుర్లు తిరుగుతుంటే తొందర తొందరగా డ్రెస్ ఛేంజ్ చేసుకున్నాడు అభిరామ్. బయట కొచ్చి బైక్ మీద కూచుండబోతే...సెల్ ఫోన్ లో మెసేజ్.

"ఐ సెర్చ్ ఫర్ యూ...ఎవ్విరీ చాన్స్ ఐ గెట్!

ఐ ఆల్వేస్ విష్ టూ సీ యువర్ ఫేస్…"

ప్రతిమ మెసేజ్.

టూ అవర్స్ కిందటే ఓ రెస్టారెంట్ లో కలుసుకుని తనివి తీరా 'స్వీట్ నథింగ్స్' చెప్పుకున్నా…మెసెజ్ ల్తో మళ్లీమళ్లీ పలకరిస్తూనే ఉంటుంది తను. తన కోసం ప్రతి క్షణం పలవరిస్తూనే ఉంటుంది.

'ప్రేమంటే ఇదేనేమో?' నవ్వుకున్నాడు అభిరామ్. ఒకే ఊళ్లో…ఒకే నేలపై ఒకే గాలి పీలుస్తున్నా ఒక్క క్షణం కూడా ఒకర్నొకరు విడిచి ఉండ లేని స్థితిని తలచుకుంటున్న కొద్దీ మత్తుగా, గమ్మత్తుగా ఉంటోందతనికి.

"హాయ్! అర్జంట్ పని మీద బయటకి వెళ్తున్నా…వచ్చాక నిద్రపోకుండా ఉంటే నీతో మాట్లాడ్తా" చక చకా మెసేజ్ పెట్టేసి…ట్యాంక్ బండ్ వైపు రివ్వుమని దూసుకు పోయాడు అభిరామ్. ఫోన్లో కృష్ణ చెప్పిన సంకేత స్థలానికి చేరుకున్నాడు.

హుస్సేన్ సాగర్ అలలపై తేలియాడుతున్న నక్షత్రకాంతుల్ని తదేకంగా చూస్తూ నిల్చున్న కృష్ణ బైక్ ఆగిన శబ్దానికి వెనక్కి తిరిగి చూసాడు. బైక్ కి స్టాండ్ వేసి అభిరామ్ వస్తున్నాడు తనవైపే.

"ఏం బాధ వచ్చిందని…ఈ రాత్రివేళ ఇక్కడికి వచ్చావ్" అడిగాడు అభిరామ్.

"నిజంగా బాధే…నీ ఫ్రెండ్ నైనందుకు"

"అంటే…"అర్ధం కానట్టు చూసాడు.

"ఔను…ఇదే నిజం. ఆటల్లో పాటల్లో చదువుల్లో అన్నింటిలోనూ ఎప్పుడూ ముందుండే నువ్వు నా ఫ్రెండ్ వైనందుకు ఒకప్పుడు గొప్పగా ఫీలయ్యాను. మరి ఇప్పుడో…"

"ఎలా ఫీలవుతున్నావో అదీ చెప్పు. ఇంతకీ నేను నీకేం అన్యాయం చేసాను?"

"ప్రతిమని ప్రేమించడమే నువ్వు చేసిన అన్యాయం"

"ప్రతిమనా….?"

"ఔను…నీ ఫియాన్సీ ప్రతిమ గురించే మాట్లాడుతున్నా. పొద్దస్తమానం ఫోన్ సంభాషణలు, ఆ పై మెసేజ్ లు…అవి చాలవంటూ వెబ్ చాటింగ్.."

"అసూయగా ఉందా?"

"ఉండదా?"

ఓ క్షణం అవాక్కయ్యాడు అభిరామ్.

"ప్రతిమ నీకు తెలుసా?"

“ప్రత్యేకించి తెలియాలేంటి? ప్రతిమ లాంటి అందాల భరిణె నిన్ను ప్రేమించిందన్న విషయం ఒక్కటే చాలదు…నీ ఫ్రెండ్ అయినందుకు కుళ్లి కుళ్లి చావడానికి. నువ్వు ప్రతిమని వదిలేయి. బతుకుతావు. బాగుపడతావు” అన్నాడు కృష్ణ.

“లేకుంటే…”

“ఛస్తావ్…” అన్నాడో లేదో…అభిరామ్ తలపై వెనునుంచి ఎవరో ఇనుపరాడ్తో బలంగా బాదారు. గట్టిగా తగిలిన ఆ దెబ్బకి కళ్లముందు మెరుపులు మెరిసాయి. చుక్కలు కనిపించాయి.

“ఎవడ్రా నన్ను కొట్టింది…”అంటూ వెనక్కి తిరిగే లోపలే మళ్లీ అదే బాదుడు. బలిష్టమైన దేహాల్తో ఉన్న ముగ్గురు వ్యక్తులు దాడి చేసారు. స్పృహ తప్పి పోతున్న దశలో తననెవరో వెహికిల్ మీద పడేసినట్లు లీలగా తెలుస్తోంది.

ఆ వెహికిల్ కదిలిన సవ్వడి కూడా వినిపించింది.

*****

మెలకువొచ్చి చూస్తే..తనెక్కడున్నాడో తెలీలేదు అభిరామ్ కి. చుట్టూ చీకటి. తల వెనుక భాగంలో నొప్పి తీవ్రత తెలుస్తోంది. చేత్తో తడిమి చూస్తే నెత్తుటి తడి.

“కనీసం సిగరెట్ వ్యసనం కూడా లేదా?” ఓ సాయంత్రం వేళ ఆట పట్టిస్తూ ప్రతిమ అడిగిన ప్రశ్న ఆ క్షణంలో అతడికి గుర్తొచ్చి అంత బాధలోనూ నవ్వొచ్చింది.

“నా కోసం సిగరెట్ తాగడం నేర్చుకో. మనిద్దరం ఓ ఇంటి వారమైన తర్వాత మొగుడి గారికున్న ఆ ఒక్క వ్యసనం వదిలించేందుకు పెళ్లాంగా నాకో వ్యాపకం ఉంటుంది..” మళ్లీ నవ్వింది ప్రతిమ.

“అంటే…నిన్ను పెళ్లి చేసుకోవాలంటే నాకుండాల్సిన అర్హత సిగరెట్ వ్యసనమన్న మాట” అడిగాడు అభిరామ్.

“ఎస్…శ్రీవారి సిగరెట్ వ్యసనం మాన్పించడం శ్రీమతికి దక్కే అరుదైన వరం. ఎందుకో తెలుసా?”

“ఊహూ!”

“పట్టరాని ప్రేమని వ్యక్తం చేయాలంటే…నాలుగు పెదాలు కలవాల్సిందే. సిగరెట్ తాగే పెదాల్ని తన పెదాల్తో బంధించేందుకు ఏ పెళ్లాం ముందుకొస్తుంది? ముందు ముద్దు కావాలంటే…పొగ తాగడం మానేయాలంటూ సెగ పెడ్తుంటుంది. అంతే! విధి లేని పరిస్థితిలో భర్తగారు సిగరెట్ వ్యసనాన్ని మానేసి…”

“అమృతం తాగే వ్యసనాన్ని అలవర్చుకోమంటావ్? బాగుంది ఆఫర్. పెళ్లాల కన్నా ఫియాన్సీలే మేలు. మొగాళ్ల వ్యసనాల్ని ఎంకరైజ్ చేస్తార్రు. ఇవాళ్టి నుంచే పొగ తాగడం, పొగరుగా ఉండడం నేర్చుకుంటా” ఆ సమయంలో హామీ ఇచ్చాడు అభిరామ్. కానీ, ఒక్కసారైనా సిగరెట్ కాల్చడం ఆరంభించ లేక పోయాడు. ప్రతిమ చెప్పినట్లు అప్పుడే సిగరెట్ అలవాటు చేసుకుని ఉంటే…దాన్ని వెలిగించేందుకు జేబులో ఎప్పుడూ అగ్గిపెట్టె ఉండేది. ఇలాంటి చీకటి సమయాల్లో అక్కరకొచ్చేది. ఒక్క అగ్గిపుల్ల గీస్తే చాలు…గదంతా వెలుగులు పరుచుకునేవి. ఆలోచిస్తున్నాడు అభిరామ్. ప్రతిమకి ఫోన్ చేయాలి…అనుకుంటూ జేబులో చెయ్యి పెట్టి చూసి షాక్ తిన్నాడతడు. సెల్ లేదు.

“ఒరేయ్! వాడు లేచినట్లున్నాడు” బయట నుంచి ఎవరి గొంతో వినిపించింది.

“మళ్లీనాలుగు బాది పడుకో బెట్టేయడమే” మరో గొంతు కిలకిలా నవ్వింది.

వెంటనే దగ్గరవుతూ అడుగుల చప్పుడు వినిపించింది. ఆ తర్వాత తలుపులు తెరుచుకున్న సవ్వడి. స్విచ్ ఆన్ చేసినట్లు చిన్ని

శబ్దం. ఆ వెలుతురులో అప్పుడు రౌడీల్లా ఉన్న ఆ ముగ్గుర్నీ చూసాడు అభిరామ్.

“అన్ని దెబ్బలు తిన్నవాడెవడూ వరుసగా రెండ్రోజులు లేవడు. అప్పుడే నువ్వు లేచావా?”

“మళ్లీకొట్టాల్సిందే” మరొకడు అంటున్నాడు.

“అసలు మీరెవరు... నన్నెందుకు కొడుతున్నారు? నా ఫ్రెండ్ కృష్ణ ఏడీ?” వరుస ప్రశ్నలు సంధిస్తుంటే వాళ్లు విసుక్కున్నారు.

“ఒరేయ్! వీడికి సమాధానాలు చెప్పాలట్రా?”

“ఓకే...చెప్దాం. ఒక్కో ప్రశ్నకు గుర్తుండే ఆన్సర్లిద్దాం” అంటూ మళ్లీకొట్టడం మొదలెట్టారు.

“ఒరేయ్...కొడ్తేకొట్టారు కానీ...ఎందుకు కొడుతున్నారో చెప్పండ్రా?” అడుగుతున్నాడు అభిరామ్ వాళ్లచేతుల్లోదెబ్బలు తింటూనే.

“ఎందుకా?” అందులో ఒకడు ఆగి....తన జేబులోంచి సెల్ ఫోన్ తీసాడు. అది అభిరామ్ సెల్ ఫోనే. బటన్ నొక్కగానే స్క్రీన్ పై

నవ్వుతూ ప్రతిమ బొమ్మ కనిపించింది.

“ఈ అమ్మాయితో నీకేంట్రాసంబంధం?” అడిగాడు వాడు.

“ఆ అమ్మాయి నీకేమవుతుంది?” మరొకడి ప్రశ్న.

“ఆ అమ్మాయిని ట్రాప్ లో పెట్టింది వీడేరా? ఇలాంటి వాళ్లుడబ్బున్న వాళ్లఅమ్మాయిల్తోప్రేమ నాటకాలాడతారు. ఎన్ని సినిమాల్లోచూడలేదూ” మరొకడంటున్నాడు.

తనని వాళ్లెందుకు టార్గెట్ చేసారో...అప్పటికి అర్థమైంది అభిరామ్ కి. కలిసిన వెంటనే కృష్ణమాట్లాడిన్ది ఇదే. కానీ, ఆ మాటలు కృష్ణవి కావని అర్థమవుతోంది. కృష్ణదగ్గర ఎన్నోసార్లుప్రతిమ ప్రస్తావన వచ్చింది. ప్రతిసారీ ఆనందంగానే వినేవాడు. పెళ్లంటూ చేసుకుంటే ప్రేమించే చేసుకోవాలని అనేవాడు. అలాంటిది ట్యాంక్ బండ్ దగ్గర కలవగానే...ప్రతిమతో తన ప్రేమనే తప్పు పట్టాడు. “ఇంతకీ మీరెవరు?” మళ్లీఅడిగాడు అభిరామ్.

“మేమెవరమైనా నీకొక్కటే చెప్తున్నాం...బతికి బాగుండాలంటే మళ్లీఆ అమ్మాయి జోలికి రావొద్దు. ఇదే మా హెచ్చరిక. ఆమెతో తిరిగినట్లు మాకు తెలిస్తే..ఇప్పుడంటే కొట్టి వదిలేస్తున్నాం. అప్పుడు ప్రాణాల్తోమిగలవు బిడ్డా” గాండ్రిస్తాడు

మరొకడు. ఆ తర్వాత...ట్యాంక్ బండ్ దగ్గరకి తీసుకొచ్చి తన బైక్ దగ్గర వదిలి పెట్టారు. అంతే కాదు... నంబర్లన్నీ డిలెట్ చేసిన తర్వాత సెల్ ఫోన్ తిరిగిచ్చేసారు.

ఆ అర్ధరాత్రి

గాయాలు, ఒళ్ళునొప్పులతో ట్యాంక్ బండ్ మీద ఒంటరిగా మిగిలాడు అభిరామ్.



రెండ్రోజులుగా ప్రతిమ కాల్స్ రిసీవ్ చేసుకోవడం లేదు అబిరామ్. ఆమె దగ్గర్నుంచి ఎన్నో మెసేజ్లు వచ్చాయి. దేనికీ రిప్లయి ఇవ్వడం లేదు. కారణం... ఒళ్లునొప్పులు, జ్వరంతో అభిరామ్ ఆస్పత్రిపాలయ్యాడు. ఆస్పత్రిలో ఉండగా కృష్ణ అతడిని కలిసాడు.

‘‘వద్దురా అభీ! మనలాంటి మధ్యతరగతి వాళ్లకి ప్రేమలు అచ్చిరావు. నువ్విలా ఆస్పత్రిలో ఎందుకున్నావో తెలుసా? కారణం...ప్రతిమే. ఔను...డైరక్ట్ గా ఆ ప్రతిమే నిన్ను కొట్టించిందని అర్థం కాదు. ప్రతిమతో నీ ప్రేమ నచ్చనివాళ్లు ఆమె నుంచి నిన్ను దూరం చేసేందుకు నీపై దాడి చేసారు. ముందు నన్ను ట్రాప్ చేసి...నాతో నీకు ఫోన్ చేయించి ట్యాంక్ బండ్ కు నిన్ను రప్పించి చావచితక బాదారు. ఆమె నీకు పరిచయమై కేవలం కొన్ని నెలలే అయింది. ఆమె లేకుండానే ఇన్నేళ్లజీవితం గడిపావు. ఇకముందు గడపలేవా?’’ అడిగాడు కృష్ణ.

‘‘ఊహూ...ఒక్క క్షణం కూడా గడపలేను’’

‘‘ఏం?’

‘‘ఏమంటే...అదే ప్రేమంటే’’ అన్నాడు తన్మయంగా అభిరామ్.

‘‘ఆమెతో ప్రేమంటే...చావుతో చెలగాటమే. మృత్యువుతో ముఖాముఖే. కాలకూటవిషమున్న సర్పాన్ని కౌగిలించుకోవడమే. నీకు తెలుసే ఉంటుంది...ఆమె నేపధ్యం ఏంటో?’’

‘‘తెలుసు...ఆమె మనలాంటి వ్యక్తే. నువ్వనుకుంటున్నట్లు సంపన్నురాలు కాదు. సిటీ బస్సుల్లోనే తిరుగుతుంది. ఓ సినిమా కంపెనీలో పనిచేస్తుంటుంది. అంతే!’’

‘‘కాదేమో...ఒకసారి ఆమె ఎవరో అడుగు. లేడీ బాషాకున్నంత ఫ్లాష్ బ్యాక్ చెప్తుందేమో?’’ అన్నాడు కృష్ణ.

ఆ తర్వాతి రోజు`

‘‘ఐ జస్ట్ వాంట్ టు బి క్లోజ్ టు యూ!

ఐ మిస్ యువర్ టచ్ అండ్ యువర్ కిస్!

ఐ మిస్ యువర్ ఫన్ టైమ్స్ టుగెదర్

ఐ మిస్ అవర్ స్వీట్ టాక్స్...సింప్లీ ఐ మిస్ యూ!!" అంటూ ప్రతిమ దగ్గర్నుంచి మెసేజ్ వచ్చింది.

ఆ సాయంత్రమే ప్రతిమని కలిసాడు అభిరామ్. తలకి కట్టు...నీరసంగా ఉన్న అతడిని చూసి ఆందోళన చెందింది ప్రతిమ.జరిగిందేమిటో చెప్పి సానుభూతి పొందాలనిపించలేదతడికి. ప్రతిమను తాను ప్రేమిస్తున్నాడు. ఆ ప్రేమతోపాటు వచ్చే కష్టాలు, కన్నీళ్లను కూడా మనస్ఫూర్తిగా స్వాగతిస్తాడు. తననెవరో కొట్టారని...దానికి కారణం నువ్వేనని చెప్పి ఆమె మనసునొప్పించాలనుకోలేదు.

అందుకే, అందమైన అబద్ధం చెప్పాడు. బైక్ మీద వేగంగా వెళ్తుంటే సడన్ గా ఓ వెహికిల్ వస్తే తప్పించబోయి కిందపడ్డానని ఇంట్రెస్టింగ్ గా ఓ స్టోరీ చెప్పుకొచ్చాడు.

"అంతేనా!" అనుమానంగా అడిగింది ప్రతిమ.

"అంతే! ఎవరైనా కొట్టారని అనుమానమా?"

"ఆ దెబ్బలవీ చూస్తుంటే ఎవరో కొట్టినట్లే ఉంది?"

"ఎవరు కొట్టి ఉంటారు?"

"అభీ! నీకెవరైనా శత్రువులున్నారా?"

"ఉన్నారు..."

“ఎవరు?”

“ప్రియమైన శత్రువు…నువ్వే” ఆమె కళ్లల్లో కళ్లు పెట్టి తమకంగా చూస్తూ అన్నాడు అభిరామ్. నవ్వింది నక్షత్రాల్లాంటి కళ్లని చికిలిస్తూ. ప్రతిమతో ఏర్పడిన దగ్గరితనం…మాటలు, నవ్వులు, అనునిత్యం ఆమె పంపే మెసేజ్లు అన్నీ గుండె భరిణెలో దాచుకున్న అత్తరు పరిమళాలు. అవన్నీ గుర్తుకొస్తుంటే… ఓ పక్క సెల్ రింగవుతున్నా లిఫ్ట్ చేసి ‘హలో..!’ అనడానికి ధైర్యం చాలడం లేదు అభిరామ్ కి. అయినా, వదలకుండా వరుసపెట్టి కాల్ వస్తుంటే…చివరాఖరికి పిడికెట్లో గుండెపెట్టుకుని ..“హలో!” అన్నాడు అభిరామ్.“యూ స్టుపిడ్! నీ వల్లే నా కూతురు జీవితం నాశనమైంది. చివరికి ఈ లోకంలోనే లేకుండా పోయింది. నా నుంచి నా ప్రియమైన కూతుర్ని దూరం చేసిన నిన్ను వదలను. ఏడేడు లోకాల్లో దాగున్నా నిన్ను వెతికి పట్టుకుని మరీ నీ అంతు చూస్తాను….”అది కచ్చితంగా ఫణిభూషణరావు గొంతే. ఉరుము ఉరిమినట్లు, పిడుగుపడ్డట్లు హడలెత్తిస్తోంది ఆ గొంతు. వినలేక కాల్ కట్ చేసి…ఫోన్ స్విచ్చాఫ్ చేసాడు అభిరామ్.

సెల్ ఫోన్ సంగీతంలా హాయి హాయిగా మొదలైంది ప్రతిమతో పరిచయం, స్నేహం. ఒకరు పల్లవైతే…మరొకరు చరణం. సడన్ గా ఫోన్ చేసి ఓ ‘అపాత మధురా’న్ని అలవోకగా ఆలపించేది. వీణ తీగె కన్నా సన్ననైన కంఠధ్వని ఆమెది. ఏ దూర తీరాల్లో ఉన్నా…ఆమె నోట పల్లవిస్తున్న పాట పల్లకిలా తన మనసును మోసేది. ఆ పాట వింటూ పరవశమయ్యే తనూ ఊరికే ఉండేవాడు కాడు. పారితోషికంగా మరో పాటని పాడేవాడు.

సెల్ ఫోన్ లో అటూ ఇటూ సుశ్రావ్యంగా సాగే గాన లహరి అది. అంతేనా! అడపాదడపా అల్లర్లల్లరిగా పంపించుకునే రొమాంటిక్ మెసేజ్లు అనంతానంత దూరాల్ని అతి దగ్గర చేసేవి. మనసుకి నచ్చిన సెల్ ఫోన్ కబుర్లల్లో ఎన్ని సుప్రభాతాలు, ఎన్ని సుషుప్తుల్ని ఖర్చు చేసారో…కట్టిన ఫోన్ బిల్లులకే తెలుసు. అసలు ఈ మిస్ తో మిస్డ్ కాల్ పరిచయం అంచెలంచెలుగా ఎదిగింది. ఆ రోజుల్ని తలచుకుంటే గుండెల్నిండా కుండెడు అమృతం తొలకరినట్లుంటుంది.

ప్రతిమే పరిచయం కాకపోతే జీవితం మరోలా ఉండేదేమో?

అప్పటికి అయిదేళ్లకిందటి పరిచయాలు తెరలు తెరలుగా గుర్తొస్తున్నాయి అభిరామ్ కి. తల్లీ తండ్రీ విలేజ్ లో ఉంటూ వ్యవసాయపనులు చూసుకుంటుంటే…తను మాత్రం సిటీలో హాస్టల్లో ఉండి డిగ్రీ చదువుతుండేవాడు. అంతేకాదు…రిలీజైన ప్రతి సినిమా చూడడం..ప్రేమలో పడిన నాయికానాయకుల్ని గుండెల్లో పెట్టుకుని ఆరాధించడం…ఎదురుగా కనిపించే ప్రతి ఆడపిల్లతో ప్రేమలో పడిపోతుండడం…వయసు చేసే ఈ తరహా తమాషాల్లో సదా

మునిగితేలుతుండేవాడతడు.

ఆపోజిట్ సెక్స్ పట్ల ఆకర్షణ అతడిని ఉన్న చోట ఉండనిచ్చేది కాదు. మనసెరిగిన ఓ ఆడపిల్లతో అతి సన్నిహితంగా మెలగాలనీ అనుక్షణం తలచేవాడు. 'ఆడది...। అనే మూడక్షరాల మాటున దాగున్న రహస్యాన్ని తెలుసుకోవాలననుకునేవాడు.

అలాంటి సమయంలోనే...ఒక్క మిస్డ్ కాల్ అభిరామ్ జీవితాన్నే మార్చేసింది.

ఆ రోజు ఉదయాన్నే అదే పనిగా సెల్ ఫోన్ రింగవుతుంటే బద్ధకంగా లిఫ్ట్ చేసాడు అభిరామ్. నిద్రమత్తునంతా వదలకొడ్తూ స్వీట్ వాయిస్."హలో వనజా...నేను"

"ఎవరూ!" లేడీవాయిస్ కి ఒక్కసారి ఉలిక్కిపడుతూ అడిగాడు.

"మీరెవరు...వనజ లేదా?" అడిగింది ఆ వాయిస్.

"సారీ..రాంగ్ నంబర్" సమాధానం చెప్పకుండా పెట్టేసాడు అభిరామ్. అయినా, అతడి చెవుల్లో మధురిమలొలుకుతూ మారుమోగుతోంది అదే గొంతు. పొద్దున్నే పొరపాటున బాలీవుడ్ నుంచి శ్రేయా ఘోషల్ కానీ ఫోన్ చేయలేదు కదా! అనుకున్నాడు తేనలొలికే ఆ స్వరాన్ని మళ్లీమళ్లీనెమరు వేసుకుంటూ. పేరు తెలీదు..ఊరు తెలీదు...ముఖం చూడలేదు. కేవలం స్వరపరిచయమే. ఆ కాస్త పలకరింపుకే ఇన్ని వేల పులకింతలా? మాటిమాటికీ  ఇలాంటి పలవరింతలు వెల్లువెత్తుతున్నాయంటే...ఒంటిపై 'వయస్సునామీ' పోటెత్తుతున్నట్లే. గుండెల్లో యవ్వనతుఫానులు వెర్రెత్తుతున్నట్లే. చిన్ని చిన్ని సంగతులకే మనసు సందడిస్తూ సౌందర్యోపనిషత్ని స్మరిస్తోందంటే తేడా ఏదో వరించివచ్చినట్టే. ఎదురయ్యే అందాల్ని కళ్లకెమెరాతో 'క్లిక్'మనిపించడం, మనోయవనికపై ముద్రించుకుని తనివితీరా ఆస్వాదించడంతో మొదలైన వ్యాపకం చిత్రాతిచిత్రంగా ఉంది. ఆలోచనా సముద్రంలో ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ఒక్కో అలని అందుకోవాలనే ఆరాటంలో అభిరామ్ తలమునకలై ఉండగా`మళ్లీమరోసారి సెల్ ఫోన్ సరిగమలొలికించింది.

లాస్ట్ లో 'వన్ ఫోర్త్రీ...'! ఆ అంకెల్ని ఆంగ్లాక్షరాల్లోకి తర్జుమా చేస్తే...ఒక్కసారిగా ఒళ్లు ఝల్లుమంది అభిరామ్కి.

“హలో…”అన్నాడు.

“నిజంగా వనజ అక్కడ లేదాండీ?”

“సారీ…నాపేరు అభి…అభిరామ్! మీరు వెతుకుతున్న వనజెవరో ఈ నంబర్లో లేరు…” చెప్పాడు అభిరామ్.

“అర్జంట్ గా ఆమెని కలవాలి..ఎలా?”

“మీరు నోట్ చేసుకున్న నంబర్ తప్పయి ఉంటుంది…”

“ఔను…బస్సెక్కే హడావుడిలో తను నంబర్ చెప్పింది. ఓ నంబర్కి మరో నంబర్ నోట్ చేసుకుని ఉంటాను”

“ఓ ఐడియా…” అన్నాడు అభిరామ్.

“చెప్పండి…”

“ఫస్ట్ ఫైవ్ నంబర్లు వదిలేయండి. చివరి అయిదు నంబర్లలోనే తేడా ఉండి ఉంటుంది. ఆ నంబర్లపై నంబర్ కింద నంబర్ మార్చి మార్చి ట్రయ్ చేయండి. అర్జంట్గా కలవాల్సిన మీ వనజ దొరకొచ్చు….”

“వర్కవుట్ అవుతుందా?”

“వైల్డ్ గెస్ సుమా! బహుశా వర్కవుట్ అవొచ్చు. ఒకసారి నాకలాగే వర్కవుటైంది. మనలో చాలామంది నంబర్లు నోట్

చేసుకోవడంలో తరచు చేసే పొరపాట్లే అవి...” చెప్పాడు అభి.

“ఓకే...”అందామె.



“వనజ నంబరనుకుని మీరు నా నంబర్‌కే కదా చేసారు. మీ ఫ్రెండ్ నంబర్ కోసం నేనూ ట్రయ్ చేస్తాను. దొరికితే మంచిదే కదా!”

“థాంక్సండీ...” ఫోన్ పెట్టేసింది తను.

ఆ రోజంతా నంబర్ గేమ్‌లో పడి కొట్టుకుంటున్నాడు అభిరామ్. తన సెల్ నంబర్ చివరి అయిదంకెల్ని మార్చి మార్చి కొడుతూ ...అవతలివారి పేర్లు తెలుసుకుంటున్నాడు. ఒక్క నంబర్ టాలి కావడం లేదు. వనజ అనే శాల్తీ జాడ తెలీడం లేదు. ఏదో తనకు ఓదార్పుగా ఆ సజెషన్ ఇచ్చాడే కానీ...అది వర్కవుట్ అవుతుందనే నమ్మకం తనకు లేదు. అంకెల సముద్రంలో పీకల్లోతు మునిగిపోయినా...ఆ అమ్మాయి ఫ్రెండ్ ఆచూకీ అందుకోవడం కష్టమే.

''ఔనూ...అసలు వనజ కోసం తనెందుకు వెతుకుతున్నాడు... అర్థం లేని ఈ వెర్రిపని తనెందుకు చేస్తున్నాడు?'' ఆలోచిస్తే వచ్చిన అంతా వయసు మహిమ అన్న ఆన్సర్ వచ్చింది. అదీ నిజమే! వయసు పిచ్చెక్కిస్తుంది. మనసుని వెర్రెక్కిస్తుంది. మాటిమాటికీ అద్దంలో ముఖాన్ని చూసుకోమంటూ పురమాయిస్తుంది.

''ఇంతకీ ఆ అమ్మాయికి వనజ ఫోన్ నంబర్ దొరికిందా?'' ఆరా తీయాలనిపించింది. ఆ విషయం తెలుసుకోవాలంటే ఫోన్ చేయాలి. ఫోన్ చేస్తే తనేమనుకుంటుంది? ఆమె ఫోన్ చేస్తే తనేమైనా అనుకున్నాడా...లేదే? ఫ్రెండ్ నంబరనుకుని ఫోన్ చేసింది. కానీ, తనో? ఆమెతో మాట్లాడేందుకే ఫోన్ చేయాలి...ఆ సంగతి ఫోన్ చేసే తనకూ...రిసీవ్ చేసుకునే ఆ అమ్మాయికీ తెలిసిన విషయమే. అందుకే...తప్పు పడుతుందేమోనని చిన్నపాటి సంకోచంలో పడ్డాడు అబిరామ్. ఆ ఊగిసలాటలోనే సాయంత్రం దాకా గడిపాడు. ఆఖరికి...ఆమె నంబర్‌కి కాల్ చేసాడు.

'వన్‌ఫోర్‌త్రీ..' చివరి నంబర్లు నొక్కుతుంటే హృదయంలో చిన్నపాటి కలవరం. ఆ మూడు వరుస నంబర్ల ఆకర్షణే అంత. ప్రపంచంలోని ప్రేమనంతా ఒడిసిపట్టుకున్నట్లు తెగ ఫోజు కొడ్తుంటాయి.

''హలో...ఎవరూ?'' అట్నుంచి ఆమె.

''నేనండీ...''

''నేనంటే...'' కొంటెగా నవ్వుతూ మరో ప్రశ్న ఆమెనుంచే.

''నేనంటే...ఉదయం మీరు నాకు ఫోన్ చేసారుగా...''

‘‘చేస్తే…’’

ఆ స్పందనకు ఎలా ప్రతిస్పందించాలో అర్ధం కాలేదు అభిరామ్‌కి.

‘‘ఊ…చేస్తే! చెప్పండి’’ రెట్టించి మరీ అడుగుతోంది తను.

‘‘అదే…మీ ఫ్రెండ్ వనజ నంబర్ దొరికిందో లేదోననే…’’

‘‘మీకెందుకు ఆత్రుత?’’

‘‘మీ ఫ్రెండ్‌కోసం నానా హైరానా పడ్డారు కదండీ’’

‘‘ఔను…అర్జంట్ మేటరొకటి కమ్యూనికేట్ చేయాలని ఎంతగానో తపన పడ్డాను. తను ఫ్రెండ్ కాబట్టి…’’

‘‘సర్లెండి. ఏదో మార్నింగ్ కాల్ చేసారు కదాని…మళ్లీ కాల్ చేసి అప్‌డేట్ తెలుసుకుందామనుకున్నాను…’’

‘‘అప్‌డేట్ కోసం కాదు…ఆడపిల్ల మాట్లాడింది కదా! మరోసారి మాట్లాడాలని’’

దొంగతనం దొరికిపోయింది. ఇక, చెప్పేందుకు సమాధానమే లేదు. అందుకే, అభిరామ్ కాల్ కట్ చేసాడు. ఆ వెంటనే అట్నుంచి మళ్లీ కాల్ వచ్చింది. ‘వద్దువద్ద’నుకుంటూనే ఫోన్ లిఫ్ట్ చేసాడు.

‘‘ఏం…కాల్ కట్ చేసారు?’’

“నా ఫోన్…నా కాల్ …నా ఇష్టం” అన్నాడు అభిరామ్

“అదిగో…మీరు ఉడుక్కుంటున్నారు…” రెచ్చగొట్టింది తను.

“లేదు…లేదు. ఒక్క విషయం చెప్పండి. నా వైల్డ్ గెస్ వర్కవుట్టైందా?”

“వర్కవుట్ కాలేదు. ఫోన్ నంబర్లు అలా ఎవరైనా వెతుక్కుంటారా? అయినా, మా వనజ నంబర్ దొరికింది”

“అదెలా?”

“మరో ఫ్రెండ్‌కి కాల్ చేస్తే తనిచ్చింది…”

“ఎలాగైతేనేం…మీ ఫ్రెండ్ మీకు దొరికింది” అన్నాడు అభిరామ్. ఆ తర్వాతి మాటల కోసం ఇద్దరూ తడబడ్డారు. ‘చిన్నప్పట్నుంచి నేర్చుకున్న అమ్మ భాష ఈ అమ్మాయి దగ్గర అక్కరకు రాకుండా పోయింది…” బాధగా అనుకున్నాడు అభిరామ్.

“ఊ…ఇంకా!’ అంది తను.

అదేమాటని రిపీట్ చేసాడతడు.

“చెప్పండి…”

‘‘ఏం చెప్పను?’’

అటు తను, ఇటు అతను సెల్‌ఫోన్లకి చెవులప్పగించి సైలెంట్‌గా ఉండిపోయారు. కొన్నిసార్లు పెదవులనుంచి వచ్చే మాటల కన్నా మౌనమే మాట్లాడుతుంది.

ఆ తర్వాత కూడా చాలాసార్లు ‘మిస్‌డ్ కాల్స్‌’తో ఒకర్నొకరు పలకరించుకునేవాళ్లు. పొరపాటున ఒక్కోసారి ఎవరైనా ఫోన్ లిఫ్ట్ చేస్తే...మాట్లాడకుండా మౌనాన్నాశ్రయించేవాళ్లు. నిశబ్దంగా అలా ఉండిపోతే...వెచ్చని ఊపిరులే గుసగుసలాడేవి. ప్రాణవాయువు పంపే ప్రణయ సందేశమనుకునేవాళ్లు.

ఓరోజు`

‘‘నేనొకటి అడగనా?’’ అన్నాడు అభిరామ్.

‘‘ఆ ఒక్కటీ తప్ప...’’

‘‘ఏ ఒక్కటీ...’’ అడగాలనిపించినా అడగలేకపోయాడు. ఆడవాళ్ల మాటల్లో వెతికిన కొద్దీ వేనవేల అర్థాలుంటాయి. అందులో ఏ అర్థంతో ఏది అడగవద్దని ఆంక్షలు విధించిందో అర్థం చేసుకోలేకపోయాడు.

‘‘అడగండి..ఏదో అడగాలనుకున్నారు కదా!’’

‘‘ఇన్నాళ్లూ మూగగా మాట్లాడుకుంటున్నాం కదా!’’

‘‘అయితే...’’

‘‘మిమ్మల్ని ఏమని పిలవాలా? అని ఆలోచిస్తున్నాను’’

‘‘అంటే...నా పేరు తెలుసుకోవాలనుందా?’’

‘‘ఔను...మీ పేరేంటి?’’

‘‘అడగ్గానే అంత తొందరగా చెప్పేస్తే ఎలా?’’ అంది ఉడికిస్తూ.

‘‘ప్లీజ్..చెప్పండి. నా స్వర నేస్తం పేరేంటో తెలుసుకోవాలని మనసు ఒక్కటే ఉవ్విళ్ళూరుతోంది’’

‘‘స్వరరాణి...అనే పిలవండి’’ అంది సమాధానంగా ఆమె.

‘‘అంతేనా?’’

‘‘అంతే!’’ ఆ తర్వాత ఎన్నిసార్లు అడిగినా ఆమె నుంచి అదే జవాబు వచ్చింది. రోజులు గడుస్తున్న కొద్దీ పరిచయం పెరుగుతూ వచ్చింది.‘‘నా పేరు తెలుసుకోవాలనుందా?’’ అడిగిందోసారి.

‘‘చెప్తే...’’

‘‘సరే...అందమైన ఆకృతిని. శిలతోనో..ఏ లోహంతోనో చేసిన రూపాన్ని. ముద్దుగా మూడక్షరాల పేరున్నదాన్ని. కనుక్కోండి’’ పజిల్ ఇచ్చింది తను. ఆ క్లూ ఆధారంగా అభిరామ్ ఆమె పేరు తెలుసుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసాడు.  శిలను మలిస్తే శిల్పం. లోహంతో చేస్తే...లోహమూర్తి. శిల్ప...రెండక్షరాల పేరు. లోహమూర్తి...అసలు ఆడపేరుకాదు. మార్కెట్లో పేర్ల పుస్తకాలు, ఇంటర్నెట్ గూగుల్‌లో సెర్చ్‌లు ఎడతెరపిలేకుండా చేసాడు.

ఆఖరికి...ఓ అర్ధరాత్రివేళలో 'ప్రతిమ..' అనే మూడక్షరాలు అతడి మదిలో మెదిలాయి.

"ప్ర...తి...మ! నైస్ నేమ్" అనుకున్నాడు. ఆ అర్ధరాత్రే ఫోన్ చేసి ఆమె నిద్రలేపి మరీ తను కనుక్కున్నది నిజమో...కాదో తేల్చుకోవాలనుకున్నాడు అభిరామ్. అయితే, ఆ సమయంలో ఫోన్ చేసేందుకు అతడి సంస్కారం అడ్డొచ్చింది. ఆ రాత్రి..ఎంతకీ నిద్రపట్టక బాల్కనీలోకొచ్చి నీలాకాశాన్ని వెలిగిస్తున్న నక్షత్రాల్ని చూస్తూ ఎప్పుడెప్పుడు తెల్లవారుతుందా? అని నిరీక్షించాడు.

తూరుపు అరుణరాగరంజితమైన కాసేపటికి ఓ సూర్య కిరణం ఇంటితట్టడం ఆలస్యం...సెల్‌ఫోన్ చేతుల్లోకి తీసుకున్నాడతడు.కాల్ చేసాడు. చేస్తూనే ఉన్నాడు. క్షణాలు, నిముషాలై గంటలుగా మారుతున్నా ఆమె ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఆ ఒక్క రోజే కాదు...వరుసగా పదిరోజులు ఫోన్ లిఫ్ట్ చేయనే లేదు.

నంబర్ మార్చిందా? లేక, ఫోన్ పోగొట్టుకుందా? ఏం జరిగి ఉంటుంది? అభిరామ్ మనసు మనసులో లేదు. అనుకోని అతిథిలా వచ్చింది. 'హలో...!' అంటూ పలకరించింది. కొన్నాళ్ళు మౌనంతో, మరికొన్నాళ్ళు మాటల్తో గుండెగూటికి సంబరాల్నే తెచ్చింది. అప్పుడప్పుడూ ఫోన్‌లో వినిపించిన ఊపిరి సవ్వళ్ళు ఇప్పటికీ ఆమెని గుర్తుచేస్తూనే ఉంటాయి. ఒక్కోసారి మువ్వలా గలగలా నవ్వులు రువ్వేది. ఒక్కోసారి ఆట పట్టించేది. పొద్దున్నే ఓ 'గుడ్ మార్నింగ్', సాయంత్రం ఓ 'గుడ్ ఈవినింగ్', రాత్రుళ్ళు 'గుడ్‌నైట్' ఆమె చెప్తుండేది. మధ్య మధ్య ఎన్నో విశేషాలు చెప్పేది. అవన్నీ ఒక్కసారి శూన్యమయ్యేసరికి...పొద్దు గడవడం లేదు అభిరామ్‌కి.



ఆమె నంబర్ ను బట్టీ ఆమెకు సెల్ సర్వీసులందించే మొబైల్ కంపెనీ తెలుసు. నంబర్ ను బట్టీ ఆమె పర్సనల్ డిటైల్స్ తెలుసుకోవడం సులభమే. అయితే...కంపెనీ సిబ్బంది సహకరిస్తేనే!

ఆమె చిరునామా తెలుసుకుని...ఒక్కసారి ఆమెని చూడాలి. ఇన్నాళ్లూ ఎందుకు పలకరించలేదంటూ నిలదీయాలి...అనుకున్నాడు అభిరామ్.

ఆ వెంటనే...కార్యక్షేత్రంలోకి దిగాడతడు.

గ్రీన్ ల్యాండ్స్ ఫ్లై ఓవర్ బ్రిడ్జికి లెఫ్ట్ సైడ్ లోని పెద్ద కమర్షియల్ కాంప్లెక్స్ లో 'సెల్కామ్...' కార్పొరేట్ కార్యాలయంలోకి అడుగుపెట్టాడు అభిరామ్. ఫ్రంట్ ఆఫీసులో ల్యాప్ ట్యాప్ లోకి తొంగిచూస్తున్న లిప్స్ టిక్ చిన్నది ఎవరో వచ్చిన అలికిడికి అలర్టయింది.

"వాట్ కెన్ ఐ డూ ఫర్ యూ!" అడిగింది అభిరామ్ ని చూస్తూ.

"స్మాల్ ఫేవర్..."

"చెప్పండి..."

అంతకుముందే నంబర్ రాసి ఉంచిన తన చేతుల్లోని పేపర్ అందించాడు.

"ఈ నంబర్ ఈ కంపెనీదే.."

"ఔను...అందుకే, వచ్చానిక్కడికి"

"ఏం చేయాలి?"

"ఏమనుకోకపోతే...యూజర్ డిటైల్స్ కావాలి"

"యూజర్ డిటైల్సా! అంటే, ఈ నంబర్ మీది కాదా?"

“ఊహూ!”

“మరెవరిది?”

“అది తెలుసుకుందామనే....”

“ఎందుకు తెలుసుకుందామనుకుంటున్నారు?” ఆమె అడుగుతుండగానే ఆమె సెల్ రింగైంది.

“జస్టేమినిట్!” అంటూ సెల్ ఫోనందుకుని కొన్ని చిరునవ్వులని చిందించింది. అసలే అందం కోసం ఎర్రదనం పులుముకున్న ఆమె చెక్కిళ్లు ఆ ఫోన్ కాల్ తో సహజసిద్ధమైన అరుణవర్ణాన్ని పులుముకున్నాయి.

“థాంక్స్...ష్యూర్! కంపల్సరీ...డ్యూటీ అయిపోగానే కలుద్దాం. షార్ప్ ఫైవో క్లాక్. సికింద్రాబాద్ ప్యారడేజ్ దగ్గర...” చెప్తోంది కచ్చితంగా అది కస్టమర్ నుంచి వచ్చిన కాల్ కాదని సెల్ ఫోన్ చెవికానించుకుంటూ పక్కకి వెళ్లిపోయినప్పుడే అర్థమైంది అభిరామ్ కి. మాట్లాడుతున్నంత సేపూ శరీరం అణువణువూ ఆనందతరంగితమవుతున్న విషయం తేటతెల్లమవుతోంది. కళ్లల్లో మెరుపులు, పెదవుల్లో నవ్వులు, కాంతివంతమవుతున్న చెక్కిళ్లు...సంతోషంతో ఎగిసిపడుతున్న ఎదలయలు...హోయలు పోతూ ఆమె మాట్లాడుతోంది...ప్రియాతిప్రియమైన బాయ్ ఫ్రెండ్ తోనే అని తెలిసిపోయిందతడికి.

చివర్లో...సెల్ ల్లోనే ఓ కిస్ ఇచ్చి ‘బాయ్...’ చెప్తూ సీటు దగ్గరికొచ్చిందామె. వెంటనే, పనిలో లీనం కాలేకపోయింది. గుండెల్లోంచి ఎగిసిపడుత్తున్న సంబరాలు చిర్నవ్వులై పెదాలు దాటి వస్తున్నాయి.

కొన్ని క్షణాల తర్వాత `“ఊ...చెప్పండి...” అంది మళ్లీ

“అదే...యూజర్ డిటైల్స్..” అన్నాడు అభిరామ్ మళ్లీ సంకోచంగా. అప్పుడు మధ్యలోనే తను వదిలేసి వచ్చిన పని గుర్తొచ్చిందామెకి. నంబర్ని చూసిందోసారి. చివర్లో..‘1...4...3’ ఉంది.

“ఆ డిటైల్స్ మీకెందుకు?”

“చివరి అంకెల్ని చూసైనా సరే…అర్థం చేసుకోలేరా?” దీనంగా అభ్యర్థించాడు.

“ఔను…ఆమె నా ఫోన్ సుందరి. చాలా కబుర్లు చెప్పుకున్నాం. అంతలోనే…అంతర్ధానమైంది. కాల్ చేయడం లేదు. మాట్లాడడం లేదు. కనీసం…నే కాల్ చేసినా ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు..” గొంతు డగ్గుత్తికగా మారింది. కన్నీరు బయటకు రాకుండా కనురెప్పలు బలవంతంగా ఆపుతున్నాయి.

అతడి వాలకం చూసిందామె.

“ఇన్నాళ్ల ఫోన్ స్నేహంలో ఆమె గురించి అస్సలు తెలీదా?”

“ఊహూ…’

“కనీసం…పేరూ..ఊరూ…”

“తెలీదు…”

“ఇప్పుడెందుకు తెలుసుకోవాలనుకుంటున్నారు…”

“ఎందుకా…? ఆమె అంటే పిచ్చి ప్రేమ. ఆమె మాటా పలుకు దూరమైందన్న ఆలోచనే భరించలేకపోతున్నాను. తనెందుకు దూరమైందో తెలుసుకోవాలనుకుంటున్నాను. ఒక్కసారి…ఒక్కసారి ఆమెని కలవాలని ఉంది”

“మనిషిని చూడకుండా ప్రేమలో పడడం...ఆమె కోసం ఆరాతీయడం...అంతా కొత్తగానే ఉంది”

“పిచ్చాడిలా కనిపిస్తున్నానా?” అడిగాడు అభిరామ్.

“ప్రేమా...పిచ్చి ఒక్కటేనేమో?”

“ఇంతకీ మీరేం చేస్తారు?”

“డిగ్రీ సెకండియర్...” చెప్పాడు అభిరామ్.

“చక్కగా చదువుకోక...”

“అన్నీ ఫస్ట్ క్లాస్లే..” అన్నాడు.

“సారీ...ఒకరి పర్సనల్ డిటైల్స్ మేం బయటపెట్టకూడదు. కంపెనీ రూల్స్ కి వ్యతిరేకం” చెప్పింది ఖరాఖండిగా.

“ప్లీజ్! ఆ డిటైల్స్ నాకిచ్చినందువల్ల మీకేం ఇబ్బంది కలగదు...” బతిమిలాడుతున్నాడు.

“నో...ఆ డిటైల్స్ మీరడగకూడదు. మేమివ్వకూడదు. దయచేసి మీరెళ్లొచ్చు”

ఇంకేం చేయలేక వెళ్లబోతూ మళ్లీ వెనక్కి తిరిగి...“మేడమ్! మీరూ ప్రేమలో పడ్డారు. ఆ సంగతి ఇందాక మీకొచ్చిన కాల్ ద్వారానే తెలిసింది. అలాంటి మీరు కూడా నా ప్రేమను అర్థం చేసుకోకపోవడం అన్యాయం” అన్నాడు.

‘‘ఏ ఒక్కరోజైనా మీ బాయ్ ఫ్రెండ్ మీకు ఫోన్ చేసి మీతో మాట్లాడకపోతే వచ్చే వేదన ఏంటో మీకూ ఈపాటికి అనుభవమై ఉ ంటుంది. కనీసం...ఆ బాధని గుర్తుంచుకోనైనా నా విషయం కాస్త పట్టించుకోండి’’

ఆ మాటలకి ఆమె కరిగింది.

‘‘వన్మినిట్...కంప్యూటర్లో సెర్చ్ చేసి డిటైల్స్ ఇస్తా...’’ అంటూ ఆమె లేవబోతుండగానే..అభిరామ్ ఫోన్ మోగింది. స్క్రీన్పై కనిపించిన నంబర్లో చివరి మూడు అంకెలు...‘1...4...3’

‘‘యురేకా...’’ అని గట్టిగా అరిచాడు అభిరామ్. ఆ సమయంలో తన చుట్టూ ఓ ప్రపంచం ఉందనే సంగతిని అతడు విస్మరించాడు.‘‘పిచ్చి...’’ అంది ఆమె.

‘‘ప్రేమ...’’ అన్నాడు అభిరామ్ ఆమెకి టాటా చెప్తూ.

‘‘ఏంటీ...ఇన్నాళ్లూ ఫోన్ లేదేం?’’

‘‘నా ఫోన్ కోసం ఎదురుచూసావా?’’

‘‘ప్రత్యేకించి చెప్పాలా? నువ్వు కాల్ చేయలేదు. నేను కాల్ చేసినా లిఫ్ట్ చేయలేదు. ఏమైంది నీకు?’’ ఆమెపై తనకేదో అధికారం ఉన్నట్లు గట్టిగా గదమాయిస్తున్నాడు అభిరామ్.

‘‘నా హెల్త్ బాగోలేదు. టైఫాయిడ్ వచ్చింది. దాంతో...ఎవరి కాల్స్ అటెండ్ చేయలేదు’’ చెప్పింది తను. ఆ తర్వాత తన గురించి తన కుటుంబం గురించి అనేక విషయాలు చెప్పింది. చిన్నప్పుడే తల్లిని కోల్పోయింది. బిజినెస్ పనుల మీద డాడీ ఎక్కువగా టూర్లు చేస్తుంటారు. పిన్నివాళ్లింట్లో ఉండి చదువుకుంటున్నాను...’’ అని చెప్పింది తను.

ఆ తర్వాత అడిగింది...‘‘ఇంతకీ నాపేరు కనుక్కున్నావా లేదా?’’

“గెస్ చేసాను...”

“వైల్డ్ గెస్సా?”

“అది నువ్వే చెప్పాలి”


“అయితే, పేరు చెప్పు...”

“ప్ర...తి...మ” అన్నాడు అభిరామ్.

అట్నుంచి తను ‘యురేకా...” అని అరిచింది.

“యూ ఆర్ జీనియస్. చక్కగా కనుక్కున్నావు..” మెచ్చుకుంది.

“ఇప్పుడెక్కడున్నావ్?” అడిగింది తను.



ఆ ఒక్క ప్రశ్నకి ఎన్నో ఆన్సర్లిచ్చాడు అభిరామ్. తను కాల్ చేయక పోవడంతో ఎంత బాధ పడ్డాడో...నంబర్ పట్టుకుని డిటైల్స్ కోసం ఎంతలా ప్రయత్నించాడో చెప్పుకొచ్చాడు.

నవ్వింది గలగలా ప్రతిమ.

ఆ సంఘటనలన్నీ ఒక్కొక్కటిగా గుర్తొచ్చాయి అభిరామ్‌కి. ఆమె స్నేహం పెరిగి పెద్దదవడం...ఓ శుభ ముహూర్తాన ఒకర్నొకరు చూసుకోవడం...కలిసి సాయంత్రాలు ఖర్చు చేయడం...అన్నీ అన్నీ అతడి మనో ఫలకం పై ప్రగాఢ ముద్రనే

వేసాయి. డిగ్రీ పాసై ఓ ప్రైవేట్ కంపెనీలో మంచి పొజిషన్‌లో చేరాడు తను. ఆమె కూడా తన సృజనకు పట్టం కట్టే సినిమా కంపెనీలోనే క్రియేటివ్ హెడ్‌గా చేరింది. అయితే, ఆమె గురించి అన్ని విషయాలూ తనకు సంపూర్ణంగా తెలిలేదనే విషయం తెలుసుకునే సరికే...తన చుట్టూ ఎన్నెన్నో పరిణామాలు చోటు చేసుకున్నాయి.

తానొకటి తలిస్తే విధి ఒకటి తలుస్తుందన్నట్లు...ప్రతిమ తో జీవితం పంచుకోవాలనుకుంటే...అది జరగ లేదు సరి కదా, ప్రతిమ జీవితమే తనని అడుగడుగునా వెంటాడుతోంది.

హఠాత్తుగా తను చనిపోవడం దగ్గర్నుంచి ఎదురైన సంఘటనల్ని తలచుకోవాలంటేనే అతడికి గుండె ధైర్యం చాలడం లేదు. ప్రతిమ చనిపోవడాన్ని జీర్ణించుకో లేక పోతున్నాడు అభిరామ్. అంతకు మించి...ఆమె తండ్రి నుంచి ఎదురవుతున్న టార్చర్‌ని అస్సలు భరించలేక పోతున్నాడు.

‘‘‘మీ చుట్టూ జరిగే నేరాలు, ఘోరాల్ని బుల్లితెరపై యధా తథంగా ఆవిష్కరిస్తూ...హత్యలు, అత్యాచారాలు, అన్యాయాలకు గురి కాకుండా ఉండేలా మిమ్మల్ని చైతన్య పరిచేందుకు  మీ ముందుకొస్తోంది ! సరి కొత్త క్రైం బులెటెన్....‘నిఘా! త్వరలో...త్వరలో’’ ఖంగుమనే గొంతుతో వరలక్ష్మి వాయిస్ ఓవర్ ఇచ్చింది. ఖాకీలు, లాఠీలు, నిలువెత్తు నల్లటి కోటు ధరించిన డిటెక్టివ్‌ల నీడల్ని విచ్చలవిడిగా వాడుతూ ప్రోమో రెడీ అయింది.

‘‘ఇక, బాస్‌కి చూపించి ఓకే చేయించి ప్లే చేయడమే మిగిలింది’’ అనుకున్నాడు తేజ. ఇన్ పుట్ ఎడిటర్ సుధామకి కూడా ప్రోమో నచ్చింది.‘‘ఇక, ఫస్ట్ ఎపిసోడ్ స్క్రిప్ట్ రెడీ చేయడమే?’’ అన్నాడు సుధామ తేజ భుజం తడుతూ.‘‘ఔను...ప్రతిమ మృతికి సంబంధించి మన దగ్గర కొన్ని ఇన్‌పుట్స్ ఉన్నాయి. లేటెస్ట్‌గా ఇంకొన్ని యాడ్ చేసి ఇంట్రెస్టింగ్ గా స్క్రిప్ట్ రాయాలి...’’ అన్నాడు తేజ.

తన క్యాబిన్ లోంచి సుధామ వెళ్లగానే ప్రతిమ ఆలోచనల్లో మునిగి పోయాడు తేజ.  ప్రతిమ మొదటి సారి పరిచయమైన మొదటి క్షణం దగ్గర్నుంచి జరిగిన ప్రతి ఒక్క సన్నివేశం అతని ఆలోచనలపై ప్రభావితం చేస్తున్నాయి. సిద్దార్ధని తరచూ కలుసుకునే రోజుల్లో...ఆరు నెలల కిందట ఓ రోజు,

సిద్దార్ధ ఆఫీసులో తేజ ఉండగా సడన్ గా ఫోన్ రింగైంది.

కాల్ అటెండ్ చేసాడు సిద్దార్థ. అవతల్నుంచి లేడీ వాయిస్ స్పష్టాస్పష్టంగా బయటకి వినిపిస్తోంది.

“సిద్దార్థగారూ! అర్జెంట్ గా మీరోసారి మా ఆఫీసుకి రాగలరా?” అట్నుంచి రిక్వెస్ట్.“ష్యూర్..తప్పకుండా. ఇంతకీ విషయమేంటో?”“కాన్ఫిడెన్షియల్. ఫోన్‌లో చెప్పేది కాదు. మీరొస్తేమీ సమక్షంలో అన్ని విషయాలూ వివరిస్తాను. కారు పంపించనా?”“నోనో…అక్కర్లేదు. ఈ సిటీ ఈదేందుకు నాకున్న ఈ చిన్న కారు చాలు”

“ఎంత సేపట్లోమిమ్మల్ని ఎక్స్‌పెక్ట్ చేయ గలను?”

“నేనుండేది లక్‌డి-కా-పూల్ లో…మీరుండేది ఫిల్మ్ నగర్‌లో. ఏ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుంటే థర్టీ మినిట్స్‌లో మీ క్యాబిన్‌లో మీకు హలో చెప్తాను. సరేనా” అన్నాడు సిద్దార్థ.

“ప్లీజ్…! మీ కోసమే వెయిట్ చేస్తుంటా” ఆ తర్వాత కాల్ కట్ అయింది.

ఆసక్తిగా చూస్తున్న తేజాతో అన్నాడిలా…“కొత్తక్లయింట్. ఈ మధ్యనే పరిచయమైంది. ఆ అమ్మాయి అజంతా గుహలోంచి పారిపోయిన శిల్పంలా ఉంటుంది..”

“అమ్మాయా?”

“జస్ట్ ట్వంటీ ఫైవ్. ఆంటీ అనలేం కదా!” నవ్వాడు సిద్దార్థ.

“అలాగా…అయితే, నేనూ ఆ అజంతా సుందరిని చూడాల్సిందే”

“నువ్వూ వస్తావా?”

“నువ్వు రమ్మంటే…వస్తాను. కానీ, కాన్ఫిడెన్షియల్ మేటరేమో?”

“నువ్వు క్లోజ్ ఫ్రెండ్‌వి. నాకైతే అభ్యంతరం లేదు. కానీ, ఆ క్లయింటేమనుకుంటుందో?”

“నీ అసిస్టెంటని చెప్పు…” సజెషనిచ్చాడు తేజ.

“ఓకే…నువ్వూరా” ఆహ్వానించాడు సిద్దార్థ. నిజానికి వాళ్లిద్దరి పరిచయం చాలా చిత్రంగా జరిగింది.

ఓ మర్డర్ కేసుని ఇంటిలిజెంట్‌గా ఇన్విస్టిగేట్ చేసి హంతకుల్ని పట్టుకున్న సిద్దార్థని కంగ్రాట్స్ చెప్పేందుకు వచ్చాడోసారి తేజ. ఎలక్ట్రానిక్ మీడియాలో క్రయిం రిపోర్టర్ గా తనని తాను ఇంట్రడ్యూస్ చేసుకున్నాడు.

అదే సమయంలో ఓ ఇంటర్వ్యూ కూడా అడిగాడు.

ప్రతిగా నవ్వాడు సిద్దార్థ.

ఆ తర్వాత ఆ నవ్వుకు అర్థం చెప్తూ ``“నాలాంటి డిటెక్టివ్‌లు పబ్లిసిటీకి ఎంత దూరముంటే అంత మంచిది. మాదంతా అజ్ఞాతంగా చేసే పరిశోధనే. నలుగురిలో గుర్తింపు…స్టార్ స్టేటస్ వచ్చిందా? ఇక, ప్రొఫెషన్ నుంచి తప్పుకోవడమే” అన్నాడు.

ఇంచుమించు ఇద్దరి వయసూ ఇరవై అయిదు, ఇరవై ఆరు మధ్యే ఉండడంతో పాటు పెళ్లి పేరుతో బంధనాలు లేక పోవడం కూడా ఇద్దరికీ కలిసొచ్చిన అంశం. దాంతో యూత్ ఫుల్ ఫీలింగ్స్ షేర్ చేసుకోవడంతో చనువు పెరిగింది.

ఆ పై…చేస్తున్న ప్రొఫెషన్ కూడా ఇద్దరి మధ్య అందమైన స్నేహ వారధిని నిర్మించింది. వృత్తిలోని క్లిష్టతను అధిగమించేందుకు అడపా దడపా ఒకరి సాయం ఒకరు తీసుకుంటుంటారు.

జరిగిన క్రయిం సమాచారం వెలుగు లోకి తేవడం రిపోర్టర్‌గా తేజ వృత్తి బాధ్యతైతే…ఆ ఇన్సిడెంట్ మిస్టరీని వెలికి తీయడం డిటెక్టివ్‌గా సిద్దార్ధ వృత్తి. జటిలమైన కేసుల్లో సలహాలు సంప్రదింపులు జరుపుకోవడం ఆత్మీయత బలపడుతున్న కొద్దీ వారిద్దరి మధ్య ఆనవాయితీగా మారింది. సిద్దార్ధ తండ్రి కూడా మంచి డిటెక్టివ్. ఆ వారసత్వాన్నే అంది పుచ్చుకున్నాడతడు.

'పరిశోధన అంటే చీకట్లో నల్ల పిల్లిని వెతకడం లాంటిదే నంటుంటాడు సిద్దార్ధ తేజాతో సరదాగా.

"ఆ కనిపించని నల్ల పిల్లి పొడవు, బరువు, ఆకారాన్ని వర్ణించడమే మీడియా పని" తేజా కౌంటరిస్తుంటాడు.

"ఆ అజంతా సుందరికేం ఇబ్బంది కలగదు కదా!"

"ఏ విషయంలో?"

"నా విషయంలోనే…మీ ఇద్దరి మధ్య నేనొస్తున్నాను కదా!" అప్పుడే ఫిల్మ్ నగర్ మలుపు తిరుగుతున్న కారును సడన్‌గా ఆపేసాడు సిద్దార్ధ.కారెందుకాగిపోయిందన్నట్లు చూసాడు తేజ.

"దిగు…"అన్నాడు సిద్దార్ధ..తేజ వైపున్న డోర్ తెరుస్తూ.

"ఏం?"

"మా ఇద్దరి మధ్య నువ్వెందుకు?" అన్నాడు సిద్దార్ధ.

"సారీ…" చెప్పాడు తేజ.

‘‘సగం దూరం వచ్చాక ఆ డౌటెందుకు?’’

‘‘సారీ చెప్పానుగా..ప్లీజ్’’

‘‘నిజానికి క్లయింట్స్ దగ్గరికి నేనెవర్నీ తీసుకెళ్లను. కారణం..వారి గోడు చెప్పుకోడానికి ప్రైవసీ కావాలి. మూడో వ్యక్తి ఉంటే మాట్లాడేందుకు ఇబ్బంది పడతారు. విషయ సేకరణ నాక్కూడా కష్టమే. కానీ...క్రయిం రిపోర్టర్‌గా నీకు నా ప్రొఫెషన్‌లోని సాధక బాధకాలు తెలుసు. ఇబ్బంది కలిగితే నీ అంతట నువ్వే తప్పుకుంటావన్న భరోసాతోనే నా తోడుగా నిన్ను తీసుకెడుతున్నాను...’’ అంటూ యాక్సిలేటర్‌ని కాలితో బలంగా నొక్కాడు సిద్దార్థ.

ఫిల్మ్ నగర్ వైపు కారు వేగంగా దూసుకుపోయింది.

అవంతిక కాంప్లెక్స్,

ఫిల్మ్ నగర్‌లో ప్రఖ్యాతి గాంచిన భవన సముదాయం. విశాలమైన ఆవరణలో నిర్మితమైన ఏడంతస్తుల భవంతి. ప్రతి అంతస్తులోనూ ఫిల్మ్ ఆఫీసులే కాదు...కొన్ని ఇతర కార్యాలయాలు కూడా ఉన్నాయి. ఆ కాంప్లెక్స్ సెల్లార్‌లోకి సిద్దార్థ కారు ప్రవేశించింది. అలర్టయిన సెక్యూరిటీ గార్డు విజిల్ ఊదుతూ...కార్ పార్కింగ్ ప్లేస్ వైపు డైరక్షనిచ్చాడు. ఆ ప్లేస్‌లో కారాపిన తర్వాత సిద్దార్థ, తేజ కారు దిగారు.‘‘ఎక్కడికి సార్?’’ సెల్యూట్ చేస్తూ అడిగాడు సెక్యూరిటీ గార్డ్.

‘‘వాగ్దేవి ప్రొడక్షన్స్..’’ సిద్దార్థ చెప్పగానే లిఫ్ట్ చూపిస్తూ ‘‘సెవంత్ ఫ్లోర్...’’ చెప్పాడతడు.

‘‘థాంక్యూ...’’ అంటూ లిఫ్ట్ లోకి వెళ్లారిద్దరూ. ఒక్కో ఫ్లోర్ ఒక్కో ప్రపంచాన్ని తలపిస్తోంది. హడావుడిగా అటూ ఇటూ కదుల్తున్న జనంతో ప్రతి ఫ్లోర్ సందడిగా ఉంది. ఆ కాంప్లెక్స్ పరిసరాల్ని చూస్తుంటే సడన్ గా కులీ కుతుబ్ షా గుర్తొచ్చాడు సిద్దార్థకి.

“మేరా షహర్ లోగోంసే మమూర్‌కర్ రఖియాజా…తూ దరియామే మీర్, యా నమీ”

“సాగర గర్భంలో అసంఖ్యాకంగా కదలాడే చేపల వలె…నా నగరం నిండా జనం సంచరించేలా వరమివ్వు తండ్రీ” అని కులీ కుతుబ్ షా అల్లాను ప్రార్థించాడట. ఆ ప్రార్థన ఫలితమేమో…జంట నగరాల్లో ఏ కూడలి చూసినా జనం…జనం…ప్రభంజనం. అవంతిక కాంప్లెక్స్‌లో కూడా అదే దృశ్యం ఆవిష్కృతమవుతోంది.



సెవంత్ ఫ్లోర్‌కొచ్చి ఆగింది లిఫ్ట్. డోర్ తెరుచుకుని ఫ్లోర్‌లోకి అడుగుపెట్టారు. ఆ ఫ్లోర్ ఫ్లోరంతా వాగ్దేవి ప్రొడక్షన్స్ లేటెస్ట్

మూవీ...‘ప్రియతమా’  ఆకర్షణీయమైన వాల్ పేపర్స్ అంటించి ఉన్నాయి. కొత్తహీరో హీరోయిన్లు కాబోలు...మేడ్‌ఫర్ ఈచ్ అదర్‌లా కనిపించి కవ్విస్తున్నారు. ఈ చివర్నుంచి ఆ చివరివరకూ విశాలంగా ఉన్న కారిడార్. ఆ తర్వాత చిన్ని చిన్ని క్యాబిన్స్. ఫిల్మ్ ఆఫీస్సైనా కార్పొరేట్ లుక్‌తో ఉంది.

‘‘ఎవరు కావాలి?’’ అడిగాడు సిద్దార్థని ఎదురొచ్చిన ఆఫీస్ బాయ్.

‘‘ప్రతిమ.’’ అనగానే...‘‘రండి సార్’’ అంటూ ఆ ఫ్లోర్‌లో కొంత దూరం నడిపించి ఓ క్యాబిన్ చూపించాడతడు.

అద్దాల అవతల్నుంచి అంతా గమనిస్తున్న ఆమె లేచి చిర్నవ్వుల తో వెల్‌కం చెప్పింది.

ముందు సిద్దార్థ...ఆ వెనుక తేజ లోనికి ప్రవేశించారు.

‘టీ..కాఫీ..’’ ఆఫర్ చేసిందామె.

‘‘యాజ్ యువర్ విష్...’’అన్నాడు సిద్దార్థ.  ఆమె బెల్‌నొక్కి ఆఫీస్‌బాయ్‌కి కాఫీ ఆర్డర్ చేసింది.

కను రెప్పలు వాల్చకుండా ఆమెవైపు తదేకంగా, తన్మయంగా చూస్తున్నాడు తేజ. ఆమె గురించి సిద్దార్థ చెప్పింది తక్కువేననిపించింది ఆ క్షణంలో తేజాకి. అందానికి అందంలా భాసిస్తోందామె. చిక్కటి చీకటితెరల్నే కురులుగా సింగారించుకుంది. కను రెప్పలకి నల్లటి కాటుకను రాసుకుంది. పల్చటి పెదాలకు ఎర్రని లిప్‌స్టిక్ పూసుకుంది. నవ్వితే చిన్నగా సొట్టపడుతున్న బుగ్గలపైనా కించిత్ అరుణిమ నేనున్నానంటూ దోబూచులాడుతోంది. పంజాబీ డ్రస్‌లో ఇమిడిపోయిన సొగసైన కుందనపు బొమ్మ...అనుకున్నాడు తేజ.  ఈమెని చూసిన మొదటి క్షణంలోనే హీరోయినో...కాస్మొటిక్ ప్రొడక్ట్‌ల స్క్రీన్ యాడ్స్ కోసం కెమెరాలకు ఫోజిచ్చే మోడలో అనుకుంటారు.

‘‘ఊ...చెప్పండి. ఎందుకో అర్జంట్‌గా రమ్మన్నారు’’ డైరక్ట్‌గా విషయంలోకి వచ్చాడు సిద్దార్థ.

“అవన్నీ కాఫీ తాగిన తర్వాత .... ఇంతకీ,ఈయన మీ దోస్త్?” ఆమె డైరెక్ట్‌గా అడిగేసింది.

“నా అసిస్టెంట్...”అంటూ సిద్దార్థ...“ఎలక్ట్రానిక్ మీడియాలో క్రయిం రిపోర్టర్‌ని” అంటూ తేజా ఒకేసారి జవాబిచ్చారు.

ఆ ఇద్దర్నీ ఒక్కసారి ప్రశ్నార్థకంగా చూసిన ఆమె ``ఓహో...! ‘ఓపక్క క్రయిం రిపోర్టర్‌గా పనిచేస్తూనే...ఈయన దగ్గర అసిస్టెంట్‌గా ఉంటున్నారన్నమాట” ఓ ముక్తాయింపు ఇచ్చింది.

“ఎస్...ఎస్...సిద్దార్థ దగ్గర అసిస్టెంట్‌గా తర్ఫీదవుతున్నా” అన్నాడు తేజ.

“అయితే, ఇంకేం! నా కేసులో మీ ఇద్దరి బ్రెయిన్లూ పనిచేస్తాయన్నమాట...” అందామె.

ఇంతలో, పొగలు కక్కుతున్న వేడివేడి కాఫీని మూడు కప్పుల్లో తీసుకొచ్చాడు ఆఫీస్‌బాయ్. తనో కప్పు అందుకుని...‘హేవిట్..’ అందామె. నెమ్మదిగా కాఫీ తాగి ఖాళీ కప్పులు ట్రేలో పెట్టిన తర్వాత భుజందాకా వేలాడుతున్న వదులైన శిరోజాల్ని సొగసుగా సవరించుకుంది.

“మీ ఆఫీసు సిన్మా ఆఫీసులా లేదు...” అన్నాడు సిద్దార్థ.

“నాకూ కొంతమంది ప్రొడ్యుసర్లు, సిన్మా ఆఫీసుల్తో పరిచయముంది. ఆ ఆఫీసుల లుక్కే వేరు. రిలాక్స్‌డ్‌గా స్టోరీ డిస్కషన్స్ కోసం ఓ రూంలో నేలంతా పరుపులే పరుస్తారు” అన్నాడు తేజ.

“మా చైర్మన్‌గారి అభిరుచే వేరు. రండి...ఆఫీసోసారి చూద్దురుగాని...”అంటూ తను లేచింది. ఆమెని అనుసరిస్తూ ముందు సిద్దార్థ...ఆవెనుక తేజ. ఒక్కో క్యాబిన్ చూపిస్తూ డిటెయిల్స్ చెప్తోంది ప్రతిమ.

“వాగ్దేవి ప్రొడక్షన్స్‌లో ప్రతి ఒక్కరూ ఎంప్లాయే. ప్రతిరోజూ టెన్‌టూ సిక్స్ డ్యూటీ చేయాల్సిందే. ఎంప్లాయిస్‌కి ఉండే అన్ని ఫెసిలిటీస్ ఇక్కడ వర్తిస్తాయి. సీఎల్స్, పీఎల్స్, సిక్‌లీవులుంటాయి. పిఎఫ్ కటింగ్ కూడా ఉంది”

‘‘అంటే...సర్వీస్ రూల్సన్నీ వర్తిస్తాయన్నమాట’’

‘‘అన్నమాట కాదు...ఉన్నమాటే. సాధారణంగా ఇండస్ట్రీలో సిన్మా తీస్తున్న టైంలోనే టెక్నీషియన్లకు జీతభత్యాలుంటాయి. కానీ, ఇక్కడలా కాదు..సంస్థలో చేరి పనిచేస్తున్న ప్రతి ఎంప్లాయీ నెలసరి జీతగాడే. వాగ్దేవి ప్రొడక్షన్స్‌లో పనిచేస్తున్నాననే ధీమాతో హాయిగా బతికేయొచ్చు. అంతేనా! ప్రతి మూడునెలలకో సిన్మా ప్రొడ్యూస్ చేయాలనే టార్గెట్‌తో సంస్థ పనిచేస్తోంది’’ ఆమె చెప్తున్న మాటలు వింటూ ఆఫీసు తిరుతెన్నుల్ని గమనిస్తే..ఆశ్చర్యం కలుగుతోంది సిద్దార్థకి, తేజాకి. కంప్యూటర్లముందు కూచుని క్రమశిక్షణతో పనిచేసుకుంటూపోతున్నారు. ప్రతి ఒక్కరి మెడల్లోవాగ్దేవి ప్రొడక్షన్స్ ఐడీ కార్డు వేలాడుతోంది.

‘‘ఇది స్టోరీ డిపార్ట్‌మెంట్. ఇక్కడే తీయబోయే సిన్మాకు సంబంధించిన సబ్జెక్ట్ పురుడుపోసుకుంటుంది. సబ్జెక్ట్‌ల కోసం రిసెర్చే జరుగుతుంది. డైలీ పేపర్లలోని హ్యూమన్ ఇంట్రెస్టింగ్ ఇన్సిడెంట్స్ క్లిప్పింగ్స్ ఎప్పటికప్పుడు భద్రపరుస్తారు. ఒక్కోసారి ఆ రియల్ ఇన్సిడెంట్స్‌నే డెవలప్ చేసి స్క్రీన్‌ప్లే సిద్దం చేస్తారు. వీలైతే...ఆ ఇన్సిడెంట్స్‌లోని వ్యక్తుల్నే హీరోహీరోయిన్లుగా సిన్మాతీస్తారు...’’

‘‘ఔనా?’’ ఆశ్చర్యంగా చూసాడు సిద్దార్థ ఆమెవైపు. నిజానికి, చాలా సిన్మా కంపెనీల్లో ఇంత డెడికేషన్, ఇంత డిసిప్లేన్ కనిపించవు. అక్కడ రైటర్సనబడేవాళ్లంతా స్టోరీమీద కూచుంటారు. ‘కూచోవడం’లోనూ వేరే అర్థముంది. కథా చర్చలు మత్తుగా, గమ్మత్తుగా సాగుతుంటాయి. మాంచి ఫాంలో ఉన్న హీరోయిన్లమీద అడల్ట్ జోక్స్ పచ్చిగా పేలతాయి. స్టోరీ డిస్కషన్‌లో సీరియస్‌నెస్ కాగడాపట్టి వెతికినా కనిపించదు. అంతేనా? ప్రొడ్యూసర్ బామ్మర్ది మొదలు ఆఫీస్‌బాయ్ వరకూ ప్రతిఒక్కడూ స్టోరీలో వేలుపెట్టేవాడే. సిన్మా కథంటే ఏముంది? ఓ హీరో, ఓ హీరోయిన్. సిన్మా స్టార్ట్ కాగానే హీరో ఇంట్రడక్షన్ సాంగ్... తర్వాత హీరోయిన్‌ను కలుసుకోవడం...చిన్నతగవుతో మొదలైన వారిద్దరి పరిచయం స్నేహమ్మై, ప్రేమగా మారడం...మబ్బుపట్టిన ఓ సాయంత్రం వేళ...ఉరుములు, మెరుపులు...ఆకాశం నుంచి సన్నగా చినుకులు పడుతుంటే...హీరో, హీరోయిన్లు కాంక్షాపూరిత నేత్రాల్తో కసిగా ఒకర్నొకరు చూసుకోవడం...‘కచ్చగా ఉందా...ఒళ్లువెచ్చగా ఉందా?’ అని హీరో అడగడం...‘పిచ్చగా ఉంది...పిచ్చిపిచ్చిగా ఉందంటూ హీరోయిన్ తడిసిన తెల్లచీరచాటు అందాల్ని స్క్రీనంతా ఆరబోయడం..ఇలా సాగుతుంటుంది స్టోరీ. చూసిన సినిమాల్లోని సీన్లే రిపీటవుతుంటాయి తప్ప కించిత్తయినా కొత్తదనం ఉండడం లేదు. సిన్మా క్రియేటివిటీకి కార్పొరేట్ కల్చర్ జోడించి హుందాగా సిన్మాలు తీస్తోంది వాగ్దేవి ప్రొడక్షన్స్.

‘‘ఇక, నా సంగతి మీకు తెలుసు కదా! ఆరు రౌండ్ల ఇంటర్వ్యూ తర్వాత క్రియేటివ్ హెడ్‌గా ఛైర్మన్‌గారు నన్ను సెలక్ట్ చేసారు. ఇప్పుడు మా కంపెనీకే ఎసరొచ్చింది’’ అంది ప్రతిమ క్యాబిన్‌లోకి ప్రవేశిస్తూ.

‘‘ఇంతకీ…ఏం జరిగింది?’’ సిద్దార్థ ప్రశ్నకు సమాధానంగా ల్యాప్‌ట్యాప్ ఓపెన్ చేసి ఓ సినిమా ప్లే చేస్తోంది.

‘‘వన్..ఫోర్…త్రీ..ఐలవ్‌యూ! అనడానికి మూడక్షరాలే. అనబోయే ముందు లక్ష ప్రశ్నలు, కోటి సందేహాలు. ఈ ఒక్కమాట చెప్పడానికి ఈ చిన్ని గుండెందుకు మొరాయిస్తోంది. ఆ అమ్మాయి ఎదురుపడ్డప్పుడు పెదాల్నుంచి మాట బయటకు రావడం లేదు. చెవుల్నుంచి వేడి సెగలు. కాళ్లూ చేతులూ వణికిపోతున్నాయి. ఇప్పుడే ఈ పరిస్థితి ఇలా ఉంటే…ఆ అమ్మాయిని పెళ్లిచేసుకున్న తర్వాత ఆమెతో కాపురం చేయగలనా?’’ చేతిలో ఎర్రగులాబి పట్టుకుని అద్దం ముందు నిల్చున్న యువకుడి స్వగతం అది. అద్దంలో మధ్యమధ్య అతడి బదులు ఆ అమ్మాయి కనిపిస్తోంది. ఆ అమ్మాయే హీరోయిన్. ఆ అబ్బాయి హీరో. ఆ తర్వాత ఆ అబ్బాయి డ్రీమ్‌లోకి వెళ్లిపోవడం…యువన్‌శంకర్‌రాజా మ్యూజిక్‌లో చిత్ర, కార్తీక్ పాడిన సాంగ్ కలర్‌ఫుల్‌గా కనిపిస్తోంది.

‘‘కేసు ఇన్వెస్టిగేషన్‌లో ఇంత ఎంటర్టయిన్‌మెంటుంటుందా?’’ అనుకున్నాడు తేజ.

‘‘అర్జంట్‌గా రమ్మని పిలిచిన ఆ అమ్మాయి లాప్‌ట్యాప్‌లో సినిమా చూపిస్తోంది. ఇంతకీ కేసేంటో?’’ ఆలోచిస్తున్నాడు సిద్దార్థ.

‘‘ఇప్పుడు మీరు చూస్తోంది మా సినిమాయే’’

‘‘ఔనా?’’ అన్నాడు సిద్దార్థ.

‘‘ఈ ఫ్రైడే రిలీజ్ …’’

‘‘అంటే…’’

‘‘మీరు చూస్తున్నది రిలీజ్‌కి ముందే ఇంటర్నెట్‌లో హల్చల్ చేస్తున్న సినిమాని. కోట్లు ఖర్చు పెట్టిన సినిమా థియేటర్లలో

మార్నింగ్ షో పడిన వెంటనే మరమరాలమ్మినట్లు పైరసీ సీడీల్ని రోడ్డుపక్కన అమ్మేస్తున్నారు. నలభై రూపాయల సీడీలో నాలుగు సినిమాల్ని కారుచవగ్గా అమ్మేస్తున్నారు. మాది మరీ దారుణం...ఇంకా రిలీజే కాలేదు. యూట్యూబ్, ఫేస్‌బుక్‌ల్లో జనాలు తెగ చూసేస్తున్నారు. ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ అయి రెండు రోజులు కాలేదు...అప్పుడే లక్షన్నరమంది వ్యూయర్స్. ఫేస్‌బుక్‌ల్లో లైక్‌లు, షేర్లు" నిట్టూర్చింది ప్రతిమ.

"ఎలా జరిగింది?"

"తెలుసుకోవాల్సింది మీరే. అందుకే మిమ్మల్ని పిలిపించాను"

"ఇలాంటి కేసుల్ని డీల్ చేసేందుకు సైబర్ క్రైం పోలీసులున్నారు"

"ఉన్నారు. కానీ, మా చైర్మన్‌గారు సీక్రెట్‌గా ఇన్‌వెస్టిగేషన్ జరగాలన్నారు"

"తీసిన సిన్మాయే బయటకొచ్చేసింది. అక్రమాలకు పాల్పడ్డవారిని కనిపెట్టడంలో సీక్రెట్ ఎందుకో?" సిద్ధార్థ అడుగుతుండగా "ఎక్స్‌క్యూజ్‌మీ" అంటూ క్యాబిన్‌దగ్గరికి ఓ వ్యక్తి వచ్చాడు.

"కమిన్...ఈయన మా ఆఫీస్ మేనేజర్. పేరు పరంధామ్.." అని పరిచయం చేసింది అతడిని సిద్ధార్థ, తేజాలకు.

తర్వాత "ఊ..చెప్పండి" అంది అతడివైపు చూస్తూ.

"సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇవాళే టీవీ యాడ్స్ రిలీజ్ చేయాల్సి ఉంది. ఆ విషయమై..." అన్నాడు పరంధామ్.

"ఆ కాన్సెప్ట్ టోటల్‌గా చేంజ్ చేయాలి. మళ్లీ యాడ్స్ ప్రిపేర్ చేయించండి. ఈసారి యాడ్స్‌లో పైరసీని టార్గెట్ చేస్తూ సిన్మా ప్రమోషన్ ఉండాలి. మన సినిమా యూట్యూబ్‌లో జతదినోత్సవం జరుకుంటోంది. ఆ సంగతి మీకు తెలుసుగా" అడిగింది ప్రతిమ.

‘తెలుస’న్నట్లు తలూపాడతడు.



‘‘అదే కాన్సెప్ట్...రిలీజ్‌కి ముందే ఇంటర్నెట్‌లో హిట్టయిన చిత్రమంటూ కాప్షన్ పెట్టండి. ఆ మూవీలో లేని మరికొన్ని కొత్త సీన్లు యాడ్ చేస్తున్నామంటూ ప్రకటించండి. యాడ్స్ రిలీజ్ చేసే ముందు నాకోసారి చూపించండి. చేంజెస్ ఏమైనా ఉంటే సజెస్ట్ చేస్తా’’

‘‘ఓకే...’’అంటూ వెళ్లిపోయాడు పరంధామ్.

‘‘రాజుగారి బామ్మర్ది...’’అంది ప్రతిమ అతడివైపే చూస్తూ.

‘‘అతడు మీ బాస్ చుట్టమా?’’ అడిగాడు సిద్దార్ధ.

‘‘ఔను. అందుకే అన్నాను రాజుగారి బామ్మర్ది అని. ఉద్యోగం ఎక్కడా పుట్టకపోయేసరికి మా చైర్మన్‌గారు జాలి తలచి ఇక్కడ పెట్టుకున్నారు. బహుశా, ఏకంగా మూవీ మొత్తం ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ అయిందంటే ఇతడి హస్తమేదైనా ఉందేమోనని చైర్మన్‌గారి అనుమానం. ఫామిలి పరువు పోకూడదనే ఈ విషయాన్ని సీక్రెట్‌గా విచారించమంటూ నాతో చెప్పారు’’ అంది ప్రతిమ.

‘‘ఆయనపై ఆ డౌటెందుకొచ్చింది?’’

‘‘కార్పొరెట్ స్టయిల్‌లో ప్రొఫెషనల్‌గా, అఫీషియల్‌గా ఎంత నడిపినా సినిమా సినిమాయే. కచ్చితంగా ఇది గ్లామర్ ఫీల్డ్. బలహీనతలుంటే చెడిపోవడం ఈజీ. అలా చెడిపోయాడనే అనుమానం ఆయనపై మా చైర్మన్‌గారికొచ్చింది. ఒక్కసారి చెడిపోవడమనే పాకుడురాళ్లమీద నిల్చుంటే చాలు పాతాళందాకా కూరుకుపోవచ్చు. అలాంటి సమయాల్లోడబ్బు అవసరాలు పెరగొచ్చు. నాకూ పరంధామ్‌ని చూస్తేకొంత అనుమానంగానే ఉంది. ఆఫీసులో జాయినైన కొత్తల్లోని వేషధారణ, మాట తీరు, మన్నన ఆయనలో అస్సలు లేవు. మారుతూ వచ్చాడు. ఆ మారడం తనవరకూ నష్టమైనా ఫర్వాలేదు. కానీ, సంస్థకు నష్టం తెస్తున్నాడనే అభిప్రాయం కలుగుతోంది’’ ఆమె చెప్తుంటే వింటున్నారిద్దరూ.

‘‘వాగ్దేవి ప్రొడక్షన్స్‌కి ఓ బ్రాండ్‌నేమ్ ఉంది. ఇక్కడ పనిచేసిన ఐడిరటిటీ ఉంటే ఎక్కడైనా పని దొరుకుతుంది. అంతేకాదు, ఈ ప్రొడక్షన్స్ ఇటు ఇండస్ట్రీలోనూ, అటు ప్రేక్షకుల్లోనూ అభిరుచి పెంచింది. సినీ మేకింగ్‌లో రొటీన్ ఫార్ములాను ఛేదిస్తూ న్యూవేవ్ క్రియేట్ చేసింది. ఓ రకంగా చెప్పాలంటే...సినిమాకొలతల్నే మార్చేసింది. సొసైటీ నుంచే సేకరించిన స్టోరీలు, కేరెక్టర్లే కావడంతో కౌంటర్లో టికెట్ కొనుక్కుని థియేటర్లోకి వెళ్లిన వీక్షకుడు ఎదురుగా సెవన్టీ ఎంఎం స్క్రీన్‌లో తనని తాను చూసుకున్నాడు. నిజానికి, వెండితెరంటే వెలుగు నీడల క్రీడే. ఆ నీడల క్రీడ నిజం కాదు. నేలమీద కాలు నిలవని పాత్రలు ఫిక్షన్ పేరుతో అతిగా ప్రవర్తించేవి. ఏసీగదుల్లోరాసుకునే కథల్లోప్రేక్షకుడు హీరో కాలేడు. అయితే, ఆ కొరతను తీరుస్తూ ప్రేక్షకుడికి సిన్మాకి మంచి బ్రిడ్జినిర్మించింది ఈ సంస్థ. ఈ సంస్థనుంచి వచ్చే సినిమా కోసం వీక్షకుడు ఎంతగానో ఎదురుచూసేవాడు. ఆ ఎదురుచూపుల్నే పరంధామ్‌లాంటివాళ్లు క్యాష్ చేసుకుంటున్నారని నాకూ డౌటొచ్చింది’’ చెప్పింది ప్రతిమ.‘‘ఇది కేవలం మా అనుమానం మాత్రమే. నిజాలు నిగ్గుతేల్చాల్సింది మీ పరిశోధనే’’ చెక్ బుక్ తీసి ఎమౌంట్ రాసింది.

“అడ్వాన్స్‌గా ఇది ఉంచండి” అంటూ సిద్దార్థ చేతికిచ్చింది.

“ప్రతిమ చెప్పిందంతా నువ్వూ విన్నావుగా...నిజమేనంటావా?” అడిగాడు సిద్దార్థ కార్లో వెనక్కి వస్తూ.

“ఆ ప్రొడక్షన్స్‌ క్రియేటివ్ హెడ్. ప్రతి ప్రాజెక్ట్‌లో ఆమె ఇన్‌వాల్వ్‌మెంట్ ఉంటుంది. ఓ రకంగా చెప్పాలంటే స్క్రిప్ట్‌నుంచి రిలీజ్ దాకా అన్నీ ఆమె పర్యవేక్షణలోనే జరుగుతున్నట్లుంది. నీకు కేసు అప్పగించేముందే తనదైన శైలిలో ఇంటర్నల్‌గా ఇన్వెస్టిగేషన్ చేసే ఉంటుంది. కొన్ని ఆధారాలూ దొరికుండొచ్చు. అయినా, తొందరపడకుండా కాగలకార్యాన్ని నీచేతులమీదుగా జరిపిస్తోందనిపిస్తోంది” చెప్పాడు తేజ.“నీ ఎనాల్సిస్ కరెక్టే అయిండొచ్చు. అయినా, ప్రతిమను కూడా అనుమానించాల్సిందే”

“ఎందుకలా?”

“ఎందుకా? ఒకే ఒరలో రెండు కత్తులు ఇమడవు కాబట్టి. నా అబ్జర్వేషన్ బట్టీ ఆ ప్రొడక్షన్ ఆఫీసులో రెండు అధికార కేంద్రాలు. ఓ అధికార కేంద్రానికి ఇన్‌చార్జ్ ప్రతిమ, మరో కేంద్రానికి పరంధామ్. ప్రతిమ ప్రతిభను బట్టీ బయటనుంచి వచ్చింది. పరంధామ్ చైర్మన్‌బంధువుగా ఆఫీసులో చేరాడు. క్రియేటివ్ హెడ్‌గా కీలకబాధ్యతలు ప్రతిమ నిర్వహిస్తున్నా, మేనేజర్ అనే హోదాలో ఆమెతో సమాంతరమైన పోస్ట్‌లోనే అతడూ ఉన్నాడు. సినిమా అనేది సృజనాత్మక ఉత్పత్తి కాబట్టి క్రియేటివ్‌హెడ్‌గా ప్రతిమకే ప్రాధాన్యత ఉంటుంది. అయినా సరే, మేనేజర్ హోదా ప్లస్ చైర్మన్‌గారి బంధువనే టాగ్‌లైన్‌తో పరంధామ్‌కి కొమ్ములు మొలిచుంటాయి. మొలిచిన కొమ్ములు ఊరకే ఉండవు కదా...ఎవర్నయినా పొడవమంటూ దురద పెడ్తుంటాయి” చెప్పాడు సిద్దార్థ.

“అంటే, కొత్తగా మొలిచొచ్చిన కొమ్ముల్తో పరంధామ్ ప్రతిమనే పొడుస్తున్నాడంటావ్. దాంతో, పక్కలో బల్లెంలా ఉన్న పరంధామ్‌ని తొలగించే క్రమంలో నీ చేతికి కత్తిచ్చింది...అదే చెక్కు. నీ థీసిస్ అదేనా?”

“అవొచ్చు..కాకపోవచ్చు. రెండు రెళ్లు నాలుగనే సమాధానం లెక్కల్లోనే వస్తుంది. మాథమేటిక్స్‌ వేరు...హ్యూమన్ సైకాలజీ వేరు. రెండు రెళ్లు ఆరూ అవొచ్చు. ఇరవై రెండూ కావొచ్చు. అయితే, అక్కడున్న సీన్‌ని బట్టీ రెండు అధికార కేంద్రాలమధ్య జరుగుతున్న పోరులా కనిపిస్తోంది అది” అన్నాడు సిద్దార్థ.

‘‘అద్సరే…! ఏకంగా సినిమాయే ఇంటర్నెట్‌లో హల్చల్ చేసింది కదా! దీన్నేమంటావ్?’’ అడిగాడు తేజ.

‘‘ఈ విషయంలో క్రియేటివ్ హెడ్‌గా ప్రతిమకీ మినహాయింపు లేదు. ఏం…ఈ నేరంలో ఆమె హస్తం ఎందుకుండకూడదు?’’

‘‘నువ్వు చాలా ఘోరంగా ఆలోచిస్తున్నావ్? పాపం, ప్రతిమ. నిన్ను నమ్మి అడ్వాన్సిచ్చి కేసు అప్పగిస్తే ఆమెనే దోషిగా చూస్తున్నావ్’’‘‘జరిగిపోయిన క్రయింను రాసుకునేవాడివి…ఈ ఫీల్డులో నీకు అనుభవం లేదు. మనచేతికొకరు ఆయుధమిచ్చి వాళ్ల శత్రువుని చూపించి యుద్ధం మనల్ని  చేయమంటారు. ఇదీ ఈ కార్పొరేట్ కాలంలో రాజనీతి. ఎవరికోసం ఎవరో చేస్తున్న ఈ యుద్ధంలో ఇంకెవరికో గాయాలవుతాయి. మరెవరో బలైపోతారు. చేతికి అస్సలు రక్తమంటించుకోనివాళ్లు అధికార రాజభోగాలనుభవిస్తుంటారు…ఇలాంటి కేసుల్ని నే చాలా చూసాను’’ అన్నాడు సిద్దార్థ

.‘‘అంటే…నువ్వు అంత అందమైన అమ్మాయి ప్రతిమను అనుమానిస్తున్నావన్నమాట’’‘‘కచ్చితంగా ఆ అందాన్ని అనుమానించకపోతే నన్ను అనుమానించాల్సిందే. ఐమీన్ నాలోని డిటెక్టివ్‌ని అనుమానించాల్సిందే. అనుమానించడమే డిటెక్టివ్‌ల సహజ లక్షణం. తనపర భేదాలుండకూడదు. అన్నీ తెలిసిన డిటెక్టివ్‌లు

‘హనీ ట్రాప్’లో పడకూడదుగా’’‘‘అదేంటి?’’ అడిగాడు ఆశ్చర్యంగా తేజ.

‘‘మా డిటెక్టివ్ పరిభాషలో ‘హనీ ట్రాప్’ అంటే అందాల వల. ఎవర్నయినా ఇరికించాలనుకున్నా, ఎవరిచేతనైనా నిజాలు కక్కించాలనుకున్నా ‘హనీ ట్రాప్’నే ఆయుధం చేస్తారు. ఎంచుకున్న టార్గెట్‌కి ఏ పార్టీలోనో హఠాత్తుగా ఓ మెరుపుతీగ ఎదురుపడుతుంది. కాటుక కళ్లతో కాటేస్తుంది. చూపుల్తో కబుర్లు చెప్తుంది. చిర్నవ్వులు చిందిస్తుంది. అల్లంత దూరం నుంచే గాల్లో ముద్దులు విసురుతుంది. అంతలోనే అతి దగ్గరగా వచ్చి వేడి ఊపిరిలో సెగలు రేపుతుంది. నవ్విస్తుంది..కవ్విస్తుంది. గుండెల్లో తుఫాన్లు రేపుతుంది. అలా అలా కాట్‌వాక్ చేస్తున్న ఆ అందం తననే మెచ్చిందనుకుంటే అమాయకుడే. ఆమె వెనుకెనుకే తిరుగుతాడు. ఆఖరికి పార్టీలో ఏ టేబుల్ దగ్గరో సెటిలై ఆ బ్యూటీ మత్తులో పీకల్దాక మందు పీకేస్తాడు. ఆ తర్వాత మనసులో ఏం దాచుకోకుండా కక్కేస్తాడు. ఇంతకీ ఈ ఆధునిక ప్రపంచంలో ఆ టార్గెట్ ఉన్నతహోదాలో ఉన్న ఎవడైనా కావొచ్చు’’

‘‘అంటే..నీ దృష్టిలో ప్రతిమ ‘హనీ ట్రాప్’ అంటావా?’’

“నా ఉద్దేశం అది కాదు. కానీ, ఆమెకి పరంధామ్ మీద పీకల్దాక కోపముంది. ఆ విషయం ఆమె మాటల్లోనే వ్యక్తమవుతోంది. అంతేకాదు.. మనకో కేసు అప్పగించింది. అనుమానితుడు పరంధామ్ అంటూ చూపుడు వేలు సారించింది. అంటే...అతడే దోషి అని సంకేతమిచ్చినట్లే కదా!  పజిల్ తనే ఇచ్చి పరిశోధనా తనే చేసి ఆన్సర్‌ని మాత్రం మనల్నిమ్మంటోంది”

“ఆ ఆన్సర్ తనే ఇవ్వొచ్చు కదా!”

“తనిచ్చిన ఆన్సర్‌కి  చైర్మన్ శాటిస్‌ఫై కావాలి కదా! ఎంతైనా పరంధామ్ అతడి బంధువు”

“నువ్వో సంగతి మరిచిపోతున్నావు. ఈ ఇన్విస్టిగేషన్ చెయ్యమన్నది చైర్మనే!”

“ఆ విషయం మనకెవరు చెప్పారు?”

“ప్రతిమ...”

“ప్రతిమ తప్ప మనకు చైర్మన్ చెప్పలేదు కదా! చైర్మన్ చెప్పినట్లు ఆమె మనకు చెప్పింది. అంతే!”

“ఆమెవరో కాదు... చైర్మన్ ప్రతినిధి”

“ప్రతినిధే... చైర్మన్ కాదు.  ఐమీన్ ఆమె కూడా ఆ సంస్థలో అందర్లా ఓ  ఎంప్లాయే. అందుకే, ఆమెతో సహా  అందరూ అనుమానితులే” తేల్చేసాడు సిద్దార్థ.

ఒక్క క్షణం సిద్దార్థను కోపంగా చూసాడు తేజ. ఈ కేసుకు సంబంధించిన ప్రతి అంశాన్నీ సిద్దార్థ తేజాతో చర్చిస్తూనే ఉన్నాడు.  ప్రతి అప్‌డేట్‌ను పంచుకుంటూ సజెషన్స్ తీసుకుంటున్నాడు. అంతేకాదు...విషయ సేకరణ కోసం ఒక్కోసారి

టీవీ మాధ్యమాన్ని వినియోగించుకునే ఏ చిన్ని అవకాశాన్నీ సిద్దార్థ జారవిడుచుకోవడం లేదు.

ఓ శతాబ్దపు మహాద్భుతంగా ఖ్యాతి గడిరచిన సినిమా గత ప్రాభవాన్ని కోల్పోయింది. అప్పట్లో ప్రతి ఫ్రైడే గోడమీద వెలసే పోస్టర్లు ప్రేక్షకుడిని రారమ్మని కన్నుగీటేవి. అందాల హీరోయిన్లు కాలర్ పట్టుకుని పర్సుతీయించి బలవంతంగా టికెట్ కొనిపించి మరీ లైట్లార్పిన థియేటర్లోకి లాక్కెళ్లేవాళ్లు. స్క్రీనంతా పరుచుకున్న సొగసుసోయ'గాలా'లకు చిక్కి విలవిల్లాడిన ప్రేక్షకుల పిడికెడు గుండె ఓ అర్ధరాత్రివేళ హఠాత్తుగా మేలుకుని అల్లర్లల్లరి చేసేది. దాంతో, వాళ్లు సిన్మాహాళ్ల చుట్టూ మళ్లీమళ్లీ ప్రదక్షిణాలు చేసేవారు.

ఇప్పుడు సిన్మాబొమ్మ తిరగబడిరది.



రీల్ ఎంటర్టయిన్‌మెంట్‌కు ప్రత్యామ్నాయాలొచ్చిపడ్డాయి.

వీకెండ్‌లో పబ్‌లు, రిసార్ట్‌లు, లాంగ్‌డ్రైవ్‌లు...ఓప్ంో!

ఇప్పుడు ఎంటర్టయిన్‌మెంట్‌కి ఎన్నో అడ్రస్‌లు. ఒకప్పుడు సినిమా చూసేందుకు బండ్లు కట్టించుకుని మరీ హాళ్లకు వచ్చేవారు.

ఇప్పుడో...కొత్తసినిమా మార్నింగ్ షో మొదలవడం ఆలస్యం...సెల్‌ఫోన్ మెసేజ్‌ల ద్వారా సీన్‌సీన్‌కీ సింగిల్ లైన్ పోస్ట్‌మార్టం చేస్తూ వెబ్‌సైట్లలో రివ్యూలిచ్చేస్తున్నారు సోకాల్డ్ సినీ రిపోర్టర్స్.

మార్నింగ్ లెవనోక్లాక్: టైటిల్స్.

లెవన్ ఫైవ్: హీరో ఇంట్రడక్షన్ విత్ ఫైట్. వెరీ ఇంట్రస్టింగ్.

లెవన్ ఫిఫ్టీన్: హీరోయిన్ ఎంట్రీ విత్ ప్రొవోకింగ్ సాంగ్. వెరీ రొమాంటిక్.  లెవన్ ట్వంటీ: కమెడియన్ హ్యూమర్...సింప్లీ హేమర్...

ఇలా రీలురీలునీ నరికేస్తూ సంక్షిప్త సందేశాల సమీక్షల్తో సినీ వెబ్‌సైట్లు పోటీ పడుతుంటే...మరోపక్క మార్నింగ్ షో అయిపోయిన అరగంటలోనే...'ఫైవ్‌బైటూ, ఫైవ్‌బైత్రీ..' రేటింగ్‌ల్తో మూవీబాగోగుల్ని బట్టబయలు చేసేస్తున్నారు.

కొన్ని కోట్లవ్యయం, కొన్ని నెలల కష్టం, కొంతమంది సృజనను దారుణాతిదారుణంగా కొల్లగొట్టేస్తున్నారు.

కొంత ఇన్నోవేషన్...కొద్దో గొప్పో సరుకుతో ఎలాగోలా బతికి బట్టకట్టాలనుకున్న కొత్తసినిమాను పురిట్లోనే సంధికొట్టేందుకు ఇంకోపక్క పైరసీ భూతం కోరలు చాస్తోంది.

ఉదయం ఆట అవడం ఆలస్యం... పైరసీ సీడీలు మార్కెట్లో ప్రత్యక్షమవుతున్నాయి.

ఇరవైముప్పయ్‌రూపాయల్లో కారుచవగ్గా సినిమాని అమ్మేస్తున్నారు. థియేటర్లలో వందలు వందలు ఖర్చుపెట్టి సేకన్నా...డ్రాయింగ్‌రూంలో చిన్నితెరపై ఇంటిల్లిపాదీ తక్కువ ఖర్చుతో కొత్తసినిమా చూడొచ్చనేవారు చాలామంది ఉన్నారు. ఆ కాస్తడబ్బు కూడా దండగనుకునేవాళ్ళు...ఓ రెణ్ణెళ్లాగి సూపర్‌హిట్ మూవీ ట్యాగ్‌లైన్‌తో టీవీలో ప్రసారమయ్యే ఈ రెండ్రోజుల ఫ్లాప్ సినిమాను చూసేస్తున్నారు.

పైరసీ పదఘట్టనల కింద సగటు సినిమా నలిగిపోతోంది. తిరిగి కోలుకోలేనిరీతిలో దెబ్బతింటోంది.

ఎంతమంది ఎన్ని విధాల చెప్పిచూసినా పైరసీ రక్కసి ఆగడాలు ఆగడం లేదు. కేవలం పైరసీకోసమే సినిమాలు తీస్తున్నారనిపించే పరిస్థితి దాపురించింది. టాలీవుడ్‌లో సూపర్‌హీరోల సినిమాల దగ్గర్నుంచి అప్‌కమింగ్ హీరోల సినిమాల వరకూ అన్నీ పైరసీబారిన పడ్డవే.

తాజాగా వాగ్దేవి ప్రొడక్షన్స్ 'ప్రియతమా...!' సినిమా రిలీజ్‌కి ముందే  ఏకంగా ఇంటర్నెట్‌లోనే హల్చల్ చేస్తోంది.

వాగ్దేవి ప్రొడక్షన్స్ ఇమేజ్, బ్రాండ్‌నేమ్, గుడ్‌విల్..ఇవన్నీ వ్యూయర్స్‌ని అట్రాక్ట్ చేస్తుండడంతో లెక్కలేనన్ని 'లైక్'లు, 'షేర్'లతో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.ఇదీ దొంగతనమే. తలుపులు, తాళాలు బద్దలు కొట్టి శారీరక శ్రమతో చేసే దొంగతనం కాదు. మేధోపరఅపహరణ.

ఒకరు కష్టపడి సంపాదించుకున్న ఆస్తిని మరొకరు దర్జాగా దొంగిలించేయడమే. సినీ స్టార్లను ప్రత్యేకించి హీరోయిన్లు కూడా ఇదే బెడదను ఎదుర్కొంటున్నారు.

ఈమధ్యే శృతి చేసుకున్న సినీ వారసత్వంగా ఇండస్ట్రీలో ఎదుగుతున్న ఓ హీరోయిన్ ఇంటర్నెట్‌లో హల్ చల్ చేస్తున్న అభ్యంతరకరమైన తన స్టిల్స్ విషయంలో ఖాకీలనాశ్రయించింది. ఆమె లేటెస్ట్ హిట్‌మూవీలో హాట్‌హాట్‌గానే కనిపించింది. అంతకన్నా హాట్‌గా ఉన మరికొన్ని ఫొటోలు ఇంటర్నెట్‌లో దర్శనమిచ్చేసరికి తట్టుకోలేకపోయింది. పయ్యెద దాచలేని ఎదపొంగుల్ని చూపించే ప్రొవోకింగ్ స్టిల్స్ అవి. ఓ సాంగ్‌లో వాడిన ఆహార్యాన్ని బట్టి షూటింగ్ స్పాట్‌లోనే దొంగచాటుగా ఎవరో ఆ స్టిల్స్ తీసారని అనుమానిస్తోంది తను. 'ఎవరై ఉంటారు?' ఆరాతీయడం మొదలుపెట్టింది. మొదట్లో ఆ స్థాయిలోనే కెమెరాకి ఫోజిచ్చినా...డోస్ 'శృతి' మించుతోందనే భావనతో ఆ హాట్‌సీన్లు సిన్మానుంచి తొలగించారు. అయినప్పటికీ..హీరోయిన్ హాట్‌గానే కనిపించిందనే టాక్ వెల్లువెత్తింది. ఈ నేపథ్యంలోనే ...మరింత ప్రొవోకింగ్ ఫొటోలు ఇంటర్నెట్‌లో హల్‌చల్ చేయడం మొదలెట్టాయి. ఆ ఫొటోలు ఎలా బయటకి వచ్చాయా? అనే విషయమై ఆ హీరోయిన్ పోలీసులను ఆశ్రయించింది. నిజానికి, ఆ హీరోయిన్ అంతలా చిందులు తొక్కాల్సిన అవసరం లేదని..ఆ స్థాయిలో హాట్‌గానే కనిపించింది కదా! అనే వాదనలూ మరోపక్క వినిపిస్తున్నాయి. ఆ వాదనని పక్కనపెడితే...హీరోయిన్లనూ ఇంటర్నెట్ వదలడం లేదని ఈ ఇన్సిడెంట్ ద్వారా అర్థమవుతోంది. ఇదే అదనుగా మరోవైపు ఎలక్ట్రానిక్ మీడియా వేదికగా 'ఇండస్ట్రీ` ఇంటర్నెట్' డిస్కషన్ జోరుగా సాగుతోంది.

ఈ డిస్కషన్ పెట్టకపోతే రేసులలో తామెక్కడ వెనుకబడిపోతామోననుకున్న ప్రతిచానెల్ ఉదయం, సాయంత్రం తేడా లేకుండా స్టూడియోలో కొంతమందిని కూచోబెట్టి చర్చోపచర్చలు సాగిస్తున్నాయి.

''ఇంటర్నెట్ సృష్టిస్తున్న బీభత్సం అంతా ఇంతా కాదు. అందుకే, వాగ్దేవి కేసు తనదాకా వచ్చింది. ఈ సైబర్ క్రయిం ఛేదించాలంటే ఇంటర్నెట్ సముద్రాల్ని ఈదేసే ఎథికల్ హ్యాకర్ కావాలి..'

ఎథికల్ హ్యాకర్!

ఇంటర్నెట్ ప్రపంచాన్ని శాసిస్తున్న ఈ తరుణంలో...జీవితాలకు ప్రైవసీ లోపిస్తున్న నేపథ్యంలో ఎథికల్ హ్యాకర్ల అవసరం కూడా ఎంతో ఉంది.

ఇప్పుడిప్పుడే జంటనగరాల్లోనూ ఎథికల్ హ్యాకర్లు పుట్టుకొస్తున్నారు. ఆయన టాలీవుడ్‌లో పేరు మోసిన డైరక్టర్. ఆయన కూతురికి ఓ మెయిల్ నుంచి అదేపనిగా అశ్లీల సందేశాలొస్తున్నాయి. వెంటనే...పోలీసుల్ని ఆశ్రయించాడు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు...ఈ మెయిల్ కుర్రాడిని ట్రేస్ చేసి పట్టుకున్నాడు. ఇంటరాగేషన్ చేసిన తర్వాత తేలిన నిజమేమిటంటే...అసలా మెయిల్స్‌కి ఆ కుర్రాడికి సంబంధమే లేదని తెలిసింది. అంటే...అతడి ప్రమేయం లేకుండానే...అతడి ప్రమేయం లేకుండానే మరెవరో అతడి మెయిల్ అడ్రస్‌ను ఉపయోగిస్తున్నారన్న మాట.

వెంటనే...సైబర్ పోలీసులు లహరిని సంప్రదించారు.

ఆ మెయిల్స్ ఎక్కడ నుంచి వస్తున్నాయో...ఎవరు పంపిస్తున్నారో కేవలం రెండ్రోజుల్లోనే తెలుసుకున్న లహరి ...ఆ వివరాల్ని పోలీసులకు అందించింది. ఈ ఇన్సిడెంట్‌లో ట్విస్టేమిటంటే...ఆ హ్యాకర్ ఇటు డైరక్టర్ కూతురికీ, అటు ఆ ఈమెయిల్ కుర్రాడికీ తెలిసినవాడే. ఇలాంటి కేసులెన్నింటినో చిటికెలో పరిష్కరించింది లహరి.

లహరి...సైబర్‌సిటీలోని ఎంఎన్‌సీ ఎంప్లాయి. చిన్నప్పట్నుంచి చదువులో చురుకైన ఈ అమ్మాయి...ఎథికల్ హ్యాకర్‌గా జంటనగరాల్లో ఇప్పుడిప్పుడే గుర్తింపు పొందుతోంది. ఓ రోజు తండ్రి కొనిచ్చిన పర్సనల్ కంప్యూటర్ అంతు చూసింది. కంప్యూటరే లోకంగా పెరిగింది. బోర్ కొడితే చాలు...కంప్యూటర్‌ని విప్పదీసిన మళ్లీ బిగించడం నేర్చుకుంది. దాంతో...నెమ ్మది నెమ్మదిగా ఆమెకు కంప్యూటర్ వినియోగం కరతాలమలకమైంది.

తర్వాత్తర్వాత...ఆమె ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల గురించి తెలుసుకుంది.

ఆ క్రమంలోనే హ్యాకింగ్ గురించి తెలుసుకుంది. అందుకోసం 'గూగుల్' మహా సముద్రాన్ని ఈ చివర్నుంచి ఆ చివరివరకూ ఈదింది. అంతేకాదు...మొట్టమొదటిసారి తన తండ్రి ఈ మెయిల్‌ను హ్యాక్ చేసి కంప్యూటర్ కొనిచ్చిన తండ్రికే షాక్ తినిపించింది.

ఆ తర్వాత ఎథికల్ హ్యాకింగ్ గురించి పుస్తకాల్ని బట్టీ పెట్టింది.

ఎథికల్ హ్యాకెట్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో సెక్యూరిటీ కోర్సులో చేరింది.

అంతేనా!

స్మార్ట్ ఫోన్లనుంచి సేకరించిన సమాచారాన్ని విశ్లేషించడం...ఈమెయిల్ హ్యాకర్స్‌ను పట్టుకోవడం...ఆన్‌లైన్ మోసాల్లో ఐపీ అడ్రస్‌లు కనిపెట్టడం...సెల్‌ఫోన్ ట్రేసింగ్, ఏటీఎం ఫ్రాడ్‌లు...ఇలా ప్రతి అంశంపై పట్టు సాధిస్తోంది.

వెంటనే...సెల్‌ఫోన్ అందుకుని లహరికి కాల్ చేసి డిటైల్స్ అందించాడు సిద్దార్థ.



రెండ్రోజుల తర్వాత`

''హల్లో సర్!'' అంటూ పలకరించింది ప్రతిమ గొంతు.

''హాయ్..''  అన్నాడు సిద్దార్థ.

''ఇవాళ్టి డే ప్రోగ్రామంతా మీ ఇష్టం.  ఈవెనింగ్ కాల్షిట్ మాత్రం నాకే.  కాదనకండి ''రిక్వెస్ట్ చేస్తోంది తను.

''విషయమేంటి?'' అడిగాడు సిద్దార్థ.

''సింపుల్ గా ఫ్రైడే'' అంది నవ్వుతూ.

''ఫ్రైడే ఫీవర్ మీకూ ఉందన్న మాట''

''అంటే…''

''ఫ్రైడే ఈవెనింగ్ నుంచే కదా వీకెండ్ స్టార్టయ్యేది''

''నేనుఎం ఎన్ సీ ఫ్రైడే గురించి మాట్లాడడం లేదు''

''మరి…''

“మీకు తెలుసుగా. ఇండస్ట్రీ ఫ్రైడేలన్నీ కొత్తసినిమాల్తోనే”

“ఓ.. అర్థమైంది. ఇవాళేదో న్యూ మూవీరిలీజ్ కాబోతోందన్న మాట”

“మన మూవీయే. ప్రియతమా” అంటూ నాలిక్కరుచుకుంది ప్రతిమ.

సినిమా పేరు చెప్తూ అవతల్నుంచి ఆమె ఖంగుతిన్న సంగతి సెల్ ఫోన్ ఇవతల సిద్దార్థ పని కట్టేసాడు.

కొన్ని సినిమాలంతే!

యువ హృదయాల్ని గిలిపెడుతూ చిలిపి పన్లుచేస్తాయి.

“ఊ…చెప్పండి”అన్నాడు సిద్దార్థ.

“అదే… ఈ ఈవెనింగ్ మీరు మా గెస్ట్. ఆర్టీసీ ఎక్స్ రోడ్స్ లోని థియేటర్లోమనం కలుసుకుందాం. ఫస్డే… ఫస్ట్ షో సినిమా చూసి హిట్టో ఫట్టో చెప్పేయండి” అంది ప్రతిమ.

“వెబ్ సైట్ రివ్యూలింకా రాలేదా?” అడిగాడు సిద్దార్థ.

“వచ్చే ఉంటాయి”

“రేటింగెంతో?”

“ఊహూ… వాటిని నే అబ్జర్వ్ చేయను. నా దృష్టిలో వెదర్రిపోర్టింతో… ఈ రివ్యూలూ అంతే. వాన పడుతుందని వాతావరణశాఖ చెప్తే ఆ రోజు మండే సూర్యుడు మరింత విజృంభిస్తాడని అర్ధం”

“అంటే…”

“అంటే ఏముంది? సిన్మా బాగోలేదని ఈ సోకాల్డ్ వెబ్ రిపోర్టర్లు ఇచ్చిన రివ్యూల్ని తలకిందులు చేస్తూ ఎన్నో సినిమాలు హిట్టయ్యాయి”“ఒక్క మాట చెప్పండి …మీ సినిమా పై మార్నింగ్ షో రిపోర్ట్ ఎలా వచ్చింది”

“పాజిటివ్ గానే…”

“ఇంటర్ నెట్ లో సినిమా రిలీజైనా కూడానా?”

“ఔను… ఇంటర్నెట్ సినిమాలో లేని సీన్లు యాడ్ చేసామంటూ వరుస యాడ్స్ ఇచ్చాం కదా! ఆ ప్రోమోస్ వర్కవుటయ్యాయి”

“ఇంతకీ… ఆజ్ కీ షామ్… తేరీ నామ్” అన్నాడు సిద్దార్ధ.

“చెప్పానుగా… మీరు మా గెస్ట్ అని. తప్పకుండా రండి. వస్తే…మీకో సర్ ప్రయిజ్”

o“ఏంటది?”

“ముందే చెప్తే అర్ధమేముంటుంది. రండి. ఫైవ్ థర్ టీకి థియేటర్ దగ్గర మీ కోసం వెయిట్ చేస్తాను”

“ఓకే… అలాగే” అన్నాడు సిద్దార్ధ.

ఫోన్ పెట్టేసిన రెండు నిముషాలకే మళ్లీ ప్రతిమ దగ్గర్నుంచి కాల్ వచ్చింది.

“చెప్పడమేదైనా మరిచిపోయారా?”

“పిలవడం మరిచి పోయాను”

“పిలిచారు కదా!”

“మిమ్మల్ని కాదు… మీ ఫ్రెండ్ కం అసిస్టెంట్ కం క్రయింరిపోర్టర్తేజాని. మీతో అతడ్ని కూడా మూవీకి తీసుకురండి. మరిచిపోరు కదా!”

“అలాగే… మేమిద్దరం వస్తాం” కాల్ కట్ అయింది.

ఆ తర్వాత ఓ క్షణం కూడా ఆలస్యం చేయకుండా తేజాకి ఇన్ ఫాం చేసాడు సిద్దార్థ.

“థాంక్స్! నన్నూ గుర్తుపెట్టుకుని పిలిచినందుకు’ ’ఎగ్జయిటింగ్ అ తడి మాటల్లోనే తెలుస్తోంది.

“కానీ, సారీ! ”

“ఏం…?”

“ఈవెనింగ్ నాకో అర్జంట్ వర్క్ ఉంది. ఓ కేసు విషయమై డిస్కస్ చేసేందుకు ఢిల్లీ నుంచి ఇద్దరు ఇంపార్టెంట్ వ్యక్తులు

వస్తున్నారు''“అంటే...''“మూవీకి నువ్వెళ్ళు, నే రాలేను' 'అన్నాడు సిద్దార్థ.

“నువ్వు లేకుండా సినిమాకి నేనెలా వెళ్లేది?''

“బైక్ మీద...''

“ఒక్కడినే...''

“హాల్లో జనాలు చాలా మందే ఉంటారు''

“చుట్టూ ఎంత మంది ఉన్నా... నువ్వు లేకపోతే నేనొక్కడినే కదా''

“ప్రతిమ ఉంటుందిగా'' ఒక్కసారి తేజ ఒళ్ళు ఝల్లుమంది.

“ఔను... నీ తోడుగా ప్రతిమ ఉంటుంది. ఈవినింగ్ ఇద్దరూ సినిమా చూడండి. నేనిక్కడ ప ని చూసుకుంటాను''

“ప్లీజ్.. నువ్వూ రావాలి''

“కుదరదన్నాను కదా!''

“అయితే, నేనూ వెళ్లను'' అన్నాడు తేజ.

ఆ తర్వాత ఆ మాటే నిజమైంది తేజ విషయంలో.

తేజాని ఆటపట్టించేందుకు అర్జంట్ పని ఉందని చెప్పినా... సాయంత్రం ఇద్దరూ కలిసే సినిమాకెళ్లాలనుకున్నాడు సిద్దార్థ. అంతలోనే ఓ అవాంతరం వచ్చిపడడంతో రాలేని పరిస్థితిలో పడిపోయాడు తేజ. అదే సంగతి సిద్దార్థకి కాల్ చేసి మరీ చెప్పాడు."ఏంఏమైంది?" అడిగాడుసిద్దార్థ.

"మా క్రయింబు లెటెన్ యాంకర్ వరలక్ష్మి తెలుసు కదా! తన లైఫ్క్రైసిస్లో పడిరది. అర్జంట్ గాపోలీస్ హెల్ప్ తీసుకోవాలి. ఇప్పుడిద్దరం సీపీ ని కలిసేందుకు వెళ్తున్నాం" చెప్పాడు తేజ.

"సినిమా చూసిరా... మా స్టోరీ సిల్వర్ స్క్రీన్ పై తర్వాత చూద్దువు గాని" అన్నాడు తేజ.

వరలక్ష్మి నచ్చిన ఓ వ్యక్తితో టూ ఇయర్స్ గా 'లివిన్ రిలేషన్ షిప్' లో ఉంది. మనసిచ్చి పుచ్చుకున్నారు. మూడు ముళ్లముచ్చట లేకుండానే ఒకే కప్పు కింద సహజీవనం సాగిస్తున్నారు. వరలక్ష్మి పెళ్లిప్రస్తావన తెచ్చినప్పుడల్లా.. 'పేరెంట్స్ ని ఒప్పించేందుకు కాస్తటైం కావాలం'టూ ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూవస్తున్నాడు. అప్పుడెప్పుడో ఇంటర్లోకలిసి చదువుకుని ఇన్నేళ్లతర్వాత సిటీలో తారస పడ్డ ఆ ఇద్దరి మధ్య చనువు పెరిగి ఓ ఇంట్లోనే కలిసుండేలా చేసింది. సాగినంతవరకూసహజీవనంసరదాగానేఉంటుంది. ఎవరిస్వేచ్ఛకు ఎవరూ అడ్డుకారు. ఈరిలేషన్షిప్లోఒకరిపైఒకరికిప్రేమ, అభిమానం, ఆత్మీయతలాంటిభావవ్యక్తీకరణకుఆకాశమంతచోటుంది. అదే సమయంలో ఎవరికీ ఎవరిపై హక్కే లేదు. హృదయాల్లోకల్మషం చేరనంత వరకూ ఈ బంధం ఓకే. రెక్కలు విప్పుకున్న స్వేచ్ఛ డబుల్ ఓకే. తేడావస్తేనే చికాకు.

ప్రస్తుతం వరలక్ష్మి ఆ చికాకులో పడిపోయింది. ఆ మధ్యాహ్నం తేజ క్యాబిన్ లోకి వచ్చిన వరలక్ష్మి... "ప్లీజ్! నా కోసం కాస్త సమయం కేటాయించగలరా?" దీనంగా అభ్యర్థించింది.

ఆ క్షణంలో ఆమెని చూడగానే పీకల్లోతు ఇబ్బందుల్లోకూరుకుపోయినట్లుఎవరికైనా ఇట్టే అర్థమైపోతుంది.

"ఏం అలా ఉన్నారు?" అడిగాడు తేజ. ఆ చిన్ని పరామర్శకే ఆమె కళ్లల్లో సముద్రాలు పొంగాయి. ముఖానికున్న మేకప్ చెరిగిపోయింది. ఖంగుమనే కంఠస్వరంతో క్రయిం బులెటెన్ కి యాంకరింగ్ చేస్తోంది ఈమేనా? అనుమానం వచ్చింది తేజాకి.

“ప్లీజ్!  ఎంత కష్టమొచ్చినా...నేనున్నాను మీకు అండగా. ముందు ఆ కన్నీళ్లు తుడుచుకుని, వెక్కిళ్లు ఆపి అసలు విషయం చెప్పండి” అన్నాడు బుజ్జగింపుగా.



మూడు ముక్కల్లో విషయం వివరించింది.  ఆమె చెప్పిన సంగతులు విని అవాక్కయ్యాడు తేజ.

“పదిహేను రోజులుగా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుంది. ఎన్ని సార్లు ఎంత ప్రయత్నించినా నో రెస్పాన్స్.  అనుమానం వచ్చింది. కామన్ ఫ్రెండ్స్‌ని కాంటాక్ట్ చేస్తే విషయం తెలిసొచ్చింది.  అయిదు లక్షల కట్నంతో పేరెంట్స్ చూసిన పిల్ల మెళ్లో తాళికట్టబోతున్నాడు ” బలవంతాన కన్నీళ్లూ,  వెకిళ్లూ ఆపుకుంటూ చెప్తోంది. ఆ సమయంలో అతడికి వరలక్ష్మి మాత్రమే కనిపించలేదు. పరికిణీ వోణీల్లోంచి పంజాబీ డ్రస్స్‌లు, జీన్స్ దాకా సాగిస్తూ మోడ్రన్ మహాలక్ష్ముల్లా కనిపించే ఈ వరాలలక్ష్ములు ఇంత అమాయకులా? అనిపించిందతడికి.  ఆధునికత వేషభాషల్లో కనిపించినా... నచ్చిన మగాడికి

మనసివ్వడంలో ముందూ వెనుకా ఏ మాత్రం ఆలోచించరని మరోసారి తేలిపోయింది. రెండక్షరాల ప్రేమైతేనేం? అత్యాధునికంగా కనిపించే ‘ లివిన్‌రిలేషన్‌షిప్ ’అయితే నేం… మొదట మోసపోయేది ఆడదే అని నిరూపించింది వరలక్ష్మి. పైకి నవ్వుతూ అమాయకంగా కనిపించే వరలక్ష్మి సహజీవనం సాగించిందా? ఆశ్చర్యపోవడం తేజా వంతైంది.

“ప్లీజ్! ఇవాళ రాత్రికే పెళ్లి, ఎలాగైనా ఆపు చేయించాలి”

“ఆపు చేయించి…”

“ఆపు చేయించాలంతే” కసిగా అంది వరలక్ష్మి.

ఒకప్పటి కాలేజ్ ఫ్రెండ్‌ని కన్వీనియంట్‌గా వాడుకున్నాడా త్రాష్టుడు. ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి సహజీవనం సాగించాడు. ఇప్పుడో? లక్షల కట్నం తీసుకుంటూ పేరెంట్స్ చూపించిన పిల్లమెడలో తాళికట్టి మొగుడు పోస్ట్ కొట్టేయబోతున్నాడు. అరే.. . తను పని చేస్తోంది మీడియాలో నన్న స్పృహ కూడా లేకుండా ఇంత దారుణానికి ఒడిగట్టాడు. ఆడదాన్ని మోసం చేయడమే తప్పు… అందులో మీడియాలో ఉన్న ఆడదాన్ని ముట్టుకుంటే కొరివితో తల గోక్కున్నట్లేనని… ఈ సో కాల్డ్ మగరాయుళ్లకు తెలిసిరావాలి… ప్రతిన పూనాడు తేజ.

వరలక్ష్మి అంటే తేజాకి ప్రత్యేకాభిమానం. తన బులెటెన్ చేస్తోందని… తన స్క్రిప్ట్‌కి వాగ్దాటితో వన్నె తెస్తుందని మరింత అభిమానం. అలాంటి అమ్మాయికి మోసం జరిగితే తను ఊరుకోగలడా? ఊహూ!

మోసం చేసిన ప్రియుడికి సంబంధించిన పక్కా ఆధారాలు తెచ్చింది వరలక్ష్మి. పెళ్లిశుభలేఖ కూడా చూపించింది. ఇక, అప్పట్నుంచి ఆపరేషన్ స్టార్ట్ అయింది. పోలీస్ కమిషనర్ అపాయింట్‌మెంట్ తీసుకున్నాడు. హుటాహుటిన వరలక్ష్మిని తీసుకుని సిపి దగ్గరికి వెళ్లాడు తేజ. విషయం వివరించాడు. సిపి కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పెళ్లితంతు జరిగే ఊళ్లోని సిఐనిని ఫోన్‌లైన్ లోకి తీసుకుని ఆదేశాలు జారీచేసాడు.

“ఇక్కడికి దగ్గరే కదా! మీరిద్దరూ వెళ్లండి..”అంటూ పోలీస్ ఎస్కార్ట్‌తో ప్రత్యేక వాహనం ఇచ్చి మరీ పంపించాడు సిపి.

ఆ రాత్రి ఏడుగంటలకు పెళ్లిమండపానికి చేరుకున్నారు తేజ, వరలక్ష్మి. మరో మూడుగంటల్లో పెళ్లి. ఆహుతులతో సందడిగా ఉంది కల్యాణమండపం. ''పెళ్లికొడుకెక్కడ?'' వెంట వచ్చిన ఖాకీలు ఆరా తీసారు. పెళ్లికొడుకున్న గదిని చూపించారెవరో. దోస్త్‌ల తో పేకాట ఆడుతూ ఖుషీ చేస్తున్న పెళ్లికొడుకు పోలీసుల్ని వెంటబెట్టుకుని వచ్చిన వరలక్ష్మిని చూసి అవాక్కయ్యాడు.ఓ పోలీస్ పెళ్లికొడుకు భుజంపై చెయ్యి వేసి వరలక్ష్మి ముందు నిలిపాడు. పట్టరాని ఆవేశంతో ఊగిపోతున్న వరలక్ష్మి తన కాలికున్న హైహీల్స్‌ని తీసి ఎడాపెడా రెండు చెంపలూ వాయించింది.

ఎవరో ఆగంతకురాలు పెళ్లికొడుకును చావచితక బాదుతున్నారన్న సమాచారం క్షణాల్లో పెళ్లిమండపమంతా వ్యాపించింది. ఒక్కొక్కరుగా గుమికూడారక్కడికి. పెళ్లికూతురు పేరెంట్స్ వచ్చారక్కడికి `` 'ఏం జరిగిందం'టూ.

అసలు విషయాన్ని తేజా వివరించాడు వారికి. ఆవేశం సద్దుమణిగాక... వరలక్ష్మి పెళ్లికూతురి దగ్గరికి వచ్చింది. ఆమెని చేతుల్లోకి తీసుకుని వలవలా ఏడ్చింది. ''ఈ చేతుల్తోనే అతడ్ని కౌగిలించుకున్నాను. ఇదే నోటితో ప్రేమగా పిలిచాను. కానీ... ఇప్పుడు ఈ చేతుల్తోనే అతడ్ని చితకబాదాను. ఎందుకో తెలుసా? నన్నువాడుకున్న వాడు శీలవంతుడుకాడు. నువ్వు లక్షలిచ్చి కొనుక్కుంటున్న సెకండ్ హ్యాండ్ మొగుడు. ఉద్యోగం చేస్తున్న ఊళ్లో.. బ్రహ్మచారిగా గడపలేక పెళ్లిచేసుకుంటానని నమ్మించి నన్ను నట్టేటముంచాడు. ఇప్పుడో...బారికట్నంతో నిన్ను పెళ్లాడబోతున్నాడు. వద్దుచెల్లీ.. వద్దు. ఇలాంటి వాడు నీకూ, నాకూ వద్దు ''ఏడుస్తూ అంటోంది వరలక్ష్మి.''ఇన్‌స్పెక్టర్...వాడ్ని అరెస్ట్ చేసి వీలైనన్ని కేసులు పెట్టి బొక్కలో తోయండి. సంతకాలెక్కడ పెట్టాలో చెప్పండి'' అంది వరలక్ష్మి.

''అంటే... ఆ పెళ్లి ఆపుచేయడం వాడ్ని పెళ్లిచేసుకోడానికి కాదా?'' వరలక్ష్మి అంతరంగం తెలిసిన తర్వాత ఆ ప్రశ్న వేయడానికి అక్కడున్న వారెవరికీ ధైర్యం చాలలేదు. అంతేకాదు.. అంతకన్నా తెలివి తక్కువ ప్రశ్న ఈ లోకంలో మరోటి ఉండదని వారనుకుంటున్నారు.

''ఏదో సర్‌ప్రయిజ్ నా కోసం ఎదురుచూస్తోందన్నారు? ఏంటది?'' థియేటర్ దగ్గరికి రాగానే సిద్దార్ధ అడిగిన మొదటి ప్రశ్న''ఇప్పుడే వచ్చారు. అప్పుడేనా? కాస్తవెయిట్ చేయండి''అంది ప్రతిమ కళ్లతోనే నవ్వుతూ.

మరో అయిదు నిముషాల్లో సినిమా మొదలవుతుందనగా...''మీట్‌మిస్‌కృతి. మా హీరోయిన్. నే చెప్పిన సర్‌ప్రయిజ్ ఇదే'' అంది ప్రతిమ.''అనివార్యకారణాల వల్లమా హీరో రాలేదు. వస్తే అతడ్నీ ఇంట్రడ్యూస్ చేసేదాన్ని...'' చెప్పింది.''హలో...'' అన్నాడు కృతితో సిద్దార్ధ.''హలో ...'' అంటూనే ఆమె సిద్దార్ధకు షేక్ హ్యాండిచ్చింది. సిన్మా మొదలైంది.ఎదురుగా సెవన్టీఎంఎంస్క్రీనంతా కనిపిస్తున్న హీరోయిన్ థియేటర్లో తమ వరుసలోనే కూచుందన్న ఆనందం అక్కడి జనాల్లో సందడి చేస్తోంది...ఒక్క సిద్దార్ధకి తప్ప. ఇంటర్వెల్‌లో ఇద్దరి మధ్య కాస్త దొరికిన ఏకాంతంలో

ప్రతిమని అడిగాడు సిద్దార్థ్ `" నిజంగానా గురించి మీరేమనుకుంటున్నారు?""అదేం ప్రశ్న?""ఏమో... తక్కువ అంచనా వేసారనిపించింది"

"ఎందుకలా?"

"ఎందుకా?... ఓ హీరోయిన్ పరిచయం,  ఆమె కరచాలనం నాకు సర్‌ప్రయిజా చెప్పండి?"

"ఏం... ఎందుకాక్కూడదూ?"

"ఎవరికైనా కావొచ్చేమో కానీ...నాక్కాదు"

"కారణం..."

"టీనేజ్‌లోనే చూసిన సినిమాలోని ప్రతి హీరోయిన్‌తో ప్రేమలో పడ్డాను. అది ఒకప్పుడు. ఇప్పుడా స్టేజ్‌దాటింది...""అంత తొందరగా కాలు జారిపడరన్నమాట"నవ్వుతూ అంది ప్రతిమ.

"ఔను... ముఖానికీ, చెక్కిళ్లకు, పెదాలకు..ఎప్పుడూ రంగులు రాసుకునే రీల్‌హీరోయిన్ కోసం కాదు... రియల్ హీరోయిన్ కోసం నా అన్వేషణ. నే కనబడగానే సహజాతి సహజంగా చెక్కిళ్లుఎరుపెక్కే సౌందర్యం కోసం ఎదురుచూస్తున్నాను..." చెప్తూ ఆమె వంక చూస్తూ కనురెప్పలు వేయలేకపోయాడు సిద్దార్థ.

ఆమె చెక్కిళ్లు అరుణ రాగ రంజిత మయ్యాయా...లేక, భ్రమా? అంచనాకు రాలేకపోతున్నాడు సిద్దార్థ. సినిమా చాలా బాగుంది.  థర్ టీన్ నుంచి నైన్ టీన్ మధ్యలోని ఎడాల్‌సెన్స్‌ని కవితాత్మకంగా తెరకెక్కించాడు దర్శకుడు. ఎక్కడా ఏమాత్రంఅతిలేకుండాచక్కనిసన్ని వేశాల కూర్పుతో కథ నడిచింది. ఆ వయసును అందంగా కమ్మేసే భావోద్వేగాల్ని అద్భుతంగా ఒడిసి పట్టుకున్నాడతడు. కనురెప్పల్లోనిఈస్ట్‌మన్‌కలల్ని కళాత్మకంగాఆవిష్కరించాడు.

అదే మాట చెప్పాడుసిద్దార్థ ప్రతిమతో.

“మంచి సినిమా చూపించారు. థాంక్స్. నిజంగా మీరు పిలవకపోతే ఈ ఫీల్‌గుడ్ మూవీని మిస్ అయ్యే వాడినేమో?” అన్నాడు.నవ్వింది ప్రతిమ.“సినిమా ఎలా ఉంది?” మర్నాడు ఉదయం పదకొండు గంటలకే సిద్దార్థ ఆఫీసు ముందు వాలిపోయాడు తేజ.“ఆ విషయం అడగడానికి లీటర్ పెట్రోల్ ఖర్చుచేసుకుని ఇంత దూరం నా దగ్గరికి వచ్చావా?” ఆశ్చర్యపోయాడు సిద్దార్థ.“ఔను... నమ్మలేవా?”“ఊహూ!” కావాలనే పెదవి విరిచాడు.

“కొత్తగా రిలీజైన ఏసినిమా గురించైనా తెలుసుకోవాలంటే శతకోటి మార్గాలున్నాయి. ‘నేడే విడుదల’, ‘ఫ్రైడే’ పేర్లతో ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రోమోస్‌లో ని విజువల్స్ వాడుతూ దృశ్య సహితంగా రివ్యూలిచ్చేస్తున్నారు. లేదా, అందుబాటులో ఉన్న ఏకంప్యూటర్ విండోస్‌లో తలదూర్చి నా ప్రత్యక్షమయ్యే వెబ్‌సైట్లలో కూడా మూవీ రేటింగ్ ఉంటుంది. అందులోనూ సమాచారం క్షణాల్లో తెలిసే మీడియాలో పనిచేస్తున్నావు. పాపులర్ స్టార్స్ లేని ఓ సినిమా గురించి ఆరాతీసేందుకు నా దగ్గరికి వచ్చావా?”“సరే...సినిమా ఎలా చూసావ్?”“ఎవరైనా సినిమా ఎలా చూస్తారు?” అడిగాడు సిద్దార్థ తేజాని ఆటపట్టిస్తూ.

“ప్లీజ్! జరగాల్సిన ఆ క్రియమేదో అప్పుడే జరగాలా? రెండు గంటలాగి జరిగితే... ఏకంగా థియటర్ లో ఉండేవాడిని. ప్చ్! సినిమాకు రాలేకపోవడం బాధగా ఉంది” అన్నాడు తేజ.



.“ఔను...నాకూ బాధగానే ఉంది. అయినా, ఫర్వాలేదు. సినిమాని ఈ రోజు కూడా చూడొచ్చు. కావాలంటే ఫస్ట్ షో కి టిక్కెట్ తెప్పిస్తాను”

“మూడు టిక్కెట్లు తెప్పించు”

“మూడెందుకు...”

“నీకూ ప్రతిమకి కూడా”

“మేమిద్దరం ఆ సినిమా చూసాం”

“ప్రతిమతో కలిసి సినిమా చూడడం సూపర్ కదా!”

“సూపరే! కానీ, ఆ అమ్మాయికెన్ని పనులో? మనలా పిలిచిన గెస్ట్ లందర్నీ రిసీవ్ చేసుకోవాలి. ఇంటర్వెల్ లో అందరికీ కూల్ డ్రింక్ లు అందాయో లేదో చూసుకోవాలి. మధ్య మధ్య చిర్నవ్వులు చిందిస్తూ నన్ను పలకరిస్తుండాలి…ఓహ్ ! అన్నట్టు చెప్పడం మరిచి పోయాను…కొన్ని సినిమాల పేర్లు భలే తమాషా చేస్తాయి” అన్నాడు సిద్దార్థ.

“తమాషానా?”

“ఔను…గతంలో ఓ సారి మా అత్తకూతురు సినిమాకి వెళ్లింది. ఏ సినిమాకని అడిగితే చెప్పడానికి సిగ్గు పడి పోతోంది. ఎన్నిసార్లడిగినా ఎంతకీ చెప్పదే. ఆఖరికి మా అమ్మ జోక్యం చేసుకుని చుట్టం చూపుగా వచ్చిన ఆ పిల్లనెందుకురా బెదర గొడ్తావని కసిరింది. కేవలం సినిమా పేరడిగినంత మాత్రాన్నే బెదిరిపోతే ఎలా? అనుకున్నాను. ఆ తర్వాత మళ్లీ ఒంటరిగా దొరికినప్పుడు అడిగాను…ఇంతకీ ఏ సినిమాకి వెళ్లావని?”

“చెప్పిందా?”

“ఊ…చెప్పింది. సిన్మా పేరో…తన మనసులో కలిగిన భావమో…అర్థం కాక కాసేపు ఖంగు తిన్నాను”

“ఆ సిన్మా పేరేంటీ?”

“నిన్నే పెళ్లాడుతా!”

హాయిగా నవ్వాడు తేజా.

‘‘ఔను...చిన్నప్పట్నుంచి ఆ పిల్లని చూస్తూపెరిగాను. అందుకే... ఆ పిల్లపై ఆ ఫీలింగే లేదు. అప్పుడప్పుడూ మా ఇంట్లో ఆమెతో పెళ్లిప్రస్తావన వచ్చినా తుంచేసే వాడిని. కానీ...’’

‘‘ఊ...కానీ!’’

‘‘ప్రతిమ కూడా సిన్మా పేరు చెప్తూ తడబడ్డం నా దృష్టిని దాటి పోలేదు. ఇన్వైట్ చేస్తూ‘మన మూవీయే..ప్రియతమా!’ అంటూ ఒక్కసారి సిగ్గుపడి నవ్వేసింది. ఓ మగాడితో ఈ సినిమా పేరు చెప్పడం ఆడాళ్లకి కాస్త ఇబ్బందేమో?’’

‘‘ప్రతిమ లాంటి వాళ్లకను...సరి పోతుంది’’ అంటూ ‘‘ప్రియతమా...బాగుందన్న మాట’’‘‘సినిమా బాగుంది. ఇప్పటికైనా ఈ కేసులో ప్రతిమ మీదున్న అనుమానం తొలగిపోయిందనుకుంటా’’ అడిగాడు తేజ.

‘‘ఊహూ...’’

‘‘అంటే...ఇప్పటికీ ఆమెను అనుమానిస్తున్నావా?’’

‘‘అది వేరు...ఇది వేరు. కేసు తేలేంత వరకూ అనుమానాలు సహజమే’’ సిద్దార్థ అన్నాడు.

‘‘సరే...నే మళ్లీకలుస్తాను’’ అంటూ సెలవు పుచ్చుకున్నాడు తేజ.

ఆ తర్వాత అయిదు నిముషాలకు సిద్దార్థ క్యాబిన్‌లోకి ఎంటరైన పర్సనల్ అసిస్టెంట్ సుజాత ` ‘‘సర్...వాగ్దేవి ప్రొడక్షన్స్ సిబ్బంది పర్సనల్ ఫోన్ కాల్స్ డేటా వచ్చింది. మీరు చూస్తారా?’’ అంది.

కేస్ టేకప్ చేసిన వెంటనే ప్రతిమ ఆఫీసులో పని చేసే ప్రతి ఒక్కరి పేరు, ఊరు, ఆఫీసులో చేరిన తేదీ, యూజ్ చేస్తున్న

పర్సనల్, ఆఫీస్ ఫోన్ నంబర్ ల వివరాల్ని తెప్పించాడు. ఆ తర్వాత వాటి ఆధారంగా కాల్స్ డేటా ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది.

“చెక్ చేసావా?”

“చేసి డిటైల్ డ్ నోట్స్ ప్రిపేర్ చేసాను” అంటూ డాకుమెంట్సున్న ఫైల్ సిద్దార్ధ చేతికిచ్చిందామె. ఒక్కో పేపర్‌ని పరిశీలనగా చూస్తున్నాడు సిద్దార్ధ.

ఒకే ఒక్క నంబర్ నుంచి ప్రతిమ ఫోన్‌కు ఫ్రీక్వెంట్ గా కాల్స్ రావడం గుర్తించాడతడు.

ఒక్కో రోజు ప్రతి పది నిముషాలకో కాల్ రికార్డయింది. ప్రతి కాల్‌నీ మిస్ కాకుండా ప్రతిమ ఆన్సరిచ్చింది.

అంటే...ప్రతిమకెంతో కావాల్సిన నంబరన్న మాట.

ఎవరిదా నంబర్?

ప్రతిమనంతలా ఆకర్షించిన ఆ అజ్ఞాత వ్యక్తి ఎవరు?

ప్రతిమ యూజ్ చేస్తున్న డ్యూయల్ సిమ్‌లోని పర్సనల్ నంబర్‌కే కాల్ చేస్తున్నాడంటే...ఆమెకి ఆత్మీయుడే?

అతడెవరో వెంటనే తెలుసుకోవాలనిపించిందో క్షణం.

కానీ, కేసు పక్క దోవ పడుతుందేమోననే ఉద్దేశంతో ఆ ప్రయత్నాన్ని అప్పటికి విరమించుకున్నాడు సిద్దార్ధ.

కంప్యూటర్ కను సన్నల్లో ప్రపంచం నడుస్తున్న ఈ కాలంలో ఎవరు ఎవరితో మాట్లాడింది...ఎన్ని సార్లు మాట్లాడింది తెలుసుకోవడం సులువే. ఈ మెయిల్స్ పై నిఘా ఉంచడానికి ఈ మధ్య కాలంలో చాలా సంస్థలు నిపుణుల సహాయం తీసుకుంటున్నాయి. కార్యాలయాల్లో కెమెరా నేత్రాలు అనుక్షణం పహారా కాస్తూనే ఉంటాయి. పని వేళల తర్వాత కూడా కొన్ని కంపెనీలు డిటెక్టివ్‌ల షాడోయింగ్‌ను ఏర్పాటు చేయడం పరి పాటిగా మారింది. తమ సిబ్బంది ఎవరెవర్ని కలుస్తున్నారో తెలుసుకుంటోంది.

బ్లాగ్ ఖాతా ఖానీలు, ట్వీట్‌లు..ఈ మెయిల్స్....ఇలా ఉద్యోగులకు సంబంధించిన ప్రతి విషయాన్నీ సంస్థ యజమాన్యం తెలుసుకుంటోంది. ఈ రకమైన నిఘా వల్ల వ్యక్తిగత స్వేచ్ఛ పోతోందని ఉద్యోగులు బాధపడుతున్నా...కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రాజెక్ట్ కి సంబంధించిన సమాచారం పోటీ సంస్థలకు చేరకూడదనే చర్యలంటూ యజమాన్యాలు తమ వాదన వినిపిస్తున్నాయి.

అయితే, ఇంత పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడంలో ఎంటర్టయిన్‌మెంట్ ఇండస్ట్రీ ఈ విషయంలో ఇంకా వెనుకబడే ఉంది. నూరు, నూట యాభై కోట్ల ఇన్‌వెస్ట్ మెంట్‌తో సినిమాలు రూపొందిస్తున్నా...స్టోరీ లైన్, సీన్ల విషయంలో సీక్రసీ మెంటైన్ చేయలేక పోతున్నారు. ఆ తర్వాత పైరసీని అరికట్టలేక పోతున్నారు. ప్రిస్టేజియస్ మూవీస్ షూటింగ్‌ల్లోనూ దొంగలు స్వైర విహారం చేస్తున్నారు.

ఈ ఫ్లోర్ లో ఓ సంస్థ సీన్లు తెరకెక్కిస్తుంటే...మరో పక్క ఇంకో సంస్థ అవే సీన్లతో సినిమా చుట్టేస్తోంది.

అంతేనా? సినిమా పూర్తయి విడుదల కాకుండానే ఘరానా దొంగలు రీళ్లను తస్కరించేస్తున్నారు.

అంత జరిగినా 'ప్రియతమా!' సినిమా థియేటర్లలోనూ మంచి టాక్‌తో నడుస్తోంది. అది ప్రొడ్యూసర్ చేసుకున్న అదృష్టం.

"సినిమా హిట్టయింది కదా! ఇక, దోషులెవరో కనుక్కోవలసిన అవసరం లేదేమో?" అడిగాడు ప్రతిమని సిద్దార్థ.

"నో...నో! దొంగలెవరో తప్పక కనుక్కోవాలి. ఈ సారి ఈ సినిమా గండం నుంచి గట్టెక్కింది. ప్రతి సారీ ఇదే రిజల్ట్

వస్తుందనే నమ్మకం లేదు! అయినా, పక్కనే దొంగల్ని పెట్టుకుని ప్రాజెక్ట్ నిర్వహించలేం. అప్పగించిన కేసును వదిలేసుకునే మీరేం డిటెక్టివండీ బాబూ!'' అంటూ చురకలంటించింది నవ్వుతూ.

''అలాగని కాదు... రిలీజ్‌కు ముందున్న టెన్షన్ లేనట్లే కదా! మీ ఛైర్మన్ హ్యాపీ...''అన్నాడు సిద్దార్థ.

''ఎలాగైనా ఈ కేసు త్వరగా తేల్చాల్సిందే..'' కృత నిశ్చయానికొచ్చాడతడు..ఉద్యోగుల కాల్ డేటా సునిశితంగా పరిశీలిస్తూ.

ఇంతలో అతడి సెల్ మోగింది.

అవతల్నుంచి లహరి వాయిస్. కేసుకు సంబంధించిన ముఖ్యమైన డిటైల్స్ అందిస్తోంది ఆమె. ఆమె చెప్తుంటే అతడు వింటున్నాడు. క్షణాలు నిముషాలై పరుగులు తీస్తున్నాయి.

'వెతుకుతున్న దొంగ చేతికి చిక్కాడ'న్న ఆనందంలో సిద్దార్థ కళ్లు మెరిసాయి. ఇంటర్నెట్‌లో ఎవరు ఎక్కడ్నుంచి ఏది అప్ లోడ్ చేసినా వెతికి పట్టుకోవడం ఇంత ఈజీనా? అనిపించేలా ఇచ్చిన అసైన్ మెంట్‌ను త్వరిత గతిన పూర్తి చేసి నిరూపించింది లహరి. లహరి చెప్పినవన్నీ వింటూ...'' ఈ కేసులో కీలక వ్యక్తులు ఇద్దరే అన్న మాట. ఒకరు...ఈ సిటీ లోనే ఉంటే మరొకరు విశాఖలో ఉంటున్నారా?'' వరుస ప్రశ్నలు గుప్పిస్తున్నాడు సిద్దార్థ. ఎంటర్ టయిన్ మెంట్ చోరీ ఎంత గుట్టుగా జరిగిపోతోంది. పెన్ డ్రైవ్ లాంటి పరికరం ఉంటే చాలు...ఎంచక్కా కాపీ చేసుకోవచ్చు. గొళ్లెం విరగ్గొట్టి ఇంట్లో ప్రవేశించినట్లు...హ్యాకింగ్ ద్వారా కూడా సర్వ సమాచారాన్ని సంపాదించొచ్చు. కసిగా ఉంటే ధ్వంసం చేయొచ్చు. కోర్టుల చుట్టూ తిరగడం, మీడియాలో కనిపించడం చాలా సంస్థలకు ఇష్టం ఉండదు. ఇదే అదనుగా సృజనాత్మక చోరీ యధేచ్ఛగా జరిగి పోతోంది. లహరితో కాన్వర్సేషన్ ముగిసిన వెంటనే...విశాఖలోని డిటెక్టివ్ మిత్రులకి ఫోన్ చేసి విషయం చెప్పి అలర్ట్ చేసాడు. అలాగే, ఇక్కడ ఈ సిటీలోనే ఉన్న మరో వ్యక్తి చేజారి పోకుండా పద్మ వ్యూహం పన్నాడు. ఆ తర్వాత...ప్రతిమకు ఫోన్ చేసి విషయాలన్నీ కూలంకషంగా వివరించాడు.

''దొంగలు దొరికారా? పరంధామ్ హస్తం లేదు కదా!''

''అతడు లేడని మీరు నిరాశ చెందినట్లున్నారు?''

‘‘నోనో..అది కాదు...ఎందుకో అతడి ప్రమేయం కూడా ఇందులో ఉంటుందనిపించింది’’అంది ప్రతిమ.

వారం రోజుల తర్వాత`

‘‘ఇవాళ ‘ప్రియతమా’సక్సెస్ మీట్. గోల్కొండ హోటల్లోఎరేంజ్ చేసాం.  హీరో, హీరోయిన్, టెక్నిషియన్లంతా హాజరవుతున్నారు. మీరూ రావాలి’’ సిద్దార్థకు ప్రతిమ ఫోన్ చేసింది.



ప్రోగ్రామ్‌కి అతడిని ఆహ్వానిస్తూనే` "మీ ఫ్రెండ్ చానెల్ రిపోర్టర్ ని ఈ ప్రోగ్రామ్ కి రమ్మనండి" రిక్వెస్ట్ చేసింది.

"ప్రోగ్రామ్ కవర్ చేయాలంటే...మీరు పిలిస్తేనే బాగుంటుంది" చెప్పాడు సిద్ధార్థ తేజ సెల్ నంబరిస్తూ.

"అంటే...ఆ రోజు నేను స్వయంగా పిలవ లేదనే మీ ఫ్రెండ్ సినిమాకి రాలేదన్న మాట" అడిగింది ప్రతిమ.

"ఆ రోజు కథ మీకూ తెలుసుగా. ఈ మీడియా వాళ్లంతే...ఇంట్లో ఇంపార్టెంట్ ప్రోగ్రామ్స్ ని కూడా మిస్ చేసుకుంటారు. అదేమంటే...ప్రొఫెషన్ అంటారు"చిరాకు నటించాడు సిద్ధార్థ.

"మరో విషయం. మా వాడు క్రయిం రిపోర్టర్. సినిమా కవరేజ్ ల కు మరొకరుంటారు. అందుకనీ..వస్తాడో రాడో తెలీదు"

"ఆ సంగతి నాకూ తెలుసు. రిపోర్టర్ గా కాకున్నా ఫ్రెండ్ గా నైనా రావొచ్చు"

"అదే...ఆ స్పష్టత తోనే మీరు పిలవండి" అన్నాడు సిద్ధార్థ.

ఈ కాన్వర్వేషన్ జరిగిన సరిగ్గా పది నిముషాల తర్వాత తేజా నుంచి సిద్ధార్థకి ఫోన్ వచ్చింది.

"నాకివాళెంతో సంతోషంగా ఉంది. అందని ఆ ఆకాశాన్ని అర చేత్తో అందుకున్నట్లనిపిస్తోంది"

"ఏమైంది? మీలో కోటీశ్వరుడెవ్వరు నాగార్జున నుంచి ఫోన్ వచ్చిందా?" ఏం తెలీనట్లు అడిగాడు సిద్ధార్థ.

"ప్రతిమ దగ్గర్నుంచి ఫోన్ వచ్చింది. సినిమా సక్సెస్ మీట్ కి రమ్మని ఆహ్వానించింది"

‘‘సక్సెస్ మీటే కదా…ప్రోగ్రాం కవర్ చేయమని పిలిచుంటుంది’’అన్నాడు తేలిగ్గాతీసుకుంటూ.

‘‘సినిమాకి ఎందుకు రాలేదని అడిగింది. కనీసం ఈ ప్రోగ్రామ్ కైనా కచ్చితంగా రమ్మంటోంది. అన్నట్లునువ్వూ వస్తున్నావు కదా!’’

‘‘వస్తున్నాను…’’ చెప్పాడు సిద్ధార్థ. తర్వాత నెమ్మదిగా అన్నాడు సిద్ధార్థ` ‘‘మనకి ప్రతిమ జస్ట్ ఫ్రెండ్. అంతే! అంతకు మించి మనసు కెక్కించుకుంటే మనకే ఇబ్బంది’’

‘‘నువ్వేం చెప్తున్నావ్?’’

‘‘నిజమే చెప్తున్నాను. ఓ కేసు విషయంలో ప్రతిమ ప్రొఫెషనల్ గా మనల్ని కలిసిందంతే. ఆ స్పృహ ఉండాలంటున్నా’’

సిద్ధార్థ చెప్తుంటే…తేజాకి విసుగ్గా ఉంది. ఎప్పుడూ హ్యాపీ మూడ్ ని పాడు చేస్తుంటాడు. అంత ఆత్మీయంగా ఉంటున్నా అను క్షణం ఆమెని అనుమానిస్తుంటాడు.

‘‘ఆకాశంలో ఇంద్రధనుసు అందంగానే ఉంటుంది. కనిపిస్తే ఆనందించాలి. కానీ…ప్రతి సారీ కనిపించాలని కోరుకో కూడదు. కారణం…ఎండా వానా ఎప్పుడు కలిసొస్తాయో ఊహించడం కష్టం’’

‘‘నువ్వు చెప్తున్నది అర్ధం కావడం లేదు’’

‘‘అర్ధం చేసుకుంటే అర్ధమవుతుంది. ఇదేం భగవద్గీత కాదు…అర్ధం కాదనడానికి. మనకీమధ్యే పరిచయమైన ఆమెకంటూ ఓ ప్రత్యేక ప్రపంచం ఉంది. ఆ ప్రపంచంలో ఒక్కరికే చోటుంది. ఆ అదృష్టం నీదీ నాదీ కాదు’’ అన్నాడు.

‘‘ప్రతిమ విషయంలో నీకా ఊహ ఉందో లేదో తెలీదు కానీ…ఆమెపై ఆశలు పెంచుకోవద్దని ఓ ఫ్రెండ్‌గా నీకు సలహా ఇస్తున్నా’’చెప్పాడు సిద్దార్థ. చెప్తున్నపుడు సిద్దార్థ కళ్లముందు ఆ పదంకెల సెల్‌ఫోన్ నంబరే కదలాడుతోంది. ఆ నంబర్ నుంచే ప్రతి పది నిముషాలకు ప్రతిమకు కాల్ వస్తోంది. ఆ ఇద్దరి మధ్య అంత ఫ్రీక్వెంట్‌గా ఏం మాటలుంటాయి?

‘‘బహుశా..స్వీట్ నథింగ్స్’’అనుకున్నాడతడు.

‘ఇప్పుడు కాస్త తీరిక దొరికింది కాబట్టి ఆ నంబర్ గురించి ఆరా తీయాల్సిందే’ అతడిలో పట్టుదల హెచ్చింది.

ఓ కేసు పరిష్కరిస్తూనే…ప్రతిమ వ్యక్తిగత జీవితంలోకి తను తొంగి చూస్తున్నాడా?

అసలా నంబర్ వెనుక రహస్యం గురించి తానెందుకు తెలుసు కోవాలి?

ఆ ఉత్సుకత తనకెందుకు కలుగుతోంది?

పైకి, తేజాని హెచ్చరిస్తున్న తనే ప్రతిమ ఆకర్షణలో పడిపోయాడా?

ఆ ఆలోచన రాగానే ఒక్క సారి ఉలిక్కి పడ్డాడు సిద్దార్థ.

గోల్కొండ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో ‘ప్రియతమా…’ సినిమా పోస్టర్లు ఆహూతులకు ‘హలో..’ చెప్తున్నాయి. మూవీ సక్సెస్ మీట్ కి ఇండస్ట్రీ పెద్దలతో పాటు మీడియా ప్రతినిధులు హాజరయ్యారు.

‘‘నువ్వూ వచ్చావా?’’ అక్కడ కనిపించిన యాంకర్ వరలక్ష్మిని ఆశ్చర్యంగా చూస్తూ అడిగాడు తేజ.

“ఔను..ఈ ప్రోగ్రామ్ కి వ్యాఖ్యాతని నేనే”

“క్రయిం బులెటెన్ కాదిది. అందర్నీ హడల గొట్టేయడానికి” అన్నాడు తేజ...సిద్దార్ధ కోసం హాలంతా కలయ చూస్తూ. అర గంట క్రితమే అయిదు నిముషాల్లో అక్కడుంటానని చెప్పిన వ్యక్తి ఇంకా రానే లేదు.

“క్రయిం బులెటెన్ సక్సెస్ లో కూడా నా రోల్ ఉంది. అందుకే, ఈ సక్సెస్ మీట్ కి నన్ను ప్రత్యేకించి పిలిచారు” అంది వరలక్ష్మి.

“ఏ మాట కా మాటే చెప్పుకోవాలి. నీ యాంకరింగ్ బాగుంటుంది” మెచ్చుకున్నాడు తేజ.

“సారీ...ఎట్ ది సేమ్ టైమ్ థాంక్స్ కూడా”

“ఆ రెండూ ఎందుకు?”

“ఆ రోజు మీరు అండగా ఉన్నందుకు” ఆ రోజు తర్వాత వరలక్ష్మిని మళ్లీ ఈ రోజే కలవడం. మనసు బావో లేదంటూ లీవ్ పెట్టింది. ఔను...ఎంతగానో ప్రేమించిన వ్యక్తి సర్వస్వం దోచుకుని దగా చేసి తన నుంచి దూరంగా పారిపోతే...తట్టుకోవడం నిజంగా కష్టమే. మళ్లీ కోలుకుని జన జీవన స్రవంతిలో కలిసి పోవాలంటే ఒంటరిగా ఓ గదిలో కూచుని కన్నీళ్లింకి పోయే దాకా కసి తీరా ఏడ్వాలి. బహుశా, వరలక్ష్మి కూడా అదే పని చేసుంటుంది. ఆఫీసుకి రాని ఈ నాలుగు రోజులూ కళ్లు వాచేలా వెక్కి వెక్కి ఏడ్చి ఉండాలి. వాడుకుని వాడు వదిలేసి వెళ్లిపోయాడంటే...ఇన్నాళ్లూ కలిసి కాపురం చేసిన ఇల్లే కాదు...గుండె ఖాళీ అయిపోయినట్లే. ఆ శూన్యాన్ని భరించాలంటే ముందు వాస్తవాన్ని జీర్ణించుకోవాలి. ఆలోచిస్తూ వరలక్ష్మి కళ్ల వైపు పరిశీలనగా చూసాడు తేజ. గోరింట పెట్టినట్లు ఆమె కళ్లు ఎర్రగానే ఉన్నాయి. కనురెప్పలు కూడా వాచి ఉన్నట్లనిపించింది.

“మళ్లీ ఈ లోకంలో పడ్డట్లేనా?” అడిగాడు తేజ.

“ఇంత దారుణంగా మోసపోతాననుకోలేదు” అంది వరలక్ష్మి.

“మోసపోతానని ముందే అనుకోవాలి” ఆశ్చర్యంగా చూసిందతడి వైపు.

“ఔను! నువ్వు ఎంచుకున్న మార్గం భిన్నమైంది. ఆ దారి పొడవునా గులాబి రేకులే పరచి ఉంటాయని నువ్వెలా నమ్మావు. ఈ మగాళ్ళు ఒట్టి మాయగాళ్లని ఆడపిల్లగా ముందే నీకు తెలిసుండాలి. మనసిచ్చి పుచ్చుకునే ప్రేమ వేరు. నువ్వు మరో అడుగు ముందుకేసావు. పెళ్లి ప్రమేయం లేకుండా నమ్మ కూడని మగాడిని నమ్మి లివిన్ రిలేషన్ షిప్ లో పడి పోయావు. తీరం చేర్చాల్సిన ఆ షిప్ సముద్రం మధ్యలోనే సుడి గుండంలో ముంచేసింది. తప్పుగా అనుకోకుంటే తనని నమ్మడం తప్పే కదా!”

“అతడిపై ఉన్న ప్రేమ, ఆకర్షణ నమ్మేలా చేసింది”

“ఆ నమ్మకమే వమ్మయింది. పెళ్లి చేసుకుంటానంటూ కన్వీనియంట్‌గా నీతో గడిపేసాడు. కట్నం సొమ్ము కోసం మరో ఆడ పిల్ల గొంతు కోసేందుకు సిద్ద పడ్డాడు. ఇంతకీ ఆ పెళ్లి చెడ గొట్టి నువ్వు సాధించినదేంటి?”

“ఆ పిల్లను రక్షించాను...”

“ఔనా! అందువల్ల నీకొచ్చిన ప్రయోజనం. అంతా అనుకున్నారు...వాడినే నువ్వు పెళ్లి చేసుకుంటావని. అలా ఎందుకు చేయలేదు”

“నన్ను కాదనుకుని వెళ్లిపోయిన వాడితో బలవంతంగా కాపురం చేయలేననిపించింది. అందుకే, నేనూ కాదనుకున్నాను”

“ప్రేమలు, పెళ్లిళ్లే క్రైసెస్ లో పడి పోతున్నాయి. ఇక, ఏ మాత్రం భరోసా లేని ఇలాంటి రిలేషన్ షిప్ లు పాతాళంలో పడి పోవడం ఆశ్చర్యం కాదు. లివిన్ రిలేషన్ షిప్ లో పడే ముందే ఈ ప్రమాదాన్ని ఊహించి ఉండాల్సింది. సహ జీవనం విషయంలో చట్టాలిప్పుడు సానుకూలంగా స్పందిస్తున్నా... ఆ బంధాన్ని సమాజం హర్షించే స్థితిలో లేదు” అన్నాడు తేజ.

‘‘అయినా, నువ్వనుకున్న దారిలో నువ్వు నడిచావు. కొత్తపేర్లతో పుట్టుకొస్తున్న ఇలాంటి రహస్య బంధాలు విజయవంతం కావాలంటే ఇద్దరి మధ్య ప్రగాఢమైన నమ్మకం కావాలి. ఆ నమ్మకం వమ్మయినప్పుడు ఇదిగో…ఇలా నీలా వీధిలో నిలబడాల్సి వస్తుంది’’ చెప్పాడు తేజ. ఆ తర్వాత నవ్వుతూ…‘‘సిన్మా ప్రోగ్రాం కొచ్చి ఇంత బరువైన మాటలా? అబ్బో! నాకే ఆశ్చర్యం వేస్తోంది…’’అంటూ ‘రేపు ఆఫీసుకి వస్తున్నావా?’’ అడిగాడు.

‘‘వస్తున్నాను. అయినా, మీరు చెప్పిన మాటల్లోతప్పేం లేదు. ఒకే కప్పు కింద సహజీవనం చేస్తూఒకర్నొకరు అర్థం చేసుకో వచ్చనుకున్నాం. లివిన్ రిలేషన్ లో థ్రిల్ తో పాటు.. ఆ తర్వాత మ్యారేజ్ చేసుకుంటామనుకున్నాను. కానీ, ఆ త్రాష్టుడు నన్ను భార్యలా ఊహించ లేదని…మరోలా చూస్తూదగ్గరయ్యాడన్న భావనే నిప్పులా నన్ను కాల్చేస్తోంది. ఏది జరిగినా..మంచిదే. వాడిని బలవంతంగా పెళ్లాడాలనుకో లేదు. బుద్ధిచెప్పాలనుకున్నాను. చెప్పాను’’ అంది వరలక్ష్మి కసిగా.

‘‘ఆఫీసులో రోజూ కలుస్తూనే ఉంటారు కదా! మీ ఇద్దరి మధ్య ఇంకేం మాటలుంటాయి’’ ఆసక్తిగా అడుగుతూ వారిద్దరి మధ్యకి వచ్చింది ప్రతిమ.



తేజాని విష్ చేస్తూ ప్రోగ్రామ్ ఎజెండా పేపర్‌ని వరలక్ష్మి చేతిలో పెట్టింది.

“మీరొచ్చినందుకు సంతోషం...” చెప్పింది తేజాకి.

“నాకూ..మిమ్మల్ని మరోసారి కలిసినందుకు హ్యాపీ” అన్నాడు తేజా.

ఎర్ర చుడీదార్‌లో ముద్ద మందారంలా ముగ్ధ మోహనంగా ఉంది ప్రతిమ. ఆమెనలా చూస్తున్న కొద్దీ కళ్లార్పకుండా చూడాలనిపిస్తోంది. సభ్యత అడ్డొచ్చి చూపు మరల్చాడు. మరో అయిదు నిముషాలకు కార్యక్రమం ప్రారంభమైంది.

వరలక్ష్మివేదికమీదకుఒక్కొక్కర్నీపిలుస్తోంది.'ఆకాశంలోనే కాదు...అవకాశాల్లోనూ సగమంటూ సమర్థవంతంగా సృజనాత్మక పాత్రని పోషిస్తున్న వాగ్దేవి ప్రొడక్షన్ క్రియేటివ్ హెడ్ ప్రతిమకు స్వాగతం...'' వరలక్ష్మి ప్రతిమను ఆహ్వానించింది. ఆ సమయంలో హాల్లోవినిపించిన చప్పట్లధ్వనిలో తేజా చేతులు చేసిన సందడే అధికం. వేదికపై ఆసీనురాలైన ప్రతిమను తదేకంగా, తన్మయంగా చూస్తున్న తేజా భుజంపై బలంగా ఓ చేయి పడడంతో ఉలిక్కి పడ్డాడు.

ఆ చేయి సిద్దార్థది.

''ఇంతాలస్యమైందేం?''

''ట్రాఫిక్ జాం...''అనేసాడు సిద్దార్థ.

''సిటీల్లోఅన్ని ఆలస్యాలకు ఒకే ఒక కారణం...ట్రాఫిక్ జాం. అలాంటి ట్రాఫిక్ జాం ను కూడా రెండు గంటల పాటు ఆపి మానవత్వాన్ని చాటుకున్నారు చెన్నయ్ వాసులు'' రాత్రిచానెల్‌లో టెలి కాస్టయిన ఓ ప్రోగ్రాం గుర్తొచ్చింది తేజాకి. గుండె జబ్బుతో బాధ పడుతున్న ఓ యువతిని బతికించడం కోసం ఆ మహా నగరంలో ట్రాఫిక్కే ఆగి పోయింది. ఆ ఇన్సిడెంట్ వివరాలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిందే...'' అన్నాడు తేజ. ''చెప్పు..తెలుసుకుంటాను''అన్నాడు సిద్దార్థ.

''ఇదో చిన్న ఇన్సిడెంటే. అయితేనేం గొప్ప నీతి ఉందిందులో...'' అంటూ చెప్పడం ప్రారంభించాడు.

చెన్నయ్ అడయార్‌లోని ఫోర్టిస్ మలార్ ఆస్పత్రిలో గుండె మార్పిడి కోసం ముంబైకి చెందిన జోషి అనే 21 ఏళ్లయువతి ఎంతో కాలంగా ఎదురు చూస్తోంది. కాంచి పురం జిల్లామధురాంతకం ప్రాంతానికి చెందిన లోక్ నాథన్ అనే ఓ ఇరవయ్యేడేళ్లయువకుడు యాక్సిడెంట్‌కు గురై కోమాలోకి వెళ్లాడు. బ్రెయిన్ డెడ్ అయిన తమ కుమారుడు బతకడని తెలుసుకున్న ఆ యువకుడి తల్లిఆరోగ్యంగా ఉన్న అతడి గుండెను దానం చేసేందుకు ముందు కొచ్చింది. ఈ యువకుడు రాజీవ్ గాంధీ ప్రభుత్వాస్పత్రిలోఉంటే..ఆ యువతి అక్కడికి 12 కిలో మీటర్లదూరంలో ఉన్న ఫోర్టిస్ మలార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. సాధారణ సమయాల్లో ఈ రెండు ఆస్పత్రుల మధ్య ప్రయాణానికి 45 నిముషాలు

పడుతుంది. అయితే, బాక్స్‌లో అమర్చిన ఆ యువకుడి గుండెను అంబులెన్స్‌లో ఫోర్టిస్ మలార్ ఆస్పత్రికి కేవలం 13 నిముషాల 22 సెకన్లలోనే తీసుకొచ్చారు. ఆ రెండు ఆస్పత్రుల మధ్య 12 జంక్షన్లున్నాయి. గుండె మార్పిడి చికిత్సను విజయ వంతం చేసేందుకు వైద్యులు పోలీసుల సాయం తీసుకున్నారు. దాంతో... ఆ రెండు ఆస్పత్రుల మధ్య రెండు గంటల పాటు రెడ్ సిగ్నల్స్ పడకుండా, ట్రాఫిక్ జాం లేకుండా చర్యలు తీసుకున్నారు.

'ఓ ప్రాణం రక్షించడం కోసం మానవత్వం పరిమళించడం అంటే...ఇదే!' సిద్దార్థకు ఆ ఇన్సిడెంట్ చెప్తూ అన్నాడు తేజ.

"హ్యాట్సాఫ్..."అన్నాడు సిద్దార్థ.

'ప్రియతమా' సినిమా సక్సెస్ గురించి వక్తలు ఒక్కొక్కరుగా మాట్లాడుతున్నారు.

సినిమాలో విషయం ఉంది కనుకనే విజయవంతమైందని చెప్తున్నారు. ప్రత్యేకించి ఇండస్ట్రీని పట్టిపీడిస్తున్న పైరసీ రక్కసి పై కలిసి కట్టుగా పోరాటం చేయాల్సిన తరుణం ఆసన్నమైందని నొక్కి వక్కాణించారు.

హీరో, హీరోయిన్ తమ ప్రసంగాల్లో ఈ సినిమాలో నటించే మంచి అవకాశం వచ్చినందుకు థాంక్స్ చెప్పారు. ఆ తర్వాత...ప్రతిమ మైకు అందుకుంది.

"చాలా క్లిష్ట సమయంలో ఈ సినిమా రిలీజ్ చేసాం. ముందు గానే ఇంటర్నెట్ లో రిలీజైపోయిన ఈ సినిమా ఇంత పెద్ద హిట్ ని సాధిస్తుందని మేం అనుకోలేదు. కానీ...మనసున్న ప్రేక్షకులు ఈ సినిమాని అక్కున చేర్చుకున్నారు. ఈ సినిమా సక్సెస్ అయింది. మా సంస్థ గత చరిత్ర ఒక్కసారి పరిశీలిస్తే...వాగ్దేవి ప్రొడక్షన్స్ ఎప్పుడూ సక్సెస్ మీట్ లు పెట్టలేదు. అందుకు విరుద్ధంగా ఈ సారి ఈ ప్రోగ్రామ్ ఎరేంజ్ చేయడానికి ఇద్దరు కారణం...ఆ ఇద్దరూ ప్రసాద్, విజయ్..." అంటూ ఒక్క సారి తన స్పీచ్ ఆపి సభికుల వైపు చూసింది ప్రతిమ.

ఆ ఇద్దరూ ఎవరా? అనే సభికుల్లో కలిగింది. కొద్ది క్షణాల విరామం తర్వాత మళ్లీ ప్రతిమ చెప్తోంది` "ఈ ఇద్దరూ విశాఖకు చెందిన వాళ్లు మా ప్రియతమా...సినిమా హిట్ కు పరోక్ష కారకులు. ఎందుకంటే...ఈ సినిమాని నెటిజన్లకు ఇంట్రడ్యూస్ చేసింది వీళ్లిద్దరే. విజయ్...ఇండస్ట్రీకి చెందిన ఎడిటింగ్ విభాగంలో పని చేస్తుంటాడు. ఇతడి ఫ్రెండ్ ప్రసాద్. వీళ్లిద్దరూ వాగ్దేవి ప్రొడక్షన్స్‌కి వీర ఫ్యాన్స్. ఈ సంస్థ నుంచి సినిమా వస్తుందంటే ఆసక్తిగా ఎదురు చూస్తారు. ఈ సినిమాకి ఎడిట్

వర్క్ చేస్తున్న విజయ్...దొంగ చాటుగా ఈ సినిమాని పెన్ డ్రైవ్ లోకి ఎక్కించి...తనూరు వెళ్లినప్పుడు రిలీజ్‌కి ముందే సినిమా చూపిస్తానంటూ ప్రసాద్‌కి చూపించాడు. ఆ సినిమాని ఆ ఇద్దరే చూసినా బాగుండేది. కానీ...సినిమా బాగా నచ్చడంతో..ప్రసాద్ విజయ్‌కి తెలీకుండా ఇంటర్నెట్ లో అప్ లోడ్ చేసాడు. ఆ తర్వాత...ఈ సినిమాకి ఇంటర్నెట్ లో లభించిన ప్రాచుర్యం అంతా ఇంతా కాదు. వందల షేర్లు, వేల లైక్ లతో సెన్సేషన్ క్రియేట్ చేసింది. థియేటర్ లో రిలీజ్ కావాల్సిన సినిమా ఇంటర్నెట్ లో హల్ చల్ చేస్తుండడంతో నష్ట నివారణ చర్యలు చేపట్టాం. ఇంటర్నెట్ లో ప్లే కాకుండా బ్లాక్ చేయడంతో ప్రైవేట్ డిటెక్టివ్ ను అపాయింట్ చేసుకుని మరీ ఈ సైబర్ క్రయిం తీగ లాగాం. డొంక కదిల్చాం. ఆ ఇద్దరూ దొరికి పోయారు. ఇక్కడే ఎడిటింగ్ విభాగంలో పని చేస్తున్న విజయ్ ని, విశాఖ లో ఉంటున్న ప్రసాద్ ని విచారించాం. తెలీక తప్పు చేసామంటూ లబో దిబో మన్నారిద్దరూ. మాకూ జాలేసింది. రిలీజ్ కాని మా సినిమాని దొంగిలించడం వారు చేసిన తప్పే. అయితే, ఆ సినిమాని నడి బజార్లో పెట్టి అమ్ముకోవాలని చూడ లేదు. దొంగ వ్యాపారం చేయాలనుకో లేదు. అత్యుత్సాహం కొద్దీ ఇంటర్నెట్ లో పెట్టి అడ్డంగా బుక్కయ్యారు...'' చెప్తోంది ప్రతిమ.

''అయితే, ఆ ఇద్దరిపై మీరే చర్యలు తీసుకోవడం లేదా?'' ఓ చానెల్ ప్రతినిధి ప్రశ్నించాడు.

''ముందు చర్యలు తీసుకుందామనే అనుకున్నాం. పోలీస్ కంప్లయింటిచ్చి కట కటాల వెనక్కి తోయాలనుకున్నాం. కానీ, మా చైర్మన్ గారు ఒప్పుకోలేదు. కొత్త సినిమాల్ని కబళించేందుకు చుట్టూ ఉన్న పెద్ద తిమింగలాల్ని వదిలేసి...దొరికి పోతామనే స్పృహ లేకుండా తప్పు చేసిన అమాయకుల్ని వదిలి పెట్టమన్నారు. అలాగని శిక్ష పడ లేదనుకో వద్దు. విజయ్ ఉద్యోగం పోయింది. అంటే...అతడి కథ మళ్లీ మొదటికొచ్చిందన్న మాటే కదా! ఉద్యోగం వెతుక్కోవాలి. ఎక్కడ వెతుక్కోవాలి? ఇంత కాలం ఏ రంగంలో పని చేసి, అనుభవం సంపాదించాడో అదే రంగంలో ఉపాధి వెతుక్కోవాలి. ఈ ఫ్లాష్ బ్యాక్ తెలిసిన తర్వాత అతడికెవరు ఉద్యోగం ఇస్తారు? అంటే...తెలీక చేసినా, తెలిసి చేసినా తప్పు నిప్పు లాంటిదే. కాల్చేస్తుంది'' అంది ప్రతిమ కించిత్ ఆవేశంగా.

''తను చేసిన పని వల్లే ఫ్రెండ్ ఉద్యోగం పోయిందనే అపరాధ భావంతో కుమిలి పోవడం కన్నా ప్రసాద్ కి పెద్ద శిక్షే ముంటుంది? సమాజంలో అందరికీ తెలిసేలా వాళ్లిద్దరూ పోలీస్ స్టేషన్ మెట్లెక్కక పోవచ్చు. కోర్టు దాకా కేసు వెళ్లక పోవచ్చు. అంతకు మించిన శిక్షను జీవితంలో అనుభవిస్తున్నారు. గతాన్ని చెరిపేసే రబ్బర్ని ఇంత వరకెవరూ కని పెట్ట లేదు. కాబట్టి...వాళ్లిద్దర్నీ ఈ మచ్చ జీవితాంతం వెంటాడుతూనే ఉంటుంది''

''అయితే, ఈ సక్సెస్ మీట్ ఎందుకు పెట్టినట్లో?'' ఇంకో రిపోర్టర్ అడిగాడా ప్రశ్నని.

''సినిమా సక్సెస్ ని మీతో పంచుకోవాలని...'' చెప్పింది ప్రతిమ.

“దాంతో పాటు...పైరసీ అరి కట్టేందుకు నిర్మాణాత్మకమైన కొన్ని చర్యల్ని తీసుకో బోతున్నామని చెప్పేందుకే ఈ మీట్. ఇండస్ట్రీ ప్రముఖులు, మీడియా పర్సన్స్, సైబర్ క్రయిం పోలీస్ అఫిషియల్స్, మేధావులలతో ఓ వేదికను ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. పైరసీకి సంబంధించిన ఫిర్యాదుల్ని ఆ వేదిక స్వీకరించి అనుమానితుల పై డేగ కళ్లతో నిఘా పెడ్తుంది. ఇటీవల మా సంస్థ ఎదుర్కొన్న ఇబ్బందులు సాధ్యమైనంత వరకూ మరో సంస్థకు ఎదురు కాకుండా చూసేందుకు ఈ వేదిక పని చేస్తుంది. ఆ విషయం ప్రకటించేందుకే ఈ సక్సెస్ మీట్ ను వినియోగించుకుంటున్నాం. ఈ క్షణం నుంచి మేం ప్రకటించిన సరి కొత్త వేదిక నిర్మాణం గురించి కృషి జరుగుతుంది. ఆసక్తి ఉన్న వాళ్లు మమ్మల్ని సంప్రదించొచ్చు...” స్పీచ్ ముగించి మైకు యాంకర్ వరలక్ష్మి చేతి కందించింది ప్రతిమ. సభా వేదిక మీద ఉన్న పెద్దల్తో పాటు, సభికులు కరతాళ ధ్వనులతో ప్రతిమకు ప్రశంసలందించారు.

“ఆతిధ్యం స్వీకరించకుండా ఎవరూ వెళ్లిపోవద్దు. భోజన ఏర్పాట్లున్నాయి”వరలక్ష్మి ప్రకటిస్తోంది.

“పరంధామ్ రాలేదేం?” అడిగాడు సిద్దార్ధ బఫే దగ్గర ప్రతిమ కలిసినప్పుడు.

“అలిగినట్లున్నాడు...” ఆన్సరిచ్చింది ప్రతిమ.

“ఏం...?”

“అతడ్ని అనుమానించాం కదా...”

“ఓహో...అయితే, మీకూ నా మీద కోపం రావాలి”

“ఎందుకు?”

“సిన్సియర్ గా చెప్పనా?”

"మీ సిన్సియార్టీపై నాకు అనుమానం లేదు"

"మిమ్మల్ని అనుమానించాను"

"ఔనా..." ఆశ్చర్య పోయింది ప్రతిమ.



"ఔనండి.  ఈ దుర్మార్గుడు మిమ్మల్ని కూడా అనుమానించాడు. ఆ విషయం లోనే మా మధ్య కాస్త డిఫరెన్స్ ఒచ్చింది"

మధ్యలో జోక్యం చేసుకున్న తేజ సిద్దార్థ మీద ప్రతిమకు ఫిర్యాదు చేసాడు.

"ఏం చేస్తాం... మా వృత్తే అంత. మ్యాన్ ఫేక్చరింగ్ డిఫెక్ట్" నవ్వాడు సిద్దార్థ.

"అలా అయితే, మిమ్మల్ని అనుమానించాల్సిందే" అంది ప్రతిమ.

"మీకు తెలీదు... కొన్ని కేసుల్లో కంప్లయింట్ ఇచ్చిన వాళ్లే ప్రధాన నిందితులవుతుంటారు. కంప్లయింట్ ఇచ్చారన్న ఉద్దేశంతో వాళ్లని ఇగ్నోర్ చేస్తే ఇంతే సంగతులు. ఎప్పటికీ కేసు ఓ కొలిక్కి రాదు. ఎందుకంటే ... కేసును తప్పు దోవ పట్టించేందుకే వాళ్ల కంప్లయింట్ ఇచ్చారు కాబట్టి... అనుక్షణం అన్వేషణ... నిరంతరం పరిశోధన. అదే జీవితం" అన్నాడు సిద్దార్థ.

"అయితే ... ఆ రకంగా నా మీద డౌట్ పడ్డారన్న మాట" నవ్వుతూ అడిగింది ప్రతిమ.

"డౌట్ పడ్డమే కాదు ... మీ వెనుక విచారణ సాగింది" తేజా అన్నాడు.

"సాగితే మాత్రం .. నాకేం సీక్రెట్లున్నాయి?"

"మనం గమనించం కానీ ... ప్రతి ఒక్కరికీ సీక్రెట్లుంటాయి"

"ప్రతి ఒక్కరి గురించి కాదు ... నా గురించి చెప్పండి " కోపంగా బుంగ మూతి పెడుతూ అడిగింది ప్రతిమ. కెమెరా కళ్లతో ఆ ఫోజును గుండె తెరపై క్లిక్ మనిపించాడు తేజ.

"నాకిప్పుడో విషయం తెలిసింది" అన్నాడు సిద్దార్థ.

“ఏంటో…?”

“పరంధామ్ అలకలో తప్పేం లేదని… మన గురించి దొంగ చాటుగా ఎవరైనా ఆరా తీస్తున్నారంటే ఒళ్ళుమండదా? సేమ్ సీన్ అక్కడ రిపీటైంది”

“పరంధామ్‌ని అనుమానించడంలో నాకు లక్ష ఆధారాలున్నాయి. ప్రత్యేకించి … అతడో విమనైజర్. ఆ వీక్‌నెస్ పై విచ్చలవిడిగా అతడు ఖర్చు చేస్తాడు. అంత సొమ్మెక్కడ్నుంచి వస్తోందన్నదే నా డౌట్. ఈ కేసులో అతడి ప్రమేయం లేకపోవచ్చు… కానీ, ఏదో ఓ కేసులో అతడు దొరక్క పోడు. అప్పుడుందీ…” కోపంతో ఆమె కళ్ళు ఎర్రగా మండుతున్నాయి.

“కూల్… కూల్ ! ఇక్కడింత ఏసీ ఉన్నా ఈ సమ్మరేంటో? ఉదక మండలం లోనూ ఊష్ణ కాసారాలా?” అన్నాడు తేజ ప్రతిమని కూల్ చేసే ఉద్దేశంతో.

“నో … ఇప్పుడే సిద్దార్థ చెప్పాలి నా వెనుక చేసిన విచారణేంటో?”

“ఇంత మందిలో బాగుండదు …” అన్నాడు సిద్దార్థ.

“ఎవరికి బాగుండదు?”

“మీకే..”

“అయినా … పర్వాలేదు. విచారణ చేసారన్న ప్రకటనతో ఈ ప్రస్తావన అర్ధాంతరంగా ఆపేయడం కన్నా … అసలు నిజాలేంటో అందరికీ తెలుస్తాయి. చెప్పండి వింటాను” అంది ప్రతిమ.

“సరే … మీరంతగా అడిగితే చెప్పక తప్పడం లేదు’ ’అంటూ సిద్దార్థ ఏదో చెప్పబోతుండగా … ప్రతిమ సెల్ రింగైంది.

“ఎక్స్‌క్యూజ్‌మీ…” అంటూ ఆమె కాల్ లిఫ్ట్ చేయబోతుండగా…

“వన్ సెకన్…” అంటూ అడ్డు పడ్డాడు సిద్దార్థ.

‘88690 88690. మీకిప్పుడు కాల్ వచ్చింది ఈ నంబర్ నుంచే కదూ’ ’అడిగాడతడు.

ఒక్క క్షణం ఆశ్చర్యపోయింది ప్రతిమ.

“ఆ నంబర్ మీకెలా తెలుసు?”

“ఇందాక మీరు స్టేజ్ మీద మాట్లాడుతుండగా కూడా సైలెంట్ మోడ్‌లో ఉన్న మీ సెల్‌కి ఇదే నంబర్ నుంచి మూడు సార్లు కాల్స్ వచ్చాయి. కావాలంటే… చెక్ చేసుకోండి” అన్నాడు.

“చెక్ చేసుకోవాల్సిన అవసరం లేదు”

“ఔను … ఆ అవసరం లేదు. ఎందుకంటే … ఆ కాల్స్ వచ్చిన సంగతి మీకు తెలుసు. స్టేజ్ దిగగానే … ఆ నంబర్‌కి కాల్ చేసి మాట్లాడిన మీరు మళ్లీ చెక్ చేసుకోనవసరం లేదు. ఈ సీక్రెట్స్ చాలా… ఈ నంబర్ వెనుక కహానీ ఇంకాస్త విడమర్చి చెప్పమంటారా?”

“ఈ కాల్ అటెండైన తర్వాత మళ్లీ వచ్చి మాట్లాడతాను …” అంటూ నెమ్మదిగా అక్కడ్నుంచి జారుకుంది ప్రతిమ.

“ఈ నంబర్ల గొడవేంటీ?” అడిగాడు తేజ అక్కడ జరుగుతున్నదేంటో అర్థం కాక అయోమయంగా అతడి వైపు చూస్తూ.

“ప్రతిమ విషయంలో నీకు చెప్తోంది ఇదే. ఆ అందాల రాక్షసికి తనకంటూ ఓ ప్రపంచం ఉంది. ఆ ప్రపంచంలోనే ఒకే ఒక్కరికి మాత్రమే స్థానం ఉంది. ఆ ఒక్కరూ నువ్వెప్పటికీ కాలేవు ...” నక్షత్రాల్లా కళ్లు మెరుస్తుంటే తన్మయత్వానికి లోనై నవ్వుతూ మాట్లాడుతున్న ప్రతిమను అల్లంత దూరం నుంచే గమనిస్తూ అన్నాడు సిద్దార్థ.

అయిదు నిముషాల తర్వాత ప్రతిమ మళ్లీ జాయినైంది.

“అప్పుడే భోజనం అయిపోయిందా?” అడిగింది.

“పెద్దగా ఆకలి లేదు. అయినా ... మీ ఆతిథ్యం కదా, స్వీకరించాం” చెప్పాడు తేజ.

“థాంక్స్ .. సిద్దార్థ టూ మచ్ ఇంటిలిజెంట్. నా కోసం అనవసరంగా టైమ్ వేస్ట్ చేసారు. ఆ సెల్ నంబర్ గురించి మీరంత తంటాలు పడాల్సిన అవసరం లేదు. మేమిద్దరం మనసిచ్చి పుచ్చుకున్నాం. త్వరలోనే ఓ ఇంటి వాళ్లం కాబోతున్నామంటూ మీకూ ఇన్విటేషన్ పంపిస్తాం” చెప్పింది నవ్వుతూ.

సెల్‌ఫోన్ కాల్స్ ... స్వీట్ నథింగ్స్ ... ఈ నవ్వుల ప్రపంచమే ముందు ముందు ప్రతిమని ప్రపంచానికే దూరం చేస్తాయని ఆ సమయంలో అక్కడెవరూ ఊహించ లేదు.

మరెవర్నో ప్రతిమ ప్రేమించిందన్న నిజాన్ని తేజా జీర్ణించుకోలేకపోతున్నాడు. చూసిన దగ్గర్నుంచి మనసుకెందుకో ఆమె దగ్గరిదనిపించింది. ఆమె సమక్షంలో ఉంటే... వెన్నెల్లో తాజ్‌మహల్ చెంత ఉన్నంత థ్రిల్లింత. రోజంతా ఆమెనలాగే చూస్తుండిపోవాలని ... మౌనమైనా, మాటలైనా ఆమెతోనే పంచుకోవాలని మనసు పదేపదే వాంఛిస్తోంది. అంతకు మించి... ఇవాళ ఆమెకో ఆత్మీయుడున్నాడన్న సంగతి తెలిసి మరీ మరీ కుమిలిపోతున్నాడు.

ఆ బాధ పైకి చెప్పుకోలేనిది. అలాగని, పిడికెడు చిన్ని గుండె పట్టనంత వేదన. అసలీ అమ్మాయిల్లో ఏముంది? అంతగా కవ్విస్తుంటారు. చురకత్తుల్లాంటి చూపులు, సుతిమెత్తని చిర్నవ్వుల్తో మెస్ మరైజ్ చేస్తారు. వంపు వంపుల్లో హంపి శిల్పాల్ని ఆవిష్కరిస్తుంటే అవాక్కయి పోవడం అబ్బాయిల వంతవుతోంది. ఆఫీసులో కూచున్నా ఏ ఎసైన్‌మెంట్ పూర్తిచేయలేక పోతున్నాడు. అనుక్షణం ప్రతిమే గుర్తొస్తోంది.

ఆమెని పరిచయం చేసుకుని తప్పు చేసానా? మధన పడుతున్నాడు.  ఇంత కాలం తనపై గొప్ప నమ్మకమే ఉండేది. ఇప్పుడా నమ్మకం వమ్మయింది.  కాదు కాదనుకుంటూనే కాదల్ లో పడిపోయాడు. ప్రతిమ ఆకర్షణలో పీకల్లోతు కూరుకు పోయాడు. ఇదంతా 'వన్ సైడ్ లవ్'! ఆ విషయం స్పష్టమయ్యే సరికి తట్టుకోలేక పోతున్నాడు. సరిగ్గా అప్పుడే... సెల్‌ఫోన్ రింగైంది.

"హల్లో.. నేను ప్రతిమని"

"తెలుసు..."

"థాంక్స్ ... ప్రోగ్రామ్‌కి వచ్చినందుకు"

"మీకూ థాంక్స్ ఆహ్వానించినందుకు"

"మీ చానెల్‌లో కవరేజ్ బాగా వస్తోంది"

"ఆ క్రెడిటంతా సినిమా రిపోర్టర్‌దే.  నెక్స్‌ట్ ప్రాజెక్ట్ ఏంటి?"

"స్టోరీ డిస్కషన్స్ సాగుతున్నాయి. బహుశా...ఈ సారి లవ్‌స్టోరీయే కావొచ్చు"

"ఆ జానరంటే మీకు బాగా ఇష్టమనుకుంటాను..."

"ఎవరికి ఇష్టముండదు చెప్పండి ... ప్రేమంటే ఒకే తార ఉదయించే గగనం .. ఒకే మనిషి నివసించే భువనం ... ఒకే పాట వినిపించే కావ్యం ... కాదంటారా .. చెప్పండి"

‘‘ఇంత భావుకత ఉన్న మిమ్మల్ని ఆకట్టుకున్న వారెవరో గొప్ప అదృష్టవంతుడు’’ అన్నాడు తేజ.

‘‘ఆ అదృష్టవంతుడిని మీరూ చూస్తారు .. ప్రోగ్రాంకి వచ్చినందుకు మరోసారి థాంక్స్’’ చెప్పింది.

‘‘ఓహో … పొద్దున్నే థాంక్స్ గివింగ్ ప్రోగ్రాం అన్నమాట. థాంక్స్’’

ఆమె కాల్ కట్ చేయబోతుండగా …‘‘ మిమ్మల్నోసారి కలవాలనుంది. ఎప్పుడు కలుద్దాం?’’ అడిగాడు తేజా ఉండబట్టలేక.

‘‘ఎప్పుడైనా … మళ్ళీకలిసేందుకు ఓ అకేషన్ ఉండాలి కదా!’’

‘‘అకేషనా? అయితే, మిమ్మల్ని ఇంటర్వ్యూ చేస్తాను’’

‘‘తప్పకుండా … మీ అన్ని చానెల్స్ కి స్వయంగా నేను ఇంటర్వ్యూ ఇచ్చే రోజొకటి వస్తుంది’’

‘‘అన్ని చానెల్స్ కీ కాదు … ఎక్స్ క్లూజివ్ ఇంటర్వ్యూ మా చానెల్ కే… అదీ నాకే ఇవ్వాలి’’

‘‘ఓ…. ష్యూర్. అలాగే’’ అంది ప్రతిమ.



ఏ రోజైనా ప్రతిమ దగ్గర్నుంచి కాల్ వస్తుందని...ఇంటర్వ్యూకి రమ్మని పిలుపొస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నాడు. ఎన్నో ఉదయాస్తమానాలవుతున్నా...కేలండర్‌లో తేదీలు చకచకా మారి పోతున్నా...ప్రతిమని మరిచి పోలేక పోతున్నాడు తేజ. అంతే కాదు, ప్రతిమ గుర్తొచ్చినప్పుడల్లా ఆమెని ఆకట్టుకుని కనికట్టు చేసిన అజ్ఞాత ప్రేమికుడు గుర్తొచ్చి గుండె భారమవుతుంటే తట్టుకోలేక పోతున్నాడు. ఈ వేళలో ప్రతిమ ఏం చేస్తుంటుంది? తన ప్రియుడితో సెల్ ఫోన్ లో గుసగుసలాడుతుంటుందా? ఆ ఊహే భరించ లేక పోతున్నాడు.

అడపాదడపా వాగ్దేవి ప్రొడక్షన్స్ కి సంబంధించిన వార్తలు, విశేషాలు కర్ణాకర్ణిగా తేజాకి చేరుతూనే ఉన్నాయి. ప్రతిమ ప్రేమ వ్యవహారం కల్లోలంలో పడిందనే వార్తలు విన వచ్చాయి.

ఈ నేపధ్యంలోనే సిద్దార్ధను కలిసిన ప్రతిమ అజ్ఞాత ప్రేమికుడి గురించి అన్ని విషయాలూ చెప్పింది. ఆ అజ్ఞాత ప్రేమికుడి

పేరు అభిరామ్ అనీ...అతడు అస్సలు ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని...కారణం తెలీడం లేదని కన్నీరు మున్నీరు పెట్టుకుంది. అంటే..అతడు ప్రతిమ నుంచి తప్పించు కోవాలనుకుంటున్నాడన్న మాట.

ప్రేమంటే విరక్తా? ప్రతిమ పట్ల ప్రేమ తగ్గిందా? తెలుసుకోవాలని కోరింది కూడా.

ఓసారి వాగ్దేవి సంస్థలో పని చేస్తున్న ఓ వ్యక్తి చానెల్ లో ఏదో పని మీద వచ్చినప్పుడు ఎదురు పడిన తేజాకి 'హలో..' చెప్పాడు.

అతడ్ని ప్రతిమ ఆఫీసులో చూసినట్లు గుర్తించిన తేజా తన క్యాబిన్‌లోకి తీసుకెళ్లి టీ తెప్పించి మరీ కబుర్లాడాడు.

అప్పుడే ప్రతిమ, పరంధామ్‌ల మధ్య తీవ్రస్థాయిలో చెల రేగిన వాగ్వివాదం సంగతి తేజాకి తెలిసింది.

'ప్రియతమా...' సక్సెస్ మీట్ తర్వాత వారిద్దరి మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే స్థితిలో అభిప్రాయ భేదాలు చోటు చేసుకున్నాయి.

ఒకే ఒరలో రెండు కత్తులుండవన్నట్లు... ఆ సంస్థలో వారిద్దరిలో ఏ ఒక్కరు మాత్రమే ఉంటారని...జరుగుతున్న పరిణామాల్ని బట్టీ సిబ్బంది భావిస్తోంది. అంతే కాదు...తప్పనిసరి పరిస్థితుల్లో ప్రతిమే బయట నుంచి వచ్చిన ప్రతిమే బయటకు వెళ్లిపోతుందనే ఊహా గానాలు వెల్లువెత్తాయి. అయితే, సీన్ రివర్సయి...పరంధామ్ బయట కెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది.

ఇంతకీ...సక్సెస్ మీట్ తర్వాత సంస్థలో ఏం జరిగిందంటే`

ఓ రోజు మధ్యాహ్నం లంచ్ అవర్ లో ప్రతిమ క్యాబిన్ లోకి పట్టరాని ఆగ్రహంతో దూసుకొచ్చాడు పరంధామ్.

''నా గురించి ఏమనుకుంటున్నావ్?'' అడిగాడు కోపంగా.

‘‘ప్రత్యేకించి అనుకోవడానికేముంది?’’

‘‘తక్కువ అంచనా వేస్తున్నావనిపిస్తోంది’’

‘‘తక్కువో, ఎక్కువో అంచనా వేయడానికైనా ఆలోచించాలి కదా! అసలు నీ గురించే ఆలోచించడం లేదు’’

‘‘అందుకేనా…డిటెక్టివ్ తో కుమ్మక్కయ్యావ్?’’

‘‘కుమ్మక్కవడమేంటి?’’

‘‘ఇంటర్ నెట్ లీక్ వ్యవహారంలో నన్ను దోషిని చేసేందుకేగా ఆ ఇన్వెస్టిగేషన్’’

‘‘కాదు…దోషులెవరో నిగ్గుతేల్చడానికి. ఈ సంస్థలో నువ్వూ మేనేజర్ స్థాయిలోని కీలక ఉద్యోగివే.  ఆ వ్యవహారం పై నీకు బాధ్యత లేదా?’’

‘‘అంటే..సంస్థ బాధ్యతంతా నీదేనా?’’

‘ముమ్మాటికీ నాదే. ఈ విషయంలో నీకేమైనా డౌటుంటే ఛైర్ మన్ నే అడుగు’’

‘‘నువ్వు చెప్పే ఆ ఛైర్ మనే నాకు దూరపు బంధువు… ఆ విషయం నీకు తెలియాలే’’

‘‘ఎందుకు తెలీదూ…ఎక్కడో మూడు తరాల కిందట వేలు విడిచిన మేనమామకు దూరపు చుట్టం హోదా నీది. ఆ

హోదాలోనే చేయాల్సిన నీచాలెన్నో చేస్తున్నావు. ఎక్స్ ట్రా ఆర్టిస్ట్ ల తో కలిసి నువ్వూ ఎక్స్ ట్రా వేషాలేస్తున్నావ్. ఎవరికి తెలిదు నీ బాగోతం? సీక్రెట్ గా నువ్వు సాగిస్తున్న 'నీలి' వ్యవహారాలు బయట పెడ్తే ఒక్క క్షణం ఈ ఆఫీసులో నువ్వుండ లేవు. ఫ్యామిలీతో ఉన్నావని చూసి చూడనట్లు వ్యవహరిస్తుంటే రెచ్చి పోతున్నావ్'' ఆ సమయంలో ప్రతిమ ఆగ్రహం కట్టలు తెంచుకుంది. పరంధామ్ కూడా వెనక్కి తగ్గలేదు. కల్లు తాగిన కోతిలా వీరంగం వేస్తున్నాడు.

''షటప్...నా క్యాబిన్ లో ఈ న్యూసెన్స్ ఏంటి? మళ్లీ ఇలాంటి సీన్ క్రియేట్ చేయకు'' హెచ్చరించింది ప్రతిమ.

''చూస్తా...నీ సంగతి చూస్తా'' అంటూ ఉక్రోషంగా ప్రతిమ క్యాబిన్ నుంచి బయట పడ్డాడు. మరో అర గంటకు క్యాబిన్ నుంచే కాదు...ఆఫీసు నుంచే బయట పడాల్సి వచ్చింది. ఓ రకంగా చెప్పాలంటే పరంధామ్ ని మెడ పట్టుకుని గెంటినట్లే. ఆ తర్వాతే...పరంధామ్ చేస్తున్న నిర్వాకాలన్నీ వెలుగు చూసాయి. సంస్థకు సంబంధించి యాభై కోట్ల రూపాయల ఫ్రాడ్ లో పరంధామ్ హస్తం ఉందని తేలింది. బయట ఆర్టిస్ట్ లకు కేరెక్టర్ లిస్తానంటూ సాగించిన స్కాం ల సంగతి సరే సరి. కొంత మంది జూనియర్ ఆర్టిస్ట్ ల తో సరస సల్లాపాలు...కొంత మంది లేడీ ఆర్టిస్ట్ లు మగాళ్లతో సన్నిహితంగా ఉన్న సన్నివేశాల్ని మొబైల్ లో చిత్రీకరించి ఇంటర్నెట్ లో అప్ లోడ్ చేయడం లాంటి నీచాలెన్నో పరంధామ్ చేసాడని సిబ్బందే స్వయంగా చెప్తున్న పరిస్థితి.

ఉద్యోగం ఊడ గొట్టుకుని బయటకెళ్తూ వెళ్తూ...''చూస్తా...నన్నీ ఆఫీసులో లేకుండా చేసావ్. నువ్వీ లోకంలోనే లేకుండా చేస్తాన' టూ పరంధామ్ తర్జని చూపిస్తూ ప్రతిమను బెదిరించాడు.

అయితే, ఆ బెదిరింపులకు భయపడడానికి ప్రతిమ సాదా సీదా క్రియేటివ్ హెడ్ కాదు. దూరపు బంధువునే దూరం పెట్టే స్థాయిలో ఉందంటే...చైర్మన్ తో ఆమెకున్న దగ్గరి తనమెంతో? ఆ విషయమే ఆఫీసులో అంతా చర్చిస్తున్నారు.

ఆ చర్చకు ఫుల్ స్టాప్ ఆ రోజే పడింది.

ఆ రోజు`

అత్యవసర పరిస్థితి విధించినట్లుంది ఆఫీసు. కారణం...చైర్మన్ ఆఫీసుకు రావడమే. సాధారణంగా ఫోన్ లోనే కార్యకలాపాలు చక్క బెట్టే చైర్మన్ హుటాహుటిన కార్యాలయానికి రావడం తుఫాను హెచ్చరిక లాగే ఉంది. ఆయన

రాకతో హడలెత్తిన సిబ్బంది క్యాబిన్ లలో, కంప్యూటర్ ల లో దూరి పోయి మరింత శ్రద్ధగా పనులు చేసుకుంటున్నారు. ఫణి భూషణ రావు వాగ్దేవి ప్రొడక్షన్స్ చైర్ మనే కాదు...ఐటీ రంగంలోనే విఖ్యాతి గాంచిన 'ఐటెక్' సంస్థ చైర్ మన్ కూడా. 'ఐటెక్' సంస్థకు దేశ వ్యాప్తంగానే కాదు, ఎబ్రాడ్‌లోనూ ఎన్నో శాఖలున్నాయి. ఆ సంస్థ పర్యవేక్షణకే ఆయనకు ఇరవై నాలుగ్గంటల రోజు చాలదు. 48 గంటలుంటే బాగుండునని అప్పుడప్పుడూ ఆయన సన్నిహితుల వద్ద చమత్కరిస్తుంటారు. మార్నింగ్ ఇండియా, ఈవెనింగ్ సింగపూర్, మర్నాడు లండన్...ఇలా విమానం రెక్కలు పట్టుకుని ప్రపంచమంతా ప్రయాణించే ఫణి భూషణరావు ఆ రోజు వాగ్దేవి ఆఫీసుకు రావడమే సంచలన వార్త. అంతకు మించిన సంచలనమేదో ఉందని సిబ్బంది అంతా ఎదురు చూస్తున్న వేళలో...మధ్యాహ్నంమూడు గంటలకు ఎంప్లాయీస్‌తో కాన్ఫరెన్స్ హాల్లో మీటింగ్ సర్క్యులర్ జారీ అయింది. చైర్మన్ గారితో మీటింగ్...ఉద్యోగుల్లో ఆ ఊహే చెమటలు పట్టిస్తోంది. సంస్థలో ఇటీవల చోటు చేసుకుంటున్న పరిణామాల పట్ల ఫణిభూషణరావు గారు అసంతృప్తిగా ఉన్నారంటూ వార్తలు చక్కర్లుకొట్టాయి. కోట్లు ఖర్చు పెట్టి తీసిన సినిమా రిలీజ్ కాకుండా ఇంటర్నెట్ లో హల్ చల్ చేయడం పట్ల ఆయన ఆగ్రహంగానే ఉన్నారు. ఆ తర్వాతి పరిణామాల్లో ప్రతిమకు, పరంధామ్ కు మధ్య తీవ్రస్థాయిలో పొడ సూపిన వివాదాలతో సంస్థ పరువు వీధి కెక్కిందని ఆయన చిందులు తొక్కుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఎన్నడూ రాని ఆఫీసుకి కూడా వచ్చేసారు. క్యాబిన్‌లో ఫణి భూషణరావుతో పాటు ప్రతిమ కూడా ఉంది. ఆఫీసు బాయ్ లు క్యాబిన్ లోంచి బయటకి, బయట్నుంచి ఆదరా బాదరాగా తిరుగుతున్నారు. చైర్మన్ అడిగిన ఫైళ్లు అందిస్తున్నారు.

"సార్ సీరియస్‌గా ఉన్నారు" అడ్డగించి వివరాల కోసం ఆరా తీస్తున్న ఎంప్లాయితో అన్నాడు ఆఫీస్ బాయ్.

"ఏం జరుగుతోంది. ఇంకేం జరగ బోతోంది?" క్షణ క్షణానికి సిబ్బందిలో ఆందోళన అధిక మవుతోంది.

మధ్యాహ్నం మూడు గంటలకు కాన్ఫరెన్స్ హాల్ కి చేరుకున్నారంతా. వేదిక మీద ఫణిభూషణ రావు ఒక్కరే కూచున్నారు. పక్కన మరో రెండు సీట్లున్నా కూచునేందుకు ఎవరూ సాహసించ లేదు. ప్రతిమ కూడా ముందు వరసలో ఓ కుర్చీలో కూచుంది. ఇంతలో ఓ వ్యక్తి వేదిక మీదకి వచ్చాడు.

"ఆయన..ఆనంద రావు. ఫణి భూషణ రావు వ్యక్తిగత కార్యదర్శి" సిబ్బంది గుస గుస లాడుకున్నారు. ఆయన టేబుల్ పై ఉన్న మైకు అందుకుని చెప్పడం ప్రారంభించాడు.

"మీ అందరికీ తెలుసు...చైర్మన్ గారెంత బిజీ నో. అంత బిజీ లోనూ తీరిక చేసుకుని ఈ సంస్థను సందర్శించేందుకు వచ్చారు. ఇండస్ట్రీలో ఈ సంస్థసాధించిన విజయాలు మీ అందరికీ తెలుసు. సినిమా వాతావరణానికి భిన్నంగా కార్పొరేట్ కార్యాలయాన్ని స్థాపించి విరామ మెరుగకుండా వరుస సినిమాలు తీస్తున్న సంస్థ ఇది. అలాగే, ఎంతో మందికి ఉద్యోగ

భద్రత కల్పిస్తూ ముందుకు సాగుతోంది. ఈ సంస్థ ప్రగతి కోసం తీసుకోబోయే చర్యల్ని ఆయనే మీకు వెల్లడిస్తారు" అంటూ ఆనందరావు మైకుని ఫణి భూషణ రావుకి అందించాడు.

మైకందుకున్న ఫణి భూషణ రావు కాన్ఫరెన్స్ హాల్ నంతా ఒక్కసారి కలయ చూసారు. తర్వాత ‵ "ఇక్కడున్న వాళ్లందరికీ నమస్కారం పెడదామంటే చిన్న వాళ్లు, గుడ్ మార్నింగ్ చెప్పే టైం కాదు. గుడ్ ఈవెనింగ్, గుడ్ నైట్ కూడా చెప్ప లేను..."అన్నారు గంభీరమైన వాతావరణాన్ని తేలిక చేస్తూ.

"సంస్థను స్థాపించాను కాబట్టి...నే చైర్మన్ ని అయ్యాను. చైర్మన్ ఒక్కడి వల్లే ఏ సంస్థా నడవదు. చైర్మన్ ని ముందుంచి సంస్థను నడిపించేది మీరే. నేను మొదట్నుంచి ఈ సూత్రాన్నే నమ్ముతాను.



సంస్థ ప్రగతిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉంది. ఎప్పుడూ రాని చైర్మన్ వచ్చాడు... ఏం చేయబోతున్నాడో అని ఎవ్వరూ కలవరపడొద్దు. ఈ సంస్థంటే నాకు ప్రత్యేకమైన ఇష్టం. ఎంత ఇష్టమంటేకన్న కూతురంత ఇష్టం..” అంటూ ప్రతిమ వైపు చూసారొకసారి.

“ప్రతిమ... ఈ సంస్థకు క్రియేటివ్‌హెడ్‌గానే తెలుసు. కానీ, ప్రతిమ నా కన్నకూతురు. కమాన్ బేబీ!” అంటూ రెండు చేతులు సాచి ఆహ్వానించాడు వేదిక మీదకి.

ప్రతిమ నవ్వుతూ లేచి వెళ్లింది వేదిక పైకి.|

“ఇన్ని కోట్ల ఆస్తికి వారసురాలు నా కూతురు ప్రతిమ. ఐటెక్ కంపెనీకి కాబోయే చీఫ్. ఇప్పుడు వాగ్దేవి ప్రొడక్షన్స్ కి కూడా అధినేత తనే” ప్రతిమని దగ్గరగా తీసుకుని హృదయానికి హత్తుకుని ఆత్మీయంగా నుదుటి పై చుంబించాడు ఫణి భూషణరావు.

“థాంక్యూ డాడీ” అంటూ గారాలు పోయింది ప్రతిమ.

“ఏంటీ ... గడిచిన క్షణం వరకూ మన ఆఫీసులో క్రియేటివ్ హెడ్‌గా పనిచేసిన ప్రతిమ ఫణిభూషణరావు గారి కూతురా?” నమ్మలేక పోయారు సంస్థ సిబ్బంది. ఎవరికి వారే ఆశ్చర్యంతో నోళ్లు తెరిచారు.

“అయితే, ఇన్నాళ్లూ ఆమె ఎందుకు అజ్ఞాతంగా ఉండిపోయింది. వర్కింగ్ విమెన్స్ హాస్టల్లో ఉంటూ సిటీ బస్సుల్లోనే ఎందుకు తిరిగింది? నిజంగానే చైర్మన్ గారి కూతురా? లేక..” అందరి చూపుల్లోనూ అవే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఆ సంగతి గ్రహించినట్లుగా ఫణిభూషణరావు చెప్తున్నాడు`“ తల్లి లేని ప్రతిమ విదేశాల్లో మేనత్త దగ్గరుండి చదువుకుంది. గతేడాదే ఇండియాకి తిరిగి వచ్చింది. ఆమె రాగానే సంస్థలో కీలక బాధ్యతలు అప్పగించాలని అనుకున్నాను. ఆ బాధ్యతలు స్వీకరించేందుకు కూడా తను ఓకే. అయితే, తనే చిన్న మెలిక పెట్టింది. ఒకేసారి బాస్ కూతురిగా ఇంట్రడ్యూస్ చేయొద్దని కోరుకుంది. అందర్లాగానే నచ్చిన ఓ సంస్థలో పనిచేస్తూ

తనను తాను ప్రూవ్ చేసుకోవాలనుకుంది. ఎ బ్రాడ్ లో ఉన్నప్పుడు కొన్ని షార్ట్ ఫిల్మ్ లూ తీసింది. అక్కడ టీవీ షోల్లో వ్యాఖ్యాత్రిగా వ్యవహరించింది. కొన్ని టాక్ షోలు రూపొందించింది. అవన్నీ చూసిన తర్వాత వాగ్దేవి ప్రొడక్షన్స్ లో క్రియేటివ్ హెడ్ పోస్ట్ క్రియేట్ చేసి సంస్థ బాధ్యతల్ని ఆమెకి అప్పగించాను. ఆ తర్వాత కథ మీ అందరికీ తెలిసిందే. తన చేతుల్లో రూపుదిద్దుకున్న సినిమాలు ఆమె సమర్థతను చాటి చెప్తాయి. ఆమె ఎంచుకున్న సబ్జెక్ట్ లు ఆమె సృజనకు అద్దంపడతాయి. సంస్థ నిర్వాహకురాలిగా తనేం చేయాలో తనకు తెలుసు. సిబ్బంది నుంచి ఏం తీసుకోవాలో కూడా ఆమెకు తెలుసు. అందుకే, ఇండస్ట్రీ లోనే ఈ సంస్థకు ప్రత్యేకతను సంతరించి పెట్టింది” ప్రతిమ గురించి చెప్పాడతడు.

“ఇకపై కూడా ప్రతిమ ఇక్కడే పనిచేస్తుంది. ఈ సంస్థ నుంచి మరిన్ని మంచి సినిమాలు రూపొందిస్తుంది. ఇక, అసలు

విషయానికొస్తే… ఈ మధ్య సంస్థలో జరిగిన పరిణామాలు నా దృష్టికీ వచ్చాయి. పరంధామ్ వ్యవహారం ఓ కొలిక్కి వచ్చింది. అలాంటి వాళ్లగురించి ఎక్కువ చెప్పదలచుకోలేదు. అంతా కలిసికట్టుగా పనిచేయాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను''

ఆ తర్వాత ప్రతిమ మాట్లాడిరది. సంస్థలో సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు చెప్తూ క్లుప్తంగానే ముగించింది. ఆ సంగతులన్నీ తెలుసుకున్న తేజా ఆశ్చర్యానికి అంతు లేకుండా పోయింది. నిన్నటి దాకా ప్రతిమ తమ లాగే మధ్య తరగతికి చెందిన అమ్మాయనుకున్నాడు కానీ, కోట్లకు పడగెత్తిన సంపన్నురాలని అస్సలు ఊహించలేకపోయాడు. ఈ నేపధ్యంలోనే హఠాత్తుగా తేజాకి ఆమె అజ్ఞాత ప్రేమికుడు గుర్తొచ్చాడు. కులం, మతం, ధనం, బలం ప్రేమకు అడుగడుగునా అడ్డు తగులుతున్న సందర్భంలో ప్రతిమ ప్రేమకథ ఫలిస్తుందా? ఆ అజ్ఞాత ప్రేమికుడే ఆమె మెడలో తాళికట్టి తన దాన్ని చేసుకుంటాడా? కళ్లెదురుగా జరుగుతున్న ఈ కథ తేజాలో అంతులేని ఉత్కంఠకు కారణమవుతోంది. ఆ ఆలోచనల మధ్య లోనూ ప్రతిమ ప్రేమను తను దక్కించుకోలేదన్న బాధ కూడా అతడి మనసుకు మంటపెడ్తోంది.

కొన్ని రోజుల తర్వాత`

వాగ్దేవి కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఆ సమావేశానికి ప్రత్యేకంగా హాజరైన కంపెనీ చైర్మన్ ఫణి భూషణరావు ప్రతిమని ఆకాశానికెత్తేస్తారు. ఆప్రెస్ కాన్ఫరెన్స్‌కి తేజా కూడా అటెండయ్యాడు.

వివరాలన్నీ నోట్ చేసుకున్న తర్వాత`''కంగ్రాట్స్‌…'' ప్రత్యేకంగా కలిసినప్పుడు ప్రతిమను అభినందించాడు.

''థాంక్స్‌..''

''మా చానెల్‌కి ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూ ఎప్పుడు?''

''ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ మీరు కవర్ చేయరా?''

“ఇది వేరు.. నేనడుగుతోంది ఎఫ్ టూ ఎఫ్”

“ఏంటది?”

“ఎలక్ట్రానిక్ మీడియా పరిభాషలో ఎఫ్ టు ఎఫ్ అంటే ఫేస్ టు ఫేస్. ముఖాముఖి. మీ విషయానికొస్తే.. నీలాల నింగితో నేల చేసే సంభాషణం” అన్నాడు తేజ.

“ఔనా?” నవ్వింది ప్రతిమ.

“ఔను... ఆకాశమా నీవెక్కడ... అవనిపై నేనెక్కడా?” అనాలనిపిస్తోంది నాకు. నిన్నటి దాకా మా అందరిలో మీరూ ఒకరు. ఇవాళ అందనంత ఎత్తుల్లోనూ మీరే...”

“ఎలాగనగలుగుతున్నారు మీరు?”

“ఫణి భూషణరావుగారమ్మాయని తెలిసిన తర్వాత మీరు మాలో ఒకరని ఎలాగనుకోగలం?” ప్రశ్నించాడు.

“ఫణిభూషణరావు గారమ్మాయికి ఫ్రెండ్స్ ఉండరా?”

“ఆ ఫ్రెండ్స్ కూడా అదే స్టేటస్‌లో ఉంటారు”

“అలాగా ... ఓ కొత్త విషయం చెప్పారు. ఇక ముందు అలాగే నడుచుకుంటాను. అన్నట్టు... మిస్టర్ తేజా! మీరు నన్ను కలిసేందుకు వచ్చే ముందు ఫార్మాలిటీస్ పాటించండి. ఆఫీస్ నంబర్ అడిగి తెలుసుకోండి. నేనున్నానో లేదో ఆరా తీయండి. ఉన్నా...మిమ్మల్ని కలిసే మూడ్‌లో ఉన్నానో లేదో అబ్జర్వ్ చేయండి. ఇంకో విషయం ...నా పర్సనల్ నంబర్‌కి డైరక్ట్‌గా ఎప్పుడూ ఫోన్ చేయకండి. ఇలాంటి కాల్స్ డిస్టర్బ్ చేస్తాయి ...ఓకేనా?” అంది ప్రతిమ అక్కడ్నుంచి కదుల్తూ.

“ ఒక్క క్షణం .. ఆగండి. ఇంతకీ మీరేమంటున్నారు?”

“ఇందాక మీరన్నదే. అందులో ఒక్క మాట నా మాట లేదు. ఇక ముందు నేనెలా ఉండాలో మీరు సజెస్ట్ చేసారు. అది మీతోనే మొదలుపెట్టాలనుకున్నానంతే”

“ సారీ … మీరు ఫణిభూషణరావుగారమ్మాయని తెలిసి … అలా మాట్లాడాను”

“ ఆ సంగతి తెలీక ముందు ప్రతిమ మీ ఫ్రెండే కదా! ఆ అమ్మాయి గురించి మీరు తెలుసుకున్నది అంతేనా?”

“మిమ్మల్ని అందని ఆకాశం అనుకున్నాను..”

“ఆకాశంలోని వాన చినుకు కూడా నేలతోనే నేస్తంకడుతుంది”

“ఇంద్రధనుసనుకున్నాను”

“ఆ హరివిల్లే నింగికీ నేలకు వంతెన కడుతుంది”

“వదిలేయండి … మీరేంటో అర్ధం చేసుకున్నాను. ఫేస్ టు ఫేస్ ఎప్పుడు?”

“ఇప్పటి దాకా జరిగింది అది కాదా?” అడిగింది నవ్వుతూ ప్రతిమ. తర్వాత `“ ఒకట్రెండు రోజుల్లో తిరిగ్గా మనం కలుద్దాం. అప్పుడే మీతో ‘ఫేస్ టు ఫేస్…” చెప్పింది ప్రతిమ. తేజా వెళ్లిపోయినా అతడి మాటలే ప్రతిమని వెంటాడుతూ వచ్చాయి.

ప్రతిమ ... ఆ మూడక్షరాల పేరుతో ఇప్పటి వరకూ తన ఐదిటిటీ కొనసాగింది. ఇక ముందు ... ఫణిభూషణరావుగారమ్మాయనే ట్యాగ్ లైన్‌తో ఈ ప్రపంచం తనని గుర్తించేలా ఉంది. తేజా మాటల్లోనూ అదే వ్యక్తమైంది. ఆ తర్వాత సంస్థలోనూ ఆ తేడా పసికట్టింది ప్రతిమ.

ప్రతిమ ఎవరో తెలిసిన తర్వాత ఆమెతో చనువుగా వెనుకెనుక తిరిగిన వాళ్ళు కాస్త దూరం మెంటైన్ చేయడం మొదలెట్టారు. కారిడార్‌లో ప్రతిమ ఎదురైతే చాలు... భయం భయంగా విష్ చేసి పక్కకు తప్పుకునే వాళ్ళు. ప్రతిమ కూడా తమలాంటి ఉద్యోగే అనుకుని చాటుగా హాస్యాలు, రహస్యాలు చెప్పిన వాళ్ళు ఏ క్షణంలో తమ సీటు కిందకు నీళ్లొస్తాయా? అని భయాందోళనలు చెందుతున్నారు.

ఈ పరిస్థితిని గమనించింది ప్రతిమ.

ఇక, భరించలేక ఓ రోజు మళ్లీ అందర్నీ కాన్ఫరెన్స్ హాల్‌కి ఇన్‌వైట్ చేసింది.

“ ఊ ... చెప్పండి ” అంది ప్రతిమ. సంస్థ అధినేతగా సమావేశాన్ని అరేంజ్ చేసింది తనే.

మీటింగ్ ఎజెండా తనదే. కానీ, తమనే చెప్పమనేసరికి ఏం చెప్పాలో అర్ధంకాక ఇబ్బందిగా ఆమెని చూసారంతా.

“ అదే ... మనమధ్య ఉండకూడనిది ఈ దూరమే. ఇన్నాళ్లూ కలిసి పనిచేసాం. అలాగే ఇప్పుడూ పనిచేద్దాం. నేనేదో మీలా నేల మీద తిరిగేదాన్ని కాదని ... ఎక్కడో ఆకాశం నుంచి జారిపడ్డాననే ఫీలింగ్‌ని మీరంతా విడిచి పెట్టాలి. నేను .. ఎప్పటికీ మీ ప్రతిమనే” అంది.

ఆ మాటలకే ఉబ్బితబ్బిబ్బయ్యారు వారంతా.



ఆ మర్నాడే...తేజాని పిలిచి ఇంటర్వ్యూ ఇచ్చింది. అప్పుడే... సరికొత్తప్రాజెక్ట్‌కి శ్రీకారం చుడుతున్నానని ఎనౌన్స్ చేసింది. ఆ ప్రాజెక్ట్ డిటెయిల్స్ ప్రముఖంగా రావాలని కోరింది.

'నా ఇంటర్వ్యూ కట్‌చేసినా ఫర్వాలేదు. ప్రాజెక్ట్ సమాచారం ముఖ్యం' అని పదేపదే చెప్పింది.

వెళ్తూవెళ్తూ`` 'ఎలా ఎంజాయ్ చేస్తున్నారు కొత్తపొజిషన్‌ని?'' అడిగాడు తేజ.

"కొత్తేం ఉంది? ఇది వరకు హ్యాండిల్ చేసిన పొజిషనే కదా!"

"కానీ.. ఫణిభూషణరావు గారమ్మాయిగా" ఇంకా ఏదో అనబోయి మధ్యలోనే ఆగిపోయాడతడు.

అప్పుడే అంది ప్రతిమ `"ఫర్వాలేదు అనండి. ప్రతిమగా గుర్తింపు తెచ్చుకోవడానికి ఎంతో శ్రమపడాల్సి వచ్చింది.

ఫణిభూషణరావుగారమ్మాయినని ఎప్పుడైతే ప్రపంచానికి తెలిసిందో... ఎక్కడలేని గుర్తింపుదానంతటది వచ్చేసింది. సాదాసీదాగా బతకడంకన్నా... సంపన్నుడి కూతురిగా బతకడం కష్టమని నాకిపుడిపుడే అర్థమవుతోంది. ఇష్టమైన ఫ్రెండ్స్‌తో మాట్లాడేందుకు కొన్ని క్షణాల్ని కూడా మనకి మనం మిగుల్చుకోకపోవడాన్ని మించినబాధఇంకేముంటుంది? సిటీ బస్ దిగగానే ఎదురుగా కనిపించే బండి దగ్గరి కి వెళ్లిపానీపూరీ లాగించేయడం లాంటి చిన్న చిన్న సరదాలు, సంతోషాల కి దూరమవుతున్నాననిపిస్తోంది. ప్రతిమగా అవన్నీ చేసాను. ఇప్పుడు వరించి వచ్చిన కొత్తట్యాగ్‌లైన్‌తో ఏవీ చేయలేకపోతున్నాను..."

"అంటే.. .ఫణిభూషణరావుగారమ్మాయిగా హ్యాపీగా లేరా?"

"ఊహూ.. . కాకపోతే, కార్పొరేట్ కల్చర్‌లోని ఫాల్స్ ప్రిస్టేజ్ అర్థమవుతోంది. అంతేకాదు... ఈ కార్పొరేట్ పోటీ ప్రపంచంలో ప్రతిక్షణం కనిపించని యుద్ధం జరుగుతుంటుంది. అది మేధోయుద్ధం. పైకి ఆయుధాలు కనిపించవు. మన చుట్టూఉన్న గుంపులో శత్రువులెవరో ... మిత్రులెవరో గుర్తించడం కష్టమే. అందుకే, ఈ యుద్ధాలు కురుక్షేత్రసంగ్రామం కన్నా భీకరమైనవి... భయానకమైనవి. అనుక్షణం అప్రమత్తంగా లేకుంటే ఈ యుద్ధంలో నెగ్గుకు రావడం కష్టం. విజేతలుగా నిలవడం మరీ కష్టం"

ప్రకృతితో సహవాసం చేస్తూస్వేచ్ఛగా తిరిగే పంచవన్నెల చిలకను పంజరంలో బంధించినట్లనిపించింది ప్రతిమని చూస్తే. ఎందుకో, ఆమె కళ్లల్లో నైరాశ్యం కొట్టొచ్చినట్లు కనిపించింది.

'బ్యూటీవిత్ బ్రెయిన్' పేరుతో ఇంటర్వ్యూ టెలికాస్ట్ చేయడానికి ఒక్కరోజు ముందే... ప్రతిమ ఈ లోకం నుంచి... మరెన్నటికీ తిరిగిరాలేని దూర తీరాలకు తరలిపోయింది. 'చానెల్ సిక్సిటీన్‌కి ప్రతిమ ఇచ్చిన ఆఖరి ఇంటర్వ్యూ' అంటూ ఆ ఇంటర్వ్యూ ప్లేఅయింది.

‘చక్కనమ్మచిక్కినా అందమే’ అన్నట్లుంది ప్రతిమ.  పరిశీలనగా చూస్తేముఖంలో స్పష్టాస్పష్టంగా కదలాడుతున్న బాధావీచికలు. మనసును కృంగదీస్తున్న నీలి నీడలవి షాద ఛాయలేవో ముఖబింబాన్ని కమ్మేసినట్లు కనిపిస్తోందామె.

చానెల్ లైబ్రరీలో ఆ ఇంటర్వ్యూ చూస్తూ.. అప్పటి ఇన్సిడెంట్ నేపథ్యాన్ని గుర్తుచేసుకుంటున్నాడు తేజ.

ప్రతిమ చుట్టూ ఉన్న పాత్రల్లో ఫణిభూషణరావు,  ఆనందరావు, పరంధామ్‌తో పాటు ఆమె ఎంతగానో ప్రేమిస్తున్న అభిరామ్ ప్రధానంగా కనిపిస్తున్నారు.  వీరితో పాటు ఇండస్ట్రీలో కూడా ప్రతిమకు పరిచయాలు బాగానే ఉన్నాయి. అయితే, ఆ రోజు ఏడో అంతస్థు టెర్రస్ మీంచి ప్రతిమ ఎందుకు పడిపోయింది?  అంతెత్తునుంచి ఆమె ఆత్మహత్య చేసుకోవాలనే దూకిందా? వెనుక నుంచి ఎవరైనా తోసేసారా?  ఒకవేళ దూకితే... బలవంతంగా చచ్చిపోవాలనే ఆలోచన ఆమెకెందుకొచ్చింది?

ఈ ఘటనలో పరోక్షంగా పరంధామ్ పాత్రేమైనా ఉందా? లేక, ప్రేమలో అపార్థాలు చోటుచేసుకోవడం వల్ల జీవితంపై విరక్తి కలిగి ఆమె ఈ పని చేసిందా? ఎంతో గారాబంగా పెంచుకున్న ఫణిభూషణరావు ప్రతిమ జీవితంలో అటువంటి క్షణాలు రాకుండా నిరోధించడంలో విఫలమయ్యాడా?

అసలింతకీ ఏం జరిగింది?

ఇలా పలుకోణాల్లో ఆలోచిస్తున్నాడు తేజ.

ఆ రోజు వీక్లీఆఫ్.

ఇంట్లోనే ఉన్నాడు తేజ.

ఆరు రోజుల తర్వాత వచ్చే ఆఫ్ అంటే ఆనందమే అయినా... వీక్లీఆఫ్‌లు, విరామాలుండని క్రయిం రిపోర్ట్ చేసే ప్రొఫెషన్‌లో ఉన్న తేజా చాలా రోజుల తర్వాత తీసుకున్న ఆఫ్ అది.

తేజా ఇంట్లో ఉంటే ఆ సందడే వేరు.

తల్లి సుబ్బలక్ష్మి, చెల్లి అర్చన ఆటపట్టిస్తారు. అల్లరల్లరి చేస్తారు.

అంతేనా!

ఇంటికి ఫెస్టివల్ మూడొచ్చినట్లు... ప్రత్యేక వంటకాలు చేస్తారు.

డ్రాయింగ్‌రూం లో ' టీవీ క్షణం'లో తేజ క్షణాలు ఖర్చుచేస్తుంటే కిచెన్‌లో ఆ ఇద్దరూ పనుల్లో మునిగి తేలుతున్నారు. ఇంతలో తల్లి అంది `" వెంటనే వాడికో చుప్ప నా తిని కట్టిపడేస్తే ఎంచక్కా ఈ కిచెన్ అప్పగించేయొచ్చు. ఊహ తెలిసిన దగ్గర్నుంచి గ్యాస్ మంటల్తోనే కాలక్షేపమవుతోంది" విసుక్కుంటున్నట్టు అంటున్నా... వెంటనే తేజాకి పెళ్లిచేయాలనే ఆత్రుత తల్లి మాటల్లో వ్యక్తమవుతోంది.

ఆ మాటల్ని వింటున్న తేజా నవ్వుకున్నాడు. కోడలి పిల్లంటే కిచెన్‌కే పరిమితమా? అప్పడాలు, అట్లకాడల్తో వంటిల్లుని రాసిచ్చేయడమా? తనకు కోడలే కావచ్చు. వరించి వచ్చిన ఆమె తన అర్ధాంగి. అంటే, తన అర్ధభాగం. నాశ్వాస, నాధ్యాస, నా ఆశలన్నీ ఆమె. ఆమె వస్తే హృదయంలోకి ఆకుపచ్చ ఆమని విచ్చేసినట్లే. తను ఆమె నడుం పట్టుకుని నడిపిస్తుంటే, అలవోకగా ఆమె తన తలని భుజంపై వాల్చడంలో ని సొగసు అనుభవించాల్సిందే తప్ప వర్ణించడానికి వీల్లేదు. వెన్నెల్లో షికార్లు, పచ్చిక తిన్నెలపై పవళింపులు, వెచ్చని శ్వాసల్తో వేడెక్కించుకోవడాలు... ఓప్ం ొ! ఒంటరితనాన్ని వెలివేసే జంటజావళి కనురెప్పల్లో వికసించే వెలుగు జిలుగుల దీపావళి.

ఊహల పల్లకిలో ఊరేగుతుంటే...

"మమ్మీ... మనింటికి త్వరలో వదినొచ్చేస్తోందే" గట్టిగా అరుస్తోంది అర్చన."ఏంటీ అర్చనా! ఏమంటున్నావ్?" అంతే స్థాయిలో కిచెన్‌లోంచి సుబ్బలక్ష్మి కూడా అరుస్తోంది.
డ్రాయింగ్‌రూంలోకూచునిటీవీచూస్తున్నతేజాఆఇద్దరిమాటలకిఉలిక్కిపడ్డాడు.

“అర్చనకువదినంటే…తనకుభార్యేగా? తనకుతెలీకుండాతనభార్యఈఇంట్లోకివస్తోందా? అదీఅర్చనచెప్తోందా? ఇంట్లోకి తుఫానేదో వస్తున్నట్లే ఉంది..”అనుకుంటూ ఒక్క ఉదుటున సోఫాలోంచి లేచి కిచెన్‌లోకి ఓ దూకు దూకాడు తేజ.

“ఏంటే… ఏమంటున్నావ్ నువ్వు?” అడిగాడు అర్చన చెవి మెలిపడుతూ.

“మమ్మీ! అన్నయ్య చూడవే” అంటూ ఫిర్యాదు చేసింది అర్చన.

“ఏంట్రాగొడవ?” అంటూసుబ్బలక్ష్మివచ్చితేజచేతుల్లోంచిఅర్చననువిడిపించింది.

“చూడు …ఇదేంవాగుతుందో?” అన్నాడుతేజ.

“ఉన్నమాటంటేఉలుకెక్కువంటారు”అందిఅర్చన.

“ఉన్నమాటేంటే?” మళ్లీ అర్చనను దొరకపుచ్చుకునేందుకు తేజ ప్రయత్నించాడు. వాడి చేతికి దొరక్కుండా అర్చన అమ్మ చీర చాటున దాక్కుంది.

“ఏంట్రా ఈ అల్లరి…” అంది సుబ్బలక్ష్మి ముద్దుగా ఇద్దర్నీ కసురుతూ.

“చూడమ్మా… వదినొస్తుందంటూ ఎలా అల్లరి పెడుతోందో?”

“అన్నయ్య పెళ్లిచేసుకుంటే వచ్చేది వదినే కదమ్మా”అడిగింది అర్చన అమాయకంగా.“ఔను… అన్నయ్య పెళ్లాం నీకు వదినే కదా!” అంది తల్లి

‘అదే మాట చెప్తుంటే అలకెందుకో?” “ఇంతకీ వదిన్ని ఎక్కడ చూసావే?” అడిగాడు తేజ.

‘‘ఇదిగో… ఇక్కడే. నీ డైరీలో…’’ అంటూ ఓ ఫొటో చూపించింది. అర్చన చేతిలోంచి ఆ ఫొటో సుబ్బలక్ష్మి లాక్కుని `‘‘ కుందనపు బొమ్మలా ఉందిరా! ప్రేమించావా? అమ్మాయి పేరేంటి?’’ అనడిగింది ఆతృత ఆపుకోలేక.

అప్పుడు చూసాడు ఆ ఫొటోని తేజా `‘‘ఓ.. అదా… అమ్మా! నా డైరీలో ఇలాంటి ఫొటోలు లక్షఉంటాయి. పోలీస్ కేసులకు సంబంధించిన ఫొటోలవి. ప్రోగ్రాం చేసేందుకు తెస్తుంటాం…’’

‘‘ఇంతకీ ఈ అమ్మాయెవర్రా?’’ అడిగింది తల్లి.

‘‘ఆ అమ్మాయా? ఈ లోకంలోనే లేదు. చనిపోయింది. పేరు ప్రతిమ’’ చెప్పాడు.

‘‘అయ్యో పాపం! ఏం… ఎందుకు చనిపోయింది?’’

‘‘అదే ఆరా తీస్తున్నాం…’’చెప్పాడు. ఆ వెంటనే అర్చన వైపు తిరిగి `‘‘ పిచ్చి పిచ్చి వేషాలేయకు. ఏ ఫొటోపడితే ఆ ఫొటోని చూపించి అమ్మని, నన్ను అల్లరి పెట్టకు’’ హెచ్చరించాడు తేజ కాస్తకటువుగా. ‘‘అన్నీ అబద్ధాలే. నచ్చింది కనుకనే ఆ అమ్మాయి ఫొటోని డైరీలో పెట్టుకుని ఊరేగుతున్నాడు. పైగా చనిపోయిందంటూ అబద్ధాలాడుతున్నాడు’’

‘‘ఆ అమ్మాయి గురించి నీకు తెలుసా? నాకు తెలుసా?’’ అడిగాడు తేజ.



‘‘నాకూ తెలుసు. మొన్నే కోఠీ విమెన్స్ కాలేజి నుంచి వస్తుంటే ఇండికా కార్లో ఆ అమ్మాయిని చూసా. ఎంత బాగుందీ అనుకున్నా. ఇవాళ నీ డైరీలో చూసా’’

‘‘ఇండికా కార్లోనా?’’  అర్చన కోఠీ విమెన్స్ కాలేజిలో బీకాం రెండో సంవత్సరం చదువుతోంది.

‘‘ఔను… ఇండికా కార్లోనే..’’ అదే సమయంలో ఆనందరావు చెప్పిన మాటలు గుర్తొచ్చాయి.

కోఠీ హరిద్వార్ హోటల్ ముందు ఇండికా కార్లో ఆ అమ్మాయిని చూసినట్లు చెప్పాడతడు.

ఆ మాటలు ఆనందరావు చెప్పినప్పుడు అంత సీరియస్‌గా తీసుకోలేదు తేజ.

కానీ, ఇవాళ తన చెల్లెలు అర్చన కూడా అదే మాట చెప్తోందంటే... ప్రతిమ బతికే ఉందా? సందిగ్ధంలో పడిపోయాడు.

“అర్చనా ... నిజం చెప్పు. ఆ అమ్మాయిని నిజంగానే నువ్వు చూసావా?”

“చూసాను... అచ్చం ఈ ఫొటోలో ఉన్నట్లే ఉంది” చెప్పింది అర్చన. చనిపోయిన ప్రతిమ బతికుండడమేంటి? తేల్చుకోలేకపోతున్నాడు తేజ.“లవ్.. సెక్స్... రొమాన్స్! ఎవరికీ ఎవరూ నేర్పక్కర్లేదు. ప్రకృతి తప్ప ప్రత్యేకించి ఏ గురువూ నేర్పించాల్సిన విద్య కూడా కాదిది. మీ మొగుళ్లను ప్రేమించండంటూ పెళ్లయిన ఆడవాళ్లకి ఎవరైనా సలహాలివ్వడం ఏ మేరకు సబబు? ఆ మాత్రం ఇంగితం లేకుండా ఖాకీలు లవ్ గురు అవతారమెత్తారు. తగుదునమ్మా... అటూ పోలీస్ వెబ్‌సైట్‌లో పండంటి కాపురానికి ఎనిమిది సూత్రాలంటూ ఏకంగా ప్రేమ పాఠాలే చెప్తున్నారు. మీ భర్తలు పక్క చూపులు చూడకుండా ఉండాలంటే ... తప్పనిసరిగా ఆచరించాల్సిన చిట్కాలివే నంటున్నారు ఖాకీలు. అయితే, వాటిలో కొన్ని సూచనలు పరిశీలిస్తే.. ఒంటి పై తేళ్లూ జెర్రులూ పాకడం ఖాయం...”

యాంకర్ పార్ట్ రాస్తున్నాడు తేజ.

అనుకోకుండా పోలీస్ అధికారిక వెబ్‌సైట్ చూసాడతడు.

ఆ వెబ్‌సైట్‌లో లేడీస్ స్పెషల్ పేజీలోకి అతడి దృష్టి మళ్లింది. పచ్చటి బతుకుల్ని బలి తీసుకుంటున్న వివాహేతర సంబంధాలు నిరోధించాలంటే ఇంట్లో ఇల్లాళ్లు జాగ్రత్తలు తీసుకోవాలంటూ ఆ పేజీలో ప్రముఖంగా ఓ ఆర్టికల్ ప్రకటించారు. ఉద్దేశం మంచిదే అయినా... ఆ ఆర్టికల్ వ్యక్తీకరించిన పద్ధతిని శృతి మించినట్లనిపించింది తేజాకి.

జీవితభాగస్వామికి ఆత్మీయ నేస్తం మీరే... సమస్యలు, సందేహాల్ని మనసులో అట్టే పెట్టుకోకుండా నిస్సందేహంగా ప్రకటించండంటూ సూచనలు చేస్తూనే... వైవాహిక జీవితంలో గుడ్ సెక్స్ ప్రాధాన్యత గుర్తించమంటూ ఖాకీలు సలహాలిస్తున్నారు.

మీ భర్త పక్కచూపులు చూడకుండా ఉండాలంటే... శయన మందిరంలో మీ పాత్ర అమోఘంగా ఉండాలంటూ భార్యలకు హితవు పలుకుతున్నారు. ప్రేమలు, పెళ్లిళ్లు, రొమాన్స్, సెక్స్... ఇలా ప్రతి విషయంలోనూ యధేచ్ఛగా అభిప్రాయాలు వెల్లడించిన పోలీస్ వెబ్‌సైట్ లేడీస్ స్పెషల్ పేజి పై మహిళా సంఘాల నేతల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి.

అందుకే, పోలీసుల వైఖరిని ఎండగడుతూ హోఫెనవర్ ప్రత్యేక ప్యాకేజ్‌కి స్క్రిప్ట్ రెడీ చేస్తున్నాడు తేజ.

అదే సమయంలో... యాంకర్ వరలక్ష్మి వచ్చిందక్కడికి.

''హలోసార్...'' విష్‌చేసింది. ఆ ఇన్సిడెంట్ తర్వాత వరలక్ష్మి బాగా దగ్గరైంది. చనువుగా మాట్లాడుతోంది. అప్పుడప్పుడూ వ్యక్తి 'గతా'ల్ని తోడుకుని మరీ విశ్లేషించుకోవడం పరిపాటైంది. ఓ రకంగా వరలక్ష్మి క్షేమం కోరే ఫ్రెండ్, ఫిలాసఫర్, గైడ్ అన్నీ తేజానే. ప్రతి చిన్న విషయాన్నీ అతడితో షేర్ చేసుకుంటోంది. చివరాఖరికి... సుప్రభాత కిరణాలు లోకాన్ని పలకరించే వేళలో ఓ 'గుడ్‌మార్నింగ్', పశ్చిమాన ఆకాశం అ రుణరాగ రంజితమయ్యే సమయంలో ఓ 'గుడ్‌ఈవెనింగ్', రాత్రిలోకం నిద్రలోకి జారుకునే ముందు ఓ 'గుడ్‌నైట్' మెసేజ్‌ల్ని తేజాకి పంపకపోతే లిటరలీ ఆమెకు రోజు గడవనట్లే.

''కమాన్..'' ఆత్మీయంగా ఆహ్వానించాడు వరలక్ష్మిని తేజ.

''డిస్టర్బ్ చేసానా?''

''నా టైటాల్... ప్రొఫెషనల్ స్ట్రెస్ తగ్గించావు. నువ్వే రాకపోతే... సీరియస్‌గా కంటెంట్‌లో మునిగిపోయేవాడిని'' నవ్వుతూ ఆన్సరిచ్చాడు తేజ. ఆమెని చూస్తున్నప్పుడల్లా అతడి హృదయం ద్రవించుకుపోతుంటుంది. బంగారంలాంటి జీవితాన్ని అమాయకంగా ఇబ్బందుల్లో పడేసిందనే భావన కలుగుతుంటుంది. గత జ్ఞాపకాలు ఆమెని ముల్లుల్లాగుచ్చి వే ధించకుండా ఉండాలంటే... రొటీన్‌తో బిజీ అయిపోవాలి. ఆలోచించడానికే సమయంలేనంత బిజీ అయిపోవాలి. అందుకే, వీలైనన్ని ఎక్కువ ప్రోగ్రాంలు చేయమంటూ ప్రోత్సహిస్తున్నాడు తేజ.

''ఫీడ్ బ్యాక్ ఎలా ఉంది?'' చాలోజుల తర్వాత అపర్ణ అపహరణ కేసుకు సంబంధించిన ప్రోగ్రాం గురించి ప్రత్యేకించి ప్రశ్నించిందామె.

“ఆ ప్రోగ్రామా? చాలా కాల్స్ వచ్చాయి. అన్నట్టు…బాస్‌కి నీ యాంకరింగ్ తెగ నచ్చింది”అంటూ బాస్ చెప్పిన కొత్త ప్రోగ్రామ్ గురించి వరలక్ష్మితో షేర్ చేసుకున్నాడు తేజ.

కాన్సెప్ట్ విన్న వెంటనే ఎగ్జయిట్ అయిందామె.

‘చాలా మంచి ప్రోగ్రామ్ సర్. స్పాట్ కవరేజ్ తప్పిస్తే ఏ చానెల్ కూడా క్రయింకి సంబంధించి కంప్లీట్ డిటెయిల్స్ ఇవ్వడం లేదు. ఇప్పటికే క్రయిం కవరేజ్‌లో మన చానెల్‌కి స్పెషల్ ఇమేజ్ ఉంది. కొత్త కాన్సెప్ట్ కూడా ఎయిర్ లోకి వెళ్లిందంటే… మిగతా చానెల్స్ కుళ్లుకోవాల్సిందే” ఆనందం పట్టలేక పోతోంది వరలక్ష్మి.

“ఎప్పుడో జరిగి సెన్సేషన్ క్రియేట్ చేసిన ఇన్సిడెంట్స్ ప్రజెంట్ స్టేటస్ తెలుసుకోవాలని పబ్లిక్‌కి ఉంటుంది. కానీ, తెలుసుకో లేకపోతున్నారు. కారణం…”

“కారణం నే చెప్పనా?” అన్నాడు తేజ.

“ష్యూర్ … మీరే చెప్పండి” అంది నవ్వుతూ.

“సముద్రాన్ని చూడు… ఓ అల వెనుక మరో అల వస్తూనే ఉంటుంది. అలాగే, క్రయిం ఇన్సిడెంట్స్ కూడానూ. ట్విన్ సిటీస్‌తో పాటు సైబర్‌సిటీ పోలీస్ కమిషనరేట్‌లో ప్రతిరోజూ నమోదవుతున్న కేసుల్ని చూస్తుంటే కళ్లు తిరుగుతాయి. ఓ కేసు కవర్ చేసే లోపల మరో కేసు వచ్చిపడుతోంది. దాంతో… పాత కేసుల్ని పోలీసులే పట్టించుకోవడం లేదు. అన్నట్లు… పోలీస్ వెబ్ సైట్ చూసావా?” అంటూ వెబ్‌సైట్ లోని లేడీస్ స్పెషల్ పేజ్ చూపించాడు తేజ.

“ అసలు కేసుల నొదిలేసి ఇలాంటి కొసరు పనులపై మన పోలీసులు కాన్సంట్రేట్ చేస్తున్నారు. అందుకే, క్రయింరేట్ జనాల్ని బెంబేలెత్తిస్తోంది. అందుకే, స్పెషల్‌గా మన బాస్ పాత కేసుల్ని తిరగదోడమన్నాడు. ముందుగా మనకు ఎసైన్ చేసింది ప్రతిమ కేసు. అది నీకు గుర్తుంది కదా!” అడిగాడు తేజ.

“గుర్తుంది. అన్నట్టు..వాళ్లసినిమా సక్సెస్ మీట్‌కి నేనే యాంకరింగ్ చేసాను కదా” చెప్పింది వరలక్ష్మి.

“ఇప్పుడు ... ఈ ప్రోగ్రామ్‌కి కూడా నువ్వే యాంకరింగ్ చేయాలి” చెప్తూ పూర్తిచేసిన స్క్రిప్ట్‌కి సంబంధించి ఓ కాపీని ఆమె చేతుల్లోపెట్టాడు. రెండో కాపీ ప్రింటవుట్ తీసి బాయ్‌ని పిలిచి ఎడిటింగ్ సెక్షన్‌కి పంపించాడు. తర్వాత ఇంటర్‌కంలో కెమెరా సెక్షన్‌కి ఫోన్ చేసి కెమెరామేన్‌ని వెబ్‌సైట్ పేజిల్ని షూట్ చేసేందుకు అర్జంట్‌గా తన క్యాబిన్ లోకి రమ్మన్నాడు. కెమెరామెన్ వచ్చే లోగా దొరికిన కాస్తసమయంలో... వరలక్ష్మి అడిగింది `“నేనో డౌట్ తీర్చుకోవచ్చా?”

“అడుగు... డౌటెందుకు?” అన్నాడు తేజ.

“చనిపోయిన తర్వాత మనుషులేమవుతారు?”

“కాలిస్తేబూడిద... పూడిస్తేఎముకల గూడుగా మిగులుతారు” చెప్పాడు నవ్వుతూ.

“సీరియస్‌గా చెప్పండి సార్. జనాల్ని థ్రిల్ చేసే కాన్సెప్ట్ నేచెప్తా”

“క్రయిం బులెటెన్ ద్వారా నువ్విస్తున్న థ్రిల్లింగ్ చాల్లేదా? ” అడిగాడతడు.

“నా క్వశ్చన్‌కి ఆన్సరివ్వండి సార్... చనిపోయిన తర్వాత మనుషులు ఏమవుతారు?”

“ఆ క్వశ్చన్‌కి నేనే కాదు... బతికున్న ఏ ఒక్కరూ ఆన్సరివ్వలేరు. కారణం.. ఒక్కటే. బతికున్న మనిషి దగ్గరికి చావు రాదు. చావొచ్చిన తర్వాత మనిషి బతికుండడు. ఇంతకన్నా సింపుల్ లాజిక్ ఇంకోటి ఉండదు”

“అంటే... చావు ఎలా ఉంటుందో చెప్పేందుకు మనిషి బతికుండడంటారు”

“ఇప్పుడు నేనన్నది అదే కదా!”

“అయితే, ఏదో ఓ రోజు హోఫెనవర్ శ్లాట్ రెడీ చేసి ఉంచండి. చచ్చిపోయిన ఓ మనిషిని మీ ముందుంచుతాను”

“ఏంటీ... చచ్చిపోయిన మనిషిని స్టూడియో లైవ్‌లోకి తీసుకొస్తావా?”

“కచ్చితంగా...”

“ఎలా?”

“చనిపోయి కూడా బతికుండి మన కళ్లముందు తిరుగుతోంది కాబట్టి...”

“తిరుగుతోందా?”

“తోందే... లేడీ కాబట్టి అలాగే అనాలి. గ్రామరే భాషకి గ్లామర్ కదా!”

“కరెక్ట్‌గా చూసావా?”

“చూసాను”

“అదే... ఆ అమ్మాయి పాదాలు రెండూ ముందుకే ఉన్నాయా?”

‘అదేంటీ సార్ ..అలా అంటున్నారు?”

“ఏమో... చనిపోయిన తర్వాత మనుషులు దెయ్యాలు కావొచ్చేమో?”

‘‘అందుకే... ఆ దెయ్యం కోసం హాఫెనవర్ శ్లాట్ అడ్వాన్స్‌గా ఉంచమంటున్నాను. దెయ్యంతో మీరే ఎఫ్‌టుఎఫ్ చేద్దురు గాని’’

‘‘ఇంతకీ ఎవరామె?’’

‘‘ఆమె మీకూ తెలుసు. వాగ్దేవి ప్రొడక్షన్స్ క్రియేటివ్ హెడ్ ప్రతిమ’’

ఇప్పుడు అతడి కళ్లముందు రెండు టాస్క్‌లు. ఒకటి` ప్రతిమ డెత్ సీక్రెట్ పరిశోధించడం పాటు ప్రతిమలా కనిపిస్తున్న ఆ అజ్ఞాత వ్యక్తిఎవరో ఆరా తీయాలి. ప్రతిమలా కనిపిస్తున్న అజ్ఞాత వ్యక్తి... కనిపించిందంటూ చెప్తున్న ప్రాంతాల్లో ముఖ్యంగా రెండు. ఒకటి...

కోటి . పంజాగుట్ట నాగార్జున సర్కిల్.

సిద్దార్ధకి ఆనందరావు ఆ అమ్మాయి డిటెల్స్ చెప్తున్నప్పుడూ ఈ రెండు ప్రాంతాల్నే ప్రముఖంగా ప్రస్తావించాడు.

తన చెల్లెలు అర్చన కోటీ విమన్స్ కాలేజి దగ్గర కనిపించిందని చెప్పింది.

ఇప్పుడు వరలక్ష్మి కూడా ఆ అమ్మాయిని చూసాననే చెప్తోంది. చూస్తేఎక్కడ చూసింది.

అదే ప్రశ్న వేసాడు వరలక్ష్మిని తన క్యాబిన్‌కి మళ్లీపిలిపించుకుని.

‘‘నాగార్జునసర్కిల్ దగ్గర..’’

“ఎన్ని గంటలకు?”

“మార్నింగ్ లెవనో క్లాక్. నేనుండేది మెహదీపట్నంలో కదా! ఆఫీస్ క్యాబ్‌లో వస్తుంటే దార్లో నాగార్జున సర్కిల్ ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర టర్న్ తిరుగుతుంటే ఫ్లయ్ ఓవర్‌కి రైట్‌సైడ్ బిల్డింగ్‌లో ఒకట్రెండు సార్లు తను కనిపించింది. విష్ చేద్దామనుకున్నా వేగంగా వెళ్తున్న కార్లో నేనున్నాను. తను ఆ బిల్డింగ్ ఫస్ట్ ఫ్లోర్‌లో నిల్చుని ఎటో చూస్తూ సెల్‌లో మాట్లాడ్తుతోంది”

‘నిజంగా ఆమె ప్రతిమేనా?”

“అదేంటి సార్ అలా అంటారు. ప్రతిమను నేనూ దగ్గర్నుంచి చూసాను. ఆమె కండక్ట్ చేసిన ప్రోగ్రామ్‌కి యాంకరింగ్ చేసాను. తనెక్కడ.. ఎంతమందిలో ఉన్నా కనిపెట్టగలను. ఆమె కచ్చితంగా ప్రతిమే”అంది వరలక్ష్మి.

సిద్దార్థ వేసిన క్వశ్చన్లకి ఆనందరావు కూడా ఇలాంటి ఆన్సరే ఇచ్చాడు. తన డైరీలో ఉన్న ఫొటో చూసిన అర్చన కూడా ప్రతిమను చూసినట్లే చెప్తోంది. అయితే, అర్చన విషయంలో ఒక్కటే తేడా. వ్యక్తిగతంగా ప్రతిమను తనెరుగదు.

ప్రతిమ నిర్వహించిన ప్రోగ్రామ్‌కి వరలక్ష్మి యాంకరింగ్ చేసింది.

ఆమెని ఎరిగిన ఈ ఇద్దరూ, అసలు పరిచయమే లేని అర్చనతో సహా అందరూ ఆ అజ్ఞాత వ్యక్తిని ప్రతిమే అంటున్నారు.

సమాజం, మీడియా దృష్టిలో ప్రతిమ చనిపోయింది.

భౌతికంగా ఆమె ఈ లోకంలోనే లేదు.

ఆమె మరణం కూడా ఏ నాలుగ్గోడల మధ్యనో సంభవించిన సహజ మరణం కాదు. యావత్ ప్రపంచానికి తెలిసేలా, అరగంటకోసారి మీడియా కోడై కూసేలా...నగరాన్ని ఓ కుదుపుకుదుపుతూ సంభవించిన మరణం.

ఓ రకంగా అది బలవన్మరణమే. అర్థాంతరంగా చనిపోయిన ఆ ఘటన వెనుక నిజానిజాలు నిగ్గుతేల్చమంటూ ఓ పక్క బాస్ సూచిస్తుంటే... మరో పక్క అనూహ్యంగా ప్రతిమ లాంటి మరో మనిషి నగరంలో కనిపిస్తూ హడావుడి చేస్తోంది.

చూసిన వాళ్లు ఆమెని ప్రతిమే అంటున్న వాళ్లు కూడా ప్రతిమ మరణాన్ని కాదనడం లేదు. ఖండిరచడంలేదు. ఆమె చనిపోయిందని విశ్వసిస్తూనే... మరో పక్క ప్రతిమ బతికే ఉంది... చూసామంటున్నారు.

ప్రతిమ చావునిజమైతే ఆమె బతికుండడం అబద్ధం. నిజంగా ఆమె బతికే ఉంటే చావడం అబద్ధం. ఎన్నిసార్లు మళ్లీమళ్లీ అనుకున్నా... వాగ్దేవి క్రియేటివ్ హెడ్‌గా పనిచేసిన ప్రతిమ అనే పెళ్లికాని ఓ అమ్మాయి చనిపోవడం ముమ్మాటికి నిజం.

ఆ అమ్మాయి చనిపోవడం, బతకడమనే నిజాలనిపించే రెండు అంశాల మధ్యే ఈ కేసు మరింత సంక్లిష్టమైంది.

అంతేకాదు .. ఆమె ఇండికా కార్లోనే తిరుగుతోందని తెలుస్తోంది.

‘అంటే... సిటీలో తిరుగుతున్న ఇండికా కార్ల గురించి ఆచూకీ తీయాల్సిందే’ నిర్ణయానికొచ్చాడు తేజ.

ఆర్టీఐ ఆఫీసుకొచ్చాడు తేజ. అక్కడి ఆఫీసరొకరు తేజాకి బాగా తెలుసు. గతంలో చానెల్‌లో ‘ట్రాఫిక్ సమస్యల నివారణ ` పౌరుల బాధ్యత’పేరుతో ఫోన్ ఇన్ ప్రోగ్రామ్‌కి వచ్చినప్పుడు పరిచయమయ్యాడు. ఇప్పుడతను తేజాను చూస్తూనే విష్ చేసి తన క్యాబిన్‌లోకి తీసుకెళ్లాడు.

‘‘కాఫీ...?’’

‘‘నో... థాంక్స్’’ అన్నాడు తేజ. అతడు వద్దంటున్నా బాయ్‌ని పిలిచి కాఫీ ఆర్డరిచ్చాడా ఆఫీసర్.

“చెప్పండి తేజా! మా ఆఫీసులో ఏదైనా పనుందా?”

“ఔను…” అంటూ ప్రతిమ కేసు వివరాలన్నీ చెప్పి ` “సిటీలో తిరుగుతున్న ఇండికా కార్లు ఎన్ని ఉన్నాయో తెలుసుకుందామని…” నసిగాడు. నవ్వాడా ఆఫీసర్. “ఏం సార్… అలా నవ్వుతున్నారు? నేను తప్పుగా ప్రవర్తించానా?”

“నో…నో! నా నవ్వుకు అర్థం అది కాదు. మీడియా ఎంతలా విస్తరించిందా? అని ఆలోచిస్తుంటే నవ్వొచ్చింది. నిజం తేజా! ఇప్పుడు నువ్వు చెప్పిన ప్రతిమ కేసు, ఇండికా కార్ల వివరాలు, ఇన్విస్టిగేషన్… అంతా పోలీసుల విధి. బాధ్యత. అయితే, క్రయింరిపోర్టర్‌గా నువ్వు చేస్తోంది రిస్క్. ఇదొక్కటే కాదు… మీడియా పర్సన్స్ అనేక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. పొలిటిషియన్లు ఆలోచిస్తున్నారు. స్టేట్స్‌మెన్ లాగా దేశభవిష్యత్‌కు వ్యూహ రచన చేస్తున్నారు. బ్యూరోకాట్స్‌లా పథకాలు, ప్రణాళికలు రచిస్తున్నారు. నీలా ఖాకీల అవతారమెత్తి క్రయిం కేసుల్లో నిజాలనిగ్గు తేలుస్తున్నారు”అభినందనగా చూస్తూ అన్నాడతడు.

“అచ్చం మీలాగే మా బాస్ కూడా అంటుంటారు. క్రయిం రిపోర్టర్లంటే ఖాకీ డ్రస్ వేయని పోలీసులు అని. ఆయన సజెస్ట్ చేసిన కాన్సెప్ట్ ఇది. పోలీసు ఠాణాల్లో మురిగిపోతున్న పాత కేసుల్ని తిరగదోడి ప్రజెంట్ స్టేటస్‌తో అప్‌డేట్ చేసిన వార్తా కథనాల్ని వ్యూయర్స్‌కి అందించాలని ఆయన తపన, తాపత్రయం. అందుకోసం… జరిగిపోయిన ప్రతిమ కేసును మళ్లీ పరిశోధిస్తుంటే కొత్త నిజాలు వెలుగుచూస్తున్నాయి. వెలికి వస్తున్నాయి…. అందులో భాగంగానే ప్రతిమో… అచ్చం ప్రతిమలాగా ఉన్న అమ్మాయినో వెతకాల్సిన పని నా మెడకు చుట్టుకుంది. అర్థం చేసుకుని నేనడిగిన ఇండికా కార్ల వివరాలు ఇవ్వగలరా?” అభ్యర్థించాడు తేజ.

“ఓ… ష్యూర్…” అంటూ టేబుల్ పై ఉన్న ఫోన్ తీసుకుని ఇంటర్ కమ్‌లో అసిస్టెంట్‌తో మాట్లాడాడు. ఇంతలో కాఫీ తెచ్చాడు ఆఫీస్ బాయ్. చెరో కప్పు తీసుకుని సిప్ చేస్తూ లోకాభిరామాయణం కాసేపు ముచ్చటించుకున్నారు. తర్వాత ఆ ఆఫీసర్ సూచించిన విధంగా అసిస్టెంట్ దగ్గరికి వెళ్లాడు తేజ.

“రండి… ఈ సిటీలో కార్ల వివరాలు ఇలా ఉన్నాయి… అంటూ కంప్యూటర్‌లోకి చూస్తూ వివరాలిస్తున్నాడు. మారుతి, అంబాసిడర్… ఇలా ప ప్రతి కంపెని కారు గురించి చెప్తుండగా… ఆ మధ్యనే అంబాసిడర్ కార్ల ఉత్పత్తి ఆగిపోయిందన్న వార్త గుర్తొచ్చి కించిత్ బాధనిపించింది తేజాకి. ‘అంబాసిడర్ భారతీయ కార్లకు ప్రతీకగా నిలిచింది. హుందాతనానికి నిర్వచనం చెప్పింది’అనుకున్నాడతడు. తర్వాత `“అన్ని కార్ల వివరాలు వద్దు. ఒక్క ఇండికా కారు గురించే చెప్పండి. ఆ కార్లు ఎన్ని ఉన్నాయో…. ఓనర్లెవరో తెలిస్తే చెప్పండి” అడిగాడు తేజ. ఆ అసిస్టెంట్ ఇచ్చిన వివరాలు నోట్‌బుక్‌లో

రాసుకుంటుంటే కొత్త అనుమానాలొచ్చిపడ్డాయి తేజాకి. సిటీలో తిరిగే ఇండికా కార్ల సంఖ్య తెలుసుకున్నంత మాత్రాన లభించే ప్రయోజనం ఏంటి? పరిశోధన అంటే చీకట్లో నల్లపిల్లిని వెతకడమేనని ఒకప్పుడు సిద్దార్ధ తనతో అన్నాడు. చీకట్లో కనిపించే ఆ నల్లపిల్లి రూపం,
బరువుఅంచనావేసివ్యూయర్స్‌కిఅందించడమేమీడియాపనిఅనితనుకూడాకౌంటర్‌విసిరాడు. అయితే,

మలాకనిపించేఆఅమ్మాయిప్రయాణిస్తున్న ఇండికాకారునిజానికిఆఅమ్మాయిదేనా? కారు ఓనర్ షిప్ ఆ అమ్మాయి పేరు మీదే ఉందా? లేక, తన తండ్రో, సోదరుడి పేరు మీద ఉందా? తరచూ పంజగుట్ట నాగార్జున సర్కిల్, కోటీ హరిద్వార్ ప్రాంతాల్లో కనిపిస్తుందన్న సమాచారం మేరకు ఆ అమ్మాయి ఈ సిటీకి చెందినదేనా? ఎన్నో ప్రశ్నలు. ఆర్టీఐ కార్యాలయంలో తెలిసిన ఆఫీసర్ ఉండబట్టి ఇండికా కార్ల సమాచారం తాను అందుకోగలుగుతున్నాడు. కానీ ... అసలు వ్యక్తిని, ఆమె చిరునామాను వెతికి పట్టుకునే క్రమంలో తను వెళ్తున్న దారి సరైన దేనా? ఆలోచనలకు అనుమానపు సెగ తాకింది.

“సిటీలో ఇరవై వేల ఇండికా కార్లున్నాయి. ఒక్కో కారు నంబరు, ఓనర్, అడ్రస్... తదితర వివరాలు అవసరమా? అలాగైతే ప్రింట్ అవుట్ ఇస్తాను” చెప్పాడతను.

ఎందుకో తను చేస్తున్న పరిశోధన ఫలితానివ్వదనిపించింది తేజాకి. “నిజాలు పరిశోధించాలంటే సహనం చాలా కావాలి. అందుబాటులోకి వస్తున్న ఒక్కో సమాచారాన్ని విశ్లేషిస్తూ గమ్యం వైపు అడుగేయాలి. ఈ విషయాల్లో పోలీసులు, డిటెక్టివ్‌లు చేస్తున్న కృషి అభినందనీయం...”అనుకున్నాడు తేజ.

‘సహకారమందించినందుకు థాంక్స్. వస్తా” అంటూ అతడికి షేక్ హ్యాండిచ్చి ఆఫీస్ ఆవరణలో పార్క్ చేసిన తన బైక్ దగ్గరికి వచ్చాడు తేజ. “చనిపోయిన ప్రతిమ బతికి మన మధ్యే తిరుగుతోందంటూ బాగా తెలిసిన వాళ్లే తనతో చెప్తున్నారు. యాంకర్ వరలక్ష్మి అయితే ఏకంగా ఆ అమ్మాయితో స్పెషల్ ప్రోగ్రామే చేసుకుంటే బాగుంటుందంటూ సజెస్ట్ చేస్తోంది. చెల్లాయి ప్రతిమని వదినంటూ ఆటపట్టిస్తోంది. ఆనందరావు అయితే అజ్ఞాత ప్రతిమను వెతికి పట్టుకోమంటూ డిటెక్టివ్‌నే ఆశ్రయించాడు. ప్రతిమ చనిపోయింది. మరి, ప్రతిమలా కనిపిస్తున్న ఆమె ఎవరు? ఆమె ఎవరు?”

ఎదురుగా రెడ్ సిగ్నల్ పడడంతో సడన్ బ్రేక్ వేసి బైక్‌ని ఆపాడు తేజ. అతడి పక్కనే ఓ కారు నెమ్మదిగా వచ్చి ఆగింది. ఆ కారు ఇండికా కారు. డ్రయివింగ్ సీట్లో ఉన్న ఆ అమ్మాయి వైపు చూస్తూ ఆశ్చర్యపోయాడు తేజ.



ఆమె ఎవరో కాదు `ప్ర...తి....మ.

సెల్ చెవిలో పెట్టుకుని ఆమె ఎవరితోనో మాట్లాడుతోంది. కళ్లకు నల్లకళ్లద్దాలు. చుడీదార్ వేసుకుని ఉంది.

“ప్ర..తి...మా!” గట్టిగా అరిచాడు తేజ. అంత గట్టిగా అతడు

ఆమె ఎవరో కాదు `ప్ర...తి....మ.

సెల్ చెవిలో పెట్టుకుని ఆమె ఎవరితోనో మాట్లాడుతోంది. కళ్లకు నల్ల కళ్లద్దాలు. చుడీదార్ వేసుకుని ఉంది.

‘‘ప్ర...తి...మా!’’ గట్టిగా అరిచాడు తేజ. అంత గట్టిగా అతడు అరిచినా ట్రాఫిక్ రణగొణధ్వనిలో ఆ అరుపు వినిపించలేదు కాబోలు ఆమెలో ఏ చిన్ని కదలిక కూడా కనిపించలేదు. పైగా, సెల్‌ఫోన్ సంభాషణను కొనసాగిస్తూనే ఉంది.

‘‘ప్లీజ్! ప్రతిమా... ఇటు చూడండొసారి. నేను... తేజాని’’ అరుస్తున్నాడతడు పిచ్చిపట్టిన వాడిలా. ఆ వెన్వెంటనే బైక్ స్టాండ్ వేసి ఆ కారు దగ్గరికి వెళ్లి విండోలోకి తొంగిచూస్తూ` ‘‘మీరు ప్రతిమ కదూ’’ అని గట్టిగా అడిగాడు.

ఊహించని రీతిలో ఓ వ్యక్తి కార్లోకి వంగి మరీ తన గురించి ఆరా తీస్తుంటే ఆమె మొదట గాభరా పడిరది. అంతలోనే తేరుకుని చెవిలో ఉన్న సెల్‌ఫోన్‌ని కాస్త పక్కకు తీసి అతడి వంక చూస్తూ అడిగింది` ‘‘హూ ఆర్ యూ?’’

‘‘నేనడుగుతోంది అదే. మీరు ప్రతిమ కదూ’’

‘‘మీరనుకుంటున్న ప్రతిమను నేను కాదు’’

‘‘మరి...?’’

‘‘ఐయామ్ జెస్సికా ఫ్రం యూ ఎస్ ఎ. మీ క్వశ్చన్‌కి ఆన్సర్ దొరికిందనుకుంటాను. ప్లీజ్!’’ అంటూ కాలు యాక్సిలేటర్ మీద బలంగా నొక్కింది. అంతలోనే గ్రీన్‌లైట్ వెలగడం... వెనుక నుంచి హారన్ల శబ్దం అధికమవడం... ఆగి ఉన్న ఇండికా కారు ఒక్కసారి స్టార్టయి వేగం పుంజుకోవడం క్షణాల్లో జరిగిపోయాయి.

తేజా కూడా ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఆ కారుని అనుసరించ సాగాడు. ముందు ఆమె కారు. వెనుక బైక్ మీద తేజా. హైదరాబాద్ రోడ్లపై పగలే జరుగుతున్న చేజింగ్ అది. ముందున్న వాహనాల్ని నేర్పుగా, ఓర్పుగా దాటుకుంటూ జెస్సికా కారును అనుసరించడమే ఏకైక ధ్యేయంగా తేజా బైక్‌ని ముందుకురికిస్తున్నాడు.

ఖైరతాబాద్, లక్‌డీకాపూల్ మీదుగా ఆ కారు ముందుకు దూసుకుపోతోంది. సిటీలో పాటించాల్సిన స్పీడ్ లిమిట్స్‌ని దాటి మరీ ముందుకు దూకుతున్న ఆ కారును తన బైక్‌తో వెంటాడుతూనే ఉన్నాడు తేజ.

"అచ్చం ప్రతిమలా కనిపిస్తున్న ఆమె జెస్సికా?" నమ్మలేకపోతున్నాడు తేజ. బహుశా, ఈ అమ్మాయిని చూసే ప్రతిమ అనుకుంటున్నారంతా. ఆనందరావు, యాంకర్ వరలక్ష్మి, తన చెల్లెలు... ఇప్పుడు తాజాగా తనకూ ఈమె కనిపించింది. చూసిన మొదటి క్షణంలోనే తనూ ఆమెని ప్రతిమగానే భ్రమపడ్డాడు. ప్రతిమ చావును చానెల్‌లో రిపోర్ట్ చేసిన తానే ఆమెని ప్రతిమగా అనుకున్నప్పుడు మిగిలిన వాళ్లు అనుకోవడంలో ఏ మాత్రం పొరపాటు లేదనిపించింది తేజాకి.

ఆమె కారు రవీంద్రభారతి సిగ్నల్స్‌ని దాటేసింది. ఐదడుగుల వెనక ఉన్న బైక్ ఆ సిగ్నల్ దాటబోతుండగా రెడ్‌లైట్ వెలిగింది.

అంతే! ముందుకు దూకాల్సిన బైక్ ముందు చక్రం ఆ సిగ్నల్ దగ్గరే సడన్ బ్రేక్‌తో ఆగిపోయింది.

"షట్..." అనుకున్నాడు తేజా. ఆ వెంటనే అతడి బుర్ర పాదరసంలా పని చేసింది. కళ్ల కెమెరాని క్లిక్ చేసి ఆమె కారు నంబర్‌ను మెదడులో ముద్రించుకున్నాడతడు.

"ఇంతకూ తను సాధించినదేంటీ?" ప్రశ్నించుకున్నాడు తేజ.

"అంతకుముందు ఆ అమ్మాయిని చూసిన వాళ్లు సునిశితంగా గమనించి గుర్తుపట్టుకులేని కారు నంబర్‌ను తను మాత్రం గుర్తుపట్టుకున్నాడు. అదొక్కటే ఈ కేసులో తను సాధించిన విజయంగా చెప్పుకోవాలి. ఆమె ప్రయాణిస్తున్న కారు నంబర్ ఆధారంగా ఆమె జాడ తెలుసుకోవాలి. ఇంత పెద్ద సిటీలో ఆమె ఎక్కడ ఉందో కనిపెట్టాలి. ఆమె తరచూ కనిపిస్తోందని సమాచారం అందుతున్న పంజాగుట్ట నాగార్జున సర్కిల్, కోటీ హరిద్వార్ ప్రాంతాల్లో నిఘా వేయాలి. యాంకర్ వరలక్ష్మి జెస్సికాని స్టూడియోకి రప్పించి ఇంటర్వ్యూ చేయాలనే ఇంట్రస్ట్ చూపిస్తోంది కాబట్టి... ఈ విషయంలో ఆమె సేవలూ ఉపయోగించుకోవచ్చు. అలాగే, తన చెల్లి కోటీ విమెన్స్ కాలేజీలో చదువుతోంది... ఆ ప్రాంతంలోనే జెస్సికాను ఓ సారి చూసింది కాబట్టి తను కనిపించిన వెంటనే ఫోన్‌చేయమని సూచించొచ్చు. అచ్చం ప్రతిమను పోలినట్లున్న ఈ 'జెస్సికా' నేపథ్యాన్ని తెలుసుకుంటే ప్రతిమ కేసుకేమైనా ప్రయోజనం ఉంటుందేమో? అచ్చం ప్రతిమ లాగానే కనిపిస్తున్న ఈమె ప్రతిమకేమవుతుంది?

కళ్లెదురుగా జరుగుతున్న ఇన్సిడెంట్లను పేర్చుకుంటూ వెళ్తే ఓ థ్రిల్లర్ సినిమాను చూస్తున్న అనుభూతి కలుగుతోంది తనకు. క్రియేటివ్ పర్సన్‌గా ప్రతిమతో పరిచయం, ప్రతిమ తండ్రిగా ఫణిభూషణరావు గురించి ఎంతో కొంత తెలిసిన వైనం, అర్ధాంతరంగా చనిపోయిన ప్రతిమ ఉదంతం, ముందు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు ఆ కేసును అంతలోనే అటకెక్కించడం, చానెల్‌కి కొత్త క్రయింస్టోరీ కోసం మళ్లీ ప్రతిమ కేసును తను పరిశోధించడం'' ప్రతిమకు సంబంధించిన అన్ని విషయాలను గుర్తుచేసుకుంటున్నాడు తేజ. ఫణిభూషణరావు జెస్సికా కోసం ఎందుకు వెతుకుతున్నాడు? ప్రతిమ చనిపోయిన సంగతి కన్న తండ్రిగా అతడికి తెలిసినప్పుడు... ఈ 'జెస్సికా' ఎవరో కూడా ఆయనకే తెలిసుండాలి. జెస్సికా గురించి తెలిసినా... ఈ సిటీలో ఆమె ఆచూకీ ఎక్కడో ఆయనకు తెలిసుండదు. అందుకే కాబోలు, సీక్రెట్‌గా డిటెక్టివ్‌ని ఆశ్రయించాడు. తనకు కావల్సిన జెస్సికాను వెతికి పట్టుకోవడమనే అంశాన్ని ఆయన గుట్టుగా ఉంచడం ఎందుకు? అంటే ... తను తను వెతుకుతున్న సంగతి ఆమెకు తెలియకూడదనుకుంటున్నాడా? ఆమెకు తెలికుండా ఆమె గురించి ఆరా తీయడంలో రహస్యం ఉందంటే... 'జెస్సికా', ఫణిభూషణరావుల మధ్య కూడా లోకానికి తెలిని ఏదో రహస్యం ఉండే ఉంటుంది. ఆ రహస్యం బట్టబయలైతే జెస్సికా, ప్రతిమల మిస్టరీ విడిపోతుంది. అనుకున్నాడు తేజ.

'కొత్త కాన్సెప్ట్‌తో క్రయింస్టోరీ మొదలెట్టాలనుకుంటే... మరెన్నో కొత్త అంశాలు బయటపడుతున్నాయి. సిద్దార్థను వెంటనే కలవాలి. జెస్సికా విషయంలో అతడి పరిశోధన ఎంత వరకూ వచ్చిందో తెలుసుకోవాలి'' అనుకోవడమే తరువాయి సిద్దార్థకు ఫోన్ చేసాడు తేజ. ఆఫీసులోనే ఉన్నాడని తెలుసుకుని అతడ్ని కలుసుకోవడానికి హుటాహుటిన బయల్దేరాడతడు.

''చాలా రోజుల తర్వాత... ఊరకరారు క్రయిం రిపోర్టర్లు''తనదైన శైలిలో నవ్వుతూ పలకరించాడు సిద్దార్థ. అలవాటుగా కూల్‌డ్రింక్ ఆఫర్ చేస్తూ అడిగాడు`''ఏంటీ విశేషాలు? మళ్లీ ప్రతిమకు సంబంధించేనా?'' తేజా వచ్చినప్పుడల్లా అలా అడగడం సిద్దార్థకు ఆనవాయితీ అయిపోయింది. తేజ ప్రతిమను మరిచిపోలేకున్నాడని అతడు భావిస్తున్నాడు.

''కాదు...''

''మరి...''

''జెస్సికా గురించి తెలుసుకుందామని'' ఉలిక్కిపడ్డాడు సిద్దార్థ.

‘‘జెస్సికా… ఆమె నీకెలా తెలుసు?’’

‘‘ఆమె కాదు… పేరు మాత్రమే తెలుసు’’ అన్నాడు తేజ.

‘‘ఔను.. అదే! ఆ పేరైనా నీకెలా తెలుసు’’ అడిగాడు సిద్దార్థ కుతూహలంగా.

‘‘నాకెలా తెలిసిందని నువ్వడుగుతున్నావంటే… నీకూ జెస్సికా గురించి తెలిసిందన్న మాటేగా’’ అడిగాడు తేజ. ఆ తర్వాత నెమ్మదిగా అన్నాడు మళ్లీ` ‘‘ఇందులో రహస్యమేం లేదు. మా చానెల్ కోసం నేనూ ప్రతిమ గురించి మరింతగా తెలుసుకుంటున్నాను. నువ్వూ ఫణిభూషణరావు కోసం జెస్సికా గురించి ఆరాతీస్తున్నావు. మన పరిశోదనలు వేర్వేరుగా సాగుతున్నా ఇద్దరం ‘జెస్సికా’ దగ్గర కొచ్చే ఆగాం…’’ నవ్వాడు.

‘‘చెప్పు సిద్దార్థా! జెస్సికా గురించి మీరేం తెలుసుకున్నారు’’

‘‘ముందు నువ్వు చెప్పు. ఎందుకంటే… క్లయింట్స్‌కి సంబంధించిన ఇన్విస్టిగేషన్ వివరాలు సీక్రెట్‌గా ఉంచాలి కదా! నువ్వు చేసే పరిశోధన మాత్రం ఇందుకు భిన్నం. నీకు తెలిసిన సమాచారాన్ని ఏక్రయింబులెటెన్ ద్వారానో ప్రజలకు చేరవేస్తావు. అంటే, తెలుసుకున్న విషయాలు, వివరాలు పబ్లిక్ చేసే దిశగానే నీ పరిశోధన ఉంటుంది. అందుకు నువ్వే జెస్సికా గురించి తెలుసుకున్నదేదో చెప్పాలి’’

వెంటనే తేజా కుర్చీలోంచి లేస్తూ తన చేతిని ఫ్యాంట్ వెనుక జేబు లోకి పోనిచ్చాడు. తర్వాత పర్సులోంచి చిన్నకాగితాన్ని సిద్దార్థకిచ్చాడు.

‘‘ఏంటి…’’

‘‘కారు నంబర్. జెస్సికా ఈ నంబర్ గల కారులోనే సిటీలో ప్రయాణిస్తోంది’’

సిద్దార్థ పడి పడి నవ్వాడు. ఆ తర్వాత` ‘‘కొండను తవ్వి ఎలకను పట్టుకోవడం అంటే ఇదే. జెస్సికా కారు నంబర్ దొరకపుచ్చుకుని ఆమె దొరికిపోయిందన్నంత బిల్డప్ ఇచ్చావు’’

‘‘కారు నంబర్‌తో ఆమెని ట్రేస్ చేయలేమా? ఒక్క సంగతి చెప్పనా? ఆ రోజు ఆనందరావు వచ్చి నీతో మాట్లాడుతున్నప్పుడు జెస్సికా గురించి మనిద్దరికీ ఏం తెలీదు. ప్రతిమ పోలికల్లో ఉంది కాబట్టి ప్రతిమ ఫొటో చూపించి పేరు కూడా తెలీని ఈ వ్యక్తిని వెతికిపట్టమన్నాడు. అప్పట్లో ప్రతిమ మాత్రమే తెలిసిన మనిద్దరం అతడికి పిచ్చి పట్టినట్లు ఆనందరావు వంక చూసాం. అయితే, పిచ్చి జెస్సికాని వెతికిపట్టమన్న అతడికి కాదు. ప్రతిమ పోలికల్తో ఉన్న జెస్సికాతో పైకి చెప్పుకోలేని ఏదో అవసరం ఉండబట్టే ఆనందరావు నిన్ను రహస్యంగా ఆశ్రయించాడు. జెస్సికాతో ఫణిభూషణరావుకి అంత రహస్యమైన అవసరమేముంటుందో... ఆలోచిస్తే చాలు!’’ అని ఓ క్షణం ఆగి.... ‘‘ఓ ప్రాణం నిలబెట్టిన వాళ్లమవుతాం’’ అంటూ చీకట్లో ఓ బాణమేసాడు తేజ.

‘‘అంటే...’’

‘‘ఔను సిద్దార్థ. నాకెందుకో ఫణిభూషణరావు వల్ల జెస్సికాకు ప్రాణగండం ఉందనే అనుమానం కలుగుతోంది. కారణం... ఆమె ప్రతిమ పోలికల్తో ఉండడమే. అంతేకాదు ప్రతిమ చనిపోవడం కూడా కారణం కావచ్చు. ప్రతిమ లాంటి ఆమెని ప్రపంచంలో ఉండనీయకుండా చేయాలనే ఏకైక లక్ష్యంతోనే జెస్సికా ఉనికి గురించి తెలుసుకోవాలనుకుంటున్నాడు ఆ ఫణిభూషణరావు. నీకో సంగతి చెప్పనా ... నాకు తెలిసింది కారు నంబరొక్కటే కాదు.



ఆమె గురించి పూర్తి వివరాలు సేకరించాను. ఆ తర్వాతే నీవు సేకరించిన సమాచారంతో బేరీజు వేసుకుందామని ఇలా వచ్చాను. నా అంచనా తప్పు కాకుంటే ...జెస్సికాపై ఫణి భూషణరావు ఏ క్షణంలోనైనా దాడి చేయొచ్చు”

“ఔను, నిజమే! దాడి చేయొచ్చు. ఎందుకంటే నువ్వు రావడానికి పది నిముషాల ముందే జెస్సికా రెసిడెన్స్ అడ్రస్‌తో సహా రహస్యంగా సేకరించిన అన్ని వివరాలు ఆనందరావుకి అందించాను. కేవలం నేను క్లయింట్‌కి సమాచారం అందిస్తున్నానని, అది అసైన్‌మెంట్ గానే భావించాను తప్ప... మరీ ఇంత లోతుగా ఆలోచించలేదు” అన్నాడు సిద్దార్థ.

‘‘అందుకే,  డిటెక్టివ్‌ల కన్నా మీడియా పర్సన్స్ మిన్న. ఎందుకంటే… వారు ఏ సమాచారం సేకరించినా మానవతా కోణం నుంచి ఆలోచిస్తుంటారు. ఎందుకంటే… జనంతో షేర్ చేసుకోబోతున్న ఇన్‌ఫర్మేషన్  కదా! ఏ ఒక్కరి సెంటిమెంట్ హర్ట్ అవకూడదనే ఉద్దేశంతోనే ఆ విధంగా పని చేస్తుంటారు. ఒక్కోసారి నా దగ్గరికి వచ్చిన కొన్ని కేసుల్ని టెలికాస్ట్ కూడా చేయకుండా ప్రయివేట్ గా సెటిల్ చేసిన సందర్భాలు కోకొల్లలు. అద్సరే! వెంటనే మనం జెస్సికాను కాపాడాలి. హర్రియప్’’ తొందర పెట్టసాగాడు తేజ.

‘‘ఎస్… జెస్సికాను కాపాడాలి. అంతకు ముందుగా ఎందుకైనా మంచిది పోలీసులకు కూడా ఓ ఇన్‌ఫర్మేషన్ ఇద్దాం…’’ అంటూ సెల్‌ఫోన్ చేతుల్లోకి తీసుకున్నాడు సిద్దార్థ.

‘‘హలో… పోలీస్ కమిషనరేట్…’’

పది నిముషాల తర్వాత సిద్దార్థ కారు జూబ్లీహిల్స్ వైపు స్పీడుగా దూసుకు పోతోంది. జెస్సికా గురించిన వివరాలు తనెలా సేకరించింది సిద్దార్థ కళ్లకు కట్టినట్లు వివరిస్తుంటే తేజ మౌనంగా వింటున్నాడు. తను చీకట్లో వేసిన బాణం గురి తప్పలేదన్న సంతోషం అతడి ముఖంలో తాండవిస్తోంది. నిజానికి, జెస్సికా గురించి తనకే మాత్రం తెలీదు. కేవలం కారు నంబర్ తప్ప. కానీ, సర్వం తెలుసునన్నట్లు సిద్దార్థ దగ్గర ఫోజిచ్చి.. ఆమె ప్రాణాలకు ఫణి భూషణరావు వల్ల ముప్పు ఉందంటూ అడ్డంగా అబద్దం ఆడేసాడు. దాంతో, ఇన్వెస్టిగేషన్ ఇన్‌ఫర్మేషన్ ఇవ్వనంటూ మొరాయించిన సిద్దార్థ దారిలోకి వచ్చాడు. నిజానికి, ఫణిభూషణరావుకీ జెస్సికాకి మధ్య ఉన్న రిలేషనేంటో తనకస్సలు తెలీదు. ఏ కారణంగా రహస్యంగా ఆమె గురించి ఆరా తీయాలనుకుంటున్నాడో కూడా తెలీదు. అసలు ఆమె ప్రతిమ పోలికల్లో ఎలా ఉందో కూడా అంచనాకి అందని విషయం. అయితే, ఎన్నో కథలల్లిన అనుభవంతో తనకు తోచింది మాట్లాడేసాడు… నవ్వుకుంటున్నాడు తేజ

‘‘ఇంతకీ… ఫణిభూషణరావుకి జెస్సికా ఏమవుతుంది?’’

‘‘ఇంకా అర్థం కాలేదా? ఫణి భూషణరావు మరో కూతురు జెస్సికా. ఈ మధ్యనే ఆమె ఎబ్రాడ్ నుంచి ఇండియాకి వచ్చింది. అదీ ఫణిభూషణరావుతో ఢీ కొట్టడానికే సుమా!’’ అన్నాడు తేజ. సిటీలో జెస్సికా అడ్రస్ కోసం మాత్రమే తను పరిశోధనను పరిమితం చేసాడు. అంతే తప్ప… ఫణి భూషణరావుకీ జెస్సికాకి మధ్య ఉన్న రిలేషన్ ఏంటో తెలుసుకునే దిశగా ప్రయత్నం చేయలేదు. కారణం… క్లయింట్‌కి కావాల్సింది ఆమె చిరునామా మాత్రమే. ఆమెని ఎక్కడుందో కనిపెట్టమనే క్లయింట్ కోరాడు  తప్ప… అంతకు మించిన వివరాలు కావాలనలేదు. అందువల్లే… ఫణి భూషణరావు వల్ల

జెస్సికాకు ముప్పు ఉందనే విషయాన్ని విస్మరించాడు. కానీ, తేజా మాత్రం కూలంకుషంగా పరిశోధించాడు. అన్ని వివరాలు సేకరించాడు. వారిద్దరి మధ్య తండ్రీకూతుళ్లసంబంధం ఉందన్న విషయాన్ని గట్టిగానే చెప్తున్నాడు.

"హేట్సాఫ్ తేజా. పరిశోధన ముగిసిన తర్వాత రిపోర్ట్ చేసే రిపోర్టరే అని అతడి గురించి ఇంతకాలం అనుకున్నాడు. అవసరమైతే పరిశోధన లోనూ రిపోర్టర్లు కీలకం కాగలరని ప్రూవ్ చేసాడు" మనస్పూర్తిగా అనుకున్నాడు సిద్దార్థ.

"అంత పెద్దమనిషి ఫణిభూషణరావును ఢీ కొట్టడానికి ఇండియాకి వచ్చిందా?" అడిగాడు మరిన్ని విషయాలు తెలుసుకోవాలనే ఆకాంక్షతో.

"ఔను… ఇందాక చెప్పినట్లు జెస్సికా ఫణిభూషణరావు మరో కూతురు. వ్యాపార లావాదేవీల కారణంగా ఆయన గారు తరచూ ఎబ్రాడ్ వెళ్తుంటాడు కదా! అలాంటి సందర్భాల్లో పాతిక సంవత్సరాల క్రితం మంచు కురిసిన వేళలో ఓ రాత్రి అక్కడి ఎన్ ఆర్ ఐ మహిళతో కమిటయ్యాడు. ఆ తర్వాత తర్వాత… ఆమెతో సంబంధం కొంతకాలం వరకూ కొనసాగుతూ వచ్చింది. ఎప్పుడైతే ఆమె జెస్సికాకు జన్మనిచ్చిందో… అప్పట్నుంచి ఆమెను దూరంగా పెడుతూవచ్చాడు. ఇంత కాలానికి జెస్సికా తన తండ్రిని వెతుక్కుంటూ వచ్చింది. తనకు జన్మనిచ్చిన తండ్రనని సమాజం ముందు అంగీకరించమంటూ జెస్సికా ఒత్తిడి చేస్తోంది. ఫణిభూషణరావు ఆ ఒత్తిడికి లొంగడం లేదు… అందుకే, ఆమెను ఈ లోకం నుంచే తప్పించాలని కుట్రపన్నాడు. అందులో భాగంగానే ఆమె అడ్రస్ కోసం నిన్ను ఆశ్రయించాడు" చెప్పాడు తేజ. తను కల్పిస్తూ చెప్తున్న కథయినా లాజిక్ మిస్సవకుండా చెప్తున్నాడతడు.


"అద్సరే… ఫణిభూషణరావుపై ఒత్తిడి తేవడానికి జెస్సికా ఆయన్ని కలిసే ఉంటుంది కదా! అలాంటప్పుడు ఆమెని దూరం నుంచే చూసానని మనకెలా చెప్పాడు?" సిద్దార్థ అడిగాడు.

"ఔను కదూ! ఆ డౌట్ ఇంకా నీకెందుకు రాలేదా? అని ఆశ్చర్యపడుతున్నాను. మొదట్లో సిటీకి రాగానే ఓసారి గెస్ట్‌హౌస్‌లో ఫణిభూషణరావుని కలిసింది. తనిక్కడికెందుకు వచ్చింది… ఎక్కడ బస చేసిందో చెప్తూ తన డిమాండ్‌ని అతడి ముందు పెట్టింది. ఎక్కడో ఎబ్రాడ్‌లో ఎవరికీ తెలీకుండా సాగించిన రహస్య ప్రేమాయణం ఈమె రాకతో ఇక్కడ ఇండియాలో బట్టబయలవుతోందని తెలిసి పరువు కోసం పాకులాడే ఫణిభూషణరావు కస్సుమన్నాడు. కాదు పొమ్మన్నాడు. అయితే, తను అనాథ కాదని, తనకూ ఓ తండ్రి ఉన్నాడని… అలా చెప్తే సరిపోతుందని ఆమె అభ్యర్ధించింది. ఆస్తికి వారసురాలిగా తాను రాలేదని, కేవలం ఓ తండ్రికి కూతురుగా తాను వచ్చానని వివరించింది. అయినా, ఫణిభూషణరావు మనసు కరగలేదు. ఆ తర్వాత ఆమె తనున్న బసకి వచ్చేసింది. ఓ రాత్రివేళ అక్కడే ఆమెపై దాడి జరిగింది. చుట్టుపక్కల వాళ్లు సకాలంలో స్పందించ బట్టీ ఆమె బతికి బట్టకట్టింది. ఇండియాలో తనకెవరూ

శత్రువులు లేరు... మిత్రులు లేరు. అందువల్ల తనపై జరిగిన దాడికి కారకులెవరో ఆమెకు బాగా తెలుసు. వెంటనే, వ్యూహం మార్చి తన బస కూడా మార్చి ఫణిభూషణరావుని నయానభయాన ఒప్పించేందుకు కూడా ప్రయత్నిస్తోంది. అలాంటి ప్రయత్నాల్లో భాగంగానే ఆమె డిఎన్ఎ పరీక్షలకు కూడా సన్నద్ధమవుతోందని తెలిసింది. అందువల్లే... ఆమెపై పగపెంచుకున్న ఫణిభూషణరావు ఆమెని ఈ లోకంలోనే లేకుండా చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు'' చెప్పాడు తేజ.

''అన్నీ బాగానే ఉన్నాయి. కానీ, జెస్సికాకు ప్రతిమ పోలికలెందుకు వచ్చాయో?''

''అదే సృష్టి రహస్యం. ఎన్నో అద్భుతాలు చేసే సృష్టి ఈ వైచిత్రాన్ని కూడా సృష్టించింది. ఓ రకంగా చూస్తే జెస్సికా ప్రతిమ పోలికల్లో ఉండడమే ఆమెకు ప్లస్ పాయింట్. ఎందుకంటే, ప్రతిమ ఫణిభూషణరావు కూతురన్న సంగతి యావత్ సమాజానికి తెలుసు. బలమైన సాక్ష్యాల కోసం ఆమె డీఎన్ఏ పరీక్షలంటూ హడావుడి చేస్తోంది. అలాగే, ఫణిభూషణరావును ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ల తాగించాలనే ఉద్దేశ్యం లోనే ఈ వ్యూహం పన్నింది. అయితే, ప్రతిమ పోలికల్తో ఉన్న జెస్సికా కూడా ఫణిభూషణరావు కూతురంటే వాళ్ల గురించి తెలిసిన ప్రతి ఒక్కరూ ఇట్టే నమ్మేస్తారు. ఇక, కోర్టు కూడా నమ్మి తీరుతుంది. అందుకే, కోర్టు మెట్లెక్కక ముందే ఆమెని పాడెక్కించాలని చూస్తున్నాడు ఫణిభూషణరావు'' చెప్పాడు తేజ.



జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45 లోకి సిద్దార్ధ కారు ప్రవేశించింది.  విశాలమైన ఆ రహదారికిరు పక్కలా అంబరచుంబిత భవంతులు అందంగా, ఆకర్షణీయంగా ఉన్నాయి. జన సంచారం అంతగా లేని ఆ పరిసరాల్లోని శబ్దం తాండవిస్తోంది.

“జెస్సికా గురించి సంపూర్ణంగా తెలుసుకున్నావ్ కదా! ఆమె ఉన్న స్ట్రీట్ లోకి వచ్చేసాం. ఇప్పుడు నీకో సింపుల్ క్వశ్చన్. అన్నీ తెలిసిన నువ్వు చిటికెలో ఆన్సరిస్తావనుకో. అయినా, ఎందుకో అడగాలనే క్యూరియాసిటీతో అడుగుతున్నా. ఈ చుట్టూ కనిపించే భవంతుల్లో తన రెసిడెన్సీ ఏదో చెప్పు” సవాల్ విసిరాడు సిద్దార్ధ.

“అంటే... నన్ను అనుమానిస్తున్నావా?” అడిగాడు తేజ.

“నోనో! అనుమానం కాదు. ఆసక్తి అంతే. తన గురించి ఆరా తీసే సందర్భంలో ఎన్నో సార్లు నువ్విక్కడికి వచ్చే ఉంటావు కదా! అందుకే... ఆమె చిరునామానీకుచిరపరిచితమేననిఅడిగా”అంటూ కారును చాలా స్లోగా డ్రైవ్ చేస్తున్నాడు సిద్దార్థ.

“అయితే, ఇంతసేపూ నే చెప్పిన విషయాలేవీ నువ్వు నమ్మలేదన్న మాట. డిటెక్టివ్ బుద్ధి చూపించుకున్నావ్” అలకబూనాడు తేజ.

“నమ్మాను కాబట్టే హుటాహుటిన బయల్దేరి ఇంత దూరం వచ్చాం. ఫణిభూషణరావు ద్వారా ఆమెకి ఏం జరక్కూడదనే భావనతోనే ఈ రిస్క్ తీసుకున్నాం. ఇక్కడి దాకా వచ్చాక ఆమె ఇల్లు నువ్వే చూపించాలని నా సరదా. అంతే”అన్నాడు విండో లోంచి బయటకు చూపు సారిస్తూసిద్దార్థ.

“స్టాప్...స్టాప్! జెస్సికా ఇల్లు దాటి వచ్చేసాం” అని అరిచాడు తేజ.

“ఔనా...?” అన్నాడు సిద్దార్థ.

“మరి ఆ సంగతి చెప్పవేం. ఎక్కడ తన ఇల్లు?” అన్నాడు బ్రేక్ వేస్తూ.

“కారును బ్యాక్ చేయి...” సూచించాడు తేజ. సిద్దార్థ హారన్ మోగిస్తూకారును వెనక్కి డ్రైవ్ చేస్తున్నాడు. ఓ భవంతి దగ్గరకొచ్చాక తేజా అన్నాడు` “ ఈ లెఫ్ట్ సైడ్‌లోని బిల్డింగ్ లోనే జెస్సికా ఉంటోంది”

“కరెక్ట్‌గానే చెప్పావ్... నేను నీ మాటల్ని కంప్లీట్‌గా నమ్ముతున్నాను. నువ్వన్నట్టు జెస్సికా ఫణిభూషణరావు కూతురే” అంటూ కారు ఓ పక్కకి తీసి ఆపాడు సిద్దార్థ. వెంటనే కారు నుంచి దిగిన తేజని అంతకు ముందే అక్కడికి వచ్చిన యాంకర్ వరలక్ష్మి విష్ చేసింది.

“సర్! ఇందాకా మీరిచ్చిన ఫోన్ మెసేజ్ ఆధారంగానే పంజాగుట్ట నాగార్జున సర్కిల్ దగ్గర ఆమె కోసం వెయిట్ చేసాను. హాఫెనవర్ తర్వాత ఆమె కారులో వెళ్తూ కనిపించింది. వెంటనే నా స్కూటీతో వెంటాడాను. ఇప్పుడే మీకు మెసేజ్ ఇద్దామనుకుంటుండగా మీరే వచ్చారు” చెప్తోంది.

“ఓకే... ఓకే! ఇక్కడ ఇంకేం మాట్లాడకు” అంటూ సైగ చేసాడు తేజ. ఇంతలో కారును కాస్త దూరంగా ఆపిన సిద్దార్థ వారిద్దరినీ చేరుకున్నాడు.

“మీట్ మిస్టర్ సిద్దార్థ. సిటీలో ఫేమస్ డిటెక్టివ్. జెస్సికా కేసులో మనకు సాయపడుతోంది ఈయనే..” అంటూ సిద్దార్థ వైపు తిరిగిన తేజ ` “బహుశా ఈమెను మీకు ప్రత్యేకించి పరిచయం చేయనవసరం లేదనుకుంటున్నాను” అన్నాడు.

“భలే వారు సర్! నేను...” అంటూ వరలక్ష్మి తనను తాను పరిచయం చేసుకోబోతుండగా ` “యాంకర్ వరలక్ష్మి. మా ఫ్రెండ్ తేజ్ న్ క్రయిం బులెటెన్ ని ఇన్నాళ్లు సమర్ధవంతంగా నిర్వహిస్తోంది మీరే కదా! తరచూ ఆ ప్రోగ్రామ్ లో స్క్రీన్ పై మిమ్మల్ని చూస్తుంటాను. ఇవాళ మిమ్మల్ని కలవడం నిజంగా సంతోషంగా ఉంది” అన్నాడు అభినందనగా కరచాలనం చేసేందుకు ఓ చేతిని ముందుకు చాపుతూ. వరలక్ష్మి కూడా అతడి చేతిని అందుకుని షేక్ హ్యాండ్ ఇస్తూ ` “ఆ ప్రోగ్రామ్ కి రెస్పాన్స్ బాగా వస్తోంది” అంది.

“ఔను...నా ఎక్స్ పీరియన్స్ తో ఓ మాట చెప్పనా?” అడిగాడు సిద్దార్థ.

“చెప్పండి” అంది వరలక్ష్మి.

“సెక్స్, క్రైం ... ఈ రెండు అంశాలను బేస్ చేసుకుని నిర్వహించే ఏ ప్రోగ్రామ్ కైనా వ్యూయర్స్ అట్రాక్ట్ అవుతారు. సెక్స్ ప్రతి ఒక్కర్నీ అలరించేది. అలాగే, క్రైం ప్రతి ఒక్కర్నీ ఆకర్షిస్తుంది. ఎప్పుడేం జరుగుతుందోననే ఉత్కంఠే ప్రోగ్రామ్ ని సక్సెస్ తీరాలకు చేరుస్తుంది” అన్నాడు.

‘మీ విశ్లేషణ బాగుంది” అంది వరలక్ష్మి.

‘‘అన్నట్లు.. ఇక్కడికి వస్తామని మా ఇద్దరికే తెలీదు. ఆశ్చర్యంగా మీరూ ప్రత్యక్షమయ్యారు. నాకు తెలీక అడుగుతాను. మీ ఇద్దరి మధ్యా టెలిపతీ ఏమైనా వర్కవుటవుతోందా?’’ నవ్వుతూ అన్నాడు సిద్దార్ధ.

‘‘టెలిపతా...? అదేం లేదు. ఈ కేసులో తనూ కోపరేట్ చేస్తోంది....’’ సమాధానమిచ్చాడు తేజ.

‘‘అయినా... మీ ఇద్దరి మైండ్ ఒకేలా ఆలోచిస్తున్నాయంటే సమథింగ్ స్పెషల్’’ అన్నాడు సిద్దార్ధ.

‘‘సో...వరలక్ష్మి. మీరు ఆఫీసుకెళ్లండి. నేనిక్కడి విషయాలు ఆరా తీసి వస్తాను’’ అన్నాడు తేజ.

‘‘అలాగే సర్! సిద్దార్ధగారూ వస్తానండి’’ ఇద్దరి దగ్గరా సెలవు పుచ్చుకుంది వరలక్ష్మి.

‘‘అనూహ్యంగా వరలక్ష్మి ఎదురై క్రైసిస్ నుంచి తనని తప్పించింది. నిజానికి జెస్సికా నివాసమెక్కడో తనకు తెలిసే తెలీదు. ఆమె గురించి అన్నీ తెలిసినట్లు నోటి కొచ్చిన కోతలుకోసేస్తూ ఉంటే ఆమె గురించి ఆరా తీసిన సిద్దార్ధ ఒక్కో సీక్రెట్‌ని బయటపెడుతున్నాడు. అయితే, ఫణిభూషణరావు, జెస్సికా విషయంలో తను చెప్పినవన్నీ అబద్దాలే అని తెలిసిన తర్వాత సిద్దార్ధ ఏ రకంగా రియాక్టవుతాడో?’’ పైకి కనిపించకుండా మనసు లోనే ఆందోళనపడుతున్నాడు తేజ. అంతలో నేతనని తాను సంభాళించుకుంటూ ఓ విషయంలో వివరాలు తెలుసుకోవాలంటే సామ దాన భేద దండోపాయాలు తప్పనిసరి. కించిత్ కౌటిల్యం, కాస్తం చాణక్యం అమలుచేసైనా అసలు సంగతి రాబట్టుకోవాలి. అవసర సమయాల్లో అబద్దాలు చెప్పడం కూడా నిజాయితీయే... అనుకున్నాడతడు.

‘‘ఇంతకీ ఇక్కడేం జరగబోతున్న దాఖలాలు లేవే?’’ అన్నాడు సిద్దార్ధ.

‘‘తుఫాను ముందు ప్రశాంతత ఇలాగే ఉంటుంది’’ అన్నాడు తేజ తనని ఇంకా నమ్మిస్తూ.

‘‘కాసేపు ఇక్కడే మనం ఉందాం. ఏం జరగబోతోందో ఫస్ట్ ఇన్ఫర్మేషన్ మనకే తెలుస్తుంది’’ అన్నాడు మళ్లీ. ఇద్దరూ పిచ్చాపాటి  ట్లాడుకుంటూ రోడ్ నంబర్ పార్టీ ఫైవ్‌ని ఆ చివర్నుంచి ఈ చివరి వరకూ

ఈదేస్తున్నారు.  అలా ఒకసారి కాదు వరుసగా నాలుగు సార్లు అట్నుంచి ఇటూ, ఇట్నుంచి అటూ తిరిగారు. రాజకీయాలై పోయాయి. సినిమా కబుర్లు అయిపోయాయి. అక్కడికి వచ్చి రెండు గంటల పైనే గడిచింది.

జెస్సికా నివాసముంటున్న భవంతి నిశ్శబ్దంగా ఉంది. అసలు తను ఇంట్లో ఉందో.. లేదో?  అనుమానం వచ్చిందిద్దరికీ.


''ఊహూ! ఫణి భూషణరావు వ్యూహం వేరే ఉందేమో?'' అనుకుంటున్నాడు సిద్దార్థ.

''జెస్సికాతో ఏ అవసరం లేకపోతే ఆమె కోసం ఫణిభూషణరావు అంతలా ఎందుకు అర్రులు చాస్తాడు? అయితే, తను చెప్పిన కథలో నిజం ఉన్నా లేకున్నా ఇక్కడికి తప్పకుండా వచ్చి తీరుతాడు. ఎందుకంటేజెస్సికానుకలవాలికాబట్టి. అలా కలవడం కోసమే కదా... ప్రైవేట్ డిటెక్టివ్ చేత రహస్యంగా ఆమె ఉనికి గురించి తెలుసుకున్నాడు'' అనుకున్నాడు.

మరో అరగంట గడిచిపోయింది. సిద్దార్థకు ఓపిక నశించింది.

''ఇక్కడేం జరిగేట్టులేదు. మనం వెళదాం పద'' అన్నాడు కారు వైపు నడుస్తూ.

ఇక, తప్పనిసరి పరిస్థితిలో తేజ కూడా అతడ్ని అనుసరించాడు. ఇద్దరూ కార్లో కూచున్న తర్వాత సిద్దార్థ కారు స్టార్ట్ చేయబోతుండగా ఆ రోడ్డుకి ఓ కారు ప్రవేశించింది.  ఆ కారును ఆసక్తిగా చూసారిద్దరూ.



.“బహుశా...ఆ కారు ఫణి భూషణ రావుకి చెందిన కారేమో?” ఇద్దరిలో ఓ అనుమానం. ఆ అనుమానం నిజమన్నట్లుగానే ఆ కారు జెస్సికా ఇంటి ముందు ఆగింది. అందులోంచి ఇద్దరు వ్యక్తులు దిగారు. చూడ్డానికి కరడు కట్టిన రౌడీల్లా ఉన్నారు. దురుసుగా గేటు తెరచి, దూకుడుగా ఇంట్లోకి జొరపడ్డారు. ఆ ఇంట్లో జెస్సికా ఒక్కర్తే ఉందా? వేరే వారెవరైనా తోడుగా ఉన్నారా ? లోనికి దూసుకు వెళ్లిన ఈ ఇద్దరు రౌడీ ఫెలోస్ ఏం చేయ బోతున్నారు? ఈ సందేహమే ఇటు సిద్దార్ధకి, అటు తేజాకి కలిగింది.

“సిద్దార్ధను నమ్మించడానికి అల్లిన కట్టు కథ కాస్తా నిజం కాబోతోందా? మొత్తానికి ఏదో జరగ బోతోంది”అనుకున్నాడు తేజ. ఒకట్రెండు సార్లు కారు స్టార్ట్ చేసినట్లు పెద్ద బిల్డప్పే ఇచ్చాడు సిద్దార్ధ. తర్వాత విసురుగా వెహికిల్ లోంచి దిగి బానెట్ తెరిచి రిపేర్ చేస్తున్నట్లు నటించ సాగాడు. సిద్దార్ధ ఎత్తుగడను తేజ అర్ధం చేసుకున్నాడు. అయితే, తను మాత్రం బయటకు రాకుండా కార్లోనే కూర్చుని డైలీ చదువుతున్నట్లు ఫోజు కొడుతూ బిల్డింగ్ లోపల స్పష్టాస్పష్టంగా కదలాడుతున్న నీడల్ని గమనిస్తున్నాడు. కొద్ది క్షణాల తర్వాత ఆ ఇంట్లోంచి అరుపులు, కేకలు వినిపించసాగాయి. ఒక్క

ఊదుటున సిద్దార్థ ముందుకు కదలబోయి అంతలోనే ఆగాడు.

"ఏం...?" కళ్లల్లోనే ప్రశ్నించాడు తేజ.

"మన జోక్యం ఇప్పుడే వద్దు. అసలు నిందితులు తప్పించుకుంటారు"అతడికి మాత్రమే వినిపించేలా నెమ్మదిగా చెప్పాడు సిద్దార్థ.

"ఔను...అదీ నిజమే! జెస్సికా ఇంటికి వచ్చింది రౌడీ ఫెలోస్. వీళ్లని ప్రయోగించిన సూత్రధారి తెర వెనుకే ఉండి పోయాడు. అతడ్ని పట్టుకుంటేనే కానీ అసలు నిజాలు వెలుగులోకి రావు"అనుకున్నాడు తేజ. సిద్దార్థ కారును బాగు చేస్తూనే ఉన్నాడు. తేజ డైలీ చదువుతూనే ఉన్నాడు. లోనుంచి అరుపులు వినిపిస్తూనే ఉన్నాయి. కాసేపటి తర్వాత లోనికి వెళ్లిన ఇద్దరు దుండగులు జెస్సికాను ఇంచుమించు మోసుకొస్తున్నట్లు బలవంతంగా బయటకి తీసుకొచ్చారు. ఆ వెంటనే భవంతి ముందు ఆపి ఉంచిన కార్లోకి ఆ అమ్మాయిని గట్టిగా నెట్టడమే తరువాయి ఆ ఇద్దరూ కార్లోకి వెళ్లి డోర్ వేసుకున్నారు. ఆ తర్వాత మెరుపు వేగంతో కారు స్టార్టయి బాణంలా ముందుకు దూసుకు వెళ్లింది.

"సిద్దార్థా..హరియప్! ఆ అమ్మాయిని కిడ్నాప్ చేసారు"అరిచాడు తేజ. సిద్దార్థ కూడా అలర్టయి ఒక్క ఊదుటున డ్రైవింగ్ సీట్లో కూలబడి కారు స్టార్ట్ చేసి నేలకు తగిలేలా యాక్సిలేటర్‌ని బలంగా తన్నాడు. అప్పటికే దుండగుల కారు ఆ స్ట్రీట్ దాటి పోయింది.

"ఓ గాడ్! అనుకున్నట్లే జరిగింది"అన్నాడు తేజ. ముందు దుండగుల కారు...వెనుక అంతే వేగంతో ఆ కారును వెంటాడుతూ సిద్దార్థ కారు.  సిటీలోని ట్రాఫిక్ పంజరాల్ని ఛేదించుకుంటూ రెండు కార్లు పరిగెడుతున్నాయి. ఓ అమ్మాయి కిడ్నాపై ఆపదలో ఉందని తెలిని జనం ఉరుకుల పరుగుల జీవనంలో పడి తల మునకలవుతోంది. నిజానికి, నగర దృశ్యం అంతే! ఎవరి గోల వారిదే.

సిద్దార్థ సెల్ ఫోన్ రింగైంది. జెట్ స్పీడ్ తో పరుగులు తీస్తున్న ముందు కారు నే టార్గెట్ చేస్తూ డ్రైవ్ చేస్తున్న సిద్దార్థ ఎడం చేత్తో అలవోకగా ఫోన్ ఎత్తి 'హలో ! ' అన్నాడు.

“హలో! నేను జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ సి ఐ సుకుమార్ ని ”

“సుకుమార్ గారూ! బాగున్నారా?” అడిగాడు సిద్దార్థ.

“ఏం బాగో ? రోజు రోజుకీ పెచ్చరిల్లిపోతున్న నేరాలు, ఘోరాల్లోనే జీవితం అయి పోతోంది”

“ఔనంతే! మనం ఎంచుకున్న ప్రొఫెషన్ మనల్ని శాసిస్తోంది. సొసైటీ కళ్లుకప్పి మోసం చేస్తున్న దొరల్లాంటి దొంగల్ని చేజ్ చేయడంలో చెప్పలేనంత థ్రిల్ ఉంది కదూ ”సిద్దార్థ కౌంటరిస్తుంటే తేజ ఆశ్చర్యంగా చూస్తూ అన్నాడు`“జరుగుతున్న సీన్ కి మీ ఇద్దరి కాన్వర్సేషన్ కి అస్సలు సింక్ అవడం లేదు ”

“కరెక్ట్! అన్నట్లు సుకుమార్ గారూ! మీరు ఎందుకు ఫోన్ చేసారో తెలుసుకోవచ్చా?”

“మీరే కదా! పోలీస్ సాయం కావాలంటూ మా కమిషనరేట్ కి ఫోన్ చేసారు. విషయమేమిటా? అని నేను మీకు ఫోన్ చేస్తున్నాను”

“కమిషనర్ గారు మీకు అస్సైన్ చేసారా? ఈ సమయంలో మీ సాయం మాకెంతో అవసరం”

“ఇంతకీ మీరేం చేస్తున్నారు? ఎక్కడ ఉన్నారు?” అడిగాడు సుకుమార్.

“ఓ ఇంపార్టెంట్ కేసులో కొంత మంది చేజ్ చేస్తూ ఇప్పుడే పటాన్ చెరు దాటి ముంబై హైవే కొచ్చాం. మీరూ మీ సైన్యంతో రంగంలోకి దూకితే బాగుంటుంది”

“ఓకే…అలాగే! ఇప్పుడే ఈ క్షణమే కార్య క్షేత్రంలోకి దూకుతాం. మధ్య మధ్యలో మీరెక్కడున్నారో చిన్న మెసేజ్ పెట్టండి.

మాకు రావాల్సిన దారి తెలుస్తుంది'' రిక్వెస్ట్ చేసాడతడు.

''ఓ...అలాగే''అన్నాడు సిద్దార్థ.

ఇంతలో ముందు వెళ్తున్న కారు ఒక్క సారి సడన్ బ్రేక్ వేసి ఆగింది.

''మనం ఫాలో అవుతున్నామని వాళ్లకి డౌటొచ్చిందంటావా?'' అడిగాడు తేజ.

''కచ్చితంగా వచ్చే ఉంటుంది. తప్పు చేస్తున్న వాడు తను దొరక్కుండా ఉండేందుకు సవాలక్ష జాగ్రత్తలు తీసుకుంటుంటాడు. రోడ్ నంబర్ ఫార్టీ ఫైవ్ లో వాళ్ల కారు స్టార్టయి ఇక్కడికొచ్చేంత వరకూ ఎన్నో వెహికల్స్ దాటినా...వాళ్లని ఫాలో అవుతోంది మాత్రం మన వెహికిలే. ఆ విషయం తెలుసుకోవడానికి తెలివైన వాళ్లే కానక్కర్లేదు. వ్యూ మిర్రర్ లోంచి చూస్తే చాలు''

''అందుకే...ఆ కారు ఆగిందంటావా?''

''అయి ఉండొచ్చు. ఎందుకైనా మంచిది. మనం మన కారును కాస్త పక్కకి ఆపితే బాగుంటుంది'' అంటూ సైడ్ తీసుకుని బ్రేక్ వేసి కారు ఆపాడు సిద్దార్థ.

ముందు ఆగిన కార్ లోంచి ఇద్దరు వ్యక్తులు దిగారు. విశాలమైన రోడ్డును ఆ చివర్నుంచి ఈ చివరి వరకూ చూపుల్తో ఓ సారి కొలిచారు. ఆ తర్వాత రోడ్డు దిగారు.

''వాళ్లెందుకు ఆగారో అర్ధమైంది'' అన్నాడు తేజ.

''వెధవలకి లఘు శంక' 'నవ్వాడు సిద్దార్థ. అయిదు నిముషాలైనా వాళ్లు కారు స్టార్ట్ చేయలేదు. ఓ వ్యక్తి మాత్రం సెల్ లో ఎవరితోనో మాట్లాడుతూ కారు చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నాడు.

‘‘బహుశా...కిడ్నాప్ చేసిన అమ్మాయిని ఎక్కడికి తీసుకెళ్లాలో...అనే విషయమ్మై సందిగ్ధత నెలకొని ఉంటుంది. అందుకే, ఇన్‌స్ట్రక్షన్స్ కోసం వెయిట్ చేస్తున్నట్లున్నారు’’చెప్పాడు తేజ.

‘‘పక్కా ప్లాన్ లేకుండా కిడ్నాప్ చేస్తారనుకోను. కాకపోతే...ఎందుకో కారాపారు. ఎవరి రాక కోసమో ఎదురు చూస్తున్నట్లున్నారు’ ’అన్నాడు సిద్దార్థ. సిద్దార్థ వాక్యం పూర్తయిందో లేదో...ముందు కారు కదిలింది.

‘‘కమాన్...ఛేజ్’’అన్నాడు తేజ. సిద్దార్థ కారు యాక్సిలేటర్ ని బలంగా నొక్కాడు. వాళ్లనే ఫాలో అవుతున్నట్లు అనుమానం రాకుండా నెమ్మదిగా కారు నడుపుతున్నాడతడు. ఒక్క ఊదుటున వేగంగా వెళ్లి ముందు కారును ఓవర్ టేక్ చేయడం లేదు. అలాగనీ...బాగా స్లోగా నడపడం లేదు. కను చూపు వలయం నుంచి దుండగుల కారు తప్పి పోకుండా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాడు.

ఇంతలో సడన్‌గా ముందు వెళుతున్న ఆ కారు హైవే నుంచి కిందికి దిగి పొలాల మధ్య సన్నటి ఎర్రటి రాదారిని ఎంచుకుంది. అంటే...అక్కడెక్కడో దుండగుల రహస్య స్థావరం ఉందన్న మాట...సిద్దార్థ అనుకున్నాడు.



పది నిముషాల ప్రయాణం తర్వాత పాడుపడిన ఓ బంగ్లా ఆవరణలోకి దుండగుల కారు వెళ్ళింది. అయితే, సిద్దార్ధ మాత్రం తన కారును ఫర్లాంగు దూరంలోనే ఆపేసాడు. తేజా, సిద్దార్ధ కార్లోంచి దిగారు. లోపలేం జరుగుతుందో తెలుసుకోవాలనే ఆత్రుత్ర ఇద్దరిలోనూ ఉంది. ఆ ఇద్దరూ ఎవరికీ కనిపించకుండా నెమ్మదిగా లోనికి నడిచారు. ఆవరణలో ఏ ఒక్కరూ కనిపించలేదు. పరిసరాల్ని సునిశితంగా పరిశీలిస్తూ అడుగుల సవ్వడి కాకుండా జాగ్రత్తపడుతూ ముందుకు సాగారు. లోపల ఓ గదిలో జెస్సికాను కట్టిపడేసారు.

“నన్నెందుకు కిడ్నాప్ చేసారు? మీకేం కావాలి? నన్నొదిలి పెట్టండి. ఒకవేళ వదిలిపెట్టలేదో... బయటకొచ్చాక మీ అంతుచూస్తాను” అరుస్తోందామె.  ఆమె చుట్టూ చేరిన దుండగులు ఎగతాళిగా నవ్వుకుంటున్నారు.

‘‘ఆ అమ్మాయి పరిస్థితి చూస్తే దారుణంగా ఉంది. ఏం చేద్దాం?’’ అడిగాడు తేజ.

‘‘ఇప్పటికిప్పుడు ఏం చేయలేం. కారణం... ఏం చేసినా ప్రధాన నిందితుడు తప్పించుకుపోతాడు. మన టార్గెట్ ఫణిభూషణరావే. తెరవెనుక ఉన్న ఆ వ్యక్తిని బయటకి తీసుకొస్తే అసలు నిజాలు తెలుస్తాయి. అంత వరకూ మనం ఆగాల్సిందే’’

తను కల్పించి చెప్పిన కథ కళ్లెదురుగా జరుగుతుంటే అంతులేని ఆశ్చర్యానికి లోనవుతున్నాడు తేజ. ప్రతిమలా కనిపించే ఓ అమ్మాయి రహస్యం తెలుసుకోవాలనే ఆ అమ్మాయి ప్రమాదంలో ఉందని అడ్డం కోతలు కోసాడు. తీరా... అదే నిజమనిపించేలా వరుస సంఘటనలు సాగుతున్నాయి. అంటే... జరుగబోయే తదుపరి కథలో ఫణిభూషణరావు ఎంట్రీ తప్పనిసరిగా ఉంటుంది. ఇదే రహస్య స్థావరానికి అతడూ వచ్చి... ఈ కథకో క్లైమాక్స్ ఇచ్చి తీరుతాడు. దాంతో పాటు ఇన్నాళ్లూ మిస్టరీగా మారిన ప్రతిమ డెత్ సీక్రెట్ కూడా వెలుగుచూస్తుంది. పోలీసులు ఛేదించలేని ఓ కేసు రహస్యం క్రయిం రిపోర్టర్‌గా తను ఛేదిస్తున్నాడు... సిద్దార్థ చూడకుండా తన భుజాన్ని తనే చరచుకుని ‘శభాష్...’’ అనుకున్నాడు తేజ.

ఇంతలో... బయట అలికిడైంది. ఏదో వెహికిల్ వచ్చిన చప్పుడది. దుండగుల్లో కదలిక మొదలైంది. అందులోంచి ఒక్కడు ఆదరాబాదరాగా బయటకి కదిలాడు. ఓ అయిదు నిముషాల తర్వాత వాడితో పాటు ఫణి భూషణరావు కూడా లోనికి ప్రవేశించాడు. పాడుపడిన ఆ బంగ్లాలోపల విశాలమైన ఆ గదిలో ఉన్న జెస్సికా దగ్గరికి వచ్చాడతడు.

‘‘మీరు చెప్పినట్లే అంతా జరిగింది’’ అన్నాడొకడు.

‘‘ఇలాగే జరగాలని నేను కోరుకోలేదు. కానీ... జరక్క తప్పలేదు. చేసుకున్న ఖర్మ అంటారు కదా!’’ అన్నాడు ఫణిభూషణరావు. తర్వాత నెమ్మదిగా జెస్సిక దగ్గరగా నిల్చుని... ‘‘ఏం సాధించావ్? చావుకి చాలా దగ్గరగా వచ్చావ్. నన్ను కలిసిన మొదటి రోజునే నిన్ను హెచ్చరించాను. కదిలిస్తే కాలనాగునవుతానని చెప్పాను. అయినా, మాట వినకుండా ఇంత దూరం తెచ్చుకున్నావ్’’ కోపంగా అన్నాడు.

‘‘ఇంత దూరమే కాదు... ఎంత దూరమైనా వెళ్తా, నీ మెడలు వంచి నిజం కక్కిస్తా. నేనూ నీ రక్తం పంచుకుని పుట్టిన దాన్నే. నీకున్న మొండితనం, తెగువనాలోనూ పుష్కలంగా ఉన్నాయి. నిన్ను కలిసిన మొదటి రోజునే చెప్పాను. చేసిన తప్పుకి లెంపలువాయించుకుని నీ కూతురిగా అంగీకరించమని. వినలేదు...’’ అంది జెస్సికా.

“ఎవరికీ తెలీకుండా ఎబ్రాడ్‌లో ఎక్కడో కక్కుర్తిపడ్డందుకు ఈ లోకం లోకి వచ్చిన నువ్వు నన్ను బెదిరిస్తావా? నిన్ను చంపుతానేమో కానీ... కూతురిగా అంగీకరించేది లేదు. ఆ సంగతి ఎన్నిసార్లు స్పష్టం చేసినా వినలేదు”

“నీ ఆస్తికోసమో... పేరు ప్రతిష్ఠల కోసమో నీ జీవితంలోకి కూతురిగా రావాలనుకోవడంలేదు. నాదీ గౌరవ ప్రదమైన పుట్టుకే అని లోకానికి తెలియజేసేందుకే ఈ నా ప్రయత్నం. మా అమ్మ ఏ తప్పుచేయలేదని... జీవితంలో నీ ఒక్కడితోనే గడిపిందని... తను వెలయాలు కాదని, ఇల్లాలేనని అందరికీ చెప్పాలనే నా తపన, తహ తహ. ఏం... నన్ను నీ కూతురిగా ఒప్పుకుంటే నీకొచ్చే నష్టం ఏంటి?”

“పరువు. నిన్ను నా కూతురిగా ఒప్పుకుంటే నా పరువుకి నష్టం వాటిల్లుతుంది. ఇన్నాళ్ళూ ఎంతో గౌరవంగా తిరిగిన ఇక్కడ నేను నీ వల్ల తలెత్తి తిరగలేని పరిస్థితి వస్తుంది. తట్టుకోలేను. నాకో రహస్య జీవితం ఉందని... ఆ జీవితంలో నువ్వూ ఉన్నావని ఎప్పుడో మరిచిపోయాను. కానీ, నువ్వొచ్చి గుర్తుచేసావు”

“ఔను...గుర్తుచేసాను. ఎందుకంటే... మా అమ్మని, నన్నూ వంచించిన నిన్ను మరిచిపోతే కదా! పరువు కోసం ప్రాణాలు తీసే కసాయివని ఇప్పుడే తెలుస్తోంది నాకు. ప్రాణం పోయినా సరే... నాకు నువ్వెవరో ఈ లోకానికి చెప్పి మరీ చస్తాను”

“చావే... నీ నుదుట రాసుంటే అంతకంటే నువ్వేం చేస్తావ్. నీకో సంగతి తెలుసా? నా పరువు కోసం నా కన్న కూతురు ప్రాణాలే తీసిన వాడిని. అదీ నీ లాగే ప్రేమ... ప్రేమ అంటూ పూటకు ఠికాణా లేని వాడి చుట్టూ తిరిగింది. వద్దని వారించాను. మన స్టేటస్ కి తగ్గవాడితో నీ పెళ్ళి జరిపిస్తానని చెప్పాను. వినలేదు. అంతే... ఓ రోజు ఎవరికీ తెలీకుండా మా ఆఫీసు ఏడో అంతస్తునుంచి ఆమె నితో సేసి అనుమానాస్పద మృతిగా చిత్రీకరించాను. ఇప్పటికీ ఆమెది హత్యో, ఆత్మహత్యో ఈ లోకానికి తెలీదు. నా పరువుకి భంగం వాటిల్లితే కన్న కూతురినైనా ఉపేక్షించని వాడిని... ఎక్కడో నాకున్న కూతురినంటూ వచ్చిన నిన్ను ఉపేక్షిస్తానని ఎలా అనుకున్నావ్?” అంటున్నాడు ఫణిభూషణరావు.

“చూసావా! ఫణిభూషణరావు విశ్వరూపం” నెమ్మదిగా అన్నాడు తేజ. ఇంతలో సుకుమార్ కూడా తన టీంతో అక్కడికి చేరుకున్నాడు.

“ఇక, మనం ఉపేక్షిస్తే లాభం లేదు. జెస్సికా ప్రాణాలు దక్కవు. ఆ దుర్మార్గుడు అన్నంత పని చేస్తాడు” అన్నాడు సిద్దార్థ.

"ఇక, లాభం లేదు. ఎక్కడో న్యూయార్క్‌లో పుట్టిన అమ్మాయికి ఇక్కడ ఈ పాడుపడిన బంగ్లాలో నూకలు చెల్లినట్లున్నాయి. ఏ మాత్రం కరుణ, జాలి చూపించకుండా చంపేయండిరా!" అని గట్టిగా అరిచాడు ఫణిభూషణరావు. పరిస్థితి చేయి జారిపోతోందని అంచనా వేసిన సుకుమార్ తన టీంని అలర్ట్ చేసి హుటా హుటిన రంగంలోకి దిగాడు`"ఫణిభూషణరావూ! ఇక, నీ ఆటకట్టు" అంటూ గట్టిగా అరిచి చెలరేగిపోయాడు. సుకుమార్ వెంట వచ్చిన పోలీసులు ఫణిభూషరావు చుట్టూ వలయంలా ఏర్పడ్డారు.

"ఇదేంటి ఇలా జరిగింది? హఠాత్తుగా పోలీసులు రావడం ఏంటి?" అమాయకంగా అన్నాడు ఫణిభూషణరావు.

"ఖర్మ కాలితే... ఇట్లాగే జరుగుతుంది.."కౌంటరేసాడు సుకుమార్.

"ఏ కథలోనైనా క్లయిమాక్స్‌లో రావడం పోలీసుల ఆనవాయితీ" అన్నాడు సిద్దార్థ జోక్ చేస్తూ.

"పోలీసులు వచ్చారంటే శుభం కార్డు పడ్డట్టే" అన్నాడు తేజ. ఆ తర్వాతి పరిణామాలు చకచకా జరిగిపోయాయి. ఇండస్ట్రియిలిస్ట్ ఫణిభూషణరావు అరెస్ట్ వార్తసంచలనం సృష్టించింది. జెస్సికా ఆయన మరో కూతురనే విషయం లోకానికి తెలిసిపోయింది. అలాగే, ప్రతిమ డెత్‌మిస్టరీ కూడా వీడిపోయింది. "పరువు హత్యలు సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయనీ...పరువు కోసం కన్న కూతుళ్లనూ చంపేస్తున్న కసాయి తండ్రులు నానాటికీ పెరిగిపోతున్నారని న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది.

"హ్యాట్సాఫ్ తేజా!" అభినందించాడు నరిసింహం.

"ఖాకీలు కనుగొనలేని ప్రతిమ డెత్‌మిస్టరీని ఛేదించావు. క్రయిం రిపోర్టర్‌గా నువ్వు పరిణతి సాధించావు. ఔనూ! ఫణిభూషణరావే హంతకుడని నువ్వెలా కనుగొన్నావ్?" ఆసక్తిగా అడిగాడతడు. ఆ సమయంలో సిద్దార్థ కూడా నరిసింహం చాంబర్‌లోనే ఉన్నాడు.

‘‘ఆ ఒక్కటీ అడక్కండి సార్’’అన్నాడు తేజ సిగ్గుపడుతూ.

‘‘ఇందులో సిగ్గు పడడానికేముంది? ఈ కేసులో ఫణిభూషణరావే నిందితుడని ఎవ్వరూ ఊహించలేదు. అయితే, నువ్వా కోణాన్ని పట్టుకుని పరిశోధించడంతోనే చిక్కుముడి వీడిరది. అంతేకాదు, ఫణిభూషణరావు ఆగ్రహానికి ప్రతిమలా జెస్సిక బలి కాకుండా కాకుండా ఓ నిండు ప్రాణాన్ని కాపాడగలిగావు’’అన్నాడు నరసింహం.

‘‘ఏదో... అలా జరిగిపోయింది. ఫణిభూషణరావు అభ్యర్ధన మేరకు సిద్దార్ధ జెస్సిక గురించి వివరాలు తెలుసుకుంటాడని నాకు తెలుసు. అతడి దగ్గర్నుంచి ఆ వివరాలు తెలుసుకోవడానికి నే నాడిన అబద్దాలే ఈ కేసులో నిజాలయ్యాయి. అంతకు మించి ఇందులో నా పరిశోధనంటూ ప్రత్యేకంగా ఏం లేదు’’ అన్నాడు తేజ నవ్వుతూ.

‘‘అంటే... నీ అబద్దాలతో నన్ను బకరా చేసావన్నమాట’’ సిద్దార్ధ సరదాగా కోపగించుకున్నాడు.

ఆ తర్వాత `‘‘పరిశోధనంటే అంతే. చీకట్లో నల్లపిల్లిని వెతకడం. ఆ పని నువ్వు బాగా చేసావ్’’ అభినందించాడు సిద్దార్ధ. ఆ తర్వాత రెండ్రోజులకే చానెల్ సిక్స్‌టీన్‌లో ‘నిఘా...’ పేరుతో సరికొత్త క్రయింబులెటెన్ స్టార్టయింది. మొదటి ఎపిసోడ్‌లో ప్రతిమ డెత్‌మిస్టరీ ఛేదిస్తూ ఆసక్తికరమైన కథ నంప్రసారమైంది. టీవీ తెరపై వెన్నెల్లా నవ్వుతూ కనిపించిన ప్రతిమని చూస్తే తేజా గుండె ద్రవించి పోయింది.

‘‘అందమైన అభం శుభం తెలీని ఈ అమ్మాయిని చంపేందుకు ఆ రాక్షసుడికి చేతులెలా వచ్చాయో?’’ అనుకున్నాడు భారంగా.

‘‘ఆడపిల్లల అర్ధాంతరపు చావులు లేని సమాజం ఎప్పటికైనా సాధ్యమా?’’ తనని తాను ప్రశ్నించుకుంటున్నాడు తేజ. ఆ ప్రశ్నకి సమాధానం ఎవరిస్తారు? ఎప్పుడిస్తారు? ఏమో? ఎవరికెరుక?

......శుభం........